



# మనసులో మాట

KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక






ప్రచురణ:-విశాఖపట్నం:- పబ్లిషర్ కంచర్ల ఉపేంద్ర :- సంపుటి:1 సంచిక: 124 ఆదివారం 21 డిసెంబర్ 2025:- ఎడిటర్ కంచర్ల అచ్యుతరావు:-పేజీలు24:- వెలరూ/ 7-

శ్రీకాకుళం : విజయనగరం : విశాఖపట్నం: తూర్పుగోదావరి : పశ్చిమగోదావరి : కృష్ణా: గుంటూరు : ప్రకాశం : నెల్లూరు : కర్నూలు: కడప: హైదరాబాద్





# 2029 నాటికి ప్లాస్టిక్ రహిత రాష్ట్రం

## ప్రతీ ఇంటి నుంచి చెత్త కలెక్ట్ చేసే ప్రక్రియ

## ప్రజల భాగస్వామ్యంతోనే ఇది సాధ్యం

### స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమంలో సీఎం చంద్రబాబు

**అనకాపల్లి :** 2029 నాటికి ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా పనిచేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. గత ప్రభుత్వం 86 మెట్రిక్ టన్నుల చెత్త ఉంచి పోయిందని.. అక్టోబర్ 2 నాటికి ఆ చెత్త తొలగించామని తెలిపారు. ఫిబ్రవరి 15 నాటికి ప్రతీ ఇంటి నుంచి చెత్త కలెక్ట్ చేసే ప్రక్రియ 100 శాతం పూర్తి చేస్తామని చెప్పారు. అనకాపల్లి జిల్లాలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటించారు. ఇందులో భాగంగా తాళ్ళపాలెంలో స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమంలో సీఎం పాల్గొని మాట్లాడారు. స్వచ్ఛ భారత్ కార్యక్రమం సమయంలో ప్రధాని తనకో బాధ్యతను అప్పగించినట్లు చెప్పారు. అన్ని రాష్ట్రాల సీఎంలతో సమగ్ర చర్చ జరిపి నిర్వహణ అప్పగించారన్నారు. ఏ కార్యక్రమం

మిగతా 2 లో

## విద్యార్థుల్లో వ్యక్తిగత పరిశుభ్రతే లక్ష్యం

- అనకాపల్లిలో 'ముస్తాబు' కార్యక్రమాన్ని ప్రారంభించిన సీఎం చంద్రబాబు
- రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో అమలుకు నిర్ణయం
- వ్యక్తిగత శుభ్రత, ఆత్మవిశ్వాసం పెంచడమే కార్యక్రమ లక్ష్యం
- పార్వతీపురం మన్యం కలెక్టర్ ఆలోచనను ప్రశంసించిన ముఖ్యమంత్రి
- త్వరలో 75 లక్షల మంది విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తామని ప్రకటన

2



# బెంగాల్లో మహా జంగిల్ రాజ్

## చొరబాటుదారులకు అండగా మమత

### విరుచుకుపడ్డ ప్రధాని మోడీ



3

తృణమూల్ కాంగ్రెస్ సారథ్యంలోని పశ్చిమబెంగాల్ ప్రభుత్వంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. చొరబాటుదారులను కాపాడుకునేందుకు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ను మమతా బెనర్జీ ప్రభుత్వం వ్యతిరేకిస్తోందని, బెంగాల్‌లో చొరబాటుదారులకు టీఎంసీ ప్రాపకం లభిస్తోందని విమర్శించారు. తహెర్‌పూర్‌లో శనివారం జరిగిన ర్యాలీని ఉద్దేశించి ఫోనులో ప్రధాని మాట్లాడుతూ, పశ్చిమబెంగాల్‌లో టీఎంసీ 'మహా జంగిల్ రాజ్'కు బీజేపీ చరమ్స తం పాడుతుందని చెప్పారు.

## పొగమంచు.. ప్రతికూల వాతావరణం

### మోడీ హెలికాప్టర్ వెనక్కి మళ్లింపు

3

# ఉపాధిలో గాంధీ పేరు తొలగించడం దారుణం

- కేంద్రం తీరుపై మండిపడ్డ సోనియా

3

మహాత్మాగాంధీ పేరును ఉద్దేశపూర్వకంగానే కేంద్రం తొలగించిందని, ఉపాధి హామీ పథకం రూపురేఖలను కుట్రపూరితకంగా మార్చేసిందని సోనియాగాంధీ తప్పుపట్టారు.



# కాలుకు కాలు.. చేయికి చేయి తీస్తాం

## రౌడీయిజం చేస్తే..యోగీ బాట పడతాం

- రాజకీయం చేయాల్సి వస్తే వెనక్కి తగ్గం
- ప్రజల కోసం కూటమిగా కలసి సాగుతున్నాం
- మీ ఉడత బెరిదింపులకు భయపడేది లేదు
- వైకాపా నేతలకు డిప్యూటీ సీఎం పవన్ ఘాటు హెచ్చరిక
- పొట్టి శ్రీరాములు జలధార పథకానికి పెరవలిలో శ్రీకారం



**కాకినాడ:** వైకాపా రౌడీలకు యోగి ఆదిత్యనాథ్ వంటి ట్రీట్‌మెంట్ ఇవ్వాల్సి ఉందని డిప్యూటి సిఎం పవన్ కల్యాణ్ హెచ్చరించారు. ప్రాజెక్టు ఎందుకు ఆలస్యమవుతుందంటూ వైకాపా నేతలు ఆరోపణలు చేస్తున్నారు. వైకాపా అధికారంలో ఉన్నప్పుడూ బెదిరింపులకు భయపడలేదు. దౌర్జన్యాలకు దిగుతూ మళ్లీ వస్తామంటూ దిగజారి మాట్లాడుతున్నారు. రెండు రోజులు కిరాయి గూండాలు, రౌడీల వివరాలు ఆరా తీస్తే పరిస్థితి తెలుస్తుంది. రౌడీలపై రాజకీయ నిర్ణయం తీసుకుంటే మళ్లీ ఇలాంటి మాటలు రావు. ఆరోపణలు చేసేవారిని

మిగతా 2 లో



## శ్రీశైలంలో అన్యమతం అపచారం

రీల్స్ చేసినా కఠిన చర్యలు తప్పవు

హెచ్చరికలు జారీ చేసిన దేవస్థానం ఇవో

.. వివరాలు 2లో



## బంగ్లాలో హిందువులపై నరమేధం

ఈ ఘటనలపై మౌనం వహించరాదు

ఎక్స్ వేదికగా మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి ఆందోళన

.. వివరాలు 2లో

# ఐదేళ్ల పాలనలో అందరికీ మేలు

- మళ్లీ అధికారంలోకి వస్తే ఏం చేయాలో జగన్‌కు పక్కా ప్లాన్ ఉంది
- అధికారంలో ఉన్నా లేకపోయినా జనం జగన్ వెంటే ఉన్నారన్న సజ్జల
- ఐదేళ్ల పాలనలో ప్రజలకు చేయాల్సినంత చేశారని ప్రశంస
- ప్రచారం ఆశించకుండా ఎన్నో అభివృద్ధి పనులు చేశారని కితాబు



**అమరావతి :** వైసీపీ అధినేత జగన్ తన ఐదేళ్ల పాలనలో ప్రజలకు ఎంత మేలు చేయాలో అంతా చేశారని, మళ్లీ అధికారంలోకి రాగానే చేపట్టాల్సిన కార్యక్రమాలపై కూడా ఆయనకు స్పష్టమైన ప్రణాళిక ఉందని ఆ పార్టీ రాష్ట్ర కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. తాడేపల్లి

మిగతా 2 లో



# అమరజీవి జలధార ఆదర్శప్రాయం

## ఇంటింటికీ మంచినీటి కల సాకారం

### ఎక్స్ వేదికగా మంత్రి లోకేశ్ అభినందన

**అమరావతి :** 'అమరజీవి జలధార'పై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ, విద్య శాఖల మంత్రి నారా లోకేశ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా ట్వీట్ పెట్టారు. ఇంటింటికీ కొళాయి ద్వారా

మిగతా 2 లో

## ప్రజల అర్జీలకు అప్పటికప్పుడే పరిష్కారం

ప్రజాదర్బార్ సమస్యలపై మంత్రి లోకేశ్ తక్షణ ఆదేశాలు

# 2029 నాటికి ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా ఏపీ

మొదటి పేజీ తరువాయి

అయినా ప్రజల భాగస్వామ్యంతోనే విజయాలు సాధించగలమని చెప్పుకొచ్చారు. స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని ముందుండి నడిపించేది గ్రీన్ సోల్జర్లని.. వారికి అభివాదాలు తెలియజేశారు. రీసైకిల్ ఏకానమి సృష్టించామని.. అందరి ఆరోగ్యం కోసం ఈ పని చేస్తున్నట్లు తెలిపారు. సాలిడ్ వేస్ట్ ను కంపోస్ట్ యూరియాగా మారుస్తున్నారని దీని వల్ల రైతులకు దిగుబడి పెరుగుతోందన్నారు. పారిశుద్ధ్య కార్మికులే నిజమైన సైనికులని చెప్పుకొచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లో కిచెన్ గా÷-డ్గ÷న్స్‌కు రూ.5లక్షలు సాయం అందిస్తామన్నారు చంద్రబాబు. వేస్ట్ ఎనర్జీ ఎ÷-లాంట్‌తో రోజు వెయ్యి టన్నుల చెత్త సేకరించి విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నారని చెప్పారు. అక్టోబర్ 2 తర్వాత రాష్ట్రంలో సింగల్ యూస్ ఎ÷-లాస్టిక్ ఉండకూడదన్నారు. ఏ ఆఫీస్‌కు వెళ్లకుండా మొబైల్ ద్వారానే సేవలు పొందే అవకాశం తెస్తున్నామని చెప్పారు. 'నాది ఉడుంపట్టు.. వదిలి పెట్టేది లేదు' అని తేల్చి చెప్పారు. స్వచ్ఛాంధ్రలో అనకాపల్లి 13వ స్థానంలో ఉందన్న సీఎం.. ఇంకా మెరుగుపడాలని సూచించారు. అనకాపల్లి పరిశ్రమల హబ్‌గా ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. జిల్లాలో మొదటి ప్రైవేట్ ఇండస్ట్రియల్ పార్క్ ను 90 ఎకరాల్లో ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అరకు కాఫీ కోసం ఆనంద్ మహేంద్ర ట్వీట్ చేశారని పేర్కొన్నారు. అనకాపల్లిలో ఆర్గానిక్ బెల్లం చేసి ప్రపంచ దేశాలకు ఎగుమతి చేసేలా ముందుకెళ్లాలని సూచించారు. రెండు నెలల్లో పోలవరం నీళ్లు అనకాపల్లికి వస్తాయన్నారు. గోదావరి నీళ్లు వంశధారకు అనుసంధానం



చేస్తామని తెలిపారు. ఉత్తరాంధ్ర అభివృద్ధికి పూర్వోదయ కింద కేంద్రాన్ని సహాయం కోరినట్లు చెప్పారు. ప్రపంచం మొత్తం విశాఖ వైపు చూస్తోందన్నారు సీఎం. త్వరలో అనకాపల్లి జిల్లాలో ఆర్సీలార్ మిట్టల్‌తో స్టీల్ సిటీ ఏర్పడుతుందని వెల్లడించారు. అల్యూమినియం సిటీ కూడా సిద్ధం చేస్తున్నామన్నారు. మెడికల్ కాలేజ్‌లకు పీపీపీ కింద ఇచ్చామన్న సీఎం.. గతంలోనూ 104, 108లు ప్రైవేట్‌కే ఇచ్చారు కదా? ప్రశ్నించారు. రుషికొండను గుండు కొట్టారని విమర్శించారు. రుషికొండకు రూ.500 కోట్లు ఖర్చు చేశారని.. ఆ సొమ్ములతో మెడికల్ కాలేజ్ కట్టొచ్చన్నారు. వైసీపీ హయాంలో ఏజెన్సీని గంజాయి వనంగా మారిస్తే.. కూటమి ప్రభుత్వం వచ్చి కాఫీవనంగా మార్చిందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

# విద్యార్థుల్లో వ్యక్తిగత పరిశుభ్రతే లక్ష్యం

**అనకాపల్లి :** పిల్లల బంగారు భవిష్యత్తుకు తనది బాధ్యత అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. అనకాపల్లి జిల్లా తాళ్లపాలెంలో ఏపీ సీఎం చంద్రబాబు పర్యటించారు. అక్కడి గురుకుల పాఠశాలలో 'ముస్తాబు' కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులతో మాట్లాడి వివిధ అంశాలపై చర్చించారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో శనివారం ముస్తాబు కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థుల్లో వ్యక్తిగత పరిశుభ్రత పట్ల అవగాహన పెంచేలా దీన్ని చేపట్టారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో అమలు చేస్తున్నారు. మరోవైపు చంద్రబాబు తాళ్లపాలెంలో పారిశుద్ధ్య కార్మికులతో కలిసి కాలినడకన వెళ్లి గ్రామంలో స్వచ్ఛత పనులను పరిశీలించారు. అంతకు ముందు తాళ్లపాలెం వచ్చిన చంద్రబాబుకు తెదేపా నాయకులు ఘన స్వాగతం పలికారు. హెలిప్యాడ్ వద్ద ఆయనకు స్పీకర్ అయ్యన్నపాత్రుడు, హోం మంత్రి అనిత, అనకాపల్లి జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కొల్లు రవీంద్ర, ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి తదితరులు స్వాగతం పలికారు. తాళ్లపాలెం సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలకు చేరుకున్న సీఎం.. అక్కడి విద్యార్థినులతో మాటామంతి నిర్వహించారు. రెసిడెన్షియల్ పాఠశాలలో ఏర్పాటు చేసిన ముస్తాబు కార్నర్‌ను పరిశీలించారు. అనంతరం ముఖ్యమంత్రి



మాట్లాడుతూ.. అల్లూరి జిల్లా కలెక్టర్ ఒక మంచి కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టారని తెలిపారు. ముస్తాబు కార్యక్రమం ద్వారా కొత్త విధానం తెచ్చారన్నారు. మంత్రి నారా లోకేష్, అలాగే మంత్రులు మంచి కార్యక్రమాలు తీసుకొచ్చారని అన్నారు. పిల్లల బంగారు భవిష్యత్ బాధ్యత తనది అని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఇక విద్యార్థినిలతో మాటామంతిలో భాగంగా సీఎం ముందు విద్యార్థిని గుణ శ్రీవల్లి మాట్లాడింది. ముస్తాబు కార్యక్రమం చాలా మంచి కార్యక్రమని. పరిశుభ్రత పెంపొందించే కార్యక్రమమని పేర్కొంది. సోషల్ వెల్ఫేర్ స్కూల్ ప్రిన్సిపాల్ కావాలని ఉందని ఈ సందర్భంగా శ్రీవల్లి తన గోల్‌ను సీఎం ముందు తెలియజేసింది. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పాఠశాలలు, రెసిడెన్షియల్ స్కూళ్లలో ముస్తాబు కార్యక్రమం నేటి నుంచే అమలుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. విద్యార్థుల్లో వ్యక్తిగత పరిశుభ్రత పట్ల అవగాహన పెంచేలా ముస్తాబు కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం చేపట్టింది. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో కూడా దీనిని అమలు చేసేలా ప్రభుత్వం కార్యాచరణ చేపట్టింది.

# ఐదేళ్ల పాలనలో అందరికీ మేలు



మొదటి పేజీ తరువాయి

సమీపంలోని కుంచనపల్లిలో జరిగిన జగన్ పుట్టినరోజు వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారీ కేక్ కట్ చేసి, అనంతరం మీడియాతో మాట్లాడారు. అధికారంలో ఉన్నా లేకపోయినా ప్రజలు జగన్ వెంటే ఉంటారని సజ్జల ధీమా వ్యక్తం చేశారు. "ప్రజలకు మేలు చేసేది జగన్ ఒక్కరేనని కోట్లాది మంది నమ్ముతున్నారు. అందుకే తన ఐదేళ్ల పాలనలో అందరికీ మేలు చేశారు. ఏదో ఆశించి ఆయన సహాయం చేయరు. తన వల్ల ప్రజలకు ఎంత మంచి జరుగుతుందనే నిత్యం ఆలోచిస్తారు" అని తెలిపారు. ఓదార్పు యాత్ర సమయంలోనూ, కరోనా కష్టకాలంలోనూ జగన్ ప్రజలకు అండగా నిలిచిన తీరును సజ్జల గుర్తుచేశారు. జగన్ ఏనాడూ పబ్లిసిటీ కోరుకోలేదని, పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చి కాలనీలు సృష్టించారని, 17 మెడికల్ కాలేజీలు, పోర్టులు, హార్బర్లు వంటి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినా ప్రచారం చేసుకోలేదని అన్నారు. చంద్రబాబు తన 18 నెలల పాలనలోనే రూ.2.70 లక్షల కోట్లు అప్పు చేశారని, కానీ ప్రజలకు చేసిందేమీ లేదని విమర్శించారు. ఆర్థికవేత్తలే ఆశ్చర్యపోయేలా జగన్ తన ఐదేళ్ల పాలనను సాగించారని సజ్జల ప్రశంసించారు.

# అమరజీవి జలధార ఆదర్శప్రాయం

మొదటి పేజీ తరువాయి

సురక్షితమైన తాగునీరు అందించే లక్ష్యంతో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ 'అమరజీవి జలధార' పథకానికి శంకుస్థాపన చేశారని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలకు స్వచ్ఛమైన జలాలు అందించేందుకు పవన్ కల్యాణ్ చేసిన భ్ధ రథ ప్రయత్నం ఫలించిందని కొనియాడారు. 'అమరజీవి జలధార' పథకానికి శ్రీకారం చుట్టి, కూటమి ప్రభుత్వం ఇచ్చిన మరో హామీని నెరవేరుస్తున్న పవన్ కల్యాణ్‌కు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. మంగళగిరిలో కృపాసమాజం వారి కృపాప్రాంగణం పున:ప్రతిష్ఠ ఆరాధన కార్యక్రమం శనివారం జరిగింది. ఈ కార్యక్రమంలో మంత్రి లోకేశ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మీడియాతో లోకేశ్ మాట్లాడారు. నాడు, నేడు, ఎప్పుడూ మంగళగిరి ప్రజల సేవలో అందుబాటులో ఉంటానని స్పష్టం చేశారు. అందరం కలిసికట్టుగా ఉంటేనే అభివృద్ధి సాధ్యమని వ్యాఖ్యానించారు. పరీక్ష పెట్టే దేవుడు.. వాటిని జయించే శక్తి కూడా ఇస్తారని మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు.

## ప్రజల అర్జీలకు అప్పటికప్పుడే పరిష్కారం


### ప్రజాదర్బార్ సమస్యలపై మంత్రి లోకేశ్ తక్షణ ఆదేశాలు



**అమరావతి :** మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ 79వ రోజు ప్రజాదర్బార్ నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ సమస్యలతో ఇబ్బంది పడుతున్న వారి నుంచి అర్జీలు స్వీకరించారు. పలు సమస్యల పరిష్కారం కోసం సిబ్బందికి అప్పటికప్పుడే ఆదేశాలు జారీ చేశారు. ఆర్టీసీలో మెడికల్ అన్ ఫిట్ అయిన 170 మంది ఉద్యోగుల పిల్లలకు తగిన ఉద్యోగాలు కల్పించి ఆదుకోవాలని బాధితులు మంత్రిని కలిసి విజ్ఞప్తి చేశారు. ఆర్టీసీలో పనిచేస్తున్న ఉద్యోగులు అనారోగ్య కారణాలతో మెడికల్ అన్ ఫిట్ అయితే వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని 2015లో ప్రభుత్వం సర్క్యులర్ జారీ చేసింది. వైకాపా హయాంలో ఆ సర్క్యులర్ ను అమలు చేయకపోవడంతో తీవ్రంగా నష్టపోయామని మంత్రి దృష్టికి తెచ్చారు. 6 వేలకు పైగా ఓటర్లు కలిగిన అన్నమయ్య జిల్లా పెనగలూరు మండలం కొండూరు పంచాయతీని విభజించాలని గ్రామస్థులు నారా లోకేశ్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. తెలుగుదేశం పార్టీ సానుభూతిపరులమనే కక్షతో వైకాపా హయాంలో అప్పటి ఎమ్మెల్యే ప్రోద్బలంతో తమపై నమోదు చేసిన అక్రమ కేసులను రద్దు చేయాలని అనంతపురం జిల్లా రాయదుర్గం మండలం ఆవులదట్ల గ్రామానికి చెందిన గొల్ల బ్రహ్మానందం విజ్ఞప్తి చేశారు. ప్రకాశం జిల్లా పెదరావిపాడులో తమ రెండున్నర ఎకరాల భూమిని వైకాపాకు చెందిన బి.నాగిరెడ్డి, బి.శివరామిరెడ్డి ఆక్రమించారని, విచారించి తగిన న్యాయం చేయాలని ముండ్లమూరు మండలం నాయుడుపాలెంకు చెందిన ఎమ్.శారదాంబ, ఎమ్.సునీత కోరారు. ఆయా అర్జీలను పరిశీలించి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని మంత్రి హామీ ఇచ్చారు.

# కాలుకు కాలు.. చేయికి చేయి తీస్తాం

మొదటి పేజీ తరువాయి



హెచ్చరిస్తున్నా.. రాజకీయ నిర్ణయం వరకూ తీసుకెళ్లొద్దు. అధికారం ఉన్నా.. లేకపోయినా.. పవన్ ఎప్పుడూ పవన్‌లానే ఉంటాడని ఘాటు హెచ్చరికలు చేశారు. బూర్గుల రామకృష్ణారావు, పొట్టి శ్రీరాములు ఎప్పుడూ తన గుండెల్లో ఉంటారని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు మండలం పెరవలిలో అమరజీవి జలధార పథకానికి ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. వాటర్ గ్రిడ్ ప్రాజెక్టుకు 5 జిల్లాల పరిధిలో రూ.7,910 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు చెప్పారు. దీని ద్వారా 1.20 కోట్ల మంది దాహార్తి తీర్చాలన్నది లక్ష్యమన్నారు. ఎక్కువ తీర ప్రాంతాలు కలిపేలా ప్రాజెక్టు రూపకల్పన చేసినట్లు చెప్పారు. 2027 నాటికి పూర్తి చేయాలనే లక్ష్యంతో సాగుతున్నట్లు వివరించారు. పెరవలిలో నిర్వహించిన సభలో వైసీపీపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నిప్పులు చెరిగారు. వైసీపీ నాయకులు చేసిన వ్యాఖ్యలపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. అధికారంలో ఉండగా వైసీపీకి భయపడేదిలేని, పదేళ్లుగా పార్టీ పెట్టి కూడా వెనక్కు తగ్గానని జనసేన అధినేత చెప్పుకొచ్చారు. సీట్లు అమ్ముకున్నానని తనపై విమర్శలు గుప్పించారన్న పవన్.. ప్రజల కోసమే సీట్లు తగ్గించుకున్నానని తెలిపారు. తెలుగువారి ఆత్మగౌరవం కోసం పోరాడిన బూర్గుల రామకృష్ణా రావు, పొట్టి శ్రీరాములే తనకు స్ఫూర్తి అని ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. విభజన వల్ల నష్టపోయాం.. ఇక నష్టపోకూడదనే మేమంతా ఏకమయ్యాం. ఎవరి ప్రాణ త్యాగంతో రాష్ట్రం ఏర్పడిందో వారిని స్మరించు కోవడం మన ధ్యేయం. త్యాగజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి దండ వేద్దామంటే ఎక్కడా విగ్రహం కనిపించలేదు. రాష్ట్రం కోసం త్యాగం చేసిన వ్యక్తిని నెల్లూరు జిల్లాకు పరిమితం చేశాం. ప్రధానిమంత్రికి ప్రపంచమంతా శత్రువుల్లా తయారయ్యారు. కొన్ని పరిణామాల వల్ల ఆయన నా సభలకూ రావడానికి ఇబ్బంది పడుతున్నారు. తెలుగు జాతి, తెలుగు ఆత్మగౌరవం అని మొదటిసారి మాట్లాడిన వ్యక్తి పొట్టి శ్రీరాములు. డొక్కా సీతమ్మ కులం చూడలేదు. అమ్మా.. ఆకలి అంటే అన్నం పెట్టారు. చిన్న పిల్లలకు గుర్తుండిపోయేలా మధ్యాహ్న భోజన పథకానికి ఆమె పేరు పెట్టాం. రాష్ట్రానికి మంచి స్పందన జరగాలనే నేను తగ్గి, కూటమితో కలిశాను' అని పవన్ పేర్కొన్నారు. ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలనే లక్ష్యంతో వాటర్ గ్రిడ్ పథకం చేపట్టామని ఈ సందర్భంగా పవన్ అన్నారు. 'అక్వా కల్చర్ వలన భూగర్భ జలాలు కలుషితమయ్యాయంటే నవ్వాలో, ఏడవాలో తెలియడం లేదు. రూ.7,500 కోట్లతో స్వచ్ఛమైన తాగునీరు రాష్ట్రంలో అందరికీ అందిచాలని నిర్ణయించాం. మీరు అధికారంలో ఉన్నప్పుడు మీకు నేను భయపడలేదు. మీ దౌర్జన్యాలకు భయపడలేదు. అధికారంలోకి వస్తే చంపేస్తాం.. అంటే ఏం మాట్లాడతాం. సిగ్గుందా అలాంటి మాటలు మాట్లాడడానికి? మేము అధికారంలోకి వస్తే కాంట్రాక్టర్లను జైలులో వేస్తామంటున్నారు. అలాంటి వారికి పవన్ కళ్యాణ్ భయపడడు. వారి వెనుక రౌడీలు ఉంటారని అధికారులు భయపడుతున్నారు. అటువంటి రౌడీలకు యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్‌లా.. కాలికి కాలు, చెయ్యికి చెయ్యి అనేలా ట్రీట్మెంట్ ఇస్తే.. వారంతా కకావికలం అయిపోతారు. మేమంతా కూర్చుని ఒక నిర్ణయం తీసుకుంటే వారు ఏమైపోతారు? పద్ధతులు మార్చుకోండి అంటూ హెచ్చరించారు. ధ తలు దాటి మాట్లాడొద్దు. అలా మాట్లాడితే.. వారి చేతుల్లో తలు తీసేస్తాం. పాత పద్ధతిలోనే మేముంటామని వైసీపీ నేతలు అంటే.. నేను విసిగిపోయాను. అలాంటి వారి ప్రాణాలకు గ్యారంటీ లేదు. అడ్డగోలుగా వెళతామంటే.. రోమం రోమం తీసేసి కూర్చోబెడతాం. నాయకులు చేసే పాపాలకు ప్రజలు ఇబ్బందులు పడాలా? అని ప్రశ్నించారు. కులాల సమూహం అని కొట్టుకుంటున్నారే గానీ.. సమూహంగా మన దేశం కోసం మాట్లాడడం లేదు' అని జనసేన అధినేత పవన్ పేర్కొన్నారు.


# శ్రీశైలంలో అన్యమతం అపచారం

**శ్రీశైలం :** ప్రసిద్ధి పుణ్యక్షేత్రం శ్రీశైలం శ్రీ భ్రమరాంబమల్లికార్జున స్వామి దేవాలయంలో అన్యమత ప్రార్థనలు, బోధనలు, రీల్స్ చేయడంపై దేవస్థానం కఠిన ఆంక్షలు విధించింది. దేవాలయంలో ఇలాంటివి చేయడం నేరమని.. చట్టరీత్యా చర్యలు తప్పవి దేవస్థానం ఈవో శ్రీనివాస్ రావు హెచ్చరించారు. శ్రీశైలం క్షేత్ర పరిధిలో ప్రత్యక్షంగా, పరోక్షంగా అన్యమత ప్రార్థనలు చేయటం, ప్రచారాలు నిర్వహించటం నిషేధమని తెలిపారు. అన్యమత బోధనలకు సంబంధించిన కరపత్రాలను, పుస్తకాలను పంచటం, అన్యమతాలకు సంబంధించిన కార్యకలాపాలను నిర్వహించటం చట్టరీత్యా నేరమని అన్నారు. శ్రీశైలం దేవస్థాన అధికారుల ముందస్తు అనుమతి లేకుండా వీడియోలు తీయడం, డ్రోన్లు ఎగురవేయడం, సోషల్ మీడియాలో వ్యక్తిగత రీల్స్‌ను ప్రచారం చేయడం కూడా నిషేధమని స్పష్టం చేశారు. క్షేత్ర పరిధిలో ధూమపానం, మద్యపానం సేవించటం, జూదం ఆడటం, మాంసాహారాలు సేవించడం వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడటం కూడా చట్ట రీత్యా నేరమే అని అన్నారు. దేవాదాయ ధర్మాదాయ నిబంధనలను ఉల్లంఘించి, చట్ట విరుద్ధంగా వ్యవహరించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శ్రీశైలం ఆలయానికి వచ్చే భక్తులు ఈ నిబంధనలను పాటించి దేవస్థానం వారికి సహకరించాలని ఈవో శ్రీనివాసరావు విజ్ఞప్తి చేశారు. ఇటీవల ఓ యువతి శ్రీశైలం దేవాలయం ప్రాంగణంలో రీల్స్ చేయడం సోషల్ మీడియాలో తీవ్ర దుమారం రేపిన విషయం తెలిసిందే. శ్రీశైలం ఆలయ నిబంధనలు ఉల్లంఘించారని, భక్తుల మనోభావాలు దెబ్బతీసేలా రీల్స్ చేశారంటూ నెటిజన్లు, భక్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే తనపై వచ్చిన ట్రోల్స్‌పై స్పందించిన యువతి.. తాను సాంప్రదాయం గానే చీర కట్టుకుని రీల్స్ చేశానని, శ్రీశైలం ఆలయంలో రీల్స్ చేయలేదని చెప్పుకొచ్చింది. తప్పైతే క్షమించండి అంటూ యువతి వీడియోను డిలీట్ చేసింది. ఈ క్రమంలో మరెవ్వరూ కూడా ఇలాంటివి చేయకుండా ఉండాలని ఈవో శ్రీనివాసరావు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

# బంగ్లాలో హిందువులపై నరమేధం

### ఈ ఘటనలపై మౌనం వహించరాదు

### ఎక్స్ వేదికగా మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి ఆందోళన



**విశాఖపట్నం :** బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులపై భారతదేశం అంతటా తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ ఘటనలు మానవ హక్కుల ఉల్లంఘనగా భావిస్తూ వివిధ వర్గాలు గట్టిగా నిరసన వ్యక్తం చేస్తున్నాయి. ముఖ్యంగా సోషల్ మీడియా వేదికగా సామాన్య ప్రజల నుంచి రాజకీయ నాయకుల వరకు పలువురు ఈ దాడులను తీవ్రంగా ఖండిస్తున్నారు. హిందువులపై జరుగుతున్న హింసను అరికట్టాలని, బాధితులకు రక్షణ కల్పించాలనే డిమాండ్‌లు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి ఎక్స్ వేదికగా స్పందించారు. బంగ్లాదేశ్‌లో జరుగుతున్న ఘటనలను తప్పుబట్టారు. అక్కడ హిందువులపై జరుగుతున్న దాడులను 'నరమేధం'గా అభివర్ణిస్తూ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. బంగ్లాదేశ్‌లో జరుగుతున్న నరమేధంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. బంగ్లాదేశ్‌లో ప్రస్తుతం హిందువుల మీద జరుగుతున్న దాడులు నరమేధాన్ని ఖండించని వారు భారతీయులేనా? అని ప్రశ్నించారు. ఈ దాడులపై ఖండించని వారికి రాజకీయ పార్టీలకు భారతదేశంలో ఉండే నైతిక హక్కు ఉందా? అని నిలదీశారు. వీటిని ఖండించలేని వారిని మనమే దేశం నుంచి బహిష్కరిస్తామని విజయసాయిరెడ్డి హెచ్చరించారు. మొత్తంగా బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడుల అంశం భారత దేశవ్యాప్తంగా పెద్ద చర్చకు దారితీసింది. విజయసాయిరెడ్డి చేసిన వ్యాఖ్యలు రాజకీయ, సామాజిక వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. ఈ ఘటనలపై మౌనం వహించడం దేశానికి, మానవత్వానికి ద్రోహమని విజయసాయిరెడ్డి చేసిన వ్యాఖ్యలు ప్రజల్లో భావోద్వేగాలను రేకెత్తిస్తున్నాయి.

# ఉపాధిలో గాంధీ పేరు తొలగించడం దారుణం

## కేంద్రం తీరుపై మండిపడ్డ సోనియా




**న్యూఢిల్లీ :** మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్పుపై కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్ సోనియాగాంధీ తీవ్ర ఆక్షేపణ తెలిపారు. ఉపాధి హామీ పథకంపై బుల్డోజర్ నడిపారని ఆరోపించారు. ఎంజీఎన్‌ఆర్‌ఈజీఏ స్థానే కేంద్రం తీసుకువచ్చిన వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ జీవికా మిషన్ బిల్లుకు ఇటీవల పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో ఆమోదం లభించింది. దీనిపై సోనియాగాంధీ తొలిసారి స్పందించారు. మహాత్మాగాంధీ పేరును ఉద్దేశపూర్వకంగానే కేంద్రం తొలగించిందని, ఉపాధి హామీ పథకం రూపురేఖలను కుట్రపూరితకంగా మార్చేసిందని తప్పుపట్టారు. ఎలాంటి సంప్రదింపులు లేకుండా, భాగస్వాములతో సంప్రదింపులు జరపకుండా, విపక్షాలను పరిగణనలోకి తీసుకోకుండా కేంద్రం ఈ మార్పులు తీసుకువచ్చిందని అన్నారు. ఈ మేరకు ఒక వీడియోను విడుదల చేశారు. 20 ఏళ్ల క్రితం మన్మోహన్ ప్రధానిగా ఉన్నప్పుడు ఎంజీఎన్‌ఆర్‌ఈజీఏను పార్లమెంటులో ఏకాభిప్రాయంతో ఆమోదించాం. ఈ పథకంతో పేదల ఉపాధికి చట్టపరమైన హక్కు కలిగింది. తద్వారా గ్రామీణ పంచాయతీలు బలపడడానికి దోహదపడింది. ఎంజీఎన్‌ఆర్‌ఈజీఏతో మహాత్మాగాంధీ కలస సాకారానికి పటిష్టమైన అడుగు వేశాం' అని సోనియాగాంధీ చెప్పారు. దేశంలోని కోట్లాది మంది రైతులు, కార్మికులు, భూమిల్లేని వారి ప్రయోజనాలపై మోదీ ప్రభుత్వం దాడి జరిపిందని, గత 11 ఏళ్లుగా గ్రామీణ పేదల ప్రయోజనాలను కేంద్రం నిర్లక్ష్యం చేసిందని సోనియాగాంధీ విమర్శించారు. ఎంజీఎన్‌ఆర్‌ఈజీఏతో ఉపాధి వలసలకు కళ్లెం పడిందని, ఉపాధికి చట్టపరమైన హక్కు లభించిందని, గ్రామ పంచాయతీలు సాధికారత సాధించాయని చెప్పారు. అయితే ఎంజీఎన్‌ఆర్‌ఈజీఏపై ప్రభుత్వం ఇటీవల బుల్డోజర్ నడిపిందని, మహాత్మాగాంధీ పేరును తొలగించడమే కాకుండా హామీ పథకం రూపురేఖలనే మార్చేసిందని తప్పుపట్టారు. ఎవరినీ సంప్రదించకుండా, చర్చలు లేకుండా, విపక్షాలను ఖాతరు చేయకుండా కుట్రపూరితంగా ఈ మార్పులు చేసిందని అన్నారు. ప్రభుత్వం తీసుకువచ్చిన నల్లచట్టానికి వ్యతిరేకంగా పోరాడేందుకు దేశవ్యాప్తంగా ఉన్న లక్షలాది మంది పార్టీ కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారని సోనియాగాంధీ తెలిపారు. ఎంజీఎన్‌ఆర్‌ఈజీఏను తేవడం, అమలు చేయడంలో కాంగ్రెస్ కీలక పాత్ర పోషించదని, అయితే ఇది ఎన్నడూ పార్టీ అంశంగా తీసుకోలేదని, జాతీయ, ప్రజా ప్రయోజనాలతో సంబంధం కలిగిన స్కీమ్‌గానే తాము భావించామని చెప్పారు. ఈ చట్టాన్ని బలహీనపరచడం ద్వారా మోదీ లక్షలాది మంది రైతులు, కార్మికులు, గ్రామీణ రంగంలో భూముల్లేని పేదల ప్రయోజనాలపై దాడి జరిపారని అన్నారు. ఈ దాడిని ప్రతిఘటించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని చెప్పారు. 20 ఏళ్ల క్రితం తాను కూడా పేదప్రజానీకం ఉపాధి హక్కుల కోసం పోరాడానని, ఇవాళ తిరిగి కేంద్రం తెచ్చిన నల్లచట్టానికి వ్యతిరేకంగా పోరాడేందుకు కట్టుబడి ఉన్నానని చెప్పారు. తనతో పాటు లక్షలాది మంది కార్యకర్తలు ఇందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. పార్లమెంటు శీతాకాల సమావేశాల చివరిరోజున 'వీబీ-జీ రామ్ జీ' బిల్లును ఉభయసభల్లో ఆమోదించారు. ఆరోజు సాయంత్రం లోక్‌సభ ఆమోదించిన కొన్ని గంటల్లోనే ఎగువసభ అర్ధరాత్రి సమయంలో మూజువాణి ఓటుతో బిల్లును ఆమోదించింది. తగినంత సమయం ఇవ్వకుండా హడావిడిగా బిల్లుకు ఆమోదం తెలపడంపై విపక్షాలు రాజ్యసభ నుంచి వాకౌట్ చేశాయి. మొత్తంగా లోక్‌సభలో 8 గంటల సేపు, రాజ్యసభలో 5 గంటల సేపు చర్చ జరిగింది. జేపీసీ వేయాలన్న డిమాండ్‌ను లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా తిరస్కరించారు. మహాత్మాగాంధీని అవమానించి, పని హక్కును అణిచివేసిన ప్రభుత్వ నిరంకుశత్వంపై పోరాడతామని మల్లికార్జున్ ఖర్గే ప్రకటించారు.

# దేశ వ్యతిరిఏక శక్తులతో రాహుల్ చేతులు

## మండిపడ్డ బిజెపి నేత

**న్యూఢిల్లీ :** కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ జర్మనీ పర్యటనపై భారతీయ జనతా పార్టీ తీవ్ర విమర్శలు చేసింది. విదేశీ పర్యటనలో దేశ వ్యతిరేక శక్తులతో ఆయన చేతులు కలుపుతున్నారని ఆరోపించింది. దేశానికి వ్యతిరేకంగా కుట్రలు పన్నుతున్నారని దుయ్యబట్టింది. అమెరికాకు చెందిన బిలియనీర్ జార్జ్ సోరోస్ రాహుల్‌కు సంబంధాలు ఉన్నాయనంటూ మరోసారి ఆరోపించింది. ఈ మేరకు ఆ పార్టీ అధికార ప్రతినిధి గౌరవ్ భాటియా పార్టీ ప్రధాన కార్యాలయంలో శనివారం మీడియాతో మాట్లాడారు. విదేశీ గడ్డపై దేశ వ్యతిరేకత శక్తులతో రాహుల్ గాంధీ చేతులు కలుపుతున్నారు. రాహుల్ గాంధీ, జార్జ్ సోరోస్ పేరుకే ఇద్దరు వ్యక్తులు. కానీ, వారి ఆత్మ ఒక్కటే' అని భాటియా వ్యాఖ్యానించారు. జర్మనీ పర్యటనలో బెర్లిన్‌లోని హెర్టీ స్కూల్ ప్రెసిడెంట్ కార్నిలియా వోల్‌తో రాహుల్ గాంధీ భేటీ అయిన ఫొటోను ఈ సందర్భంగా మీడియాకు చూపించారు. భారత వ్యతిరేక శక్తులతో రాహుల్ చేతులు కలుపుతున్నారనడానికి ఇదే నిదర్శనమని ఆరోపించారు. జార్జ్ సోరోస్‌కు చెందిన ఓపెన్ సొసైటీ ఫౌండేషన్ నిర్వహిస్తున్న సెంట్రల్ యూరోపియన్ యూనివర్సిటీకి ఆమె ట్రస్టీ అని భాటియా పేర్కొన్నారు. పార్లమెంట్ సమావేశాలకు ముందు, సమావేశాల సమయంలో రాహుల్ గాంధీ ఇలా తరచూ విదేశీ పర్యటనలు చేయడం కొత్తేమి కాదన్నారు. తన పర్యటనలో భారత్ పట్ల ద్వేషం, దేశ సమగ్రతను దెబ్బతీసేందుకు కుట్ర పన్నే వ్యక్తులతో భేటీ అవుతుంటారని ఆరోపించారు.


# విశాఖలో వాజ్‌పేయ్ విగ్రహావిష్కరణ



**విశాఖపట్నం :** భారత మాజీ ప్రధాని, దివంగత అటల్ బిహారీ వాజ్‌పేయీ కాంస్య విగ్రహాన్ని కేంద్ర మంత్రి బండి సంజయ్ విశాఖపట్నంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ భాజపా అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, మంత్రి సత్యకుమార్ యాదవ్, పలువురు ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బైక్ ర్యాలీ నిర్వహించారు. వాజ్‌పేయ్ దార్శనికతను ఈ సందర్భంగా కొనియాడారు.

# సిరియాపై అమెరికా ప్రతీకార దాడి!

- ఐసిస్ స్థావరాలపై క్షిపణుల వర్షం!






**న్యూయార్క్, డిసెంబర్20:** తమ సైనికులపై దాడికి ప్రతీకారం తీర్చుకుంటామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ప్రతిజ్ఞకు, సిరియా గగనతలం సాక్ష్యంగా నిలిచింది. తమ బలగాలపై దాడికి పాల్పడిన ఇస్లామిక్ స్టేట్ (ఐసిస్) ఉగ్రవాదులే లక్ష్యంగా, అమెరికా బలగాలు సిరియాలో భీకర వైమానిక దాడులు జరిపాయి. ఉగ్రవాదుల శిక్షణా శిబిరాలు, ఆయుధ డిపోలను క్షిపణులతో నేలమట్టం చేశాయి. ఈ నెలలో, సిరియాలోని చారిత్రక నగరం పాల్మిరా సమీపంలో, అమెరికన్, సిరియా దళాల సంయుక్త కాన్వాయ్‌పై ఐసిస్ ఉగ్రవాదులు మెరుపుదాడికి పాల్పడ్డారు. ఈ ఘటనలో ముగ్గురు అమెరికన్ సైనిక సిబ్బంది ప్రాణాలు కోల్పోగా, మరికొందరు తీవ్రంగా గాయపడ్డారు. ఈ దాడిపై తీవ్రంగా స్పందించిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ప్రతీకారం తీర్చుకుంటామని శపథం చేశారు. తమ సైనికుల మృతికి బదులుగా, అమెరికా సెంట్రల్ కమాండ్ పక్కా ప్రణాళికతో ఈ ప్రతీకార దాడులను నిర్వహించింది. కొన్ని రోజులుగా, సిరియాలోని ఐసిస్ ఉగ్రవాదుల కదలికలు, శిక్షణా శిబిరాలపై అమెరికా నిఘా వర్గాలు డేగ కన్నుతో పహారా కాశాయి. పక్కా సమాచారంతో, సరైన సమయం చూసి, ఐసిస్‌కు చెందిన శిక్షణా కేంద్రాలు, ఆయుధ డిపోలు, కమ్యూనికేషన్ కేంద్రాలపై క్షిపణులతో విరుచుకుపడ్డారు. ఈ దాడుల్లో అనేక మంది ఉగ్రవాదులు మరణించారని, వారి కార్యకలాపాలకు కీలకమైన మౌలిక సదుపాయాలు పూర్తిగా ధ్వంసమయ్యాయని అమెరికా రక్షణ శాఖ (పెంటగాన్) ప్రకటించింది. ఈ దాడుల ద్వారా, అమెరికా ప్రపంచానికి, ముఖ్యంగా ఉగ్రవాద సంస్థలకు ఓ గట్టి సందేశాన్ని పంపింది. "ఉగ్రవాదంపై పోరాటంలో భాగంగా, మా సైనికుల ప్రాణాలకు హాని తలపెట్టే ఏ శక్తినీ వదిలిపెట్టబోం. మా పౌరులపై దాడికి పాల్పడిన వారు ప్రపంచంలో ఏ మూలన ఉన్నా, వెతికి పట్టుకుని శిక్షిస్తాం." అని వైట్‌హౌస్ ప్రకటన చేసింది.

# రాజధాని రైలు ఢీకొని 8 ఏనుగులు మృతి



**గౌహతి:** అస్సాంలో జరిగిన రైలు ప్రమాదంలో 8 ఏనుగులు మృతిచెందాయి. సాయిరంగ్-న్యూఢిల్లీ మధ్య నడిచే రాజధాని ఎక్స్‌ప్రెస్ రైలు ఏనుగుల గుంపును ఢీకొట్టింది. అస్సాంలోని హొజాయ్ వద్ద ఈ ప్రమాదం జరిగింది. శనివారం తెల్లవారుజామున 2.17 నిమిషాలకు ప్రమాదం జరిగినట్లు అధికారులు చెప్పారు. దీంతో ఆ మార్గంలో వెళ్తున్న రైళ్లకు అంతరాయం ఏర్పడింది. ఏనుగులను ఢీకొన్న రైలు పట్టాలు తప్పింది. అయిదు బో లు డిరేల్ అయ్యాయి. ఈ ప్రమాదంలో ప్రయాణికులకు ఎవరికీ గాయాలు కాలేదు. మిజోరం రాష్ట్రంలో ఐజ్వాల్ సమీపంలో ఉన్న సాయిరంగ్ నుంచి ఢిల్లీలోని ఆనంద్ విహార్ టర్మినల్ వరకు రాజధాని రైలు వెళ్తోంది. గౌహతి పట్టణానికి సుమారు 126 కిలోమీటర్ల దూరంలో ఈ ప్రమాదం జరిగింది. ఈ ఘటన నేపథ్యంలో యాక్సిడెంట్ రిలీఫ్ రైళ్లు, రైల్వే అధికారులు ఆ ప్రాంతానికి హుటాహుటిన వెళ్లారు. ప్రస్తుతం రెస్క్యూ ఆపరేషన్ కొనసాగిస్తున్నారు. రైలు పట్టాలు తప్పడం వల్ల.. ఏనుగుల శరీర భాగాలు ట్రాక్‌పై చెల్లాచెదురుగా పడినట్లు అధికారులు చెప్పారు. అస్సాం ఎగువ భాగంతో పాటు ఈశాన్యా రాష్ట్రాలకు వెళ్లాల్సిన రైళ్లకు అంతరాయం ఏర్పడింది. డిరేల్ అయిన కోచ్‌ల్లో ఉన్న ప్రయాణికులను ఇతర కంపార్ట్‌మెంట్లకు మార్చారు. అయితే ఎలిఫెంట్ కారిడార్ కాని ప్రాంతంలో ప్రమాదం జరగడం అందర్నీ ఆశ్చర్యపరుస్తున్నది. రైల్వే ట్రాక్‌పై ఏనుగులు ఉన్నట్లు లోకో పైలెట్ గురించాడు. ఆ వెంటనే అతను ఎమర్జెన్సీ బ్రేకులు వేశాడు. అయినా కానీ రైలును ఏనుగులు ఢీకొన్నాయి. ఆ ఫలితంగా రైలు పట్టాలు తప్పింది.

# సోషల్ మీడియా వెట్టింగ్ పాలసీతో సంకటం

## గందరగోళంలో అమెరికాలో పనిచేస్తున్న ఉద్యోగులు

## అమెరికాను వీడి వెళ్లొద్దని గూగుల్ అడ్వయిజరీ




**న్యూయార్క్, డిసెంబర్ 20:** అమెరికా తీసుకొచ్చిన కొత్త సోషల్ మీడియా వెట్టింగ్ పాలసీ ఇప్పుడ కలకలం సృష్టిస్తోంది. ఈ కారణంగా చాలామంది దరఖాస్తుదారుల వీసా అపాయింట్‌మెంట్లు 2026 అక్టోబరు నెలాఖరుకు వాయిదా పడినట్లు వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ప్రముఖ టెక్ కంపెనీ గూగుల్ కొందరు ఉద్యోగులను హెచ్చరించింది. అమెరికాను వీడి బయటకువెళ్లొద్దని అడ్వైజరీ జారీ చేసినట్లు ఈ మేరకు ఆంగ్ల మీడియా కథనం పేర్కొంది. అమెరికాకు తిరిగి రావడానికి వీసా స్టాంపింగ్ అవసరమయ్యే ఉద్యోగులు నెలలపాటు ఎదురుచూడాల్సి వస్తుందని గూగుల్ న్యాయనిపుణులు హెచ్చరించారు. ఈ నేపథ్యంలో యూఎస్ వీసాలపై ఉన్న సిబ్బంది అంతర్జాతీయ ప్రయాణాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఈమేరకు యాజమాన్యం సిబ్బందికి మెయిల్ పంపింది. డిసెంబరు 15వ తేదీ నుంచి హెచ్1బీ, హెచ్4 వీసా దరఖాస్తుదారులకు సోషల్ వెట్టింగ్‌ను అమెరికా ప్రారంభించిన సంగతి తెలిసిందే. దాంతో వీసా అపాయింట్‌మెంట్లలో జాప్యం ఎదురవుతోంది. ఎఫ్,జే,ఎం వంటి వీసాల పైనా ఈ ప్రభావం ఉంటుందని గూగుల్ నిపుణులు పేర్కొన్నారు. ఇప్పటికే అమెరికా వెలుపల ఉన్నవారి విషయంలో మాత్రం ఎలాంటి సూచనలు చేయలేదు. కాగా.. కొత్త వెట్టింగ్ విధానం వల్ల వీసా ఇంటర్వ్యూలను వచ్చే ఏడాది ఫిబ్రవరి-మార్చికి రీషెడ్యూల్ చేసినట్లు ఇటీవల అమెరికా ఎంబసీ అధికారులు వెల్లడించిన సంగతి తెలిసిందే. అయితే ఈ ప్రక్రియ మరింత ఆలస్యమవుతున్నట్లు తెలుస్తోంది. వీరి ఇంటర్వ్యూ తేదీలను ఇప్పుడు అక్టోబరు నెలకు వాయిదా వేసినట్లు మీడియా కథనాలు పేర్కొన్నాయి. వీసా దరఖాస్తుదారుల సోషల్ మీడియా ఖాతాలను క్షుణ్ణంగా స్క్రీనింగ్ చేసేందుకు అదనపు సమయం పడుతోందని, అందువల్లే ఇంటర్వ్యూలను వాయిదా వేస్తున్నట్లు అమెరికా అధికారులు చెబుతున్నారు. దీంతో దరఖాస్తుదారుల పరిస్థితి గందరగోళంలో పడింది. ఇప్పటికే అమెరికాలో ఉద్యోగాలు సాధించి.. ప్రయాణాల కోసం టికెట్లు బుక్ చేసుకున్నవారు ఇబ్బందులు పడుతున్నారు. ఈ క్రమంలో గూగుల్ అడ్వయిజరీ దీనిని సమర్థించేలా ఉంది. దీంతో వచ్చే ఏడాది వరకు ఉద్యోగులకు కష్టాలు తప్పేలా లేవు.

# జంగిల్ రాజ్ నుంచి బెంగాల్‌కు విముక్తి కల్పించాలి : మోదీ

**ఢిల్లీ, డిసెంబర్20:** జంగిల్ రాజ్ నుంచి బెంగాల్‌కు విముక్తి కల్పిం చాలని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ బెంగాల్‌లో ఆయన పర్యటించారు. పశ్చిమ బెంగాల్‌లోని తాహేర్‌పూర్‌కు వెళ్లారు. ప్రతికూల వాతావరణం కారణంగా హెలికాప్టర్ ల్యాండింగ్ సాధ్యం కాలేదు. కొంతసేపు హెలిప్యాడ్‌పై చక్కర్లు కొట్టి కోల్‌కతా విమానాశ్రయానికి చేరుకుంది. ప్రధాని విమానాశ్రయం నుంచే వర్చు వల్‌గా ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన బంకిం చంద్ర ఛట ర్జీకి నివాళులర్పించారు. వందేమాతరం బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా జరిగిన పోరాటానికి మంత్రమని, వందేమాతరాన్ని దేశ నిర్మాణానికి మంత్రంగా మార్చాలన్నారు. కేంద్ర ప్రభుత్వం దేశ పౌరులతో భుజం భుజం కలిపి నడుస్తోందని తెలిపారు. జీఎస్టీ బెంగాల్‌తో సహా దేశ వ్యాప్తంగా ప్రజలకు గొప్ప ఉపశమనం ఇచ్చిందని, దుర్గాపూజ, ఇత ర పండుగల సమయంలో దేశవ్యాప్తంగా ప్రజల చాలా ప్రయోజనం పొందారన్నారు. బెంగాల్‌లో చొరబాటుదారులకు టీఎంసీ నుంచి ర క్షణ లభిస్తోందని ఆరోపించారు. గంగానది బీహార్ మీదుగా బెంగాల్‌కు ప్రవహిస్తుందని, బీహార్ బెంగాల్‌కు మార్గం చూపిందని పేర్కొన్నారు. బెంగాల్‌ను జంగిల్ రాజ్ నుంచి విముక్తి చేయాలని పిలుపునిచ్చారు. తాను బెంగాల్ ప్రజలకు మనస్ఫూర్తిగా అంకితమయ్యానని రాష్ట్రానికి నిధుల కొరత లేదన్నారు. పశ్చిమ బెంగాల్‌లో అనేక అభివృద్ధి ప్రాజె క్టులు రాష్ట్ర ప్రభుత్వ వైఖరి కారణంగా పెండింగ్‌లో ఉన్నాయన్న ఆ యన.. బీజేపీని వ్యతిరేకించాలనుకుంటే టీఎంసీ వ్యతిరేకించవచ్చని, రాజకీయ లబ్ధి కోసం అభివృద్ధిని అడ్డుకోవడం అర్థరహితమన్నారు. బీజేపీకి ఒక అవకాశం ఇచ్చి, డబుల్ ఇంజిన్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని ప్రధాని మోదీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం బెంగా ల్ అభివృద్ధికి పూర్తిగా కట్టుబడి ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రధాని రూ.3200 కోట్ల విలువైన జాతీయ రహదారి ప్రాజెక్టులను ప్రారంభించారు. నదియా జిల్లాలోని జాతీయ రహ దారి-34లోని బర్జగులి-కృష్ణానగర్ సెక్షన్‌కు చెందిన 66.7 కిలోమీటర్ల పొడవైన 4వరుసల రహదారిని ప్రారంభించారు. ఉత్తర 24 పరగణాల జిల్లాలోని బరాసత్-బర్జగులి సెక్షన్‌కు చెందిన 17.6 కిలోమీటర్ల పొడవైన నాలుగు వరుసల రహదారికి శంకుస్థాపన చేశారు.

## పొగమంచు..ప్రతికూల వాతావరణం

## మోడీ హెలికాప్టర్ వెనక్కి మళ్లింపు

పశ్చిమ్ బెంగాల్ లోని ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా ప్రధాని నరేంద్ర మోదీ ప్రయాణిస్తున్న హెలికాప్టర్‌ను అధికారులు దారి మళ్లించారు . షెడ్యూల్ ప్రకారం, మోదీ శనివారం ఉదయం 10:30 గంటలకు నేతాజీ సుభాశ్ చంద్రబోస్ అంతర్జాతీయ విమానాశ్రయంలో దిగి 11:15 గంటలకు హెలికాప్టర్ ద్వారా తాహెర్‌పుర్‌కు చేరుకోవాల్సి ఉండగా.. పొగ మంచు అననుకూల వాతావరణం ఆటంకం కలిగించాయి. ఫలితంగా ఆయన అదే హెలికాప్టర్‌లో కోల్‌కతాకు తిరిగి వెళ్లాల్సి వచ్చింది. వాతావరణ పరిస్థితులు అనుకూలించే వరకూ మోదీ అక్కడే వేచి చూశారని అధికారులు తెలిపారు. దీంతో ఆయన పర్యటన ఆలస్యమైనట్టు పేర్కొన్నారు. నాదియా జిల్లాలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మోదీ పాల్గొని.. రూ.3,200 కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించాల్సి ఉంది. దీంతో పాటు ఎన్‌హెచ్-34లోని బరజగులి-కృష్ణానగర్ సెక్షన్‌లో 66.7 కి.మీ నాలుగు లేన్ల విస్తరణ, ఉత్తర 24 పరగణాల జిల్లాలో అదే రహదారిలోని 17.6 కి.మీ. బరసత్-బరజగులి సెక్షన్‌లో నాలుగు లేన్ల నిర్మాణానికి శంకుస్థాపనలు చేయాల్సి ఉంది. ఈ ప్రాజెక్ట్‌లు కోల్‌కతా, సిలిగురి(ఐనీ÷ఖజీబిజీ జీనిటి ÷ూత్గి÷తిణబీసతి) మధ్య కీలక అనుసంధాన లింకులుగా పనిచేయనున్నాయి. అయితే.. ప్రతికూల వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో ఆయన అక్కడకు వెళ్లలేకపోయారు. ప్రత్యామ్నాయంగా రోడ్డు మార్గాన వెళ్లాలనుకున్నా.. ఇతర షెడ్యూళ్లకు అంతరాయం కలిగే అవకాశం ఉంది. దీంతో.. విమానాశ్రయంలోనోని వీఐపీ లాంచ్ నుంచే వర్చువల్(÷ఎతిసబిబీజీ)గా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు మోదీ. ఈ పర్యటన ముగిశాక రెండు రోజుల పాటు అస్సామ్‌కు వెళ్లనున్నారు.



సంపాదకీయం

# గ్రామాల బలోపేతం లక్ష్యం కావాలి!

తెలంగాణ పంచాయితీ ఎన్నికలు ముగిసాయి. ఈ ఎన్నికలతోనే ఇంకా అయిపోలేదు. మున్ముందు మరోమారు జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు జరగాల్సి ఉంది. నిజానికి అన్నీ కలిపి ఒకే దఫాలో నిర్వహించి ఉంటే ఖర్చులు కలిసి వచ్చేవి. జమిలిగా నిర్వహించడం ద్వారా ఖర్చులు తగ్గించుకోవచ్చు. కానీ అలా జరగడం ఏ పార్టీకి ఇష్టం లేదు. అలా జరిగివుంటే ఖాజానాపై భారం తగ్గేది. కానీ రాజకీయ పార్టీలకు ముఖ్యంగా అధికార పార్టీకి వరుస ఎన్నికలు జరపడం ఇష్టం. ఎన్నికలు జరిపి పాలకవర్గాలను ఎన్నిక చేయడం ముఖ్యం కాదు. ఎన్నికల్లో తమవారిని ఎన్నుకోవడం వీరికి ముఖ్యం. ఎవరు అధికారంలో ఉన్నా ఇదే చేస్తారు. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అదే చేసింది. అప్పుల్లో కూరుకు పోయిన రాష్ట్రం అప్పుల నుంచి బయటపే అవకాశాలను వదులు కుంటుందనడానికి ఇదో నిరద్శనం. ఒకే విడతలో ఎన్నికల నిర్వహణ వల్ల అటు ప్రజలకు, ఇటు అధికారులకు కలసి వచ్చేది. కానీ ఇప్పుడు మళ్లీ మండల, జడ్పీ ఎన్నికలతో పాటు మున్సిపల్ ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది. మొత్తంగా ఇటీవలి పంచాయితీ ఎన్నికల్లో ప్రజల తీర్పు ఎలా ఉన్నా ఓటేయడానికి భారీగా తరలి వచ్చారు. దీంతో దాదాపు కొన్నిచోట్ల 90శాతం కూడా ఓటింగ్ దాటింది. ప్రజలు కూడా తెలివి మీరారు. అందరి వద్దా డబ్బులు తీసుకుని వేయాల్సిన వారికి ఓటేశారు. నిలదీస్తే ఒట్లు పెట్టుకుని పక్కకు జరిగారు. మీకూ ఓటేశామని బాసలు చేశారు. కొందరు ఓటమిని తట్టుకోలేక తమ డబ్బులు వాపస్ ఇవ్వాలని ఊరంతా తిరిగారు. ప్రజలు మాత్రం ఎవరి వద్ద డబ్బులు తీసుకున్నా...తాము కోరుకున్న వారికే ఓటు వేసి తీర్పునిచ్చారు. అయితే అధికారంలో కాంగ్రెస్ పార్టీ ఉండడంతో సహజంగానే కాంగ్రెస్ పార్టీ బలపర్చిన వారికే ఎక్కువ ఓట్లు పడ్డాయి. ఎక్కువమంది వారే గెలిచారు. రాష్ట్రంలో తాజాగా ముగిసిన మూడు దశల స్థానిక సంస్థల ఎన్నికలు ఈ ఫలితాలనే వెల్లడించాయి. ఇవి కేవలం రాజకీయ గెలుపోటముల లెక్కలుగానే చూడాలి. ఓ రకంగా చెప్పాలంటే పార్టీ, అభ్యర్థి, డబ్బులు ఈ మూడూ ఎన్నికల్లో ప్రభావితం చేశాయి. తెలంగాణ సామాన్య ప్రజాజీవన ప్రమాణంపై ప్రజలు ఇచ్చిన స్పష్టమైన తీర్పు అని చెప్పడానికి లేదు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ మద్దతు పొందిన సర్పంచ్ అభ్యర్థులు సుమారు 7 వేల పంచాయతీల్లో విజయం సాధించడం ఇందుకు నిదర్శనం. గతంలో ఎప్పుడూ లేనంతగా పంచాయితీల్లో డబ్బులు వెదజల్లారు. ఒక్కో గ్రామంలో 50లక్షల వరకు ఖర్చు పెట్టిన వారు ఉన్నారు. ఈ ప్రజా తీర్పు ఫలితాల్లోనే కాదు, ఎన్నికల పక్రియలోనూ ప్రతిబింబించింది. స్థానిక సంస్థల ఎన్నికలు పార్టీ గుర్తులతో జరగవు. అయినా జనం డబ్బులకే ఓటేశారు. ఎందుకంటే ఎప్పుడూ లేని విధంగా గ్రామాల్లో కూడా సర్పంచ్ అభ్యర్థులు సొంత మేనిఫెస్టోనే ప్రచారం చేశారు. అయితే ఓటును సద్వినియోగం చేసుకోవాలన్న ప్రజాస్వామ్య ఆకాంక్ష ప్రజల్లో కనిపించింది. పార్టీ గుర్తులు లేకుండా జరిగిన ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ ఏడు వేల పంచాయతీల్లో గెలవడం కారణంగా ఇక పంచాయితీలను బలోపేతం చేయడం ద్వారా ప్రజా తీర్పును గౌరవించాలి. పంచాయితీలు ఆర్థికంగా బలపడేలా చేయాలి. ప్రజలు పార్టీ గుర్తుకు కాదు, పాలనకు ఓటు వేశారు. స్థానిక సంస్థలు అధికార విస్తరణకు కాదు, ప్రజల స్వయం పాలనకు వేదికలని గుర్తించాలి. ఇకపోతే ఎన్నికల్లో అనేక అంశాలు ప్రభావం చూపుతాయి. అది అధికార పార్టీకి ఎప్పుడూ అనుకూలంగా ఉంటుంది. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అమలుచేస్తోన్న ఆరు గ్యారెంటీల్లో మహాలక్ష్మి, గృహజ్యోతి, రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు వంటి పథకాలు కూడా ఓటర్లపై ప్రభావం చూపి ఉంటాయి. . ఉచిత బస్సు ప్రయాణం, రూ.500లకే గ్యాస్ సిలిండర్లు, ఉచిత విద్యుత్... వంటివి మహిళలను ప్రభావితం చేసే పథకాలు. అందువల్ల ఈ ఎన్నికల్లో మహిళలు అత్యదికంగా ఓటేశారు. గృహజ్యోతి, ఉద్యోగ భర్తీలు వంటి ప్రచారాలు కూడా కలసి వచ్చాయి. రైతు భరోసా, సన్నవడ్లకు బోనస్ వంటివి అన్నదాతలో కొంత ధైర్యాన్ని నింపి ఉంటాయి. పేదవారికి ఇందిరమ్మ ఇళ్లు, సన్నబియ్యం పంపిణీ వంటివి కూడా ప్రభావం చూపాయి. రేషన్ బియ్యం అంటే ముక్కిన బియ్యం కాకుండా కిలో రూపాయికే సన్నబియ్యం ఇవ్వడం కూడా కలసి వచ్చింది. అయితే ఇందులో కేంద్ర ప్రభుత్వ వాటానే హెచ్చుగా ఉన్నా, సామాన్య ప్రజలకు ఇది బోధపడదు. నిజానికి నీళ్లు, నియామకాలు అన్న ట్యాగ్ లైన్‌తో ఏర్పడ్డ తెలంగాణ మరోమారు వంచనకు గురయ్యింది. గత ప్రభుత్వ పదేళ్ల పాలనలో పెరిగిన అప్పులు, పెండింగ్ ప్రాజెక్టులు... ఈ భారాన్ని నేటి ప్రభుత్వం మోస్తూనే ఉంది. అలాగని ఈ ప్రభుత్వం కూడా అప్పులు చేయకుండా మడికట్టుకుని కూర్చో లేదు. ఉచిత పథకాలను రద్దు చేస్తే ఎక్కడ ఉద్యోగం ఊడుతుందో అన్న భయంతో ఉచితాలకే పెద్దపీట వేస్తున్నారు. దీంతో అప్పుల భారం మరింత పెరుగుతూ పోతోంది. నేడు ప్రతి గ్రామం ప్రగతి పథంలో నడవాలంటే పంచాయితీలు బలపడాలి. పంచాయితీల్లో పన్నుల వసూళ్లపైనే కాకుండా స్వయం సమృద్ధి సాధించేలా పాలన సాగించాలి. గ్రామపాలనకు అర్థం మారాలి. సర్పంచ్‌లు కేంద్రంగా కార్యకలాపాలు సాగాలి. ధాన్యం సేకరణ మొదలు, నీటి సరఫరా, విద్యుత్ వినియోగం, ఉచిత విద్యుత్‌పై అజమాయిషీ వంటి అనేక విషయాలు గ్రామ సర్పంచ్‌లకు తెలిసేలా జరగాలి. అభివృద్ధి సంక్షేమంలో వారిని బాధ్యులను చేయడం ద్వారా గ్రామ స్వరాజ్యానికి పునాది వేయాలి.



కంచర్ల అచ్యుత్ రావు
ఎడిటర్

# రాంజీ బిల్లు వల్ల పేదలకు ఉపయోగం లేదు

- పాత పద్ధతిలోనే ఉపాధి హామీ కొనసాగాలి
- సిపిఎం నేత బివి రాఘవులు డిమాండ్

**విజయవాడ,డిసెంబర్20 :**



కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన జీరాంజీ బిల్లు వల్ల పేదలకు ఎటువంటి ఉపయోగమూ లేదని సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు అన్నారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై దేశ వ్యాప్తంగా ఆందోళనలు నిర్వహిస్తామన్నారు. గతంలో ఉన్న ఉపాధిహామీ చట్టాన్ని రద్దుచేసి కొత్తగా జీరాంజీ పథకాన్ని తీసుకొచ్చారని కేంద్ర ప్రభుత్వం తీరుపై విమర్శలు గుప్పించారు. దీనిలో కార్మికులకు గానీ, రాష్ట్రాలకు గానీ ఎటువంటి హక్కులూ లేవన్నారు. గతంలో కనీసం 100 రోజులు పని పేరుతో 50 రోజులన్నా కార్మికులకు ఉపాధి లభించేదని.. ఇప్పుడు కేంద్రం దయాదాక్షిణ్యాలపై ఉండేలా చేశారని విమర్శించారు. ఉపాధి హామీ పథకం వ్యవసాయ పనులకు ఆటంకమని చెబుతున్నారని.. అలాంటిదేమీ లేదని అనేక నివేదికలు, పరిశోధనలు బయటపెట్టాయని రాఘవులు తెలిపారు. గ్రామీణ పేదలు, వ్యవసాయ కార్మికుల శ్రమను కార్పొరేట్లు దోచుకునేందుకు ఈ పథకం ఉపయోగపడుతుం దన్నారు. పథకంలో నిధుల వాటా గతంలో కేంద్రానికి 90 శాతం రాష్ట్రానికి 10 శాతం వాటా ఉండేదని.. కానీ, ఇప్పుడు 60:40 శాతంగా మార్చి, రాష్ట్రాలపై భారం మోపుతున్నారని కేంద్ర ప్రభుత్వం తీరును ఎండగట్టారాయన. ఆకలిచావులు, వలసలు నివారించేందుకు ఉపయోగపడిన ఈ చట్టాన్ని రద్దు చేయడం వల్ల మళ్లీ ఆకలిచావులు పెరిగే ప్రమాదం ఉందని రాఘవులు ఆందోళన వ్యక్తం చేశారు. పథకానికి నిధుల కేటాయింపు డిమాండ్‌ను బట్టి కాకుండా.. రాజకీయ అవసరాలకు తగిన విధంగా కేటాయించేలా నిబంధనలు రూపొందించారని రాఘవులు విమర్శించారు. గతంలో కేంద్రం ముందుగానే నిధులు ఇచ్చేదని.. ఇప్పుడు పనిచేసిన తరువాత బిల్లు ఇచ్చేలా పథకాన్ని ప్రవేశపెట్టారన్నారు. ఉపాధి కల్పనలో ఆలస్యమయితే గతంలో కేంద్రమే పెనాల్టీ చెల్లించేదని.. ఇప్పుడు ఆ బాధ్యతను రాష్ట్రం మీదకు నెట్టేశారని వివరించారు. ఈ అంశంపై రాష్ట్రంలో అధికారంలో ఉన్న టిడిపి మాట్లాడటం లేదని, ప్రతిపక్షంలో ఉన్న వైసీపీ కూడా గట్టిగా ప్రశ్నించడం లేదని రాఘవులు విమర్శించారు. సెలక్టు కమిటీకి పంపించాలని చెప్పి వైసీపీ చేతులు ముడుచుకు కూర్చుందని.. ఈ రెండు పార్టీలు మోడీని చూసి భయపడుతున్నాయన్నారు. రాష్ట్రంలో ఉన్న మూడు పార్టీలు మోడీతో అనుసరిస్తున్న తీరువల్ల రాష్ట్రానికి తీవ్రనష్టం వాటిల్లుతుందని రాఘవులు ఆందోళన వ్యక్తం చేశారు. రాయలసీమకు అనువుగా ఉండేలా పారిశ్రామిక పాలసీని మార్చాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని రాఘవులు డిమాండ్ చేశారు. రాయలసీమ ప్రాంతంలో గ్రీన్‌ఫీల్డ్ ఇండస్ట్రియల్, ఎలక్ట్రానిక్స్ సిటీ నిర్మించాలన్నారు. అక్కడ పరిశ్రమలకు అనువైన వాతావరణం కూడా ఉందని చెప్పారు.

# సంక్రాంతి కల్లా 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ





- ఇప్పటికే 28లక్షల34 వేల మెట్రిక్ టన్నులు పూర్తి
- మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడి

**విజయవాడ,డిసెంబర్20 :**

రాష్ట్ర వ్యాప్తంగా నేటి వరకు 28లక్షల34 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించామని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. సంక్రాంతి కల్లా 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాలని లక్ష్యంగా పెట్టుకొని ముందుకు సాగుతున్నామని స్పష్టం చేశారు. కృష్ణా జిల్లాలోని తోట్లవల్లూరు మండలంలో మంత్రి నాదెండ్ల మనోహర్ శనివారం పర్యటించారు. పామర్రు ఎమ్మెల్యే కుమార్ రాజాతో కలిసి తోట్లవల్లూరు గ్రామంలోని రైతులతో ముఖాముఖి కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోత కోసి కుప్ప నూర్పుడి చేస్తున్న రైతులు.... కల్లాల్లో ధాన్యం ఆరబోసిన రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. రైతు సమస్యలను తెలుసుకునేందుకు క్షేత్ర స్థాయిలో పర్యటిస్తున్నామని తెలిపారు. రైతుకు మేలు జరగాలని కూటమి ప్రభుత్వం అనేక సంస్కరణలు తీసుకువచ్చిందన్నారు. పొరపాట్లు జరిగితే సరిదిద్దుకుంటామని.. అవి పునరావృత్తం కాకుండా చర్యలు తీసుకుంటామని వెల్లడిరచారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ఎప్పటికప్పుడు రైతాంగ సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కరిస్తున్నామన్నారు. రికార్డు స్థాయిలో కృష్ణా జిల్లాలో మొట్టమొదటి సారి 11 ట్రైన్లు పెట్టి ధాన్యం ఇతర జిల్లాలకు తరలించారని తెలిపారు. జిల్లాలో మిల్లుల సామర్థ్యం తక్కువగా ఉండడంతో రాష్ట్రంలో 106 మిల్లుల నిర్వాహకులు కృష్ణాజిల్లాలో ధాన్యం కొనుగోలు చేసేలా వేసులుబాటు కల్పించామని చెప్పారు. భారీ ఎత్తున జరిగిన ధాన్యం సేకరణ కార్యక్రమాన్ని రైతాంగాన్ని వివరించాలని ముఖాముఖి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ధాన్యం రైతులు ప్రభుత్వానికి అమ్మితే కనీస మద్దతు ధర తప్పక అందుతుందని స్పష్టం చేశారు. ధాన్యం కొనుగోలులో రైతుకు సహాయంగా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుందని అన్నారు. 24 గంటల్లోపే విక్రయించిన ధాన్యం నగదును రైతు ఖాతాలో జమ చేశామని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు.

# గుంటూరు జిల్లా రైల్వే డివిజన్ పరిధిలో అభివృద్ధి



- శంకర్ విలాస్ వంతెన రైల్వే ట్రాక్ పై పాత వంతెన కూల్చివేత
- కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్

**గుంటూరు,డిసెంబర్20 :**

గుంటూరు జిల్లా రైల్వే డివిజన్ పరిధిలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయని కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ సహాయ మంత్రి, గుంటూరు ఎంపీ పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. శంకర్ విలాస్ వంతెన రైల్వే ట్రాక్ పై ఉన్న పాత వంతెనను కూల్చివేసే పనులను ఒక ఏజెన్సీకి అప్పగించినట్లు చెప్పారు. ఈ పనులు పూర్తి కావడానికి 6 రోజుల సమయం పడుతుందని అధికారులు అంచనా వేశారన్నారు. అలాగే, ఫ్లై ఓవర్ నిర్మాణానికి పెండిరగ్‌లో ఉన్న భూ సేకరణ పక్రియను వేగవంతం చేస్తామని మంత్రి పెమ్మసాని హామీ ఇచ్చారు. నందివెలుగు వంతెన పనులను త్వరగా పూర్తి చేసి ఆగస్టు నెలలో ప్రారంభించనున్నట్లు పెమ్మసాని వెల్లడిరచారు. పలకలూరు, ఇన్నర్ రింగ్ రోడ్ ఆర్‌ఓబీల నిర్మాణ పనులు ఫిబ్రవరి, మార్చి నెలల్లో మొదలవుతాయని తెలిపారు.గుంటూరు శ్యామలా నగర్ వద్ద ఆర్‌ఓబీ కోసం అడ్డంగా ఉన్న నిర్మాణాలను తొలగించాల్సి ఉందని, దీనిపై యజమానులతో చర్చలు జరుపుతామని కేంద్ర మంత్రి చెప్పారు. గుంటూరు శివారులోని మొండి గేటు వద్ద డ్రెయినేజీ వ్యవస్థ కోసం రూ.6 కోట్లతో పనులు చేపడుతున్నట్లు వివరించారు.అలాగే, గుంటూరు రైల్వే స్టేషన్ అండర్ పాస్‌లోకి వర్షపు నీరు చేరకుండా అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని పెమ్మసాని తెలిపారు. తెనాలిలో వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఆపేందుకు ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ కోరిక మేరకు అధికారులు సానుకూలంగా స్పందించారని పెమ్మసాని పేర్కొన్నారు.ఈ అభివృద్ధి పనులతో గుంటూరు జిల్లా రవాణా వ్యవస్థ మరింత బలోపేతమవుతుందన్న నమ్మకం వ్యక్తం చేశారు. కేంద్రమంత్రి నిర్వహించిన సమావేశంలో స్థానిక ఎమ్మెల్యేలు, రైల్వే అధికారులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ రహిత స్వర్ణాంధప్రదేశ్‌లో ప్రజలు భాగం కావాలి

- స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో మంత్రి డోలా



**ఒంగోలు,డిసెంబర్20:**

ప్లాస్టిక్ రహిత స్వర్ణాంధప్రదేశ్‌లో ప్రజలంతా భాగస్వాములు కావాలని మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి సూచించారు. శనివారం పొన్నలూరులో స్వచ్ఛాంధ్ర ` స్వర్ణాంధ్ర కార్యక్రమంలో మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి, కలెక్టర్ పి. రాజబాబు పాల్గొన్నారు. గ్రామంలో రూ.65 లక్షల విలువైన రోడ్లు, సైడ్ కాలువల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి డీబీవీ స్వామి మాట్లాడారు. ప్రజల భాగస్వామ్యంతో పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన, ఆర్థికంగా అభివృద్ధి చెందిన రాష్ట్రాన్ని నిర్మించడమే సీఎం చంద్రబాబు లక్ష్యమని వ్యాఖ్యానించారు. విద్యార్థుల్లో వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్యకరమైన అలవాట్లు పెంపొందించేందుకు ఏపీ వ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా ముస్తాబు కార్యక్రమం నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ముస్తాబు కార్యక్రమాన్ని అనకాపల్లి జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ పాఠశాలలో సీఎం చంద్రబాబు లాంఛనంగా ముస్తాబు కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని చెప్పుకొచ్చారు. గ్రామాల్లో పచ్చదనం, పరిశుభ్రతకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని తెలిపారు. పరిసరాల పరిశుభ్రత సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి పేర్కొన్నారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం | విజయనగరం | విశాఖపట్నం
ఆదివారం 21 డిసెంబర్ 2025




తాళ్లపాలెం సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థినులతో

# సిఎం చంద్రబాబు మాటామంతి

**అనకాపల్లి, డిసెంబర్ 20 (మనసు లో మాట):** జిల్లా లోని కశింకోట మండలం తాళ్ళపాలెం రెసిడెన్షియల్ పాఠశాలలో శనివారం ముస్తాబు కార్నర్ ను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పరిశీలించారు. ఈ సందర్భంగా సిఎం చంద్రబాబు మాట్లడుతూ రాష్ట్రవ్యాప్తంగా అన్ని పాఠశాలలు, రెసిడెన్షియల్ స్కూళ్లలో ముస్తాబు కార్యక్రమం ఇవాల్టి నుంచే అమలుకు నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు. విద్యార్థుల్లో వ్యక్తిగత పరిశుభ్రత పట్ల అవగాహన పెంచేలా ముస్తాబు కార్యక్రమాన్ని కూటమి ప్రభుత్వం చేపట్టడం జరిగిందన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో సైతం అమలు చేసేలా కార్యాచరణ చేపట్టాలన్నారు. విద్యార్థులకు వ్యక్తిగత శుభ్రత, మంచి అలవాట్లు, ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ పెంచేలా ముస్తాబు కార్యక్రమం రూపకల్పన చేయడం జరిగిందని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పేర్కొన్నారు.

# ప్రజల భాగస్వామ్యం ఉంటేనే ఏవైనా శాశ్వతంగా నిలుస్తాయి

## స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు






**అనకాపల్లి, డిసెంబర్ 20 (మనసు లో మాట):** ప్రజల భాగస్వామ్యం ఉంటేనే ఏ కార్యక్రమైన శాశ్వతంగా నిలుస్తుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. కశింకోట మండలం తాళ్ళపాలెం లో శనివారం స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పారిశుధ్య కార్మికులతో కలిసి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయన వెంట రాష్ట్ర మంత్రి నారాయణ, జిల్లా ఇంచార్జి మంత్రి కొల్లు రవీంద్ర, శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ సహా ప్రజా ప్రతినిధులు, వివిధ కార్పోరేషన్ల ఛైర్మన్లు, అధికారులు ఉన్నారు. పారిశుధ్య కార్మికులతో సీఎం చంద్రబాబునాయుడు కాసేపు ముచ్చటించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునే విషయంలో ప్రజల నుంచి సహకారం ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. అలాగే ఇంట్లో పనికి రాని వస్తువులను తీసుకుని నిత్యావసరాలు ఇచ్చే స్వచ్ఛ రథాన్ని సీఎం చంద్రబాబు పరిశీలించి, స్వచ్ఛ రథాలు ఉపయోగపడు తున్నాయా అని స్థానికులను ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు. అనంతరం కంపోస్ట్ తయారీ యార్డ్ ను సీఎం చంద్రబాబు సందర్శించారు. చెత్తను కాంపోస్ట్ గా తయారీ చేసి రైతులకు ఎరువులను అందిస్తున్న కంపోస్ట్ యూనిట్ ద్వారా అందించే ఎరువులు రైతులకు ఉపయోగపడు తున్నాయా అని ఓ రైతును అడిగి సిఎం చంద్రబాబు తెలుసుకోవడం జరిగింది. ఈ ఎరువు వల్ల దిగుబడి కూడా పెరిగిందని స్థానిక రైతు చెప్పారుఅనంతరం ప్రజా వేదిక వద్ద పరిశుభ్రతా ప్రమాణాలు పాటిస్తామని సభికులతో ప్రతిజ్ఞ చేయించారు. తదనంతరంఉత్తమ తీరు కనబర్చిన పారిశుధ్య కార్మికులకు మొమెంటోలు అందజేసి సీఎం చంద్రబాబు సత్కరించారు. అంతకుముందు సాలిడ్ వేస్ట్ ప్రాసెసింగ్ నిర్వహించేందుకు స్వయం సహాయక సంఘాల ద్వారా ఎస్వీడబ్ల్యూతో స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్, పంచాయతీరాజ్, సెర్ప్ మధ్య సీఎం సమక్షంలో ఎంఓయూ చేయడం జరిగింది.దేశానికే స్ఫూర్తినిచ్చేలా స్వచ్ఛభారత్ కార్యక్రమం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ దేశానికి స్ఫూర్తినిచ్చేలా స్వచ్ఛభారత్ కార్యక్రమం నడుస్తోందన్నారు. ప్రజల భాగస్వామ్యముతో ఏ కార్యక్రమం చేసినా అది శాశ్వతంగా ఉంటుందని, ప్రజల జీవన ప్రమాణాల్లో మార్పు వస్తుందన్నారు. పరిసరాల పరిశుభ్రతే కాదు, ఆలోచనలు కూడా స్వచ్ఛంగా ఉండాలని ఆయన హితువు పలికారు. ఈ స్వచ్ఛ ఉద్యమంలో ముందుండి నడిపించేది పారిశుధ్య కార్మికులేని వారికి కృతజ్ఞతలు తెలపారు. సర్క్యులర్ ఎకానమీ పాలసీ తెచ్చి రీ సైక్లింగ్ చేపట్టామన్నారు. ఇళ్ల వద్దే చెత్తను కార్మికులు సేకరిస్తున్నారని, తడి, పొడి చెత్తను వేరు చేస్తున్నారన్నారు. ప్రజలు కూడా వేర్వేరుగా చెత్తను అందిస్తున్నారని తెలిపారు. భావితరాల కోసం చేసే కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలన్నారు. స్వచ్ఛ రథాలు తీసుకొచ్చాం. ప్లాస్టిక్, బాటిళ్లు వంటి వాటిని తీసుకుని వాటికి విలువకు సరిపడా సరుకులు అందిస్తున్నారు.వేస్ట్ నుంచి సంపద కలుగుతోంది, ఇది చాలా సంతోషమన్నారు.
చెత్తను కంపోస్ట్ గా తయారు చేసి రైతులకు విక్రయిస్తున్నారు. గతంలో ఎక్కువ రసాయనాలు వాడే రైతులు, ఇప్పుడు కంపోస్ట్ ఎరువులు వాడుతున్నామని రైతులు చెప్తున్నారని పేర్కొన్నారు. పారిశుధ్య కార్మికులే నిజమైన స్వచ్ఛ సేవకులు. వారి భద్రతకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. స్వచ్ఛాంధ్ర సాకారం కాకుండా స్వర్ణాంధ్ర సాకారం కాదు. అందుకే వారికి అవార్డులు ఇచ్చి గౌరవిస్తున్నామన్నారు. కాగా 175 నియోజకవర్గాల్లో జూన్ 2026 నాటికి రాష్ట్రాన్ని ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా చేద్దామని పిలుపు నిచ్చారు.జనవరి 26 కు రోడ్డుపై వేస్ట్ అనేది కనబడకుండా టార్గెట్ పెట్టుకున్నాం. ప్రస్తుతం 25 ప్రాంతాల్లో స్వచ్ఛ రథాలు పని చేస్తున్నాయి. వీటి ద్వారా పొడి చెత్తను సేకరిస్తున్నాం. వీటి సంఖ్య 100 కు త్వరలోనే పెంచి మరిన్ని అందుబాటులోకి తెస్తామని అన్నారు.పట్టణ ప్రాంతాల్లో 5 లక్షల ఇళ్లల్లో హెం కంపోస్ట్ తయారు చేయాలని టార్గెట్టుగా పెట్టుకున్నాం. ఇది 3.91 లక్షల ఇళ్లలో ఇది జరుగుతోంది. అలాగే రూరల్ ప్రాంతంలో 10 లక్షల ఇళ్లల్లో హెం కంపోస్ట్ తయారు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారుఇదిలావుంటే
ఇంటి వద్దే కూరగాయలు పండించుకుని తింటే ఆరోగ్యంగా ఉంటారన్నారు. ప్రతీ ఇంటికి మరుగుదొడ్డి ఉండాల్సిందే. అన్ని గ్రామాలు ఓడీఎఫ్ గా ఉండాలి. మరుగుడొడ్లు కట్టుకుని వినియోగించుకోవాలన్నారు. గతంలో ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ గురించి తను మాట్లాడాను. కానీ ఇప్పుడు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ గురించి మాట్లాడుతున్నా. కార్యాలయాల చుట్టూ తిరగకుండా సేవలు ఆన్ లైన్ ఉంచి సుపరిపాలనకు శ్రీకారం చుడుతున్నామన్నారు. ప్రభుత్వ సేవలు ఎంత వేగంగా ప్రజలకు అందించడం,పాలన ఎలా ఉండాలో ఏపీని చిరునామా గా మార్చుతామన్నారు. మిత్రుడు పవన్ కళ్యాణ్, ప్రధాని, తను ప్రజలకు మాటిచ్చాం. సూపర్ 6 అమలు చేసి మీ రుణం తీర్చుకున్నామని సిఎం చంద్రబాబునాయుడు పేర్కొన్నారు.



సిఎం చంద్రబాబు జెండా ఊపి

# స్వచ్ఛ రథాలు ప్రారంభం

**- పారిశుధ్య కార్మికులకు శాలువా, మెమోంటో లతో సత్కారం**

**అనకాపల్లి, డిసెంబర్ 20 (మనసు లో మాట):** అనకాపల్లి జిల్లా లోని తాళ్ళపాలెంలో శనివారం నిర్వహించిన స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్తగా ప్రవేశపెట్టిన స్వచ్ఛ రథాలను జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం స్వచ్ఛ భారత్ మిషన్ 2.0 అభివృద్ధి పనుల్లో భాగంగా ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ యూనిట్లు, ఫీకల్ స్లెడ్జ్ శుద్ధి ప్లాంట్లు, గోబర్ దన్ ప్లాంట్లు, గ్రే వాటర్ నిర్వహణ నిర్మాణాలు వంటి రూ.68.25 కోట్లతో చేపట్టిన పనులకు ప్రజాప్రతినిధులతో కలిసి శంకుస్థాపన చేశారు. ప్రజావేదిక సభలో ప్రజలను ఉద్దేశించి ముఖ్యమంత్రి ప్రసంగించారు.

**పారిశుధ్య కార్మికులకు అత్యంత గౌరవప్రదమైన స్థానం కల్పించిన సిఎం చంద్రబాబు..**

అనకాపల్లి జిల్లాలో నిర్వహించిన స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం లో పారిశుధ్య కార్మికులకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అత్యంత గౌరవాన్ని అందించారు. తొలుత పారిశుధ్య కార్మికులతో నడిచి వెళ్లి తడి, పోడి చెత్త కంపోస్ట్ యార్డు ను పరిశీలించారు. అనంతరం జరిగిన సభావేదిక పై పారిశుధ్య కార్మికులను సిఎం చంద్రబాబు కు ఇరుప్రక్కల కూర్చోబెట్టి కొని సముచిత స్థానం కల్పించారు. తదనంతరం వారిని శాలువా, మెమోంటోలతో స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సత్కరించడం జరిగింది. ఈ పరిణామాలు అన్ని చూసి సిఎం చంద్రబాబు పై పలువురు ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర మంత్రి నారాయణ, జిల్లా ఇంచార్జి మంత్రి కొల్లు రవీంద్ర, శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ సహా ప్రజా ప్రతినిధులు, వివిధ కార్పోరేషన్ల ఛైర్మన్లు, అధికారులు పాల్గొన్నారు.













ఉగ్గినపాలెం హెలిప్యాడ్ లో ముఖ్యమంత్రి కి

# ఘన స్వాగతం

**అనకాపల్లి, డిసెంబర్ 20 (మనసు లో మాట):** అనకాపల్లి జిల్లా పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి ప్రజా ప్రతినిధులు, అధికారులు శనివారం ఘన స్వాగతం పలికారు. కశింకోట మండలం ఉగ్గినపాలెం జాతీయ రహదారికి ఆనుకొని ఉన్న ప్రయివేట్ లే అవుట్ లో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్ద రాష్ట్ర శాసనసభ స్పీకర్ అయ్యన్న పాత్రుడు, జిల్లా ఇంచార్జి మంత్రి మరియు రాష్ట్ర భూగర్భ గనులు, ఎక్సయిజ్ మంత్రి కొల్లు రవీంద్ర, రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగురు,రాష్ట్ర హెూంశాఖ మంత్రి వంగలపూడి అనిత, జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్, జిల్లా ప్రత్యేక అధికారి గిరీషా పి ఎస్, స్థానిక అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, జాయింట్ కలెక్టర్ ఎం జాహ్నవి, జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా రాష్ట్ర స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పట్టాభి రామ్, టీచర్స్ ఎమ్మెల్సీ, యలమంచిలి, పెందుర్తి, వి మాడుగుల, చోడవరం ఎమ్మెల్యే లు, సుందరపు విజయ కుమార్, పంచకర్ల రమేష్, బండారు సత్యనారాయణమూర్తి, ఉమ్మడి విశాఖ జిల్లాల డిసిఎంఎస్ చైర్మన్ కోట్ని బాలాజీ, వివిధ రాష్ట్ర కార్పొరేషన్ల చైర్మన్లు పీలా గోవింద సత్యనారాయణ, మళ్ళ సురేంద్ర, మాజీ ఎమ్మెల్సీ బుద్ద నాగజగదీష్, ఎంపీ సిఎం రమేష్, ఇతర అధికారులు, పలువురు నాయకులు స్వాగతం పలికి పుష్ప గుచ్చాలను అందించారు.











## నేడు మునగపాక బొడ్డేడ ప్రసాద్ క్యాంపు కార్యాలయంలో

# జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

**మునగపాక, డిసెంబర్ 20, మనసులో మాట..** మునగపాకలో బొడ్డేడ ప్రసాద్ క్యాప్ కార్యాలయంలో కేక్ కటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. ముందుగా మీ గ్రామంలో కార్యకర్తలతో కలిసి జగన్మోహన్ రెడ్డి జన్మదినోత్సవ కేక్ కటింగ్ చేసి అందరూ పంచుకొని ఆ తర్వాత 11:00 గంటలకు మునగపాక రావాల్సిందిగా కోరుచున్నాను. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎలమంచిలి అసెంబ్లీ నియోజకవర్గం సమన్వయకర్త మరియు మాజీ శాసనసభ్యులు కరణం ధర్మశ్రీ , అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గం సమన్వయకర్త బొడ్డేడ ప్రసాద్ ముఖ్య అతిథులుగా విచ్చేయుచున్నారు . కావున మీరు మరియు మీ గ్రామంలో ఉన్నటువంటి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు ప్రతి ఒక్కరూ కూడా విచ్చేసి జన్మదినోత్సవ వేడుకల్లో భాగస్వాములై కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా అచ్చియ్య నాయుడు విజ్ఞప్తి చేశారు.

# ధ్యానం పై శిక్షణ





**నక్కపల్లి డిసెంబర్ 20 మనసులో మాట..** నక్కపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం సాయంత్రం డిసెంబర్ 21 ప్రపంచ ధ్యాన దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థులకు ధ్యానంపై శిక్షణా తరగతులు నిర్వహించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం శివయ్య ఆధ్వర్యంలో వేంపాడు ఆయుష్ యోగా ఇన్‌స్ట్రక్టర్ డి. రాంబాబు, ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఎలమంచిలి యోగా గురు ఎ.గంగాధర్ డిగ్రీ విద్యార్థులకు ప్రాణాయామం, భస్త్రిక, కపాల భాతి, ధ్యానంపై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ శివయ్య మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే యోగా ధ్యానం నేర్చుకోవడం వల్ల భవిష్యత్తులో ఎటువంటి అనారోగ్యాలు దరి చేరవని అన్నారు. ధ్యానం వల్ల పిల్లలకు మానసిక ప్రశాంతత కలిగి జ్ఞాపకశక్తి పెరుగుతుందన్నారు. యోగా శిక్షకులు రాంబాబు, గంగాధర్ మాట్లాడుతూ కోపాన్ని నియంత్రించేందుకు ధ్యానం ఉపకరిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో వేంపాడు ఆయుష్ డాక్టర్ కె. రఘు, ఫార్మసిస్ట్ రామకృష్ణ, డిగ్రీ కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

## మాడుగులలో ఘనంగా మేలుకొలుపులు



**వి మాడుగుల డిసెంబర్ 20 (మనసులో మాట)..** ధనుర్మాసం పుణ్య దినాలను పురస్కరించుకొని మండల కేంద్రమైన మాడుగులలో భక్తులు మేలుకొలుపు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భం గా భక్తులు ఉదయం నాలుగు గంటల సమయంలో గ్రామంలోని అన్ని పురవీధులు తిరిగితే భగవన్నామ సంకీర్తన గానం చేస్తున్నారు ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళలు విద్యార్థులు పాల్గొంటున్నారు.

## తాళ్లపాలెంలోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలో

# విద్యార్థినులతో ముచ్చటించిన సీఎం చంద్రబాబు



**అనకాపల్లి, డిసెంబర్ 20 ( మనసులో మాట):** జిల్లా లోని కశింకోట మండలం తాళ్ళపాలెం సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ లో శనివారం ముస్తాబు కార్యక్రమం ద్వారా విద్యార్థులు వ్యక్తిగత శుభ్రత పాటించే విధానాలను స్వయంగా సీఎం చంద్రబాబు పరిశీలించారు.

అనంతరం రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థినులను ఉద్దేశించి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మాట్లాడుతూ తాళ్లపాలెం రెసిడెన్షియల్ పాఠశాల నుంచే రాష్ట్రవ్యాప్తంగా ముస్తాబు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామన్నారు. విద్యార్థుల్లో వ్యక్తిగత శుభ్రతను, ఆరోగ్యాన్ని, ఆత్మవిశ్వాసాన్ని పెంచేలా ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. పాఠశాలకు చక్కటి యూనిఫాంతో వచ్చి, పరిశుభ్రమైన వాతావరణంలో చదువుకోవాలన్నారు. ఇటీవల పార్వతీపురం మన్యం జిల్లాలో ఈ ముస్తాబు కార్యక్రమం ప్రయోగాత్మకంగా ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ తరహా కార్యక్రమాల వల్ల విద్యార్థుల్లో శ్రద్ధ వస్తుందన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు స్కూళ్లలో 75 లక్షల మంది విద్యార్థులు ఇంటర్ వరకూ చదువుతున్నారని పేర్కొన్నారు. ముస్తాబు లాంటి కార్యక్రమం వల్ల వ్యక్తిగత శుభ్రతతో పాటు నాయకత్వ లక్షణాలు కూడా వస్తాయన్నారు. చక్కగా తలదువ్వుకోవటం, భోజనానికి ముందు శుభ్రంగా చేతులు కడుక్కోవటం వల్ల ఆరోగ్యంగా ఉంటారన్నారు. అందరికీ తల్లికి వందనం కింద ఆర్థిక సాయం అందించడం జరిగిందన్నారు. విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించాలనే పాఠ్యపుస్తకాలు, యూనిఫాం, భోజనం అన్నీ ఉచితంగానే ఇస్తున్నామని సిఎం చంద్రబాబు అన్నారు. జీవితంలో ఏం సాధించాలన్నా చిన్న వయస్సు నుంచే కృషి చేయాలని,మంచి మంచి ఉద్యోగాల్లో విద్యార్థులు అంతా రాణించాలని ఆకాంక్షిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 75 లక్షల మంది విద్యార్థుల ఆరోగ్యాన్ని కూడా త్వరలోనే పరీక్షిస్తామన్నారు. విద్యాశాఖ మంత్రి లోకేష్ విద్యాశాఖలో వినూత్నమైన సంస్కరణలు తీసుకువస్తున్నారని తెలియజేశారు. వివిధ శాఖల మంత్రులు కూడా మీ భవిష్యత్తును తీర్చిదిద్దేందుకే కృషి చేస్తున్నారన్నారు. కొన్ని ఆలోచనలు మనందరిలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువస్తాయని, పార్వతీపురం మన్యం కలెక్టర్ ప్రారంభించిన వినూత్న కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తున్నామని సిఎం చంద్రబాబు వెల్లడించారు.

# రేవుపోలవరం లో వై ఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు



**ఎస్. రాయవరం, డిశంబర్ 20 (మనసులో మాట):** ఎస్. రాయవరం మండలం రేవుపోలవరం గ్రామంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం ముందస్తు గా నిర్వహించారు. స్థానిక వైఎస్సార్సీపి యూత్ అధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆపార్టీ నియోజకవర్గ సమన్వయ కర్త, మాజీ శాసన సభ్యుడు కంబాలుజోగులు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పులమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జోగులు మాట్లాడుతూ పేదలుకు వైద్యసేవలు అందించడంలో వైఎస్ అర్ కుటుంబం కు ఒక ప్రత్యేకత ఉందని, 108 సేవలను ప్రజలుకు అందుబాటులోకి తెచ్చిన చరిత్ర వైఎస్ రాజశేఖర్ రెడ్డిది కాగా పేదలకువైద్యవిద్య అందుబాటులో ఉండాలని ప్రభుత్వ మెడికల్ కళాశాలలు ప్రారంభించిన ఘనత జగన్మోహన్ రెడ్డిది అన్నారు. జగన్ పుట్టిన రోజువేడుకలలో భాగంగా స్థానిక వైఎస్సార్సీపి యువకులు రక్తదానం, వైద్యశిబిరాలు నిర్వహించడం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమం లో వైసిపి నాయుకులు పాల్గొన్నారు.

# కాలుష్యానికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలి

## సిఐటియు సభ్యులు గని శెట్టి డిమాండ్



**పరవాడ డిసెంబర్ 20 (మనసులో మాట)..** అనకాపల్లి జిల్లా పరవాడ మండలం ఈ బోనంగి రెవెన్యూలో కొండ పక్కన పెద్ద గొయ్యి తవ్వి ఫార్మా వ్యర్థ రసాయలను దొంగ చాటుగా లారీలతో తీసుకొచ్చి ఈ ప్రాంతంలో వేసి మండిస్తున్నారని దీనివల్ల దట్టమైన పొగలు ఘాడమైన విష వాయువులతో ప్రజలు ఉక్కురిబిక్కిరి అవుతున్నారని దీనిపై చర్యలు తీసుకోవాలని సిఐటియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గని శెట్టి సత్యనారాయణ డిమాండ్ చేశారు. శనివారం ఆయన ఈ ప్రాంతాన్ని పరిశీలించి సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫార్మా వ్యర్థ రసాయనిక పదార్థాలను ఆరుబయట నిబంధనలకు విరుద్ధంగా వేసి మండిస్తున్నారని దీనిపై వెంటనే పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు, రెవెన్యూ, పోలీస్ అధికారులు చర్యలు చేపట్టాలని గని శెట్టి డిమాండ్ చేశారు. ప్రమాదకరమైన రసాయలను మండించడం వలన నెలల తరబడి ఈ ప్రాంతంలో తీవ్రమైన గాడమైన విష వాయువులు విడుదల అవడం వలన ప్రజలు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారని , పశువులు కాపరులు కూడా చాలా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనివల్ల పర్యావరణం దెబ్బతింటుందని , నీరు వాయు కాలుష్యం వలన బొద్దపు వానిపాలెం, గౌతు లచ్చన్న కాలనీ, ఇండస్ట్రియల్ పార్క్ ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే చెక్ పోస్టులు ఏర్పాటు చేయాలని గని శెట్టి డిమాండ్ చేశారు. ప్రమాదకరమైన వ్యర్థాలను డంప్ చేస్తున్న లారీలను సీజ్ చేయాలని, వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని గని శెట్టి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బి మహాలక్ష్మి నాయుడు, బి అప్పారావు తదితరులు పాల్గొన్నారు

# మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి చట్టంని పరిరక్షించాలి

## - సిపిఐ పార్టీ జిల్లా సమితి సభ్యులు కూడ రాధాకృష్ణ డిమాండ్



**పెదబయలు డిసెంబర్ మనసులో మాట :** మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పరిరక్షించాలని డిమాండ్ చేస్తూ పాడేరు మండలం ముల్లుమెట్ట గ్రామంలో నిరసన చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ జిల్లా సమితి సభ్యులు కూడ రాధాకృష్ణ మాట్లాడుతూ: గ్రామీణ పేదల జీవనాధారమైన ఉపాధి హామీ చట్టం రద్దు చేసి వీబీ జీ రామ్ జీ బిల్లు- 2025 ను కేంద్రం తీసుకు వచ్చిందన్నారు. విపక్షాలు వ్యతిరేకించినా, బలవంతపు ఈ బిల్లుకు ఆమోదముద్రవేశారన్నారు.. మహాత్మాగాంధీ పేరునుతొలగించడమే,కాకుం డా ఉపాధి హామీ హక్కును నీరుగార్చి గ్రామీణ కూలీల ఉపాధి హక్కును దెబ్బతీసే కుట్ర పన్నుతున్నారు. టీడీపీ, జనసేన పార్టీలు రాజ్యసభలో వ్యతిరేకించాలన్నారు. మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం ఉద్దేశపూర్వకరం గా నీరుగార్చే కుట్రలను వ్యతిరేకించాలని, 2005 సంవత్సరం వామపక్ష ఉద్య మాల ఒత్తిడితో తీసుకొచ్చిన ఈ చట్టాన్ని, కేంద్రం సాధారణ సంక్షేమ పథకంగా మార్చే ప్రయత్నాలు చేయడాన్ని ఆయన ఖండించారు. వ్యవసాయ సంక్షోభంలో కనీసం 200 పనిదినాలు కల్పించాలని రోజుకు రూ.600 వేతనం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.ఆదివాసీ ప్రాంతాల్లో వ్యవసాయం అటవీ ఉత్పత్తులపై ఆధారపడిన పేదలకు చట్టం జీవనాధారమణి, మోదీ ప్రభుత్వం భూస్వాములు,పెత్తందార్ల ఒత్తిళ్లుకు తలొగ్గి ఉపాధి పథకాన్ని నిర్వీర్యం చేస్తున్నారని, ఉపాధి చట్టాన్ని రక్షించుకోవడానికి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వంతాల కృష్ణ, విమల, స్వరూప, బాలరాజు, సుబ్బారావు, వినీత్, వరుణ్,తనీష్ తదితరలు పాల్గొన్నారు.

## హ్యాపీ కిడ్స్ ప్లే స్కూల్ కరస్పాండెంట్ గిరీష్ కుమార్ ఆధ్వర్యంలో

# అంతర్జాతీయ తొలి ధ్యాన దినోత్సవం




**మునగపాక, డిసెంబర్ 20, మనసులో మాట..** స్థానిక వుడ్ పేట హ్యాపీ కిడ్స్ ప్లే స్కూల్లో అంతర్జాతీయ తొలి ధ్యాన దినోత్సవం ను పురస్కరించుకొని కరస్పాండెంట్ గిరీష్ కుమార్ ఆధ్వర్యంలో చిట్టి పొట్టి చిన్నారులంతా ముందస్తుగా ధ్యాన దినోత్సవాన్ని ధ్యానమయంగా నిర్వహించి, ధ్యానం చేశారు.మానసిక, శారీరక ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ధ్యానం ఎంతో మేలు చేస్తుందని. దీన్ని గుర్తించిన ఐక్యరాజ్య సమితి డిసెంబర్ 21ను ప్రపంచ ధ్యాన దినోత్సవంగా ప్రకటించారని,ధ్యానం వల్ల మానసిక ఆరోగ్యంతో పాటు శారీరక దృఢత్వానికి సహకరిస్తుందని, రోజువారీ జీవితంలో ఒత్తిడిని తగ్గించడంలో ధ్యానం ప్రత్యేక పాత్ర పోషిస్తుందని కరస్పాండెంట్ గిరీష్ కుమార్ విద్యార్థులకు తెలియజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ సునీత సిబ్బంది విద్యార్థులు తల్లిదండ్రులు విశ్రాంత నీటిపారుదల శాఖ ఏఈ మల్ల చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.



## జగన్ పుట్టినరోజు సందర్భంగా

# రేవుపోలవరంలో రక్తదానం

**ఎస్. రాయవరం, డిశంబర్ 20,(మనసులో మాట):** మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్సీపి అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలలో భాగంగా ఎస్. రాయవరం మండలం రేవుపోలవరం గ్రామంలో శనివారం రక్తదాన శిబిరంతోపాటు ఉచిత నేత్ర, వైద్య శిబిరాలు నిర్వహించారు. స్థానిక వైఎస్సార్సీపి యూత్ అధ్వర్యంలో హైమనేత్రాలయం, సన్ షైన్ ఆసుపత్రి వైద్య ధికారులు చే వైద్య శిబిరం నిర్వహించారు. అంతకుముందు జగన్ పుట్టినరోజు వేడుకల్లో భాగంగా కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేసారు.ఈ కార్యక్రమం లో వైఎస్సార్సీపి నాయుకులు మధువర్మ,నియోజకవర్గం యువజన పార్టీ అధ్యక్షుడు పోచిన నరేష్, వైఎస్ ఎంపిపి అప్పన్న, సర్పంచ్ లు చోడిపల్లి గోవింద్, ఎం. లోవరాజు, చేపల రాజు, జి. రాజేష్, వై జగన్నాధం, దేవుడు, అప్పలరాజు, శ్రీను, రమణ, నూకరాజు తదితరులు పాల్గొన్నారు.ద

# పెదబయలు లో పల్స్ పోలియో పై ర్యాలీ

**పెదబయలు డిసెంబర్ మనసులో మాట :** పల్స్ పోలియో పై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు డాక్టర్ పసుమర్తి. సత్య శ్రీ తెలిపారు. ఈనెల 21న పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం చేయాలని వైద్య ఆరోగ్య సిబ్బందికి సూచించారు. ముందుగా పల్స్ పోలియో పై ఆరోగ్య కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బందితో ఉద్యోగస్తులతో డాక్టర్ పసుమర్తి సత్య శ్రీ సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి అంబేద్కర్ కూడలిలో పల్స్ పోలియో ర్యాలీనిర్వహించారు. అప్పుడే పుట్టిన శిశువు ఐదు సంవత్సరాలు లోపు పిల్లలకు పోలియో డ్రాప్స్ వేయించాలన్నారు. నిండు జీవితానికి రెండు చుక్కలు వేయించాలంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# 1600 మొక్కలు నాటిన ఉపాధి హామీ సిబ్బంది




**కోటవురట్ల (మనసులో మాట) డిసెంబర్ 20:** స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా కోటవురట్ల మండలంలో గల అన్ని పంచాయతీల్లోనూ 1,600 మొక్కలు నాటినట్లు ఉపాధి హామీ పథకం ఏపీఓ నాగరాజు తెలిపారు. పాములవాక, కే వెంకటాపురం, కొత్తూరు, జల్లూరు, రాజుపేట తదితర గ్రామాలను సందర్శించి మొక్కలు నాటే కార్యక్రమాన్ని పర్యవేక్షించినట్లు తెలిపారు. ప్రభుత్వ స్థలాలు రహదారుల ఇరువైపులా మొక్కలు నాటినట్లు తెలిపారు. పండ్ల మొక్కలతో పాటు నీడనిచ్చే మొక్కలను ప్రభుత్వం సరఫరా చేసిందన్నారు. మొక్కలు విరివిగా నాటితే పర్యావరణ పరిరక్షణకు దోహపడతాయన్నారు. ఉపాధి హామీ పథకం కింద నీటి కుంటలు, మ్యాజిక్ డ్రైన్స్, చెరువుల అభివృద్ధి, పంట కాలవల్లో పూడికతీత పనులు చేపట్టినట్లు తెలిపారు. వచ్చే ఏడాది 33 కోట్లతో ప్రతిపాదనలు పంపించామన్నారు. ఈ మేరకు పనులను కూడా గుర్తించామన్నారు. జాబ్ కార్డ్ కలిగిన ప్రతి కుటుంబానికి వంద రోజులు పని దినాలు కల్పిస్తామన్నారు.

## ఉద్దండ పురం గ్రామంలో

# స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛభారత్



**నక్కపల్లి డిసెంబరు 20 మనసులో మాట.** గ్రామాన్ని ప్రతిరోజు శుభ్ర పరుస్తూ స్వచ్ఛ గ్రామంగా తయారు చేయాలని పంచాయతీ కార్యదర్శి వెంకటరమణ, సర్పంచ్ వెంకటేశ్వరరావులు అన్నారు. ఉద్దండ పురం గ్రామంలోని మూడవ శనివారం కావడంతో గ్రామంలోని స్వచ్ఛభారత్ స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలోని వీధులన్నీ శుభ్రపరిచారు. ఉపాధి హామీ కూలీలతో గ్రామాన్ని శుభ్రపరిచి, అనంతరం స్వచ్ఛభారత్ స్వచ్ఛ ఆంధ్ర గా తీర్చిదిద్దాలని ఈ మేరకు గ్రామంలోని చెత్తను శుభ్రపరిచి స్వచ్ఛ గ్రామంగా తయారు చేయించాలని ప్రమాణం చేయించారు. అనంతరం వీధులన్నీ శుభ్రపరిచి, గ్రామంలోని పలుచోట్ల మొక్కలు నాటి కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పోడగట్ల వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ బచ్చుల రాజు, మాజీ సర్పంచ్ పొడగట్ల రమణ, వీఆర్పి గణేష్, తెలుగుదేశం పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కుర్ర బాబ్జి, డిజిటల్ అసిస్టెంట్ ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

## వాజ్ పేయ్ విగ్ర ఆవిష్కరణ కార్యక్రమానికి తరలి వెళ్లిన బిజెపి శ్రేణులు



చీడికాడ డిసెంబర్ 20, (మనసులో మాట) అనకాపల్లిలో జరిగిన మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయ్ విగ్ర ఆవిష్కరణ కార్యక్రమానికి మండలం నుండి అధిక సంఖ్యలో బిజెపి శ్రేణులు తరలి వెళ్లారు బిజెపి సీనియర్ నాయకులు ప్రముఖ న్యాయవాది ఎర్రా వెంకటరావు ఆధ్వర్యంలో మండలం నుండి అధిక సంఖ్యలో బిజెపి శ్రేణులు వివిధ వాహనాల్లో తరలి వెళ్లారు వాహనాల ర్యాలీకి బిజెపి సీనియర్ నాయకులు న్యాయవాది ఎర్రా వెంకటరావు జండా ఊపి చీడికాడలో ప్రారంభించారు ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్ష కార్యదర్శులు పాతాళం బాలకృష్ణ పల్లె అప్పల నాయుడు బిజెపి జిల్లా కార్యదర్శి పుట్టా మల్లికార్జున రావు కొల్లి సూర్యప్రకాశరావు జిల్లా బిజెపి కౌన్సిల్ మెంబర్ రెడ్డి కొండబాబు మాజీ సర్పంచ్ టిడిపి నాయకులు ఎర్ర అప్పారావు బిజెపి నాయకులు పరువాడ మురళి సింగపల్లి రమణమ్మ పాల్గొన్నారు.



## శేష తల్ప వాహనంపై
# దేవాది దేవుడు



**నక్కపల్లి డిసెంబర్ 20 మనసులో మాట..** ఉత్తరాంధ్ర ఇల వేల్పు ఉప్మాక వెంకటేశ్వర స్వామి శనివారం న శేషతల్ప వాహనంపై భక్తులకు దర్శనమిచ్చి మాడవీధుల్లో ఊరేగారు. ధనుర్మాస అధ్యయన ఉత్సవాలలో భాగంగా శనివారం గరుడాద్రి పర్వతంపై వేంచేసియున్న వెంకటేశ్వర స్వామి వారికి నిత్య పూజలు అనంతరం బాల భోగ నివేదన, విశ్వక్సేన పూజ, నిర్వహించారు. అనంతరం కొండ దిగువన ఉన్న ఉత్సవమూర్తులకు పూజలు అనంతరం ప్రధానార్చకులు గొట్టుముక్కల వరప్రసాదాచార్యులు ఆధ్వర్యంలో ఉత్సవమూర్తులను శ్రీదేవి భూదేవి సమేత అయిన వెంకటేశ్వర స్వామి వారిని శేషతల్ప వాహనంపై వేయించేపు చేసి భక్తుల నడుమ మాడవీధుల్లో ఊరేగించారు. అనంతరం ఆలయంలో భక్తులకు స్వామివారి దర్శనం ఏర్పాటు చేశారు. కన్నుల పండుగ జరిగిన ఈ ఊరేగింపు కార్యక్రమంలో పలువురు భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించి తరించారు.

## నయనానందం
## శ్రీ వెంకటేశ్వర స్వామి కల్యాణం
### పూజలో పాల్గొన్న బొడ్డేడ ప్రసాద్, టెక్కలి పరశురాం



**మునగపాక, డిసెంబర్ 20, మనసులో మాట..** మండలంలో గల వాడ్రాపల్లి గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం అంగరంగ వైభవంగా శనివారం నిర్వహించారు. శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామిని ప్రత్యేకంగా అలంకరణ చేసి వేద పండితుల మంత్రోచ్ఛారణలతో పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో వాడ్రా పల్లి గ్రామంలో 108 మంది జంటలు పూజల్లో పాల్గొని వెంకటేశ్వర స్వామి కళ్యాణాన్ని కనులారా తిలకించారు. ఈ కళ్యాణ మహోత్సవం కాండ్రేగుల శ్రీను ఆధ్వర్యంలో నిర్వహించగా ఈ కళ్యాణాన్ని తిలకించడానికి అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త బొడ్డేడు ప్రసాద్, మండల జనసేన పార్టీ అధ్యక్షుడు టెక్కలి పరశురాము, వాడ్రాపల్లి ఆధ్యాత్మిక భక్తులు పెతకం శెట్టి రామజోగి నాయుడు, మల్ల వరహానరసింగరావు, మల్ల శేషు, సూరిశెట్టి శివాజీ పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి ఈ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రైతుల ప్రయోజనం కోసం కొబ్బరి మొక్కల పంపిణీ
### మొక్కలు నాటుతున్న గ్రామ సర్పంచ్ కాండ్రేగుల నూకరాజు



మునగపాక, డిసెంబర్ 20, మనసులో మాటరైతుల ప్రయోజనార్థం ఆదాయ వనరులు సమకూర్చేందుకుగాను జాతీయ ఉపాధి హామీ పథకం లో భాగంగా మొక్కలు పంపిణీ చేయడం జరుగుతుందని మండల జనసేన పార్టీ అధ్యక్షుడు టెక్కలి పరశురాం అన్నారు. దీనిలో భాగంగా పారిపల్లెమ్మ అమ్మవారి దేవాలయం ప్రాంగణంలో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి మల్లవరహా నర్సింగ్ రావు, మండల తెలుగు రైతు అధ్యక్షుడు మల్ల శేషు, కాండ్రేగుల నూక అప్పారావు, జనసేన నేత సూరిశెట్టి శివ పలువురు పాల్గొన్నారు.

## భక్త బృందం ఆధ్వర్యంలో మేలుకొలుపు
# మేలుకొలుపు కొనసాగించండి



**వి మాడుగుల డిసెంబరు 20 (మనసులో మాట)..** హిందువుగా పుట్టిన ప్రతి ఒక్కరు ధర్మాన్ని ఆచరించాలని, ఆ ధర్మమే రక్షిస్తాదని బిజెపి సీనియర్ నాయకులు పుట్ట గంగయ్య చెప్పారు. ధనుర్మాసం సందరరేగా మాడుగుల లో సీతారామ భక్త బృందం ఆధ్వర్యంలో జరుగుతున్న మేలుకొలుపు కార్యక్రమంలో భాగంగా శనివారం శ్రీ సీతారామ స్వామి వారి ఆలయ ప్రాంగణంలో జరిగిన సమావేశంలో భక్తులు నిర్దేశించి ఆయన మాట్లాడారు. ప్రతి ఒక్కరు సనాతన ధర్మాన్ని ఆచరించాలని నిత్యం దైవారాధన చేయాలని మేలుకొలుపు కొనసాగించాలని సూచించారు. ధనుర్మాసం అనంతరం ప్రతి ఒక్కరు ఎవరి ఇంట్లో వాళ్ళు మేలుకొలుపు సంకీర్తన కొనసాగించాలని కోరారు. ముఖ్యంగా మహిళలు కుంకుమ సింధూరం విభూది విధిగా ధరించాలని, చేతికి గాజులు కాలికి మెట్టెలు తొడగాలని అదే నిజమైన హిందూ స్త్రీ మూర్తి అవతారమన్నారు. ఈరోజు వివిధ కారణాల మూలంగా కుంకుమ బదులుగా స్టిక్కర్లు వాడుతున్నారని అయినప్పటికీ కుంకుమ ధరించడం అలవర్చుకోవాలని అదే ధర్మ ప్రకారం తో పాటు శాస్త్రీయంగా మనిషికి మేలు చేస్తుందని చెప్పారు. నిత్య దైవరాధన కుటుంబానికి ఎంత మేలు చేస్తాదన్నారు. అలాగే ఇటీవల కాలంలో హిందూ అమ్మాయిల ను లక్ష్యంగా చేసుకుని కొన్ని వర్గాలు రహస్యంగా గ్రామాల్లోకి చుచ్చుకొస్తున్నారని అలాంటి వారి పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. మీ వీధిలో కొత్తవారు ఎవరైనా వస్తే వారి పట్ల ప్రమాదం ఉండాలని ముఖ్యంగా హిందూ అమ్మాయిలు మరింత ప్రమాదం ఉండాలని సూచించారు. సనాతన ఆచారంగా కొనసాగుతున్న మేలుకొలుపు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న నిర్వాహకులను ఆయన అభినందించారు. ఈ సందరరేగా మేలుకొలుపులో పాల్గొన్న భక్తులకు అల్పాహారాన్ని అందజేశారు.

## అటల్ మోదీ సుపరిపాలన యాత్ర సభకు ర్యాలీగా గాజువాక భాజపా నాయకులు



**గాజువాక (మనసులోమాట) డిసెంబర్ 20..** విశాఖ బీచ్ రోడ్డు పార్క్ హెటల్ కూడలిలో బిజేపి జిల్లా పార్టీ అధ్యక్షుడు పరశురామరాజు ఆద్వర్యంలో అటల్ మోదీ సుపరిపాలన యాత్ర కార్యక్రమం జరిగింది. ఆ కార్యక్రమానికి గాజువాక నియోజకవర్గం నుండి ఇంచార్జి మరియు రాష్ట్ర మీడియా పేనలిస్ట్ కరణంరెడ్డి నరసింగరావు ఆధ్వర్యంలో ర్యాలీగా బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా కేఎన్ఆర్ మాట్లాడుతూ విశాఖలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిధిగా కేంద్ర హెూంశాఖ సహాయమంత్రి బండి సంజయ్,రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ , రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ , ఎంపి భరత్ ,కూటమి శాసనసభ్యులు మేయర్ పీలా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారని తెలిపారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ మాజీ ప్రధాని భారత రత్న అటల్ బిహారీ వాజపేయి విగ్రహాన్ని ఆవిష్కరించారని తెలిపారు. అనంతరం అతిథులు మాట్లాడుతూ వాజపేయి సేవలను కొనియాడారని చెప్పారు. అనంతరం రాష్ట్ర మంత్రి సత్యకుమార్ ని మర్యాదపూర్వకంగా కలిసి సాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో గాజువాక నాయకులు గూటూరు శంకరరావు, బొండా యల్లాజీరావు, బాటా శ్రీనివాసరావు, దామా సుబ్బారావు, బాస్కరనాయుడు, నాగేశ్వరరావు, రంగ నాయకులు, తాతారావు,పేర్ల అప్పారావు, జగదీష్, మనోహర్, కృష్ణారెడ్డి , సూరిబాబు, నాగరాజు, సత్తిబాబు , బాబూరావు,నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక పోరాట యోధుడు
# పెంచులయ్య కుటుంబానికి విరాళాలు
### - ఎస్ఎఫ్ఐ అల్లూరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సేకరణ




**హుకుంపేట డిసెంబర్ 20 (మనసుల మాట)** మండలంలోని సామాజిక అసమానతలపై పోరాటం చేసిన యోధుడు, ప్రజానాట్యమండలి కళాకారుడు, సీపీఎం పార్టీ నాయకుడు కామ్రేడ్ పెంచులయ్య కుటుంబానికి విరాళాలు ఇచ్చి ఆదుకోవాలని ఎస్ఎఫ్ఐ అల్లూరి జిల్లా కమిటీ నాయకులు పిలుపునిచ్చారు. జిల్లా కమిటీ నాయకులు జీవన్ కృష్ణ, కార్తీక్, చిన్నారావు ఆధ్వర్యంలో శనివారం వారపు సంతలో విరాళాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు టి. కృష్ణారావు పాల్గొని సంఘీభావం తెలుపుతూ విరాళాలు సేకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, నేటి యువతరం మద్యం, డ్రగ్స్, నల్లమందు, గంజాయి వంటి మాదక ద్రవ్యాలకు బానిసై తమ భవిష్యత్తును చేజేతులా నాశనం చేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అటువంటి దుష్ట వ్యసనాలను సమాజం నుండి నిర్మూలించేందుకు తన కళల ద్వారా యువతరానికి చైతన్యం కల్పించిన ప్రజా కళాకారుడు కామ్రేడ్ పెంచులయ్య అని పేర్కొన్నారు. నెల్లూరులో నవంబర్ 28న గంజాయి నిర్మూలన కోసం నిర్వహించిన అవగాహన కార్యక్రమాన్ని ముగించుకొని తిరుగు ప్రయాణంలో ఉన్న సమయంలో, గంజాయి మాఫియాకు చెందిన లేడీ డాన్ కామాక్షి పెంచులయ్యను అత్యంత దారుణంగా హత్య చేసిందన్నారు. పెంచులయ్యకు భార్యతో పాటు ముగ్గురు పిల్లలు ఉన్నారని తెలిపారు. డ్రగ్స్, గంజాయి నిర్మూలనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రచారం చేస్తున్నప్పటికీ, ఆచరణలో మాత్రం ఎలాంటి చర్యలు లేవని విమర్శించారు. గంజాయి నిర్మూలన కోసం ప్రాణాలు కోల్పోయిన పెంచులయ్య కుటుంబాన్ని ప్రభుత్వం కనీసం ఆదుకోవడం లేదని, ఇది ప్రభుత్వ సిత్తశుద్ధికి నిదర్శనమని అన్నారు. మానవతావాదులు, ప్రజాస్వామ్య వాదులు తమకు తోచిన విరాళాలు ఇచ్చి పెంచులయ్య కుటుంబాన్ని ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కార్తీక్, జీవన్ కృష్ణ, నాయకులు చిన్నారావు, ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షురాలు కె. నందిని, జాన్ పడాల్, టీ. చరణ్, శదీప్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పెంటకోట విజయ్ జన్మదిన వేడుకలు
### - పాల్గొన్న పార్టీ శ్రేణులు





**మునగపాక, డిసెంబర్ 20, మనసులో మాట..** మునగపాక మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పెంటకోట విజయ్ జన్మదిన వేడుకలు పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ భీమరశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ పార్టీ కోసం అహర్నిశలు శ్రమిస్తూ పార్టీని బలోపేతం చేయడంలో విజయ్ కృషి అజరామరమని కొనియాడారు. తన సొంత సొమ్ముతో లక్షలాది రూపాయలు వచ్చింది తన సొంత స్థలంలో పార్టీ కార్యాలయాన్ని ఏర్పాటు చేసి పార్టీ సమావేశాలు నిర్వహించుకునేందుకు చక్కగా తోడ్పడ్డాడని అన్నారు. ఎలమంచిలి నియోజకవర్గం టిడిపి పరిశీలికులు బొండా జగన్నాథం మాట్లాడుతూ పెంటకోట కుటుంబీకులు దానధర్మాలతో ఆసుపత్రులు, దేవాలయాలు నిర్మాణాలు జరగడం ఎంతో అభినందనీయమని మరింత ఉన్నత భవిష్యత్తు కలగాలని జగన్నాథం ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విజయ్ ను మా ఊరు వెంకన్న సినిమా నిర్మాత వెలవలపల్లి కోటేశ్వర శర్మ ఈ ప్రాంత ప్రతినిధిగా మంచి భవిష్యత్తు లభించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఈ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి కర్రీ సాయికృష్ణ, రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ డొక్కా నాగభూషణం, శ్రీశైల దేవస్థానం కమిటీ బోర్డు డైరెక్టర్ బీల స్రవంతి,జిల్లా తెలుగు మహిళ అధ్యక్షురాలు ఆడారి మంజు, మునగపాక పిఎసిఎస్ అధ్యక్షులు విల్లూరు నూకనరసింగరావు, టిడిపి గ్రామ శాఖ అధ్యక్షులు దాడి శివ, కాండ్రేగుల శంకర్, ఉలింగల గోవిందా, ఆడారి గోవిందా, పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.





# స్వచ్ఛ ఆంధ్ర -స్వచ్ఛ దివాస్ కార్యక్రమం

**నాతవరం డిసెంబర్ 20(మనసులో మాట)..** నాతవరం మండలం తాండవ స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్ కార్యక్రమంలో భాగంగా ఈ రోజు తాండవ నల్లగొండమ్మ తల్లి గుడి దగ్గర మొక్కలు నాటిన తాండవ చైర్మన్ కరక సత్యనారాయణ గారు.ఈ కార్యక్రమంలో తెదేపా మండల పార్టీ అధ్యక్షుడు నందిపల్లి వెంకటరమణ, సర్పంచ్ సోముల చింతల్లి,తెదేపా మండల జనరల్ సెక్రటరీ కాసుపు నూకరాజు (బొబ్బిలి)మండల బిసి సెల్ అధ్యక్షులు పారుపల్లి వెంకటరమణ,అప్పన విజయ్,మండల యూత్ ప్రెసిడెంట్ పోలిపర్తి సాయి,మండల ఐ.టిడిపి కన్వీనర్ శెట్టి గోపి,మాజీ యూత్ అధ్యక్షులు శెట్టి లోవ,అప్పన సత్తిబాబు,శివలంక మరిణేశ్వరరావు,నంబారు బాబురావు, బంగారు శ్రీరాములు,కశింకోట గోవిందు, కూనిశెట్టిదివాణం బోడ్డు ప్రవీణ్ కుమార్ అల్లు సత్తిబాబు దమ్ము నానాజీ ,ఎపిఓం కొండాజీ,ఇరిగేషన్ ఏఈ దుర్గబాబు,టెక్నికల్ అసిస్టెంట్ అప్పారావు, పంచాయతీ కార్యదర్శి కళ్యాణ్, ఫీల్డ్ అసిస్టెంట్ అప్పలనర్స తదితరులు పాల్గొన్నారు

### గోమంగి పంచాయతీ గల్లెలు గ్రామంలో
# తారు రోడ్డు నిర్మాణం



**పెదబయలు డిసెంబర్ మనసులో మాట:** పెదబయలు అల్లూరి సీతారామరాజు జిల్లా : పెదబయలు మండలం గోమంగి పంచాయతీలో గోమంగి నుండి గల్లేలు వరకు 3 కిలోమీటర్లు తారు పనిరోడ్డు ప్రారంభం జరిగింది. రోడ్డు నిర్మాణం క్వాలిటీ గా వేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో గోమంగి పంచాయతీ అధ్యక్షులు గంపరాయి ధనుంజయ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పురుషకరి భాస్కరరావు. గోమంగి స్థానిక సూపర్ సర్పంచ్ కొర్రా సత్తి బాబు. గోమంగి కార్యనిర్వాహక కార్యదర్శి కొమ్మ పృధ్విరాజ్ ఇంజనీరింగ్ అసిస్టెంట్ భాగ్యలక్ష్మి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

### బాల్యవివాహాల వల్ల జరిగే అనర్థాలపై హై స్కూల్
# విద్యార్థులకు అవగాహన సదస్సు
### ఐసిడిఎస్ ప్రాజెక్ట్ మహిళా శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ కే ఇందిరా దేవి



**మునగపాక , డిసెంబర్ 20, మనసులో మాట..** బాల్య వివాహాల వల్ల జరిగే అనర్థాలపై మండల వాడ్రాపల్లి హైస్కూల్లో విద్యార్థిని విద్యార్థులకు అవగాహన సదస్సు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో విద్యార్థులను ఉద్దేశించి ఐసిడిఎస్ పిడి ఇందిరా దేవి మాట్లాడుతూ ఆడపిల్లకు 18 సంవత్సరాలు నిండిన తర్వాత, మగ పిల్లలకు 21 సంవత్సరం నిండిన తర్వాత పెళ్లిళ్లు చేయడానికి తల్లిదండ్రులు నిర్ణయించుకోవాలని అంతకంటే ముందే చేయాలనే అనుకుంటే పిల్లల భవిష్యత్తును పాడు చేయడమేనని ఇంద్ర దేవి సూచించారు. ప్రభుత్వ నిబంధనలను ప్రతి తల్లిదండ్రులు ఆచరించాలని లేనియెడల చిన్న వయసులోనే పెళ్లిళ్లు చేయాలనుకుంటే వారు జైలుకు వెళ్లడం ఖాయమని ఆమె హెచ్చరించారు. బాల వివాహ ముక్తి భారత్ వంద రోజులు కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమం ప్రతి పాఠశాలలోనూ నిర్వహించడం జరుగుతుందని ఆమె అన్నారు. బాల్యవివాహాల నియంత్రణలో తల్లిదండ్రుల పాత్ర ముఖ్యమైనదని ఆమె సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఏసి డిపిఓ రమణకుమారి, ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎస్.కె ఎన్ మీరాబి ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# 40 అడుగులు రోడ్డు నిర్మించాలని ముఖ్యమంత్రి కి వినతి




**వి మాడుగుల డిసెంబర్ 20 (మనసులో మాట)..** మాడుగుల గ్రామంలోని మాడుగుల ఆర్టీసీ బస్ స్టేషన్ పునః ప్రారంభానికి అలానే ప్రస్తుత ట్రాఫిక్ సమస్యకు పరిష్కారంగా ప్రతిపాదిత కొత్త 40 అడుగుల రోడ్డు నిర్మాణం పూర్తి చేయాలని గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు కి శనివారం నాడు, అనకాపల్లిలోని తాళ్లపాలెం వద్ద జరిగిన స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమంలో మాడుగుల యువకులు కలిసి వారికి వినతిపత్రం అందజేయడం జరిగింది. ముఖ్యమంత్రి గారు స్పందిస్తూ అధికారులు సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటారని వారు చెప్పటం జరిగింది.



గిరిజన సంక్షేమ, ప్రభుత్వ పాఠశాలలో

## విద్యార్థులు చలికి గజ గజ వణుకు

### వెంటనే సదుపాయాలు కల్పించాలని జి.ఎస్.యు డిమాండ్

**గూడెం/ సీలేరు డిసెంబర్ 20 (మనసు లో మాట)..** అల్లూరి సీతారామరాజు జిల్లా లోగల ప్రభుత్వ మరియు గిరిజన సంక్షేమ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులు ప్రస్తుత చలికాలం అనేక ఇబ్బందులు పడుతూ తీవ్ర అనరోగ్యానికి గురి అవుతున్నారు . ప్రస్తుతం -5°C డిగ్రీల చలి ఉండటం ఉదయం పూట స్నానం చేసి సమయానికి క్లాసులకు హాజరు కాలేకపోతున్నారు. ప్రతి స్కూల్లో కూడా గతంలో సోలార్ ప్లాంట్ల ద్వారా వేడి నీరు అందించినప్పటికీ అది ప్రస్తుతం ఒక్కదగ్గర కూడా సోలార్ ప్లాంట్లు సక్రమంగా పనిచేయడం లేదు. అనేకసార్లు మా గిరిజన విద్యార్థి సంఘం దృష్టికి వచ్చింది. మరియు పిల్లలకు అడిగి తెలుసుకోవడం జరిగింది. కావున విద్యార్థులు చలికి వనికిపోతూ భయపడి వారి ఇళ్లకు కూడా వెళ్లిపోయేటటువంటి పరిస్థితి కూడా ఉంది, కావున దీని వలన విద్యార్థిని, విద్యార్థులు చదువులకు దూరమయ్యేటువంటి పరిస్థితి ఉంది. కావున వెంటనే పిల్లలకు వేడి నీరు అందించే సదుపాయాలు, అనగా సోలార్ ప్లాంట్లు ద్వారా మరియు పిల్లలకు స్వెటర్లు ఇతరత్రా సదుపాయాల ద్వారా వేడి నీరు, చలి దుప్పట్లు, వంటివి ఏర్పాటు చేయాలని, జిల్లా కలెక్టర్, ఐటీడీఏపివో, సంబంధిత అధికారులకు గిరిజన విద్యార్థి సంఘం తరపున డిమాండ్ చేస్తున్నాము. ఈ యొక్క కార్యక్రమంలో గిరిజన విద్యార్థి సంఘం నాయకులు బూడిదే మాధవరావు, మణుగూరు బాబుజి, కిరిసాని కిశోర్, చంటి, నాయకులు పాల్గొనడం జరిగింది.

## మండల వైసిపి యువజన విభాగం ఉపాధ్యక్షుడిగా ఆర్మీ నాయుడు



**చీడి కాడ డిసెంబర్ 20, (మనసులో మాట)..** మండల వైసీపీ యువజన విభాగం ఉపాధ్యక్షుడిగా తంగుడి బిల్లి గ్రామానికి చెందిన ఆర్మీ నాయుడు నియమితులయ్యారు ఈ సందర్భంగా ఆర్మీ నాయుడు మాట్లాడుతూ కష్టపడే వ్యక్తులకు ఎప్పుడు పార్టీలో గుర్తింపు ఉంటుందని తనకు వచ్చిన పదవే నిదర్శనం అన్నారు మండలంలో వైసిపి బలోపేతానికి చేస్తాను అన్నారు వచ్చే స్థానిక సంస్థలు ఎన్నికల్లో గెలిపే ధ్యేయంగా పనిచేస్తున్నారు తనకి ఈ పదవి ఇచ్చిన మాజీ ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడుకు ఆర్మీ నాయుడు కృతజ్ఞతలు తెలిపారు.

## చెట్టుపల్లిలో స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర



**నర్సీపట్నం, డిసెంబర్ 20 (మనసులో మాట)..** నర్సీపట్నం మండలం చెట్టుపల్లి గ్రామంలో పంచాయతీరాజ్, ఉపాధి హామీ పథకం ఉద్యోగుల ఆధ్వర్యంలో శనివారం స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కూటమి నాయకులు పాల్గన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమం విజయవంతంగా జరుగుతుందన్నారు. నెలలో మూడవ శనివారం గ్రామపంచాయతీలో ఉన్న ప్రభుత్వ కార్యాలయాల్లో మొక్కలు నాటడం, వీధులలో ఉన్న సిమెంట్ రోడ్డు ఇరువైపులా మొక్కలు నాటడం, ఇటువంటి కార్యక్రమాలతో పాటు స్వచ్ఛ సంపద చెత్త నుండి సంపదను తయారు చేయడం ఆ సంపదను పంచాయతీలకు తోడ్పాటు ఇవ్వడం ఆ తోడ్పాటులో ప్రజలను భాగస్వామ్యం చేయడం మరింత శుభ పరిణామమన్నారు. ఈ కార్యక్రమంలో పశువుల ఆసుపత్రి ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఉ మ్మడి విశాఖ జిల్లా జనసేన ఉపాధ్యక్షుడు ఊడి చక్రవర్తి, గ్రామ సర్పంచ్ నాగరత్నం సూరిబాబు, వైస్ ఎంపీపీ రత్నం రమణ, రెల్లి హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు యర్రంశెట్టి పాపారావు, కోఆపరేటివ్ డైరెక్టర్ కలిమి సత్తిబాబు, మండల ప్రధాన కార్యదర్శి కరణం సంతోష్, మాజీ సర్పంచ్ అగ్రహారపు రమణ, పట్నాల రాజు, పశు వైద్యాధికారిని పద్మ, పంచాయతీ సెక్రటరీ ఫణీ, ఉపాధి హామీ పథకం వీఆర్పి షేక్ జిలాని, సేనాపతి రమణ పంచాయతీ పెద్దలు పాల్గొన్నారు.

# భూ వివాదంలో నాపై అసత్య ఆరోపణలు చేస్తున్నారు

### - జడ్పిటీసీ లాలం రాంబాబు



**అచ్యుతాపురం, మనసులో మాట డిసెంబర్ 20:** భోగాపురం భూవివాదాన్ని ఆసరాగా చేసుకుని తనపై అసత్య ఆరోపణలు చేస్తూ నన్ను 'రౌడీషీటర్'గా చేసేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారని జడ్పిటీసీ సభ్యుడు లాలం రాంబాబు ఆరోపించారు. శుక్రవారం భోగాపురంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన ఆవేదనతో మాట్లాడుతూ. భోగాపురం గ్రామానికి చెందిన పైల వెంకటస్వామి (అలియాస్ బాబు), కె. సత్య కుటుంబ సభ్యులు కావాలనే నా పరువు ప్రతిష్టకు భంగం కలిగించే విధంగా తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు .గతంలో అచ్యుతాపురం పోలీస్ స్టేషన్ లో కె. సత్య కుటుంబ సభ్యులపై రౌడీషీటర్ కేసులు నమోదైన వ్యక్తులు వారేనని తెలిపారు. గతంలో విజయనగరం జిల్లాకు చెందిన బిశెట్టి రమణబాబు కుటుంబం సభ్యులు భోగాపురంలో గల భూమిని చట్టబద్ధంగా కొనుగోలు చేసుకున్నారని తెలిపారు ఆ భూమిని పైలా వెంకటస్వామి( బాబు ), కె. సత్య కుటుంబం సభ్యులు అక్రమంగా ఆక్రమించుకునే ఆరోపణలు ఉన్నాయని అన్నారు . భూమి యజమాని రమణ బాబు పై దాడులు జరిగాయన్న అంశాన్ని నేను ప్రస్తావించినందుకే నాపై ఇటువంటి నిందలు వేస్తున్నారని అన్నారు. పోలీస్ రికార్డుల్లో ఉన్న వాస్తవాలను పక్కనపెట్టి ప్రజలను తప్పుదోవ పట్టించేలా ఇరువురు కుటుంబ సభ్యులు ప్రచారం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటువంటి చర్యలు ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని పేర్కొన్నారు. ఈ భూ వివాదంపై ఉన్నత పోలీసు అధికారులు, రెవెన్యూ అధికారులు గ్రామంలో సమగ్ర విచారణ చేపట్టి నిజాలను వెలుగులోకి తీసుకురావాలని, సమస్య పరిష్కారానికి చొరవ తీసుకోవాలని జడ్పిటీసీ సభ్యుడు లాలం రాంబాబు కోరారు.

# పోలియో రహిత సమాజమే లక్ష్యం

### - సీలేరులో వైద్య ఆరోగ్యశాఖ ర్యాలీ



**గూడెం/ సీలేరు డిసెంబర్ 20:( మనసు లో మాట)..** పిల్లల ఆరోగ్యం, దృఢత్వం, అంగవైకల్య నివారణకు పోలియో చుక్కలు ఎంతో దోహదపడతాయని సీలేరు వైద్యాధికారి డాక్టర్. అఖిల్ తెలిపారు. శనివారం సీలేరు గ్రామంలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో పోలియోపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. పోలియోపై అపోహలను విడనాడాలని, పిల్లల తల్లిదండ్రులకు పూర్తి అవగాహన అవసరమని ఆయన సూచించారు. పుట్టిన వెంటనే ఉన్న శిశువుల నుంచి ఐదు సంవత్సరాల వయస్సు వరకు ఉన్న ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని తెలిపారు. నిండు జీవితానికి రెండు చుక్కల అవసరాన్ని ఆయన ఈ సందర్భంగా క్లుప్తంగా వివరించారు. పోలియో దినాన్ని దిగ్విజయంగా ప్రారంభించి, శాతం శాతం విజయవంతం చేయాలని స్థానిక వైద్య సిబ్బంది ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో హోమియో వైద్యాధికారిణి డాక్టర్ సృజనరాయ్, హెల్త్ సూపర్వైజర్ త్రినాథ్, ఏఎన్ఎంలు, పీహెచ్సీ సిబ్బంది, ఆశా మరియు అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# 67వ వార్డు లో ఘనంగా జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు



**గాజువాక (మనసులోమాట) డిసెంబర్ 20..** వైస్సార్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్య మంత్రి వైస్.జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ముందస్తు గా 67వ వార్డు %ూ=% కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ లో వార్డు ఇంచార్జి పల్లాసురేష్ కుమార్ ఆధ్వర్యంలోసాయంత్రం పుట్టినరోజు వేడుకలలో కేక్ కటింగ్ చేసి, మహిళా వృద్ధులకు చీరాల పంపిణి చేయడం జరిగింది .ఈ కార్యక్రమం లో మాజీ నియోజకవర్గం మహిళా కన్వినర్ పల్లా.చిన్నతల్లి ,జిల్లా అధికార ప్రతినిధి ఎమ్ డి.గౌష్ ,వార్డు పరిశీలకులు గోండేశి. రమణ రెడ్డి , జిల్లా సెక్రటరీ బొడ్డేడా. అచయ్యా నాయుడు, వార్డు నాయుకులు, కామి నాయుడు, జోషప్, భీమరాజు, సన్యాసిరావు, జై ఈశ్వరావు, దేముడు బాబు, పల్లా.రామకృష్ణ, జగన్, సాహిద్, బొట్టా. పెంటరావు, మహిళా నాయుకులు సూర్య, లక్ష్మి, అన్నపూర్ణ పాల్గొన్నారు.

### జాతీయ గ్రామీణఉపాధి హామీ పథకం చట్టం రద్దుకు

# కేంద్ర ప్రభుత్వం కుట్రలు

### - ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్



**అరకులోయ, డిసెంబర్ 20 (మనసులో మాట):** 2005లో అప్పటి యూపీఏ ప్రభుత్వం తీసుకొచ్చిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం చట్టాన్ని రద్దు చేసేందుకే కేంద్రం ప్రభుత్వం కుట్రలు పన్నుతూ కొత్త చట్టం ద్వారాబిల్లు తీసుకొచిందని ఉపాధి హామీ చట్టం రద్దయితే ఆదివాసులకు గ్రామీణ ఉపాధి కూలీలకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని ఆదివాసీ గిరిజన సంఘం మండల ఉపాధ్యక్షులు కిల్లో జగనాథం ఆధ్వర్యంలో అరకువేలి మండలం శరభగుడలోనిరసనకార్యక్రమాన్నిచేపట్టారు. ఈసందర్భంగాఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తెచ్చిన ఉపాధి హామీ చట్టం సవరణ బిల్లు రాష్ట్రపతి ఆమోదంతో చట్టమైతే ఉపాధి హామీ లేకుండపోతుందని మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టంలోని 'హామీ' అనే పదాన్ని తొలగించడం ద్వారా ఈ చట్టం నిర్వీర్యంఅవుతుందన్నారు. కొత్త చట్టం ద్వారా ఎటువంటి మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పిస్తారని పనిదినాలు 125 రోజులకు పెంచుతున్నట్లు చెప్పి, 60 రోజులు పని నిషేధం విధించారని ఉపాధి హామీ పనులు ఫిబ్రవరి 20 నుంచి జూన్ 20 వరకు 75 శాతానికి పైగా పనులు జరుగుతాయని ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయని అయితే డిసెంబర్ నెలలో వ్యవసాయ పనులు పెద్దగా వుండవని అలాంటప్పుడు 60 రోజుల పని కుదింపు ఎందుకని ఎన్డీఏ కేంద్ర ప్రభుత్వం తీరుపై ఆయనఎద్దేవాచేశారు. అంతేకాకుండా రైతుల పంటలకు గిట్టుబాటు ధర, పంట పెట్టుబడి కల్పించడంలో విఫలమైన మోడీ ప్రభుత్వం రైతుల సమస్యలకు ఉపాధి పనులను కారణంగా చూపించేందుకుప్రయత్నిస్తుందన్నారు. ఆదివాసీ ప్రాంతాల్లో ఉపాధి హామీ పథకం పనితో కాఫీ తోటల అభివృద్ధికి పీఎం జన్మన్ హౌసింగ్ పథకం నిర్మాణానికి పనిదినాలు కల్పిస్తున్నారని బాలదేవ్ గుర్తు చేశారు. పోడుభూమి పట్టా ఉన్నవారికి 150 రోజులు పాటు పని కల్పిస్తున్నారని ఉపాధి హామీ చట్టం అమలుకు కేంద్ర ప్రభుత్వం 90 శాతం, రాష్ట్ర ప్రభుత్వాలు 10 శాతం నిధులు ఇస్తున్నాయని గొప్పలు చెప్పుకుంటున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కొత్త బిల్లు ప్రకారం 40 శాతం వాటా రాష్ట్రాలు ఇవ్వాలని పేర్కొనడం దారుణమన్నారు. పనులను నాలుగు రకాలుగా విభజించి యంత్రాలు, కాంట్రాక్టర్లకు ఉపాధి హామీగా మార్చనున్నారని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన వేతనాల కంటే రాష్ట్రాల్లో ఎక్కువ వేతనాలుంటే, అవే కనీస వేతనాలుగా ఉండాలని గత బిల్లులో పేర్కొన్నారని ప్రస్తుతం కొత్త బిల్లులో వాటిని రద్దు చేస్తున్నారని ద్రవ్యోల్బణం ఆధారంగా వేతనాలు పెరగాలనే నిబంధనకూడా తొలగించారనిఅయన పేర్కొన్నారు. ఈ బిల్లుకు వ్యతిరేకంగా ఉపాధి హామీ కార్మికులు, ఆదివాసీలు పోరాటాలు ఉధృతం చేస్తామనిఅయన హెచ్చరించారు. ఆదివాసి గిరిజన సంఘం మండల ఉపాధ్యక్షులు టి హరి,సహదేవ్, ప్రసాద్, గోపి,రాము,బిదేసి నిల్లో, పరశురాం,నీలాంబర్, దొన్ను మహేష్, మోహన్ చంప,కొండమ్మ, కాంతమ్మ పాల్గొన్నారు.

# జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం ఏర్పాటు




**నర్సీపట్నం, డిసెంబర్ 20 (మనసులో మాట):** జనవిజ్ఞాన వేదిక, ప్రజారోగ్య వేదిక సంయుక్తంగా నర్సీపట్నం సిటీ క్లబ్లో శనివారం మెగా ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరానికి విశేష స్పందన లభించిందని ప్రజారోగ్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామేశ్వరరావు, జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.త్రిమూర్తులరెడ్డి తెలిపారు. ఈ మెడికల్ క్యాంపులో 180 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. విశాఖపట్నం మెడికవర్ హాస్పిటల్ కు చెందిన పది మంది వైద్యులు ఈ క్యాంపులో పాల్గని వైద్య సేవలు అందించారు. ఈ క్యాంపులో బిపి, షుగర్, ఈసీజీ. స్త్రీవ్యాధులు, గుండె వైద్యం సంబంధించిన వైద్యం, కంటి వైద్యం అందించామన్నారు. క్యాంపు నిర్వహణకు సహకరించిన సిటీ క్లబ్ కమిటీకి ధన్యవాదాలు తెలియజేశారు.



# 66 వార్డులో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర

**గాజువాక (మనసులోమాట) డిసెంబర్ 20** గాజువాక కనితి రోడ్డు పాత మున్సిపల్ ఆఫీస్ వద్ద జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా 66 వార్డు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ మాజీ కార్పొరేటర్ మహమ్మద్ రఫీ పాల్గొన్నారు. అయన మాట్లాడుతూ గాజువాకలో ప్లాస్టిక్ నిర్మూలన చేయాలని ప్లాస్టిక్ వలన అనేకమైన వ్యాధులు కాలుష్యం పెరిగిపోతుందని ప్రతి ఒక్కరు అవగాహన చేసుకుని ప్లాస్టిక్ ని పూర్తిగా నిర్మూలిద్దామని పరిసర ప్రాంతాలన్నీ పరిశుభ్రంగా ఉంచుకోవాలని గాజువాక లో ప్లాస్టిక్ రహితఎం గా నిర్మిద్దామని గాజువాక శాసనసభ్యులు గౌరవనీయులు పల్లా శ్రీనివాస్ నాయకత్వంలో గాజువాక ప్రాంతం అన్ని రంగాల్లో అభివృద్ధి జరుగుతుందని అటు అభివృద్ధి సంక్షేమం లో గాజువాక నియోజవర్గం దూసుకుపోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ ఎస్ ఎస్ ఎం కోటేశ్వరరావు,సానిటరీ ఇన్స్పెక్టర్ ఈశ్వర్ రావు విశాఖ మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ స్వర్ణపుడి రాంబాయి, మాజీ కౌన్సిలర్ లంకలత, క్లస్టర్ ఇంచార్జ్ గూడెపు సత్యనారాయణ మైనార్టీ నాయకులు అన్సర్ వల్లి,మోతి భాష, ఆశా, కేబుల్ బుజ్జి, నాయుడు, షబ్బీర్ 66వ వార్డు సచివాలయ సిబ్బంది పీ లక్ష్మీ, శివ దివ్య, ఎస్ సౌజన్య, మాలిని, ఎన్ భవాని, వై రమణ శానిటేషన్ సూపర్వైజర్స్ లక్ష్మణరావు రామారావు, శ్రీహరి మరియు మార్కెట్ కమిటీ, కూటమి నాయకులు వార్డు ప్రజలు పాల్గొన్నారు

### పి ఎస్ అజయ్ కుమార్ పై పెట్టిన

# అక్రమ కేసులు ఎత్తి వేయాలి

### - ఆదివాసీలు డిమాండ్




**రావికమతం డిసెంబర్ 20 (మనసులో మాట) :** ఆదివాసీల పాలిట ఆపద్బాంధవుడు, అడ్వకేట్ అయిన పిఎస్ అజయ్ కుమార్ పై పోలీసులు పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని ఆదివాసీలు శనివారం డిమాండ్ చేశారు. రోలుగుంట మండలం చటర్జీ పురం లో భూ వివాద కేసుకు సంబంధించి అజయ్ కుమార్ ను పోలీసులు అరెస్టు చేయడం పట్ల ఆదివాసీలు ఆగ్రహం వ్యక్తం చేశారు.తమ, హక్కులకు భంగం కలిగిన, భూమి చట్టాలు ఉల్లంఘించిన నేపథ్యంలో తమకు అండగా ఉంటున్న ఏకైక వ్యక్తి అజయ్ కుమార్ అని తెలిపారు. ఆల్ ఇండియా లాయర్స్ అసోసియేషన్ ఫర్ జస్టిస్ ఉపాధ్యక్షుడు అయిన అజయ్ కుమార్ పై పోలీసులు అక్రమంగా కేసులు పెట్టారని ఆదివాసి హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నల్లి కళ్యాణం ఆగ్రహం వ్యక్తం చేశారు. బేషరతుగా అజయ్ కుమార్ ను విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. దీనికి ప్రభుత్వం స్పందించని ఎడల తమ సంగం ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు.

## జాతీయస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైన గిరి యువతి




**గూడెం/ సీలేరు డిసెంబర్ 20:** అల్లూరి జిల్లా గూడెం కొత్త వీధి మండలంలోని రింతాడ బాలికల ఉన్నత పాఠశాలలో చదువుతున్న శ్యామలాదేవి జాతీయ స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైందని పాఠశాల హెచ్ఎం అప్పలరాజు పిడిపి జ్ఞానేశ్వర్రావు తెలిపారు రింతాడ గవర్నమెంట్ హై స్కూల్ లో చదువుతున్న శ్యామలాదేవి అంతర్ జిల్లాల వాలీబాల్ పోటీల్లో పాల్గొని ఈనెల 16 నుండి 19 వరకు నెల్లూరు జిల్లాలో ఈ పోటీలు జరిగాయని ఈ పోటీలలో ప్రతి తరుపున జాతీయస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైందని వారు తెలిపారు.

## విద్యా ప్రమాణాలను మెరుగు పరచండి..

### - ఎంఈఓ 2 గెన్ను..



**దుంబ్రిగుడ, డిసెంబర్ 20, (మనసులో మాట):** చిన్నారుల్లో విద్యా ప్రమాణాల మెరుగు పరచాలని మండల విద్యాశాఖ అధికారి-2 గెన్ను అన్నారు. మండలంలోని కిల్లోగూడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో క్లస్టర్ సమావేశాన్ని నిర్వహించాలి ప్రతిఒక్క చిన్నారి బడిలో వచ్చే విధంగా చూడాలన్నారు. రికార్డుల నిర్వాహణతోపాటు పిల్లల హాజరు శాతాన్ని పెంచి విద్యాభివృద్ధిని పెంపొందించాలని చెప్పారు. సమయపాలన, చిన్నారుల్లో విద్యా ప్రగతియే లక్ష్యంగా పని చేయాలని ఆయన కోరారు. ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి యజ్ఞానికి రాక్షసుల్లా అడ్డంకులు

- ▸▸ రుషికొండకు బోడిగుండు కొట్టి యోగా దినోత్సవంపై విమర్శలేలా
- ▸▸ మెడికల్ కాలేజీ కట్టలేని వారు పీపీపీ విధానంపై విష ప్రచారం
- ▸▸ ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా రాష్ట్రాభివృద్ధి ఆగదు
- ▸▸ వచ్చే మూడేళ్లలో ఉత్తరాంధ్ర కు సాగునీటి ప్రాజెక్టులు
- ▸▸ సీఎం చంద్రబాబునాయుడు



**అనకాపల్లి , డిసెంబర్ 20 (మనసులో మాట):** రుషికొండ ప్యాలెస్ కు 500 కోట్లు రూపాయలు దుర్వినియోగం చేసిన వాళ్ళు, ప్రజారోగ్యం కోసం యోగా నిర్వహించిన తమ పై విషప్రచారం చేస్తున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాళ్ల పై బొమ్మల కోసం వందల కోట్ల ప్రజాధనం దుర్వినియోగం చేశారే కానీ ఒక్క మెడికల్ కాలేజీ అయినా కట్టారా అని ప్రశ్నించారు. పీపీపీ విధానంలో మెడికల్ కాలేజీలు కడుతుంటే జైల్లో పెడతామని బెదిరించడం వారి రాక్షసత్వానికి నిదర్శనమని సీఎం అన్నారు. అనకాపల్లి జిల్లా తాళ్లపాలెంలో స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగించారు అభివృద్ధికి రాక్షసుల్లా అడ్డంకులు కల్గిస్తున్నారని దుయ్యబట్టారు. ఓవైపు అభివృద్ధి మరోవైపు సంక్షేమం తో రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తుంటే కొందరు రాక్షసులు వివిధ రూపాల్లో అభివృద్ధి యజ్ఞాన్ని అడ్డుకుంటున్నారు. ఐటీ కంపెనీలకు భూములు ఇస్తే కేసులు వేస్తున్నారు. కానిస్టేబుళ్ల నియామకాలపైనా కోర్టులకు పోతున్నారు. పీపీపీలో మెడికల్ కాలేజీలు కడుతుంటే ప్రైవేటు పరమని అసత్యాలు ప్రచారం చేస్తున్నారు. యోగా మన భారతీయ సంపద. యోగాకు ప్రధాని మోదీ ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చారు. ప్రపంచ గుర్తించేలా, వైజాగ్ పేరు మారుమోగేలా యోగా డే నిర్వహిస్తే దానిపైనా తప్పుడు ఆరోపణలతో విష ప్రచారం చేస్తున్నారు. విశాఖను గంజాయి, డ్రగ్స్ కేంద్రంగా వారు చేస్తే ఏఐ, డేటా సెంటర్, యోగా క్యాపిటల్ గా తాము తయారు చేసామన్నారు. గంజాయి వనాలుగా మార్చిన ప్రాంతాన్ని అరకు కాఫీ వనంగా మార్చామన్నారు. గత పాలకులు రుషికొండ ప్యాలెస్ కు గుండు కొట్టించారు. రూ. 500 కోట్ల ప్రజాధనం వృథా చేశారు. సర్వే రాళ్లపై రూ.700 కోట్లు ఖర్చు చేశారని విమర్శించారు. ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా లక్ష్య సాధనలో వెనక్కు తగ్గేది లేదని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.




**ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా ఏపీ..**

గత పాలకులు చెత్తపై పన్ను వేయడమే కాకుండా 86 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను వారసత్వంగా ఇచ్చారని ముఖ్యమంత్రి చంద్రబాబు ఎద్దేవా చేశారు. 2026, జూన్ నాటికి ప్లాస్టిక్ రహిత ఏపీ చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నాం. వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్లు, రీసైక్లింగ్ యూనిట్లు, కంపోస్ట్ తయారీతో ఏ రోజు చెత్తను ఆరోజే ప్రాసెస్ చేస్తున్నామన్నారు. జనవరి 26 నాటికి రాష్ట్రంలో రోడ్డుపై చెత్త అనేది కనపడకూడదు. ఫిబ్రవరి 15 నాటికి గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రతి ఇంటి దగ్గర చెత్త సేకరించేలా ఏర్పాట్లు చేస్తామన్నారు. అక్టోబర్ 26 నాటికి పొడి,తడి చెత్త వేరు చేయడం 100 శాతం పూర్తి కావాలి. గ్రామాల్లో 10 లక్షల ఇళ్లలో కంపోస్ట్ తయారుచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఇంటి వ్యర్థాలను కంపోస్ట్ గా తయారు చేసుకొని కూరగాయలు పండించుకోవచ్చు. వీలైనంత వరకూ కిచెన్ గార్డెన్లు ఏర్పాటు చేసుకోవాలన్నారు. వచ్చే ఏడాది అక్టోబర్ 2 తర్వాత ఎక్కడా ప్లాస్టిక్ కనపడకూడదు. ప్రస్తుతం మన రాష్ట్రంలో 25 ప్రాంతాల్లో స్వచ్ఛ రథాలు ఉన్నాయి. త్వరలో మరో 100 ప్రారంభిస్తాం. ప్రతీ ఉమ్మడి జిల్లాకు 6 నుంచి 8 చొప్పున స్వచ్ఛ రథాలు కేటాయిస్తామని అన్నారు. స్వచ్ఛ రథాలు ఏర్పాటు చేశాక గ్రామాల్లో స్పష్టమైన మార్పు కనిపిస్తోంది. ఇంట్లో చెత్త తీసి రోడ్డుపై వేసే అలవాట్లు మానుకోవాలి. అందరిలో సామాజిక స్పృహ రావాలి' అని సీఎం చంద్రబాబు అన్నారు.

**పరిశ్రమల హబ్‌గా అనకాపల్లి..**

గత పాలకులు రాష్ట్రాన్ని సర్వనాశనం చేసి ఆర్థికంగా దెబ్బతీశారు. ఎన్ని ఇబ్బందులు ఉన్నా సూపర్ సిక్స్ అమలు చేశామని సి ఎం చంద్రబాబు అన్నారు. ప్రధాని మోదీ, మిత్రులు పవన్ కల్యాణ్ సహకారంతో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తున్నాం. ప్రజలకు ప్రభుత్వ సేవలు వేగంగా అందేలా చర్యలు తీసుకుంటున్నాం. నాతో సహా నేతలు, కలెక్టర్లు, ఎస్పీలు సహా గ్రామస్థాయి అధికారి వరకు ఎలా పని చేస్తున్నారో ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నాను. అనకాపల్లి జిల్లా ను పరిశ్రమల హబ్‌గా తీర్చిదిద్దుతున్నామని స్పష్టం చేశారు. ఇప్పటికే పరిశ్రమల కోసం రాంబిల్లి, పూడి, నక్కపల్లి, వల్లూరు, మాకవరపాలెంలో 24,843 ఎకరాలు అభివృద్ధి చేస్తున్నాం. కోడూరు, పరవాడ, అచ్యుతాపురం లో ఎంఎస్ఎంఈ పార్కులు తెస్తున్నాం. జిల్లాలో తొలి ప్రైవేట్ ఇండస్ట్రియల్ పార్క్ నక్కపల్లిలో 93 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు అవుతోంది. మహిళల కోసం ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు కోసం ఎఎల్ఇఎపి కు 32 ఎకరాలు కేటాయించాం. జిల్లాలో 46 భారీ పరిశ్రమలు నిర్మాణ దశలో ఉన్నాయి. దేశంలోనే రెండో అతిపెద్ద బెల్లం మార్కెట్ ఇక్కడ ఉంది. అనకాపల్లి బెల్లాన్ని కూడా ప్రమోట్ చేస్తాం. ఉత్తరాంధ్రలో అన్ని ఇరిగేషన్ ప్రాజెక్టులు పూర్తిచేస్తాం. ఇటీవల ఢిల్లీ పర్యటనలో ఉత్తరాంధ్ర అభివృద్ధి కి పూర్వోదయ కింద కేంద్రాన్ని నిధులు కోరామని వివరించారు. అరకు కాఫీ కి ప్రపంచ గుర్తింపు తెచ్చాం. కేజీ అరకు 10,000 రూపాయలు కు కొనుగోలు చేశారంటే ఎంత డిమాండ్ ఉందో అర్థం చేసుకోవచ్చని సీఎం చంద్రబాబు అన్నారు.

**ప్రపంచమంతా విశాఖ వైపు చూస్తోంది..**

కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రపంచమంతా విశాఖ వైపే చూస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. పోర్టులు, ఎయిర్ పోర్టులు, హైవేలు, అంతర్జాతీయ స్థాయి ప్రాజెక్టులతో ఉత్తరాంధ్ర రూపు రేఖలు మారబోతున్నాయి. ఇటీవల విశాఖలో నిర్వహించిన పెట్టుబడుల సదస్సు ద్వారా రూ.13.26 లక్షల కోట్ల పెట్టుబడులకు సంబంధించి 610 ఎంవోయూలు కుదిరాయి. ఎస్ఐపిబి ద్వారా మరో రూ.8.29 లక్షల కోట్లు పెట్టుబడులకు ఆమోదం తెలిపాం. వీటి ద్వారా మొత్తం 23 లక్షల ఉద్యోగాలు రానున్నాయి. భాగస్వామ్య సదస్సులో అనకాపల్లి జిల్లాకు సంబంధించి 11 ఎంఓయూలు కుదిరాయి. విశాఖకు గూగుల్ వస్తోంది. ఇప్పటికే కాగ్నిజెంట్ వచ్చింది. టిసిఎస్ సహా అనేక ప్రతిష్టాత్మక సంస్థలు ఇక్కడ కార్యకలాపాలు మొదలు పెడుతున్నాయి. ఆర్సెలర్ మిట్టల్ %-% నిప్పాన్ స్టీల్ లాంటి ప్రపంచ స్థాయి సంస్థ జిల్లాలో పెట్టుబడి పెడుతోంది. రూ.1.85 లక్షల కోట్లతో ఎన్ టిపిసి గ్రీన్ ఎనర్జీ సంస్థ ద్వారా 20 గిగావాట్ల పునరుత్పాదక విద్యుత్ ప్రాజెక్ట్ ఏర్పాటు చేస్తోంది. టూరిజం, టెక్నాలజీ, నాలెడ్జ్ కు విశాఖ కేంద్రం కాబోతోంది. ఇప్పటికే రాష్ట్రాన్ని మూడు రీజియన్లుగా అభివృద్ధి చేసేలా ప్రణాళికలు సిద్ధం చేశామని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తెలియజేశారు.



## అరకు ఎంపీ తనూజ రాణి చొరవతో
# అల్లూరి జిల్లాకు 10 అంబులెన్సులు

**అరకులోయ, డిసెంబర్ 20 (మనసులో మాట):** ఆదివాసుల ఆరోగ్య రక్షణ కోసం గిరిజన ప్రజల ఆరోగ్యమే నా ప్రథమ ప్రాధాన్యంఆదివాసీ ప్రాంతాలలో అనారోగ్యం తలెత్తినప్పుడు సకాలంలో ఆసుపత్రికి చేరలేక డోలీ మోతలపై తరలింపుల వంటి అమానుష పరిస్థితులు ఎదుర్కొంటున్న గిరిజనుల వేదనకు శాశ్వత పరిష్కారం చూపాలనే దృఢ సంకల్పంతో గిరిజన చరిత్రలో ఎన్నడూ లేని విధంగాభారత కేంద్ర ప్రభుత్వ సహకారంతో మరియు రాజ్యసభ సభ్యుల సహాయంతో స్థానిక ప్రాంత అభివృద్ధి పథకం రెండు కోట్ల రూపాయలతో 10 అత్యవసర అంబులెన్సులను మంజూరు చేయించి శనివారం అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రంలోఅల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ఏఎస్ దినేష్ కుమార్ సమక్షంలోవైసిపి పార్టీ అల్లూరి జిల్లా అధ్యక్షులుపాడేరు నియోజకవర్గం శాసనసభ్యులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు ఆంధ్ర రాష్ట్ర మాజీ ఎస్టీ కమిషన్ చైర్మన్,ఆంధ్ర రాష్ట్ర గవర్నర్ కోటశాసనమండలి సభ్యులు (ఎమ్మెల్సీ)కుంభా రవి బాబు లతో కలిసి 10 నూతన అంబులెన్స్ లను జెండా ఊపి ఘనంగా అరుకు పార్లమెంట్ సభ్యురాలు గుమ్మతనూజరాణిప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గౌరవ అరకు ఎంపీ ప్రత్యేక చొరవకు ధన్యవాదములు తెలుపుతూ గిరిజన ప్రాంతాల్లో వైద్య సదుపాయాలను మరింత బలోపేతంచేసేదిశగాఈఅంబులెన్స్ లు ఉపయోగపడతాయని, వీటిని ఆదివాసి మారుమూల గిరిజన ప్రజలు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలియజేశారు. ఈ సందర్భంగా అరకు పార్లమెంట్ సభ్యురాలు గుమ్మతనూజరాణి మాట్లాడుతూవైద్య విద్యను అభ్యసించిన నేను మన అల్లూరి జిల్లా పరిధి ప్రజల ఆరోగ్య రక్షణ నిమిత్తం దృష్టిలో పెట్టుకొని సేవే సౌభాగ్యంగా మారుమూల గ్రామాల ప్రజలను అత్యవసర సమయాల్లో సకాలంలో ప్రభుత్వ ఆసుపత్రులకు తరలించేందుకు ఈ అంబులెన్స్ లు ఎంతో దోహదపడతాయని అరుకు, పాడేరు, రంపచోడవరం నియోజకవర్గాల ఆదివాసి గిరిజన ప్రాంత ప్రజలు, రోగులు సద్వినియోగం చేసుకోవాలని అరుకు ఎంపీ కోరారు. ఈ కార్యక్రమం లో పాడేరు మాజీ శాసనసభ్యులుగిడ్డిఈశ్వరి,అల్లూరి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిడి. కృష్ణమూర్తి నాయక్, అదనపు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిటి.ఎన్ ప్రతాప్,అల్లూరి జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి సి హెచ్ కమల కుమారి,జిల్లా కార్యక్రమ పర్యవేక్షణ అధికారి(ఎన్.ఎచ్.ఏం) ఏం కిరణ్ కుమార్,వైసీపీ యువనేతచెట్టి వినయ్,పి.హెచ్.సి వైద్యాధికారులు, ప్రజా ప్రతినిధులు వైసిపి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అటల్ జి స్ఫూర్తి, ప్రేరణ, నైతికత నేటి తరానికి ఆదర్శం

- బిజెపి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ - అట్టహాసంగా వాజ్ పేయి విగ్రహ ఆవిష్కరణ
- కార్యక్రమంలో పాల్గొన్న కూటమి మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యేలు






**అనకాపల్లి రూరల్, డిసెంబర్ 20 (మనసులో మాట):** భారతరత్న మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్ పేయి అనుసరించిన స్ఫూర్తి ప్రేరణ నైతికత నేటి తరానికి ఆదర్శమని బిజెపి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ పేర్కొన్నారు. అటల్ బిహారీ వాజ్ పేయి శతజయంతి ఉత్సవాలు పురస్కరించుకొని అటల్జీ కాంస్య విగ్రహం అత్యంత అట్టహాసంగా శనివారం ప్రారంభించారు. పీవీఎన్ మాధవ్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో వాజ్ పేయి శత జయంతి ఉత్సవాలలో భాగంగా అటల్ - మోదీ సుపరిపాలన యాత్ర రాష్ట్ర వ్యాప్తంగా భారీ ఎత్తున నిర్వహిస్తున్నారు. అనకాపల్లి పట్టణం జలగల మధు%శీ% కూడలి, ఫ్లై ఓవర్ బ్రిడ్జి ఆవరణలో విగ్రహ ఆవిష్కరణ అనంతరం భారీ బహిరంగ సభ నిర్వహించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి మాధవ్ మాట్లాడుతూ 1980 లో బిజెపి పార్టీని స్థాపించిన వారిలో కీలక వ్యక్తి అటల్జీ అన్నారు. దేశంలో అన్ని రాజకీయ పార్టీలు, అన్ని కులాలు, అన్ని మతాలు, అన్ని వర్గాలు, అన్ని జాతులు, అభిమానించే ఏకైక వ్యక్తి అటల్జీ మాత్రమే అన్నారు. ఈ ప్రాంతాన్ని అటల్జీ పార్క్ గా అభివృద్ధి చేస్తామన్నారు. నెహ్రూ నిరంకుశ విధానాలను వ్యతిరేకించారని, ఇందిరాగాంధీ పెట్టిన ఎమర్జెన్సీని తీవ్రంగా వ్యతిరేకించారని, ఎన్టి రామారావు ను ముఖ్యమంత్రిగా పదవి పదవి విచితుడునీ చేసినప్పుడు అటల్జీ ఎన్టీఆర్ కు అండగా ఉన్నారని గుర్తు చేశారు. జిల్లా ఇంచార్జ్ మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ దేశం కోసం ప్రజల కోసం తనదైన శైలిలో కృషిచేసి త్యాగం చేసిన త్యాగమూర్తి అటల్ జి అని కొనియాడారు. వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ అటల్ జి పునాదితో బిజెపి పార్టీ 16 రాష్ట్రాల్లో సొంతంగానూ ఐదు రాష్ట్రాల్లో ఎన్డీఏ కూటమి గాను అధికారంలో ఉందన్నారు. అటల్ జి జీవిత చరిత్రను వివరించి తన వాగ్దాటితో సభకులను ఆకట్టుకున్నారు. స్థానిక ఎంపీ సీఎం రమేష్ మాట్లాడుతూ మూడుసార్లు ప్రధానిగా పనిచేసిన వాజ్ పేయి అనేక సాహసతోపేతమైన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి దేశాన్ని అభివృద్ధి చేశారని, అదే బాటలో మోడీజీ ప్రయాణించి దేశాన్ని 14వ స్థానం నుంచి నాల్గవ స్థానానికి అభివృద్ధిలో తీసుకొచ్చారని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ మాట్లాడుతూ మాజీ ప్రధాని పీవీ నరసింహారావు ప్రధాని ఉండగా అటల్జీ ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నప్పుడు వారితో కలిసి పని చేసే అవకాశం కలిగిందన్నారు. త్వరలో పీవీ నరసింహారావు విగ్రహాన్ని కూడా సమీపంలో ఏర్పాటు చేసి ఇద్దరు మాజీ ప్రధానులు గుర్తుగా భారతరత్న కూడలి గా అభివృద్ధి చేస్తామన్నారు. టిడిపి సీనియర్ నాయకులు దాడి వీరభద్రరావు మాట్లాడుతూ ఎమర్జెన్సీ సమయంలో అటల్జీ అనకాపల్లి మున్సిపల్ గ్రౌండ్ లో భారీ ఎత్తున నిర్వహించిన బహిరంగ సభ అలాగే వాజ్ పేయి గురించి తనదైన శైలిలో వివరించారు. ముందుగా భరతమాత, అటల్ జీ చిత్రపటాలకు పూలమాలలు వేసి పూజ నిర్వహించారు. ఎమ్మెల్యేలు సుందరపు విజయ్ కుమార్, బండారు సత్యనారాయణ, పంచకర్ల రమేష్ బాబు, కె ఎస్ ఎన్ రాజు, విష్ణు కుమార్ రాజు, , జిల్లా బిజెపి అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు, సురేంద్ర మోహన్, వర్మ (చోడవరం) తదితరులు ప్రసంగించారు. ముందుగా బిజెపి శ్రేణులు నాగులపల్లి బైపాస్ కూడలి నుంచి భారీ బైక్ ర్యాలీ గా బయలుదేరి ప్లే కార్డ్స్, బ్యానర్స్ పట్టుకొని, నినాదాలు చేసుకుంటూ కార్యక్రమం వద్దకు చేరుకున్నారు. బిజెపి నాయకులు, కార్యకర్తలు తక్కువ సమయంలో తీవ్రంగా శ్రమించడంతో కార్యక్రమం విజయవంతమైంది. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పొన్నగంటి అప్పారావు, చిట్టిబాబు, ఈర్లే శ్రీరామ్ మూర్తి, బొడ్డేడ నాగేశ్వరరావు, టిడిపి నాయకులు పీలా గోవింద సత్యనారాయణ, బుద్ధ నాగ జగదీశ్వరరావు, మల్ల సురేంద్ర భారీ ఎత్తున కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక

కోస్తాంధ్ర

| తూర్పు గోదావరి | పశ్చిమ గోదావరి | కృష్ణా |
|---|---|---|
| గుంటూరు | ప్రకాశం | నెల్లూరు |

ఆదివారం 21 డిసెంబర్ 2025



## అమరజీవి జలధార ఒక్క కులానికి సంబంధించిన ప్రాజెక్టు కాదు..

# ఇది అందరిదీ



- 2027 నాటికి ప్రాజెక్టు పూర్తి అయ్యి తీరాలి ▸▸ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్
- తెలుగు జాతి కోసం కూటమిగా ఏకమయ్యాం
- ఈ ప్రాజెక్టు ద్వారా 1.2 కోట్ల ప్రజల దాహార్తిని తీరుస్తాం
- ఈ ప్రాజెక్ట్ కి అమరజీవి పేరు పెట్టడం వెనక చాలా నేపథ్యం ఉంది
- గొప్ప నాయకుడిని ఒక కులానికే పరిమితం చేయడం బాధాకరం
- తెలుగువారికి ఉనికిని ఇచ్చిన నాయకుడు అమరజీవి పొట్టి శ్రీ రాములు
- తెలుగుజాతి అని సగర్వంగా చెప్పుకునేలా చేసిన వ్యక్తి అమరజీవి పొట్టి శ్రీరాములు
- నాయకులకు కులం అంటగట్టొద్దు
- మహనుభావుల స్ఫూర్తిని నేటి తరం, భవిష్యత్తు తరాలు గుర్తుంచుకోవాలి
- రాష్ట్రానికి మంచి జరగాలనే అన్ని విషయాల్లో తగ్గాను
- గోదావరి నది పారుతున్నా కూడా ఇక్కడి వాసులకు మంచి నీరు లేకపోవడం బాధాకరం.. అందుకే ఈ ప్రాజెక్టు నిర్మాణం
- జనసేనలో పర్యావరణానికి పెద్దపీట వేశాము
- ఈ ప్రాజెక్టు కేటాయించినందుకు ప్రధాని నరేంద్ర మోదీకి ప్రత్యేక కృతజ్ఞతలు
- గత ప్రభుత్వం బాధ్యతగా వ్యవహరించలేదు..
- అధికారం ఉన్నా లేకపోయినా పవన్ కళ్యాణ్ లాగే ఉంటాను
- అన్నీ డిసైడ్ అయ్యే ఇంట్లో నుండి బయటికి వస్తాను
- యోగీ ఆదిత్యానాథ్ తరహా విధానాలు అవలంభిస్తే అన్ని సర్దుకుంటాయి
- సోషల్ మీడియాలో చెత్త వాగుడు వాగితే చూస్తూ ఊరుకోం
- సమాజం, రాష్ట్రము, ప్రజలమీద కమిట్మెంట్ తో ఉన్నాం
- కూటమిలో మేము భాగస్వామ్యం.. నిర్మాణత్మాక సలహాలు ఇస్తాం
- చనిపోయే ముందు చాలా మంది తాట తీసే పోతాను
- ధైర్యం లేని సమాజం, నాయకులెందుకు : డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్





**తూర్పు గోదావరి జిల్లా ప్రతినిధి (మనసులో మాట), డిసెంబరు 20:** తెలుగు వారికి ఉనికిని, ఆత్మాభిమానాన్ని ఇచ్చిన గొప్ప నాయకుడు అమరజీవి పొట్టి శ్రీరాములు..తెలుగు జాతి అని సగర్వంగా చెప్పుకునేలా చేసిన వ్యక్తి అమరజీవి పొట్టి శ్రీరాములు అని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కొనియాడారు. నాయకులకు కులం అంటగట్టొద్దు, మహానుభావుల స్ఫూర్తిని నేటి తరం..భవిష్యత్తు తరాలు గుర్తించుకోవాలనేది కూటమి ప్రభుత్వ లక్ష్యం అన్నారు. తూర్పు గోదావరి జిల్లా నిడదవోలు నియోజకవర్గం పెరవలిలో 'అమరజీవి జలధార వాటర్ ప్రాజెక్టు కు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ శనివారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ ఉప సభాపతి కనుమూరి రఘురామ కృష్ణంరాజు, టూరిజం మంత్రి కందుల దుర్గేష్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ మాట్లాడుతూ ఈ ప్రాజెక్టు ద్వారా 1.2 కోట్ల ప్రజల దాహార్తిని తీరుస్తామన్నారు. ఈ ప్రాజెక్టు కు అమరజీవి పేరు పెట్టడం వెనుక చాలా నేపథ్యం ఉందన్నారు. గోదావరి నది పారుతున్నా కూడా ఇక్కడి వాసులకు మంచి నీరు లేకపోవడం బాధాకరమని అన్నారు. అందుకోసమే ఈ ప్రాజెక్టు నిర్మాణం చేపడుతున్నామని పవన్ తెలిపారు. జనసేనలో పర్యావరణానికి పెద్ద పీట వేశామని, ఈ ప్రాజెక్టు కేటాయించినందుకు ప్రధాని నరేంద్ర మోదీకి ప్రత్యేక కృతజ్ఞతలు డిప్యూటీ సీఎం తెలిపారు. అధికారం ఉన్నా లేకపోయినా పవన్ కళ్యాణ్ లాగే ఉంటానని, అన్నీ డిసైడ్ అయ్యే ఇంట్లో నుండి బయటకు వస్తానన్నారు. యోగి ఆదిత్యానాథ్ తరహా విధానాలు అవలంభిస్తే అన్నీ సర్దుకుంటాయని అన్నారు. సోషల్ మీడియాలో చెత్త వాగితే చూస్తూ సహించేది లేదని ప్రతిపక్ష నేతలను ఉద్దేశించి పవన్ హెచ్చరించారు. సమాజం, రాష్ట్రం, ప్రజల మీద కమిట్మెంట్ తో ఉన్నామని, కూటమిలో మేము భాగస్వామ్యం.. నిర్మాణాత్మక సలహాలు ఇస్తామన్నారు. చనిపోయే ముందు చాలామంది తాట తీసే పోతానని..దీంట్లో ఏమీ అనుమానం లేదన్నారు. అమరజీవి జలధార" ద్వారా చేపట్టిన వాటర్ గ్రిడ్ ప్రాజెక్టుల నిర్మాణం కోసం రాష్ట్ర వ్యాప్తంగా ఐదు జిల్లాల పరిధిలో 7,910 కోట్లు ఖర్చు చేస్తున్నాం అన్నారు. ఈ ప్రాజెక్టుల ద్వారా వచ్చే 35 ఏళ్లలో 1.21 కోట్ల మంది దాహర్తి తీర్చాలని సంకల్పించాం. ముఖ్యంగా ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో తీర ప్రాంతం వెంబడి నివసించే మత్స్యకార సోదరులకు మేలు చేయాలన్న ఉద్దేశంతో ఎక్కువ శాతం తీర ప్రాంతాలను కలిపేలా ప్రాజెక్టుకు రూపకల్పన చేశామని పవన్ తెలిపారు. 2027 నాటికి పనులు పూర్తి చేయాలన్న లక్ష్యంతో ముందుకు వెళ్తున్నాం అన్నారు. తెలుగుజాతి ఆత్మగౌరవం కోసం అమరుడైన పొట్టి శ్రీరాములుని సదా స్మరించుకోవాలనే ఉద్దేశంతో వాటర్ గ్రిడ్ ప్రాజెక్టుకు "అమరజీవి జలధార"గా నామకరణం చేశామని వివరించారు. "ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల్లో భూగర్భ జలాలు కలుషితమైపోయాయి. స్వచ్ఛమైన తాగు నీరు కావాలంటే డబ్బు పోసి కొనుక్కోవాల్సిన దుస్థితి వచ్చింది అన్నారు. మళ్లీ మేము అధికారంలోకి వస్తాం.. మీ అంతు చూస్తాం అని కొంతమంది వైసీపీ నాయకులు బహిరంగంగా బెదిరింపులకు దిగుతున్నారు. పనులు చేస్తే కాంట్రాక్టర్లను జైల్లో పెడతామని బెదిరిస్తున్నారు. వారందరికీ ఒకటే చెబుతున్నాం... మీకు యోగి ఆదిత్యనాథ్ ట్రీట్మెంటే కరెక్ట్ అన్నారు. ప్రభుత్వం తలుచుకుంటే బలమైన నక్సలిజమే కకావికలం అయిపోయిందని, ఇలా బెదిరింపులకు దిగే కిరాయి రౌడీలకు ప్రభుత్వం బలమైన పొలిటికల్ నిర్ణయం తీసుకుంటే మీ పరిస్థితి ఏంటో ఆలోచించుకోండి అని హెచ్చరించారు. ప్రజాస్వామ్యంలో విమర్శలు చేయడం చాలా సహజం. ఆ విమర్శలు నిర్మాణాత్మకమైన విమర్శలుగా ఉండాలి అంతే తప్పితే గీతదాటి మాట్లాడతాం అంటే చేతిలో గీతలు మాయమయ్యేలా చేస్తామన్నారు. కొంత మంది నాయకులు ఎంత దిగజారి రాజకీయాలు చేస్తున్నారంటే పిఠాపురంలో చిన్న పిల్లల మధ్య, సామాజిక వర్గాల పేరిట చిచ్చు పెట్టారు. అన్నం తినేవాడు ఎవడైనా ఇలా చేస్తాడా? రాజకీయం చేయడానికి వేరే దారులే లేవా? ఇలాంటి పనులు చేసే వారికి సిగ్గుండాలన్నారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం నేను తగ్గాను కనుకే పల్లెపండగ 1.0 కార్యక్రమం చేయగలిగాం. 4 వేల కిలోమీటర్ల సీసీ రోడ్లు వేయగలిగాం. లక్ష ఫామ్ పాండ్లు, 22,500 మినీ గోకులాలు నిర్మించగలిగాం. 10 వేల ఎకరాల ఉద్యానవన పంటలకు చేయూత ఇవ్వగలిగాం. నేను తగ్గి రాష్ట్రాన్ని పెంచాను కనుకే ఈ రోజు ఈ అభివృద్ధి సాధ్యమైందన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా 2024లో జల్ జీవన్ మిషన్ గడువు ముగిసేనాటికి ప్రజల తాగునీటి అవసరాలు తీర్చేందుకు ఉపయోగపడాల్సిన వేల కోట్ల నిధులు నిరుపయోగంగా మిగిలిపోయాయని, పథకం గడువు ముగియడంతో ఆ నిధులు మురిగిపోయాయన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, నేను ఢిల్లీ వెళ్లి కేంద్రంలో ఉన్న పెద్దలతో చర్చించాం. జల్ జీవన్ మిషన్ ప్రాజెక్టు గడువు పొడిగించేందుకు ఒప్పించాం అన్నారు. ఈ రోజు రాష్ట్రానికి ఇన్ని వేల కోట్లు తీసుకువస్తున్నాం దానికి కారణం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీయే అన్నారు. ఆయన సంపూర్ణ సహకారంతో నారా చంద్రబాబు నాయుడు అపార అనుభవంతో రాష్ట్రాన్ని అభివృద్ధిపథంలో ముందుకు తీసుకెళ్లగలుగుతున్నాం అన్నారు. రోడ్ల నిర్మాణంలో గానీ, అమరజీవి జలధార కార్యక్రమం ద్వారా జరుగుతున్న పనుల్లో కానీ నాణ్యత లోపిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం అని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ హెచ్చరించారు.

**కాటన్ పేరులానే పవన్ పేరు చిరస్థాయిగా నిలిచిపోతుంది: డిప్యూటీ స్పీకర్..**

గోదావరి జనం సర్ ఆర్థర్ కాటన్ ను ఎలా గుర్తు పెట్టుకుంటారో అదే విధంగా పవన్ కళ్యాణ్ ను గుర్తించుకుంటారని డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు అన్నారు. వాటర్ గ్రిడ్ ప్రాజెక్ట్ కు శంకుస్థాపన చేయడం సంతోషం అన్నారు. ఉభయ గోదావరి వాసుల ప్రధాన సమస్య అయిన త్రాగునీటికి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పరిష్కారం చూపడం గర్వించదగ్గ విషయం అన్నారు. త్రాగునీటి సమస్యపై దృష్టి సారించి రెండేళ్లలో పూర్తి చేస్తాం అనడం శుభ పరిణామంగా అభివర్ణించారు. రాష్ట్రంలో నిధుల కొరత ఉన్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఈ ప్రాజెక్టు చేపట్టడం హర్షనీయం అన్నారు. ప్రజలకు సురక్షిత మంచినీరు అందించాలన్న పవిత్ర ఆశయంతో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పొట్టి శ్రీరాములు పేరు మీద అమరజీవి జల ధార పేరు పెట్టడం గొప్ప విషయమని కొనియాడారు. మహానుభావుల పేర్లను జన బాహుళ్యంలో ఉండేలా ఇలాంటి పేర్లు పెట్టడం వారి స్ఫూర్తిని అందించినట్లే అన్నారు. అమరజీవి జలధార ప్రాజెక్టు శంకుస్థాపన కార్యక్రమంలో పవన్ కళ్యాణ్ తో కలిసి పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నానని చెప్పారు. ఈ ప్రాజెక్టులో అధిక శాతం లబ్ది నేను ప్రాతినిధ్యం వహిస్తున్న ఉండి నియోజకవర్గానికి చేకూరుతుందని ఈ సందర్భంగా డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు తెలిపారు.



### పి గన్నవరం నియోజకవర్గం అభివృద్ధి కోసం

## ప్రత్యేక నిధులు ఇప్పిస్తాను

### - డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్



అమలాపురం (మనసులో మాట) డిసెంబరు 20 :విజయవాడ- మంగళగిరి జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో జనసేన పార్టీ అధినేత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అధ్యక్షతన శనివారం నిర్వహించిన' వన్ టు వన్' కార్యక్రమంలో పి గన్నవరం నియోజవర్గ ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ పి గన్నవరం నియోజవర్గంలో జరిగిన అభివృద్ధి ఇంకా జరగవలసిన అభివృద్ధి కార్యక్రమాలపై ప్రణాళిక రూపొందించి వాటిని పవన్ కళ్యాణ్ కు నివేదిక రూపంలో సమర్పించారు. ప్రస్తుతం నియోజకవర్గంలో వాడ వాడకు మన ఎమ్మెల్యే గిడ్డి అనే కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమానికి ప్రజల్లో విశేష స్పందన వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బాధితులు అత్యధికంగా ఇళ్ల స్థలాలు, పెన్షన్లు కోసం వినతులు సమర్పిస్తున్నారని వాటిని అధికారుల సమక్షంలో పరిష్కరించడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే వివరించారు. అలాగే నియోజకవర్గం గోదావరి వైనతేయ నదీ పరివాహక ప్రాంత మధ్య ఉండటంతో లంక గ్రామాలు నదీ కోతకు గుర అవుతున్నాయని దీనివలన కొబ్బరి తోటలు లంక గ్రామాల ప్రజలకు తీవ్ర నష్టం జరుగుతుందని ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ పవన్ కళ్యాణ్ కు వివరించారు. అలాగే అయినవిల్లి మండలంలో ముక్తేశ్వరం తొగరపాయ రేవు వద్ద నిర్మించవలసి ఉందని ఇక్కడ గోదావరి వరదల సమయంలో లంక గ్రామాలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని కొద్దిపాటి వరద వస్తే లంక గ్రామాలకు బాహ్య ప్రపంచాలకు సంబంధాలు తెగుపోతున్నాయని దీనివలన ముక్తేశ్వరం కాజ్ వే వద్ద పడవలు ద్వారా దాటవేసే పరిస్థితులు ఎదురవుతున్నాయన్నారు. కోనసీమలో కోకోనట్ బోర్డు ఏర్పాటు చేస్తే కొబ్బరి పరిశ్రమ అభివృద్ధి చెంది తద్వారా వేలాది మంది ప్రజలకు జీవనోపాధి కలుగుతుందన్నారు. ఈ సమస్యలన్నిటి పైన పవన్ కళ్యాణ్ సానుకూలంగా స్పందించి వాటికి అవసరమైన నిధులు మంజూరు కోసం సీఎం చంద్రబాబు నాయుడుతో మాట్లాడి వాటి అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటానని పవన్ కళ్యాణ్ హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ పేర్కొన్నారు.

### చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిగా

## మంత్రి లోకేష్ పర్యటన

- క్రమశిక్షణకు మారుపేరుగా నిలిచిన టీడీపీ కేడర్
- విద్యాలయాల్లో రాజకీయ అలజడులు తగవు
- మీడియా సమావేశంలో సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్



రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 20:రాష్ట్ర చరిత్రలో కనీవినీ ఎరుగని విధంగా రాష్ట్ర విద్య శాఖ మంత్రి నారా లోకేష్ రాజమహేంద్రవరం పర్యటన విజయవంతమైందని నగర ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాసు (వాసు) అన్నారు. గత రెండు రోజులుగా లోకేష్ పర్యటన నిమిత్తం తెలుగుదేశం పార్టీ కేడర్ అహర్నిశలు కష్టపడి పని చేశారని, క్రమశిక్షణ పాటించి తెలుగుదేశం పార్టీకి ఉన్న పేరును నిలబెట్టారన్నారు. స్థానిక ప్రెస్ క్లబ్ లో శనివారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంత్రి నారా లోకేష్ వయసులో చిన్నవారు అయినప్పటికీ ఎంతో సహనంతో, ఓపికతో విద్యార్థులతోనూ, అధ్యాపకులతోనూ, పార్టీ క్యాడర్ తోను, రాష్ట్ర నాయకులతోను, కార్యకర్తలతోనూ, అందరితోనూ వారి పరిస్థితులను తెలుసుకుంటూ సెల్ఫీలు దిగడం ఆయన మంచితనానికి, విశాల దృక్పథానికి మచ్చుతునకని అన్నారు. ఆర్ట్స్ కళాశాలలో దక్షిణాఫ్రికా దేశాలకు చెందిన 8 మందితో విద్యార్థులతో సమాలోచనలు జరపగా తమకు లాప్టాప్ లు లేవని.. ఈ సమస్యను మంత్రి లోకేష్ వద్ద ప్రస్తావించారన్నారు. లోకేష్ వెంట ఉన్న తాను ఆ విద్యార్థులకు లాప్టాప్లు అందజేయడానికి సంసిద్ధమయ్యానని శనివారం వారికి అందజేస్తున్నట్లు తెలిపారు. లోకేష్ పర్యటన విజయవంతం చేయడంలో ముఖ్యపాత్ర పోషించిన పోలీసులకు, మీడియాకు, తెలుగుదేశం పార్టీ కేడర్ కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. లోకేష్ పర్యటనకు సుమారు 30 వేల మంది జనం వచ్చారని, ముఖ్యంగా మహిళలు స్వచ్ఛందంగా వచ్చారన్నారు. ప్రత్యర్థి పార్టీ తాయిలాలతో తరలించిన మహిళలు కాదన్నారు. లోకేష్ పర్యటనలో కూటమి పార్టీలైన తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తల సహకారం మర్చిపోలేమన్నారు. రాష్ట్రంలో మొట్ట మొదట సారిగా దేవదాయ కమిటీలన్నీ కూటమి పార్టీల నాయకుల సహాయ సహకారాలతో వివాదాలకతీతంగా కమిటీలు వేసుకోవడం రాష్ట్ర చరిత్రలో రికార్డు అని లోకేష్ అభినందించారన్నారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధి చేయడంలో కూటమి ప్రభుత్వం ఎలాంటి రాజీ పడేది లేదన్నారు. రాష్ట్రంలో కుప్పం, హిందూపురం తెలుగుదేశం పార్టీకి కంచుకోటగా అయినట్లుగానే, మంగళగిరి, రాజమహేంద్రవరం సీట్లు కూడా భవిష్యత్తులో కంచుకోటగా అయ్యే విధంగా రాబోయే రోజుల్లో తాము గట్టిగా కృషి చేస్తామని భరోసా ఇస్తున్నానన్నారు. లోకేష్ పర్యటనలో అక్కడక్కడ చిన్న చిన్న లోపాలు జరిగాయని, వాటిని భవిష్యత్తులో పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే వాసు అన్నారు. విద్యాలయాల్లో రాజకీయాలు తగవని, విశ్వ విద్యాలయల్లో చట్ట ప్రకారం, విద్యాలయ ప్రాంగణాల్లో రాజకీయ రంగులు, ఫ్లెక్సీలు, రాజకీయ నినాదాలు నిషేధం ఉందన్నారు. అరాచకాలు, హత్యా రాజకీయాలు, అక్రమాలతో రెడ్ బుక్కులో ఎక్కిన ప్రతివారిని కూటమి ప్రభుత్వం తగిన సమయంలో చట్ట ప్రకారం తగిన చర్యలు తీసుకుంటుందన్నారు. నన్నయ విశ్వ విద్యాలయంలో జనసేన పార్టీ అనుచరులు చేసిన వ్యవహారంపై పవన్ కళ్యాణ్, లోకేష్ లు క్షమాపణలు చెప్పాలని వైసీపీ నాయకులు డిమాండు చేయడం పై స్పందిస్తూ రాజీనామా కోరాల్సిందని, వెంటనే ఎన్నికలు జరిపించేసి, వెంటనే జగన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేసేస్తే సరిపోతుంది కదా అని ఎద్దేవా చేశారు. ఈ సమావేశంలో తెలుగుదేశం నాయకులు మజ్జి రాంబాబు, వర్రే శ్రీనివాసరావు, రెడ్డి మణి, బుడ్డిగ రవి, కడలి రామకృష్ణ, ఉప్పులూరి జానకిరామయ్య, ద్వారా పార్వతి సుందరి, కొయ్యల రమణ, మొఖమాటి సత్యనారాయణ, కంటిపూడి శ్రీనివాసరావు, కరగాని వేణు, అస్లాం, సలాది ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

### నన్నయ విశ్వ విద్యాలయంలో

## రగడ శోచనీయం

- ఏమి ఘన కార్యం చేశారని నిరసనలు?
- విశ్వ విద్యాలయం సిబ్బందిపై దౌర్జన్యానికి దిగడం దారుణం
- రాజానగరం మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా



**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 20 :** ప్రతిష్ఠాత్మకమైన నన్నయ విశ్వ విద్యాలయంలో కొందరు అనుచితంగా వ్యవహరించడం సమంజసం కాదని రాజానగరం మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా విచారం వ్యక్తం చేశారు. స్థానిక ప్రకాష్ నగర్ కార్తికేయ అపార్టుమెంట్ లో జక్కంపూడి రాజా శనివారం మీడియా ప్రతినిధుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శుక్రవారం ఉదయం విశ్వ విద్యాలయంలో చొరబడి రాష్ట్ర మంత్రి పర్యటన కోసం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఫ్లెక్సీ లేదని ఆందోళనకు దిగడం విచారకరమన్నారు. ఏమి ఘన కార్యం చేశారని ఇలా నిరసనలు వ్యక్తం చేస్తున్నారని మండిపడ్డారు.. విశ్వ విద్యాలయం సిబ్బందిపై దౌర్జన్యానికి దిగడం.. రాయడానికి వీలులేని పదజాలంతో దూషించడం తగదన్నారు. ఈ దౌర్జన్యాన్ని ఖండిస్తున్నామన్నారు. అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి, మంత్రి జక్కంపూడి రామ్మోహనరావుల సంకల్పంతోనే విశ్వ విద్యాలయం ఏర్పాటయిందని గుర్తు చేశారు. అప్పటి ప్రభుత్వ పునాదిరాళ్ళు..శిలాఫలకాల ఆనవాళ్ళను కూడా కనిపించనీయకుండా అధికార పార్టీ వ్యక్తులు చేశారని తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. తాము ఎటువంటి ఆందోళన చేయకుండా వినతి పత్రం ఇచ్చామన్నారు. విశ్వ విద్యాలయంలో ప్రతి అభివృద్ధి కార్యక్రమం కూడా వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిందే అన్నారు. కూటమి పాలన వచ్చి రెండుళ్ళు అవుతున్నా ఇప్పటి వరకూ ఒక్క అభివృద్ధి కార్యక్రమం కూడా చెయ్యలేదని జక్కంపూడి రాజా విమర్శించారు.

### ఈవీఎం ఎమ్మెల్యే అనుచరులే

# మద్యం సిండికేట్లు, పేకాట క్లబ్బులు నిర్వాహకులు..

- తూతూ మంత్రంగా నారా లోకేష్ రాజమండ్రి పర్యటన
- రాజమండ్రి ఎమ్మెల్యేకు నారా లోకేష్ వత్తాసు
- వైసీపీ మాజీ ఎంపీ, జాతీయ అధికార ప్రతినిధి మార్గాని భరత్ రామ్



**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 20:** రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ రాజమండ్రి పర్యటన తూతూ మంత్రంగా సాగిందని మాజీ ఎంపీ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధికార ప్రతినిధి మార్గాని భరత్ రామ్ వ్యాఖ్యానించారు. శనివారం స్థానిక వీఎల్ పురం మార్గాని ఎస్టేట్ లో ఉన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజమండ్రి ఎమ్మెల్యేకు మంత్రి నారా లోకేష్ వత్తాసు పలుకుతున్నారని ఆరోపించారు. శుక్ర, శనివారాలు నారా లోకేష్, పవన్ కళ్యాణ్ తూర్పు గోదావరి జిల్లాలో పర్యటించి వెళ్ళారని, వారి పర్యటనల వల్ల ప్రజలకు ఉపయోగమేమీ లేదన్నారు. మద్యం సిండికేట్లు, పేకాట క్లబ్బులు నిర్వహిస్తున్న రాజమండ్రి ఎమ్మెల్యేకు నారా లోకేష్ వత్తాసు పలికారని ఆరోపించారు. నారా లోకేష్ షాడో సీఎంగా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. మంత్రి స్థానంలో ఉండి రెడ్ బుక్ ని నమ్ముతాను అంటున్నారని, ఇది రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం పై నారా లోకేష్ కునమ్మకం లేదని అన్నారు. గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రిగా ఉపాధి హామీ కూలీల కష్టాలు పవన్ కళ్యాణ్ కు తెలుసా అని ప్రశ్నించారు. దేశంలో ఏపీ లోనే అత్యధికంగా ఉపాధి హామీ కూలీల జాబ్ కార్డులు తీసేశారని ఆందోళన వ్యక్తం చేశారు. పవన్ కళ్యాణ్ కనీసం పేపర్లు చదువుతారా అని ప్రశ్నించారు. గత 15 సంవత్సరాల తర్వాత సీఎం గురించి ఆలోచన చేస్తానని పవన్ కళ్యాణ్ అంటున్నారని అంటే పవన్ కళ్యాణ్ కు 70 ఏళ్ల వచ్చే వరకూ సీఎం పదవి వద్దా అని ఎద్దేవా చేశారు. అప్పటి వరకూ కాపు కులం ఓట్లు టీడీపీకి వేయించేలా కాంట్రాక్టు తీసుకున్నారా అని ప్రశ్నించారు. అన్యాయంగా తన తండ్రిని జైల్లో పెట్టారని లోకేష్ అంటున్నారని, స్కిల్ డెవలప్మెంట్ స్కామ్ లో చంద్రబాబుకుఎందుకు క్లీన్ చిట్ రావడం లేదని నిలదీశారు.మంగళగిరిలో ఎయిమ్స్ ను కూడా ప్రైవేట్ పరం చేస్తారా అని ప్రశ్నించారు. రాజమండ్రిలో పెరిగిపోతున్న క్రైం గురించి నారా లోకేష్ కు తెలుసా అని భరత్ ప్రశ్నించారు.





## అమరజీవి జలధార ప్రాజెక్టు త్యాగం నుండి

# సంక్షేమానికి సాగే శాశ్వత ప్రవాహం

- అమరజీవి జలధార వాటర్ గ్రిడ్ ప్రాజెక్టు శంకుస్థాపన అద్భుత ఘట్టం
- ఈ ప్రాజెక్టు ద్వారా 5 జిల్లాల్లోని 23 నియోజకవర్గాలు, 66 మండలాల్లోని దాదాపు 68 లక్షల మంది ప్రజానీకానికి ఇంటింటికీ త్రాగునీరు సరఫరా
- తాగునీటి భద్రత అనేది సంక్షేమ పథకం కాదు.. ప్రజల జీవన హక్కు - మంత్రి కందుల దుర్గేష్





**తూర్పు గోదావరి జిల్లా ప్రతినిధి (మనసులో మాట), డిసెంబరు 20:** డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా రూ.3,050 కోట్ల జల జీవన్ మిషన్ నిధులతో చేపట్టబోయే అమరజీవి జలధార వాటర్ గ్రిడ్ ప్రాజెక్టు శంకుస్థాపన ఒక అద్భుత ఘట్టమని, ఇది ఉభయ గోదావరి జిల్లా వాసుల దశాబ్దాల కల అని మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. శనివారం తూర్పు గోదావరి జిల్లా నిడదవోలు నియోజకవర్గం పెరవలిలో ఏర్పాటు చేసిన అమరజీవి జలధార ప్రాజెక్టు శంకుస్థాపన కార్యక్రమంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తో కలిసి మంత్రి కందుల దుర్గేష్, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. ముందుగా డిప్యూటీ సీఎంతో కలిసి మంత్రి దుర్గేష్ ప్రాజెక్టు వివరాలు తెలిపే ఫొటో గ్యాలరీని, అజ్జరం గ్రామంలో ఇత్తడి, కాంస్యంతో చేసిన వస్తువులతో కూడిన స్టాల్ ను సందర్శించారు. ఈ సందర్భంగా ఇత్తడి పరిశ్రమకు పేర్గాంచిన అజ్జరం గ్రామానికి చెందిన నాయకులు ఇత్తడి ప్రతిమను డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు మంత్రి దుర్గేష్, టీడీపీ ఇంచార్జి బూరుగుపల్లి శేషారావు, ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారుల చేతుల మీదుగా బహుమతిగా అందించారు. అనంతరం మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ ఈ ప్రాజెక్టు ద్వారా ధవళేశ్వరం వద్ద అత్యాధునిక సాంకేతికతతో కూడిన వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్లను నిర్మించి గ్రావిటీ ద్వారా అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా గోదావరి జలాలు శుద్ధి చేసి పైప్ లైన్ల ద్వారా ఇంటింటికి తాగునీరు అందించనున్నామన్నారు. నిడదవోలు నియోజకవర్గంతో పాటు తూర్పు, పశ్చిమ గోదావరి, కాకినాడ, ఏలూరు, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ తదితర 5 జిల్లాల్లోని 23 నియోజకవర్గాలు, 66 మండలాల్లోని 67.82 లక్షల మంది ప్రజలకు ఇంటింటికీ త్రాగునీరు సరఫరా జరుగుతుందని స్పష్టం చేశారు. గోదావరి డెల్టా ప్రాంతంలో భూగర్భ జలాలు ఉప్పునీరుగా మారడం, కలుషితం కావడం వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న అనారోగ్య సమస్యలకు చెక్ పెట్టేందుకు, తమ పక్కనే గోదావరి కాలువ, నది ప్రవహిస్తున్నప్పటికీ గుక్కెడు గోదావరి నీళ్లు దొరకడం కష్టంగా ఉన్న సమయంలో ట్యాంకర్లు, భూగర్భ జలాలపై ఆధారపడటానికి పరిష్కారం చూపుతూ ఎన్నాళ్లుగానో ఇక్కడి ప్రజలు కోరుకున్న గోదావరి నీళ్లను మంచి నీళ్లుగా అందించేందుకు ఈ కార్యక్రమం బీజం వేసిందన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం ఈ ప్రాజెక్టును సకాలంలో పూర్తిచేసి శాశ్వత పరిష్కారం చూపుతుందని హామీ ఇస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి నిడదవోలు నియోజకవర్గం పెరవలిని వేదిక చేసుకున్నందుకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు మంత్రి దుర్గేష్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇది ఆనందదాయక సందర్భం అన్నారు. ఉమ్మడి గోదావరి జిల్లాల ప్రజల చిరకాల వాంఛను నెరవేర్చే అమరజీవి జలధార ప్రాజెక్టు త్యాగం నుండి సంక్షేమానికి సాగే శాశ్వత ప్రవాహమన్నారు. తాగునీటి భద్రత అనేది సంక్షేమ పథకం కాదు ప్రజల జీవన హక్కు అన్నారు. తెలుగువారికి ప్రత్యేక రాష్ట్రం కావాలని 58 రోజుల పాటు నిరాహార దీక్ష చేసి తన ప్రాణాన్ని త్యాగం చేసి ఆంధ్రప్రదేశ్ అవతరణకు నాంది పలికిన అమరజీవి పొట్టి శ్రీరాములు పేరును పెట్టడం హర్షణీయమన్నారు. ఆయన త్యాగం కేవలం విగ్రహాలకు, జయంతి, వర్ధంతులకు మాత్రమే పరిమితం కాకుండా ఆయన స్ఫూర్తిని ప్రజల నిత్య జీవితంలో, ప్రతీ గ్రామంలో, ప్రతీ ఇంట్లో నీటిగా ప్రవహించాలన్నది రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లోతైన ఆలోచనకు నిదర్శనమన్నారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, అటవీ, పర్యావరణం, సైన్స్ అండ్ టెక్నాలజీ తదితర అత్యంత క్లిష్టమైన శాఖలతో ప్రజానీకానికి మేలు చేస్తున్న సుప్రసిద్ధ నాయకులు, మార్గదర్శకులు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అని మంత్రి కందుల దుర్గేష్ అభివర్ణించారు. అమరజీవి జలధార వాటర్ గ్రిడ్ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అపర భగీరథుడు అని అన్నారు. గత ప్రభుత్వం ఈ ప్రాజెక్టును పక్కనపెడితే కేంద్ర ప్రభుత్వంతో నిరంతరం సంప్రదింపులు జరిపి, ఏషియన్ బ్యాంకుతో చర్చించి మళ్లీ ప్రాజెక్టును పట్టాలెక్కించిన నాయకుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. రూ.1,650 కోట్లతో ఉమ్మడి తూర్పు గోదావరిలోని కాకినాడ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ, ఈస్ట్ గోదావరిలోని 11 నియోజకవర్గాలు, 32 మండలలాల్లోని 39.64 లక్షల మంది ప్రజలకు, రూ.1,400 కోట్లతో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలోని ఏలూరు, పశ్చిమగోదావరి, ఈస్ట్ గోదావరి (కొవ్వూరు, నిడదవోలు తదితర ప్రాంతాలు) 12 నియోజకవర్గాలు, 34 మండలాల్లోని 28.18 లక్షల ప్రజలకు త్రాగునీరు సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనుందని మంత్రి దుర్గేష్ అన్నారు. రెండు దశల్లో నిర్మాణ పనుల పూర్తికి అధికారులు ప్రణాళికలు రచించారన్నారు. రానున్న 2 ఏళ్లలో వాటర్ గ్రిడ్ ప్రాజెక్టు పూర్తై ప్రజలకు సురక్షిత మంచినీరు లభిస్తుందన్నారు. రెండేళ్లలో పూర్తయ్యే ఈ ప్రాజెక్టుకు ప్రజలందరూ సహకరించాలని, నీటి పైపులైన్లు, నిర్మాణాల విషయంలో ప్రజల భాగస్వామ్యం కీలకమన్నారు. అద్భుత కార్యక్రమాన్ని చేపట్టిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చేతులకు మరింత బలం చేకూరుద్దామని పిలుపునిచ్చారు. గత ప్రభుత్వం జలజీవన్ మిషన్ ను కేవలం కాగితాలకే పరిమితం చేసి ప్రజల దాహాన్ని పాలనా అలసత్వానికి బలి చేసిందని మంత్రి కందుల దుర్గేష్ విమర్శించారు. కేంద్రం నుండి వచ్చిన నిధులను వినియోగించకపోవడం వల్ల వాటర్ గ్రిడ్ పనుల్లో తీవ్ర జాప్యం జరిగిందని ఆరోపించారు. దీని ఫలితంగా ఇప్పటి వరకు ఉభయ గోదావరి జిల్లాల ప్రజలు నీటి కోసం ఎదురు చూసే స్థితిలోనే ఉండిపోయారన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ల చొరవతో, కేంద్ర ప్రభుత్వ సహకారంతో గ్రామీణాభివృద్ధి, మంచి నీటి భద్రత వంటి కీలక అంశాలపై తక్షణ చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ప్రజల దాహార్తికి, నీటి ఎద్దడికి శాశ్వత పరిష్కారం చూపించిన కూటమి ప్రభుత్వానికి ప్రజల తరపున మంత్రి దుర్గేష్ ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ప్రజానీకానికి ధన్యవాదాలు తెలిపారు. సభలో మంత్రి కందుల దుర్గేష్ ప్రసంగం ఆద్యంతం ఆకట్టుకోవడం విశేషం. మంత్రి దుర్గేష్ ప్రసంగిస్తున్న సమయంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆయన మాటలను ఆసక్తిగా విన్నారు. మంత్రి దుర్గేష్ స్పీచ్ కు ప్రజలు అడుగడుగునా చప్పట్లు కొట్టి ఈలలు వేశారు. అంతకు ముందు గన్నవరం నుండి హెలికాప్టర్ ద్వారా పెరవలి చేరుకున్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు మంత్రి కందుల దుర్గేష్, స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు ఘన స్వాగతం పలికారు.









## జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలు

### ఇంధనం పొదుపు చేద్దాం భావితరాలకు వెలుగునిద్దాం



**అనపర్తి (మనసులో మాట) డిసెంబర్ 20:** స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన జాతీయ ఇందన పొదుపు చేద్దాం భావితరాలకు వెలుగునిద్దాం కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకటరెడ్డి నేటితో ముగుస్తున్న జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలు ముగింపు సభలో, పులగం వెంకటరెడ్డి మాట్లాడుతూ, భావితరాలకు వెలుగును అందివ్వాలి అంటే, అనవసరంగా విద్యుత్తును దుర్వినియోగం చేయరాదని అన్నారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న విద్యుత్ ఏ. ఈ. వీరభద్రరావు మాట్లాడుతూ పిల్లలు ఇప్పటినుండి విద్యుత్ ఆదా చేయాలని, సాధ్యమైనంత వరకు పగలు లైట్లు వేయరాదని తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యుత్ పొదుపు వినియోగంపై చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు ఏ.ఈ. బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ మల్లిడి పార్వతి, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## భారతదేశంలో జన్మించడం ఆధ్యాత్మికంగా ఎదగడానికి పూలబాట

### - ప్రముఖ ఆధ్యాత్మికవేత్త వివేకానంద





**అనపర్తి (మనసులో మాట) డిసెంబర్ 20:** అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం బలబద్రపురం ఎమ్మెస్సార్ కళ్యాణమండపంలో ట్రూత్ వివేకామృతం ఆధ్యాత్మిక సంస్థ వార్షికోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ప్రముఖ ఆధ్యాత్మికగురువు ,ఆత్మజ్ఞాన ప్రబోధకులు వివేకానంద పాల్గొని భక్తులకు అనుగ్రహభాషణ చేశారు. తొమ్మిది రోజులపాటు సాగనున్న కార్యక్రమంలో తరతరాలుగా సాంప్రదాయంగా వస్తున్న ఉపనిషత్తులు భగవద్గీత బ్రహ్మ సూత్రాలు వంటి ఆధ్యాత్మిక గ్రంథాల్లోని, అమూల్యమైన తత్వ రహస్యాలను ఆయన ఉపదేశిస్తారు. భారతదేశంలో జన్మించడం ఆధ్యాత్మికం గా ఎదగడానికి పూలబాట వేసుకున్నట్లేనని, ఇక్కడ ఆధ్యాత్మిక ఉన్నతి ని సాధించడం, గురుపరంపరాగతంగా ఆత్మజ్ఞానాన్ని శిష్యులకు ప్రబోధించడం మన సనాతన సాంప్రదాయం అని ఆయన ఉపదేశించారు. ఆధ్యాత్మిక జ్ఞానం తెలుసుకోవడం అంటే భౌతిక జీవితాన్ని త్యజించడం కానే కాదని, భౌతికంలోని సమస్యలను సైతం ఆధ్యాత్మికతతో ఎదుర్కొని ఆనందంగా జీవించవచ్చని వివేకానంద ప్రబోధించారు. మానవాళి సంస్కరించుకోవడం కోసమే జన్మ తీసుకుంటామని ఆ సంస్కరణ కేవలం గురువు ద్వారా మాత్రమే సాధ్యమనన్నారు.

## కైకవోలు గ్రామ వైయస్ఆర్సీపీ కన్వీనర్‌గా

# సత్తిబాబు నియామకం

### అనపర్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన వైయస్ఆర్సీపీ నాయకులు



అనపర్తి (మనసులో మాట) డిసెంబరు 20: పెదపూడి మండలం కైకవోలు గ్రామ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్‌గా, నీలం వీర వెంకట సత్యనారాయణ (సత్తిబాబు) నియామకాన్ని పురస్కరించుకుని, గ్రామం మరియు మండలానికి చెందిన పార్టీ నాయకులు అనపర్తి మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ని ఆదివారం ఉదయం గంగిరెడ్డి నర్సింగ్ హోమ్ వద్ద మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేయాలని, గ్రామస్థాయిలో ప్రజా సమస్యల పరిష్కారానికి ముందుండాలని డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి సూచించారు. వైయస్ఆర్సీపీ ప్రభుత్వం హయాంలో అమలైన సంక్షేమ పథకాలను, చేసిన అభివృద్ధిని ప్రజలకు మరింత విస్తృతంగా చేరవేయాలని, పార్టీ సిద్ధాంతాలను గ్రామస్థాయిలో బలంగా తీసుకెళ్లాలని సూర్యనారాయణ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పెదపూడి మండల వైయస్ఆర్సీపీ కన్వీనర్ గుత్తుల రమణ, అనపర్తి నియోజకవర్గ వైయస్ఆర్సీపీ ఎస్సీ సెల్ అధ్యక్షులు సాంబత్తుల చంటి, మండల కార్యదర్శి దాట్ల శివాజీ రాజు, పంచాయతీ విభాగ కార్యదర్శి నూనె రామచంద్రరావు, ఉప సర్పంచ్ కొప్పిశెట్టి వీరశంకర్, ఎంపీటీసీ సభ్యులు తిమ్మరాజు రాజు, మండల యువజన విభాగం సంయుక్త కార్యదర్శి ఎల్లె సాగర్, గ్రామ ఎస్సీ సెల్ కన్వీనర్ సాంబత్తుల సురేష్, మండల వాణిజ్య కార్యదర్శి చుక్కా వెంకటేశ్వర్లు, ఎస్సీ సెల్ కార్యదర్శి పెరుగుల మహేంద్ర, ముప్పిడి సుదర్శన్ రావు, పట్టా శ్రీను, కుడుపూడి వెంకన్న బాబు, సాంబత్తుల వీరబాబు తదితర వైయస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరాకు అంతరాయం

**కాజులూరు (మనసులో మాట) డిసెంబర్ 20..** విద్యుత్ సరఫరా కు అంతరాయం ఏర్పడుతుందని కాకినాడ విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఉదయ్ భాస్కర్ తెలిపారు. శనివారం ఆర్య వాటం సబ్ స్టేషన్ నందు ఒక ప్రకటనలో తెలుపుతూఆదివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గం"ల వరకు 33/11కేవీ కుయ్యేరు సబ్ స్టేషన్ పరిధిలో గల గ్రామలైన దుగ్గుదురు ,దుగ్గుదుర్రు పాటి ,మెకలగరువు ,కుయ్యేరు ,ఉప్పుమిల్లి ,చింతల్లంక , రేగుబడవ గ్రామాలకు , ఆక్వా సర్వీసులకు మరియు 11కేవీ ఇండస్ట్రియల్ ఫిడర్ పరిధిలోగల పల్లిపాలెం ,ఐతపుడి ఇండస్ట్రియల్ మరియూ ఆక్వా సర్వీసులకు కొత్త లైన్ (కుయ్యేరు నుండి కాజులూరు) వేయుటకు సప్లై నిలిపివేయిదురు కావున విద్యుత్ వినియోగదారులు అందరూ సహకరించవలసిందిగా కోరారు.



## అయినవిల్లి తాహసిల్దార్ ను కలిసిన ఎస్సై జ్యోతి

**అయినవిల్లి (మనసులో మాట) డిసెంబరు 20 :** అయినవిల్లి మండలం ఎస్సై టి జ్యోతి ఇటీవల ఎస్ఐగా బాధ్యతలు చేపట్టారు. ఈ నేపథ్యంలో శనివారం అయినవిల్లి మండల తాహసిల్దార్ విద్యాపతిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ విద్యాపతి మాట్లాడుతూ సమస్మాతకమైన గ్రామాల్లో ప్రత్యేక దృష్టి పెట్టి ట్రాఫిక్ నియంత్రణపై చర్యలు తీసుకోవాలని ఎస్సైకు సూచించారు.

## స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా క్రికెట్ కు జిబిఆర్ విద్యార్థి ఎంపిక



**అనపర్తి (మనసులో మాట) డిసెంబర్ 20:** జిబిఆర్ జూనియర్ కాలేజీ విద్యార్థి కర్రి కృష్ణ సాకేత్ రెడ్డి, భారత స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ 69వ అండర్ 17 జాతీయ స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌లో ప్రాతినిధ్యం వహించడానికి ఎంపికైనాడు. గతంలో జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌లో అసాధారణమైన ఆట ప్రతిభను కనపరిచి బెస్ట్ వికెట్ కీపర్అవార్డుతో సత్కరించబడ్డారు. జాతీయ స్థాయి ఆటలకు ఎంపిక అతని ప్రతిభ, క్రమశిక్షణ, క్రీడకు అంకితభావాన్ని ప్రతిబింబిస్తోందని, కళాశాల కరస్పాండెంట్ తేతలి ఆదిరెడ్డి (కొండబాబు) ప్రిన్సిపాల్ పి ఆర్ ఎల్ స్వామి, ఫిజికల్ డైరెక్టర్ మల్లిడి మహేందర్ రెడ్డి, డేవిడ్ రాజు, బర్నాలు, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్. అబ్బాయి రెడ్డి, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు.

### విజ్ఞాన ప్రదర్శనకు
## ఏర్పాట్లు పూర్తి
### - డీఈఓ వాసుదేవరావు



రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 20:జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శన 22 వ తేదీ సోమవారం ఐఎల్ టీడీ సెంటర్ వద్ద గల శ్రీ సత్యసాయి గురుకులంలో నిర్వహించనున్నట్టు జిల్లా విద్యా శాఖాధికారి కంది వాసుదేవరావు తెలిపారు.శనివారం ఉదయం వేదిక వద్ద కమిటీ సభ్యులతో ఏర్పాట్లపై సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేసి వివరాలు తెలిపారు.ఇవ్వబడిన 7అంశాల నుండి మండల స్థాయిలో ప్రథమ స్థానం పొందిన వారు మాత్రమే తమ సైన్స్ ఎగ్జిబిట్లతో హాజరు కావాలి. విద్యార్థి వ్యక్తిగత ప్రదర్శనలో మొదటి, ద్వితీయ స్థానం ఇద్దరినీ జిల్లా స్థాయికి పంపాలి. ఉపాధ్యాయ ప్రదర్శనలో ప్రథమ, ద్వితీయ స్థానం పొందిన వారు కూడా హాజరువ్వాలన్నారు. ప్రాజెక్టు రిజిస్ట్రేషన్ నేటి (ఆదివారం) మధ్యాహ్నం మూడు గంటల నుంచి శ్రీ సత్యసాయి గురుకులంలో చేయించి, ప్రాజెక్టు పెట్టి వెళ్ళాలన్నారు. మండల స్థాయి విజేతలు అందరూ తప్పక జిల్లా స్థాయి ప్రదర్శనకు హాజరు కావాలన్నారు. జిల్లా స్థాయి నుండి రాష్ట్ర స్థాయికి గ్రూపు విభాగం -7, విద్యార్థి వ్యక్తిగత విభాగం -2, ఉపాధ్యాయ వ్యక్తిగత విభాగం -2 వెరసి మొత్తం 11 ప్రాజెక్టులో రాష్ట్ర స్థాయికి ఎంపిక చేయబడతాయన్నారు. ఈ ప్రదర్శన ఏర్పాట్లు అన్ని పూర్తయ్యాయని డీఈఓ తెలిపారు. ఈ సమావేశంలో అర్బన్ రేంజ్ డీఐ బీ దిలీప్ కుమార్, జిల్లా సైన్స్ అధికారి జీవీఎన్ఎస్ నెహ్రూ, సైన్స్ ఫెయిర్ కమిటీ సభ్యులు, ప్రధానోపాధ్యాయులు కోలా సత్యనారాయణ, శీలం రవికుమార్, సత్య సాయి గురుకులం ప్రిన్సిపాల్ గుర్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# జువనైల్ చట్టాలపై శిక్షణ, న్యాయ అవగాహనా సదస్సు

### - కోర్టు ఆవరణలో డెంటల్ క్యాంపు నిర్వహణ-జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత





**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 20:** జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, తూర్పుగోదావరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి ఎన్ శ్రీలక్ష్మి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయంలో శనివారం జువనైల్ జస్టిస్ చట్టం2015, "నల్సా వారి (పిల్లలకు స్నేహపూర్వక చట్టపరమైన సేవలు) పథకం2024"పై శిక్షణ, న్యాయ అవగాహనా సదస్సును నిర్వహించారు. అనంతరం కోర్టు ఆవరణలో డెంటల్ క్యాంపును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ గంధం సునీత మాట్లాడుతూ జువనైల్‌లతో వ్యవహరించాల్సిన విధానం, వారి హక్కులు, జువనైల్‌కు సంబంధించిన వివిధ చట్టాలపై అవగాహన కలిగి ఉండాల్సిన అవసరాన్ని వివరించారు. బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలు, పిల్లల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని కొందరు వారిపై అఘాయిత్యాలకు పాల్పడటం, మోసపూరితంగా అక్రమ కార్యకలాపాలకు వినియోగిస్తున్న ఘటనలపై ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే "నల్సా వారి (పిల్లలకు స్నేహపూర్వక చట్టపరమైన సేవలు) పథకం2024" ద్వారా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ పిల్లలకు అందిస్తున్న ఉచిత న్యాయ సేవల వివరాలను తెలియజేశారు. న్యాయ సంబంధిత సలహాలు, సూచనల కోసం టోల్ ఫ్రీ నంబరు 15100కు కాల్ చేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో మూడవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి సీ రమ్య, ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాకు చెందిన పోలీసు అధికారులు, జువనైల్ జస్టిస్ బోర్డు సభ్యులు, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సభ్యులు, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు మరియు పారా లీగల్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే చంద్రబాబు ధ్యేయం:వర్మ



**పిఠాపురం, (మనసులో మాట) డిసెంబరు 20:** పిఠాపురం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే టీడీపీ ఇన్ ఛార్జ్ ఎస్వీఎస్ఎన్ వర్మ శనివారం నియోజకవర్గంలోని పలువురు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన చెక్కులను అందజేశారు. సుమారు లక్ష రూపాయల విలువైన 3 చెక్కులను పార్టీ కార్యాలయంలో ను, మరికొందరికి నేరుగా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి ఆయన పంపిణీ చేశారు. పట్టణానికి చెందిన కన్నూరి నాగమణికి రూ. 30,400 రూపాయలు, గండు నాగలక్ష్మికి 38,041 రూపాయల చెక్కులను అందించారు. అలాగే యు.కొత్తపల్లి మండలం మూలపేట గ్రామానికి చెందిన లబ్ధిదారునికి రూ. 36,084 విలువైన చెక్కును అందజేశారు.ఈ సందర్భంగా వర్మ మాట్లాడుతూ.. అనారోగ్యం,ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక వరం లాంటిదని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సాయం అందేలా కృషి చేస్తామని తెలిపారు. బాధిత కుటుంబాలకు అండగా ఉండటమే తమ పార్టీ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు బొజ్జా సతీష్,కౌన్సిలర్ రాయుడు శ్రీనివాస్, నాయకులు కోరుప్రోలు శ్రీనివాస్, సోము సత్యనారాయణ, దేవరపల్లి రామారావు, గొర్ల సత్తిబాబు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# జర్నలిస్టులకు నైతిక విలువలు, నిజనిర్ధారణ అవసరం

### - ప్రజాస్వామ్య వ్యవస్థలో మీడియాదే కీలక పాత్ర - జర్నలిస్టుల శిక్షణా తరగతుల సమావేశంలో మంత్రి సుభాష్





**రామచంద్రపురం(మనసులో మాట) డిసెంబరు 20..** ప్రజాస్వామ్య వ్యవస్థలో మీడియాదే కీలకపాత్ర అని, ప్రభుత్వం తీసుకునే విధాన పర నిర్ణయాలను మీడియా సరైన అవగాహనతో ప్రజలకు చేరవేయాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. రామచంద్రపురం విఎస్.ఎం ఇంజనీరింగ్ కళాశాల లో ఆడిటోరియం సి.ఆర్. మీడియా అకాడమీ సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం ప్రారంభమైన జిల్లా గ్రామీణ విలేఖరుల పునశ్చరణ తరగతుల్లో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్మికుల పని వేళలపై తీసుకున్న నిర్ణయాలు వారి సంక్షేమానికి దోహదపడతాయని మంత్రి వ్యాఖ్యానించారు. కార్మికుల పని వేళలు వారికి కుటుంబంతో గడిపే సమయాన్ని, అధిక వేతనాన్ని అందుబాటులోకి తెస్తాయన్నారు. జర్నలిస్టులు కూడ కార్మికులే అని మంత్రి పేర్కొన్నారు. అయితే, వీరు అన్ని పరిస్థితుల్లోను పనిచేయడానికి సిద్ధపడే ప్రత్యేక కార్మికులని మంత్రి అన్నారు. అవినీతిని వెలుగులోకి తెచ్చే క్రమంలో పాత్రికేయులు పలురకాల సమస్యలను ఎదుర్కొంటున్నారని మంత్రి అభిప్రాయపడ్డారు. వ్యక్తిగతంగా తనపై వచ్చే వార్తలు తమ పరిస్థితులు, అభిప్రాయాలు చక్కదిద్దుకునేందుకు ఒక మార్గం గా భావిస్తామని ఆయన చెప్పారు. ఆర్.డి.ఓ డి. అఖిల మాట్లాడుతూ వివిధ అంశాలపై పత్రికా కథనాలు ద్వారా తాము పరిజ్ఞానాన్ని పెంచుకోగలిగామని అన్నారు. విలేకరులకు పునశ్చరణ తరగతులు నిర్వహించడం మంచి కార్యక్రమం అన్నారు. సభకు అధ్యక్షత వహించిన ఛైర్మన్ ఆలపాటి సురేశ్ కుమార్ మాట్లాడుతూ సాధారణ పౌరులకు సమానంగానే పాత్రికేయులకు "స్వేచ్ఛ" వుంటుందని గమనించాలని సూచించారు. ప్రజల హక్కులను కాపాడే రీతిలో పాత్రికేయులు తమ భావప్రకటన స్వేచ్ఛను వినియోగించాలని అన్నారు. జర్నలిస్టుల తమ జీవితాంతం కొత్తవిషయాలు నేర్చుకుంటూనే వుండాలని సూచించారు. రాసే అంశం పై అవగాహన తోపాటు క్లుప్తంగా రాయడం అలవర్చుకోవాలి అన్నారు. "చందమామ" మాస పత్రికలో కథలను క్లుప్తీకరణ కు మంచి ఉదాహరణగా ఆయన పేర్కొన్నారు. "సత్యం ఫౌండేషన్" అధ్యక్షుడు వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ నిరంతర విద్యార్థి గా అధ్యయనం చేస్తూండాలన్నారు. విలేఖరులు చేసే విమర్శలను ప్రతి ఒక్కరు పాజిటివ్ గా తీసుకోవాలని ఆయన సూచించారు. జర్నలిస్టుల యూనియన్ నాయకుడే స్వాతి ప్రసాద్ మాట్లాడుతూ జర్నలిస్టులకు పునశ్చరణ తరగతులు నిర్వహించడం పట్ల హర్షం వ్యక్తంచేశారు. ఇందుకు సి.ఆర్. మీడియా అకాడమీ ఛైర్మన్ శ్రీ ఆలపాటి సురేశ్ కుమార్ ను అభినందించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ ను సత్కరించారు. తొలిరోజు పునశ్చరణ తరగతుల్లో సీనియర్ జర్నలిస్టులు శ్రీ పెద్దాడ నవీన్ "సంక్షోభం నుంచి స్వావలంబన వైపు" అంశంపై, డి. సోమసుందర్ "గ్రామీణ వార్తలు కథనాలు అంశం పై, విజయకుమార్ కురార " కృత్రిమ మేధ" అంశంపై పునశ్చరణ తరగతులు నిర్వహించారు. అనంతరం మంత్రి సుభాష్ ను పాత్రికేయులు ఘనంగా సన్మానించారు.

# అన్ని పాఠ్యపుస్తకాలలో 'వందే మాతరం' ముద్రించాలి

### -రాష్ట్ర గీతం మా తెలుగు తల్లికి, జాతీయ గీతం వందేమాతరం విధిగా పాడించాలి

### - విద్యా, ఐటీ శాఖ మంత్రి లోకేష్ కి యానాపు ఏసు వినతి





**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 20:** 'వందే మాతరం' జాతీయ గీతాన్ని అన్ని తరగతుల పాఠ్య పుస్తకాల్లో ముద్రించాలని విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కి రాష్ట్ర నాయీబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్, బీజేపీ రూరల్ కో కన్వీనర్ యానాపు ఏసు విజ్ఞప్తి చేశారు. నగర పర్యటనకు వచ్చిన మంత్రి నారా లోకేష్ ని కలిసి ఈ మేరకు వినతి పత్రం సమర్పించారు. కొన్ని తరగతుల పాఠ్య పుస్తకాలలో వందే మాతరం ప్రచురించడం లేదని ఆయన ప్రస్తావించారు. అలాగే కొన్ని ప్రైవేటు పాఠశాలల్లో వందే మాతరం పడించడం లేదని తెలిపారు. వందేమాతరం, 'జాతీయ గేయం' అన్ని పాఠ్య పుస్తకాలలో ముద్రించడంతో పాటు వందే మాతరం, జాతీయ గీతం, మా తెలుగు తల్లికి రాష్ట్ర గీతం అన్ని పాఠశాలల్లో విద్యార్థులతో పాడించాలని ఆయన కోరారు. అదే విధంగా నీతి కథల పుస్తకాలు పూర్వం పాఠశాలలకు ఇచ్చేవారని ఆయన గుర్తుచేస్తూ..ఇప్పుడు నీతి కథలు, తెలుగు పద్యాలతో చిన్న పుస్తకం ప్రతి పాఠశాలకు ఇప్పించి, విద్యార్థులలో నైతిక విలువలు, గురు భక్తి, తల్లిదండ్రులపై గౌరవం గురించి చెప్పేందుకు తరగతులు కూడా నిర్వహించాలని యానాపు ఏసు ఆ లేఖ ద్వారా మంత్రి లోకేష్ ను కోరారు.

# యోగా ధ్యానంపై విద్యార్థులకు అవగాహన





**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 20:** నేడు ప్రపంచ ధ్యాన దినోత్సవం సందర్భంగా ఆర్ట్ ఆఫ్ లివింగ్ రాజమండ్రి శాఖ ఆధ్వర్యంలో శనివారం ఆదిత్య కాలేజీలో విద్యార్థులకు ఆర్ట్ ఆఫ్ లివింగ్ టీచర్స్ యోగా ధ్యానంపై అవగాహన కల్పించారు. ఆదివారం రాత్రి 8.30 గంటలకు పండిట్ రవిశంకర్ గురూజీ ఆన్ లైన్లో కార్యక్రమాన్ని చూసి ప్రతి ఒక్కరూ యోగా ధ్యానం చెయ్యాలని టీచర్ కామాక్షి కోరారు. అవగాహనా కార్యక్రమంలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ శాఖ డీడీసీ సభ్యులు పీవీఎస్ కృష్ణారావు, వసంత, కాలేజీ డైరెక్టర్ఎస్పీ గంగిరెడ్డి, అధ్యాపకుడు నాగేశ్వరరావు, సుమారు 200 మంది కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.





### ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు
## యూనిఫోమ్స్ బహుకరణ

**అమలాపురం (మనసులోమాట) డిశంబరు 20:** అమలాపురం లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల మొదటి ఏడాది విద్యార్థులకు రోటరీ క్లబ్ , ఆకొండి ట్రస్ట్ అమలాపురం వారు సంయుక్తంగా 11 మంది విద్యార్థులకు యూనిఫోమ్స్ బహుకరించినట్టు ప్రిన్సిపాల్ డా వి నరసింహస్వామి తెలిపారు. శనివారం రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ వరదా మల్లేశ్వరరావు, అధ్యక్షులు RDS ప్రసాద్, సెక్రెటరీ ఆకొండి పవన్ ఆధ్వర్యంలో యూనిఫాం దుస్తులను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు కరుణశ్రీ, డా బాలస్వామి, డా ఆశిష్ బాబు, శైలజ, త్రిమూర్తులు, సీనియర్ అసిస్టెంట్ మురళీకృష్ణ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్, ఆకొండి ట్రస్ట్ అమలాపురం వారికి ప్రిన్సిపాల్ నరసింహస్వామి కృతజ్ఞతలు తెలిపారు.

### కైట్ కళాశాలలో చికెన్ ఫాక్స్ పై
## అవగాహనా సదస్సు



**తాళ్లరేవు (మనసులో మాట), డిసెంబరు 20:** కోరంగి కైట్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలోని విద్యార్థులకు ప్రమాదకరమైన చికెన్ఫాక్స్ వ్యాధిపై అవగాహన కల్పించారు. కళాశాలలో 8 మంది విద్యార్థినులు చికెన్ఫాక్స్ బారిన పడడంతో కళాశాలలో అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్తిపాడు హోమియో మెడికల్ ఆఫీసర్ డా.వివి అమృతవాణి వ్యాధిపై అవగాహన కల్పించి సుమారు 3 వేల మందికి మూడు రోజులకుగానూ 9వేల డోసుల ప్రివెంట్వ్ వ్యాధినిరోధక మందును ఉచితంగా పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో మహిళా కళాశాల ప్రిన్సిపాల్ వై.రామకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ ఎన్.గోపి, ప్రెస్ కో-ఆర్డినేటర్ వి.కాశీరావు, ఎస్.భైరవస్వామి, బి.దారాచర్యులు తదితరులు పాల్గొన్నారు.

### కూటమి ప్రభుత్వంలో రైతులను
## అన్ని విధాల ఆదుకుంటుంది
### - మండల టిడిపి అధ్యక్షులు



**పోతులగండేపల్లి (మనసులో మాట) డిసెంబర్ 20..** గండేపల్లి మండలం సింగరం పాలెం గ్రామ సచివాలయం వద్ద వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు యూరియా కార్డులను రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్, గండేపల్లి మండల టిడిపి అధ్యక్షులు పోతుల మోహన్ రావు యూరియా కార్డులను చేతుల మీదుగా రైతులకు అందించారు. ఈ యూరియా కార్డుల పంపిణీ ద్వారా రైతులకు యూరియా, ఎరువుల పంపిణీలో పారదర్శకత, క్రమబద్ధీకరణ తీసుకువస్తామని మోహనరావు తెలిపారు. రైతు సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో నియోజకవర్గంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ నిరంతరం శ్రమిస్తున్నారని అన్నారు. అనంతరం గత 20 రోజుల క్రితం సింగరం పాలెం గ్రామంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ చేతుల మీదుగా ప్రారంభించిన ఫిల్టర్ వాటర్ ప్లాంట్ ను మోహనరావు పరిశీలించారు. గ్రామ పార్టీ అధ్యక్షుడు అక్కిన నాగేశ్వరరావు, అక్కిన సుదర్శన్ రావు, అక్కిన సురేంద్ర, అక్కిన బ్రహ్మాజీ, వీరబాబు గుంటుపల్లి బాలకృష్ణ, అక్కిన ధర్మరాజు, బోళ్ల దొరబాబు, బోళ్ల సతీష్, కుక్కల రమేష్, విహెచ్వో రాజ్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలి



**నిడదవోలు డిసెంబర్ 20 (మనసులో మాట)..** తూర్పు గోదావరి జిల్లా నిడదవోలు చాగల్లు మండలం కలవలపల్లి సచివాలయంలో వెల్ఫేర్ ఎడ్యుకేషనల్ అసిస్టెంట్ గా పని చేస్తున్న నిడదవోలు కి చెందిన డొంక విజయ కుమార్ హఠాత్తుగా మరణించటం పట్ల కె వి పి ఎస్ తూర్పు గోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి జువ్వల రాంబాబు దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.కుటుంబ సభ్యులకు సానుభూతిని సంతాపాన్ని తెలిపారు ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు డొంక విజయ కుమార్ ఉదయం విధులకు హాజరయ్యేందుకు సిద్ధమవుతున్న సమయంలో ఛాతీలో ఒక్కసారిగా నొప్పి వచ్చి ఇంట్లోనే కుప్పకూలిపోయినట్లు తెలుస్తుంది. ఆ రోజు రాత్రి చూసి విష్ చేశారు. ఇటీవల కాలంలో సచివాలయం సిబ్బంది పై పని ఒత్తిడి రకరకాల యాప్ లతో పని చేయించటం మానసిక ఒత్తిడికి గురవుతున్నారని ఒక ఉద్యోగం చేసే వ్యక్తికి రెండు బాధ్యతలు అప్ప చెప్పడం. పై అధికారులు ఒత్తిడి పెంచటం సిబ్బందిని పెంచకుండా పని భారం పెంచటం మానవ హక్కుల ఉల్లంఘనే ఇలా చాలామంది ఇటీవల ఒత్తిడికి లోనై అనారోగ్యం పాలవుతున్నవారి సంఖ్య పెరుగుతుంది డొంక విజయ కుమార్ హఠాత్తుగా మరణించటం పట్ల జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి చేసిన వ్యాఖ్యలు చాలా ప్రాధాన్యత సంతరించుకున్నాయి ఉద్యోగులు ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలని ఒత్తిడికి గురవుతున్నారని వారి కోసం మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేస్తామని చెప్పటం వాస్తవానికి దగ్గరగా ఆలోచిస్తున్నట్లు తెలుస్తుందన్నారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



## ఐదు వందల జనాభాగల తండాలను ప్రత్యేక పంచాయతీలుగా గుర్తించాలి

**పల్నాడు, డిసెంబర్ 20, (మనసులో మాట):** కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న 500 జనాభా గల గిరిజనతండాలను, ప్రత్యేక పంచాయితీలుగా గుర్తించాలని, పల్నాడు జిల్లాలోని ప్రధానంగా మాచర్ల వినుకొండ పెదకూరపాడు నియోజకవర్గాల్లోని పలు మండలల్లో 500 వందల పైచిలుకు జనాభా ఉన్నారు. అటువంటి తండాలను పంచాయతీలుగా గుర్తించాలని ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి బి. శ్రీను నాయక్ అన్నారు. శనివారం స్థానిక సీపీఐ కార్యాలయంలో ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ గిరిజన తండాలు అభివృద్ధి చెందడం లేదన్నారు. ప్రధాన గ్రామాలకు శివారుగా ఉన్న తండాలు దూరంగా అటవీ ప్రాంతంలో ఉండుటచేత విద్యకు, వైద్యానికి రవాణాకు రోడ్డు సౌకర్యాలు లేక త్రాగునీటి వసతి లేక అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నాయన్నారు. ఎన్నికల్లో ఓట్లు వేయించుకోని శివారు తండాలను పాలకులు గాలికి వదిలేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా 500 జనాభా పైచిలుకు గల తండాలను వెంటనే సర్వే జరిపించి పంచాయతీలుగా గుర్తించాలని ప్రభుత్వాని డిమాండ్ చేశారు. ఈ విషయమై తగు న్యాయం జరిగే వరకూ రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ బి.రాంబాబు నాయక్ పాల్గొన్నారు.

## పేదవారి ఆకలి తీర్చడంలో భాగస్వాముల కండి



**పల్నాడు,డిసెంబర్ 20, (మనసులో మాట):** పేదవారి ఆకలి తీర్చడంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని,రోజంతా శ్రమించేది అన్నం కోసమేనని జన చైతన్య సమితి(జె సి ఎస్) స్వచ్ఛంద సేవా సంస్థ కార్యదర్శి తుళ్లూరి సాంబశివరావు అన్నారు. పల్నాడు జిల్లా నియోజకవర్గ కేంద్రమైన పెదకూరపాడుకు చెందిన బోరుగడ్డ కళ్యాణి ఇంటి వద్ద జరిగిన కార్యక్రమంలో భోజనం మిగిలినట్లు పమిడిపల్లి శ్రీనివాసరావు జన చైతన్య సమితి స్వచ్ఛంద సంస్థ టీమ్ కు తెలిపారు. మిగిలిన భోజనాన్ని సేకరించి పెదకూరపాడు మండలంలోని 75 తాళ్లురు శాంతి కాలనీలో శనివారం జె సి ఎస్ స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా సాంబశివరావు మాట్లాడుతూ ఆహార వృధా చేయవద్దని మిగిలి ఉంటే సమాచారం ఇవ్వండని అన్నారు. కార్యక్రమంలో జెసిఎస్ సంస్థ ప్రతినిధులు బెజ్జం నాగేశ్వరరావు,దాసరి విజయ్ బెన్నిబాబు,కాలనీ పెద్దలు కిన్నెర అంజయ్య, గంధం వీర్లంక తదితరులు ఉన్నారు

## ప్రజా సమస్యల పరిష్కారానికి పీజీఆర్ఎస్ : పాడా పిడి



**పిఠాపురం, (మనసులో మాట) డిసెంబరు 20:** పిఠాపురం నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 22వ తేదీ (సోమవారం) పిఠాపురం అభివృద్ధి ప్రాధికార సంస్థ (పాడా) కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పీజీఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించనున్నట్లు పాడా ప్రాజెక్ట్ డైరెక్టర్ (పీడీ) శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. పాత బస్టాండ్ వద్ద గల పాడా కార్యాలయంలో ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం 01:00 గంటల వరకు ఈ కార్యక్రమం జరుగుతుంది. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని అన్ని మండలాల స్థాయి అధికారులు, డివిజనల్ అధికారులు తప్పనిసరిగా హాజరై ప్రజల నుండి వినతులు స్వీకరించాలని పీడీ ఆదేశించారు. ఆన్‌లైన్‌లోనూ ఫిర్యాదునేరుగా కార్యక్రమానికి రాలేని అర్జిదారులు తమ సమస్యలను ఆన్‌లైన్ ద్వారా www.meekosam.ap.gov.in వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవచ్చని ఆయన సూచించారు. పిఠాపురం నియోజకవర్గ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

### పరిసరాలు పరిశుభ్రతలో ప్రతి ఒక్కరికి

# దిన చర్యల్లో ఒక భాగం కావాలి



**ఏలూరు/నూజివీడు: డిసెంబరు 20 (మనసులో మాట)..** నూజివీడు మండలం మోర్సపూడి గ్రామంలో శనివారం స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రతి మూడవ శనివారం నిర్వహించే కార్యక్రమాన్ని "పర్యావరణం లో అవకాశాలు" అనే థీమ్ తో కార్యక్రమాన్ని రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి లాంఛనంగా ప్రారంభించారు. చీపుర్లు చేత బట్టి గ్రామస్తులతో కలిసి రహదారులను శుభ్రం చేశారు. పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులకు పరిసరాలు పరిశుభ్రత, చేతులు పరిశుభ్రంగా ఉంచుకోవాలని చేతులను దగ్గర ఉండి శుభ్రం చేయించారు. విద్యార్థులతో మంత్రి కాసేపు ముచ్చటించారు. అనంతరం స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర మంత్రి కొలుసు పార్థసారథి ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ స్వర్ణాంధ్ర- 2047 సంకల్పంలో భాగంగా ప్రతి నెల మూడవ శనివారం నిర్వహించే స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో రాష్ట్రస్థాయి అధికారులు, జిల్లా కలెక్టర్లు, ప్రజా ప్రతినిధులు, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎన్జీఓలు, కార్పొరేటు సంస్థలు, విద్యార్థులు, యువత, సేవా సంస్థలు, స్వచ్ఛందంగా పాల్గొనాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు మంచి ఫలితాలు వస్తున్నాయని అన్నారు. ముఖ్యమంత్రి ఈ రోజున స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర అనకాపల్లి జిల్లాలో కార్యక్రమంలో పాల్గొంటున్నారని అన్నారు. ప్రతి మూడవ శనివారం స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలు ఆరు నెలలుగా జరుగుతున్నాయని, ఒక్కరోజు చేస్తే ఫలితాలు రావని క్రమం తప్పకుండా కార్యక్రమాలు నిర్వహించుకున్నప్పుడే మంచి ఫలితాలు వస్తాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏటా సుమారు. రూ 30 వేల కోట్ల రూపాయలకు పైగా ప్రజారోగ్య పరిరక్షణకు ఖర్చు చేస్తుందన్నారు. వ్యాధులు మూలంగా ప్రజలు ఆర్థికంగా నష్టపోవడమే కాక, బలహీనులు అవుతారని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యాధులు వచ్చిన తరవాత చికిత్సలు కన్నా వ్యాధులు రాకుండా నివారణకు ఎక్కువ ప్రాధాన్యతను ఇస్తుందని అన్నారు. రాష్ట్రంలో ప్రస్తుత కాలంలో సీజనల్ వ్యాధులు గతంలో కన్నా తక్కువగా నమోదయ్యాయని, ఇది ఒక మంచి శుభపరిణామం అన్నారు. పరిసరాలు అపరిశుభ్రంగా, డ్రైనేజీలలో మురుగునీరు నిల్వాలు కారణంగా దోమలు వ్యాప్తిచెంది మలేరియా, టైఫాయిడ్,చికెన్ గున్యా, డెంగ్యూ వంటి విష జ్వరాలు ప్రబలే అవకాశం ఉందన్నారు. ప్రతి ఒక్కరూ పరిసరాలు పరిశుభ్రత, అప్రమత్తంగా ఉన్నట్లయితే జబ్బులన్నీ మాయం అవుతాయని అన్నారు. అనారోగ్యానికి గురికానివారి జీవితకాలం పెరుగుతుందని, ప్రతి ఒక్కరూ ఆలోచన చెయ్యాలని అన్నారు వ్యక్తిగత, పరిసర పరిశుభ్రతపై గతంలో కరోనా మనకు ఒక గుణపాఠం నేర్పిందన్నారు. నూజివీడు నియోజకవర్గంలో శానిటేషన్ కోసం త్వరలో యంత్రాలు కొనుగోలు ద్వారా వీధులు పూర్తిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెడతామని అన్నారు.



## స్థానిక ఎన్నికలపై పిఠాపురం పాలకులకు సిపిఐ సవాల్!

- ఇళ్ల స్థలాలు చూపించి ఓట్లు అడగండి
- పేదలకు రెండు సెంట్లు ఇళ్లస్థలం ఇస్తామన్న కూటమి ప్రభుత్వం నేడు ఒక సెంటు కూడా చూపించకపోవడం దారుణం



**పిఠాపురం, (మనసులో మాట) డిసెంబరు 20:** పేద లబ్ధిదారులకు తక్షణమే ఇళ్ల స్థలాలు చూపించిన తర్వాతే ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (సిపిఐ) పిఠాపురం నియోజకవర్గ కార్యదర్శి సాకా రామకృష్ణ డిమాండ్ చేశారు. శనివారం పిఠాపురం నియోజకవర్గంలోని ఏడు కాలవల గ్రామంలో గల లేఅవుట్ వద్ద మహిళలతో కలిసి సిపిఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సాకా రామకృష్ణ మాట్లాడుతూ.. పేదలకు రెండు సెంట్ల చొప్పున ఇళ్ల స్థలాలు ఇస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం, నేడు ఆ ఊసే ఎత్తకపోవడం దారుణమన్నారు. లబ్ధిదారులు ఏళ్ల తరబడి స్థలాల కోసం ఎదురుచూస్తున్నా, ప్రభుత్వం మొండి వైఖరి అవలంబిస్తోందని ఆయన విమర్శించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను విస్మరించి, పేదల హక్కులను కాలరాయడం తగదని హెచ్చరించారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి, అర్హులైన ప్రతి పేదవాడికి కేటాయించిన స్థలాలను క్షేత్రస్థాయిలో చూపాలని, లేనిపక్షంలో ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని ఆయన డిమాండ్ చేశారు. స్థానిక ఎన్నికలలోపే లబ్ధిదారులకు స్థలాలు అప్పగించాలని, అప్పటివరకు తమ పోరాటం ఆగదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో దళిత బహుజన పార్టీ కాకినాడ జిల్లా ఇన్ ఛార్జ్ రాజాల నాగేశ్వరరావు ,పెద్ద సంఖ్యలో మహిళలు, సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

## స్మార్ట్ ఫోన్లు అందజేసిన మంత్రి సుభాష్



**రామచంద్రపురం(మనసులో మాట) డిశంబరు 20..** అంగన్వాడి వర్కర్లకు స్మార్ట్ ఫోన్లు ఇవ్వడం ద్వారా మెరుగైన పనితీరు ఉంటుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో రామచంద్రపురం, కె. గంగవరం మండలాల ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడి వర్కర్లకు 183 స్మార్ట్ 5ఎ ఫోన్లు మంత్రి సుభాష్ చేతుల మీదగా శనివారం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ ప్రతి ఒక్క అంగన్వాడి వర్కర్ లబ్ధిదారుల డేటాను ప్రభుత్వం అందజేసిన స్మార్ట్ ఫోన్ ద్వారా రియల్ టైం మానిటరింగ్ గా వినియోగిస్తూ అంగన్వాడీ సేవలను ప్రజలకు మరింత చేరువగా అందించాలనే ఉద్దేశంతో స్మార్ట్ ఫోన్ లు ఏర్పాటు చేసారన్నారు. అంగన్వాడీ లు వారి పనుల నిమిత్తం ఉపయోగించి ప్రజలకు, లబ్ధిదారులకు అంగన్వాడీ ద్వారా వచ్చే లబ్ధిని మరింత దగ్గరగా చేరవేసేందుకు ఉపయోగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఓ వి వరహాలక్ష్మి, సూపర్వైజర్స్ కే నాగమణి, పార్వతి, అంగన్వాడీ వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

## ముస్తాబుతో విద్యార్థుల్లో ఆరోగ్య చైతన్యం



**పిఠాపురం, (మనసులో మాట) డిసెంబరు 20:** పిఠాపురం పట్టణం లో ని ఆర్.ఆర్.బి.హెచ్.ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచనల మేరకు రూపొందించిన "ముస్తాబు" కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ వి. కేశవరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థుల వ్యక్తిగత శుభ్రత, ఆరోగ్య సంరక్షణపై ప్రత్యేక అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, విద్యార్థులలో పరిశుభ్రత పట్ల చైతన్యం తీసుకురావడమే ముస్తాబు ప్రధాన ఉద్దేశమని తెలిపారు. వ్యక్తిగత శుభ్రత పాటించడం, తరచూ చేతులు కడుక్కోవడం, శుద్ధమైన నీటిని తాగడం ద్వారా అంటువ్యాధులను సమర్థవంతంగా అరికట్టవచ్చని ఆయన విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు నేర్చుకున్న ఈ ఆరోగ్య సూత్రాలను సమాజంలో కూడా ప్రచారం చేయాలని కోరారు. విద్యార్థి నాయకుల నియామకం:పరిశుభ్రతపై నిరంతరం నిఘా ఉంచేందుకు, సహ విద్యార్థులను ప్రోత్సహించేందుకు కళాశాల స్థాయిలో ప్రత్యేకంగా 'విద్యార్థి నాయకులను' నియమించారు. వీరు ప్రతిరోజూ కళాశాల ప్రాంగణంలో పరిశుభ్రతను పర్యవేక్షిస్తారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. తమ దైనందిన జీవితంలో శుభ్రతను ఒక భాగంగా చేసుకుంటామని విద్యార్థులు ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ ముస్తాబు కార్యక్రమం విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు ఎంతగానో దోహదపడుతుందని కళాశాల యాజమాన్యం ఆశాభావం వ్యక్తం చేసింది.



## బాక్సింగ్ రింగులో నారీ శక్తిలి 150 మంది మహిళా బాక్సర్ల హోరాహోరి పోరు

**పిఠాపురం, ( మనసులో మాట)డిసెంబరు 20:** ఆర్.ఆర్.బి.హెచ్.ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణం రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీలతో సందడిగా మారింది. శనివారం ఇక్కడ రాష్ట్రస్థాయి ఉమెన్,యూత్ మహిళా బాక్సింగ్ పోటీలను కాకినాడ జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు ఇమ్మిడిశెట్టి నాగేంద్ర కుమార్, కళాశాల ప్రిన్సిపల్ వి. కేశవరావుతో కలిసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ బాక్సింగ్ అసోసియేషన్ అధ్యక్షులు, ద్రోణాచార్య అవార్డు గ్రహీత ఐ. వెంకటేశ్వరరావు, ఆంధ్ర బాక్సింగ్ అసోసియేషన్ సెక్రెటరీ పి. మధుసూదన్ రావు మాట్లాడుతూ.. క్రీడలు యువతలో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయని, ముఖ్యంగా మహిళలు బాక్సింగ్ వంటి క్రీడల్లో రాణించడం గర్వకారణమని పేర్కొన్నారు. ఈ పోటీల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల నుండి సుమారు 150 మంది మహిళా బాక్సర్లు పాల్గొంటున్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఒలింపిక్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కె. పద్మనాభం, కె. చిన్నబ్బాయి, జె. ప్రసాదరావు, జనసేన నాయకులు సురవరపు సురేష్, మార్నీడి రంగబాబు, మాగాపు గొల్లబాబు పాల్గొని క్రీడాకారులను ఉత్సాహపరిచారు. ఈ పోటీల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు నిర్వహణ కార్యదర్శి కోచ్ పి. లక్ష్మణరావు తెలిపారు. రెండు రోజుల పాటు ఈ పోటీలు అత్యంత ఉత్కంఠభరితంగా సాగనున్నాయి.

## స్వామిత్ర సర్వే పై శిక్షణ





**అయినవిల్లి (మనసులో మాట) డిసెంబరు 20 :** త్వరలో గ్రామీణ ప్రాంతాల్లో స్వామిత్ర సర్వే (వ్యవసాయేతర భూములకు) సర్వే నిర్వహించడానికి వీఆర్వో, పంచాయతీ సెక్రటరీ, సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, సర్వేయర్లకు ఒక్కరోజు శిక్షణ ఇచ్చిన్నట్లు అయినవిల్లి ఎంపీడీవో ఎంపీడీవో సరోవర్ తెలిపారు. శనివారం అయినవిల్లి మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ఈ శిక్షణలో ప్రస్తుతం గ్రామాల్లో నిర్మించుకున్న ఇంటి స్థలాలు గ్రామ కంఠ భూములా, జరాయితీలా కన్వర్షన్ అయి ఉన్నాయా పూర్వ భూముల ఇలాంటి పలు అంశాలపై జిఎస్ డబ్ల్యూఎస్ ఆధ్వర్యంలో సమగ్ర సర్వే నిర్వహిస్తారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఓఅండ్ పి ఆర్డీ బెహరా, వీఆర్వోలు పంచాయతీ సెక్రెటరీలు సచివాలయ సర్వేయర్లు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## మహిళా విద్యకు ఆద్యురాలు సావిత్రిబాయి పూలే

- కూటమి ప్రభుత్వంలో పలు విద్యాసంస్కరణలు
- నూతన గురుకుల పాఠశాల భవనానికి కృషి
- రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్



రామచంద్రపురం(మనసులో మాట)డిసెంబర్ 20మహిళా విద్యకు సావిత్రిబాయి పూలే ఆద్యురాలని, ఆమె జీవితం ప్రతి మహిళకు ఆదర్శమని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. శనివారం రామచంద్రపురం లోని మహాత్మ జ్యోతిరావు పూలే ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో మంత్రి సుభాష్ పాల్గొని మాట్లాడారు. విద్యార్థినులు వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని మంత్రి సూచించారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యావ్యవస్థలో పెను మార్పులు, సంస్కరణలు తీసుకు వచ్చారని ప్రశంసించారు. గత హాస్టల్ బిల్డింగ్ లో ఉన్న విద్యార్థినులు అవస్థలు చూసి రామచంద్రపురం లోని ఒక ప్రైవేట్ బిల్డింగు విద్యార్థులను తరలించి సహాయం చేసిన మంత్రి కు విద్యార్థులు, సిబ్బంది ప్రత్యేకంగా కతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు అవసరమని , వారిలో దాగివున్న కళలను గుర్తించి ప్రోత్సహించాలన్నారు. హాస్టల్ లో విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై విద్యార్థులతో మాట్లాడి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థినులు కళ్యాణి,మధులత,అనిత లు ఆటస్థలం, మరుగుదొడ్లు, హాస్టల్ నూతన భవనం, మున్సిపల్ త్రాగునీరు అందించాలని కోరారు. స్పందించిన మంత్రి ప్రభుత్వం దష్టికి సమస్యలు తీసుకెళ్లి పరిష్కారాన్ని కషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి, పట్టణ టిడిపి అధ్యక్షుడు ఉండవిల్లి శివ, ఎంఈఓ లు వీర రాఘవరెడ్డి, వాసంశెట్టి నాగేశ్వరి, గొల్లపల్లి కృష్ణ, ప్రిన్సిపల్ జె శైలజ, వైస్ ప్రిన్సిపల్ రేణుక దేవి, కొమరిన వీర్రాజు, కొండపల్లి విశ్వతేజ, గణేష్ శర్మ, శ్రీను, దుర్గాప్రసాద్, విద్యా కమిటీ సభ్యులు ప్రసాద్, బొంతు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు. అనంతరం గురుకుల పాఠశాల అభివద్ధికి హామీ ఇచ్చిన మంత్రి సుభాష్ ను సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు ఘనంగా సత్కరించారు.




# హేట్సాఫ్.. మంగారాణీ!

### లోకేష్ అభినందనలు పొందిన మంగారాణి

**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 20:** స్థానిక లాలా చెరువు నగర పాలక సంస్థ ఉన్నత పాఠశాల గణిత ఉపాధ్యాయురాలుకి అరుదైన గౌరవం లభించింది. రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ తన సోషల్ మీడియా వేదికగా మంగారాణి విద్య ను ఎక్కువ మంది కి తన వీడియో ల ద్వారా చేరువ చేస్తున్న వైనాన్ని పోస్ట్ చేశారు. 'మంగారాణి లెసన్స్' పేరుతో యూ ట్యూబ్ ఛానెల్ నిర్వహిస్తూ లక్షలాది మందికి విద్యను చేరువ చేస్తున్నందుకు మీకు హేట్సాఫ్ మేడమ్.. అంటూ పోస్ట్ చేశారు. పాఠ్య పుస్తక రచయితగా, టీచర్ ట్రైనర్ గా ఉంటూ, ప్రభుత్వ పాఠశాలల గొప్పదనాన్ని ప్రజలకు తెలియజేస్తున్న మంగారాణి వంటి వారంతా కలిసి పనిచేస్తేనే ఏపీ మోడల్ అఫ్ ఎడ్యుకేషన్ కల నెరవేరుతుందని ఆ పోస్ట్ లో పేర్కొన్నారు. ఒక లక్ష్యంతో తాను చేస్తున్న "మంగారాణి లెసన్స్"కు విద్యా శాఖా మంత్రి మన్ననలు పొందడం చాలా సంతోషం గా ఉందని మంగారాణి తెలిపారు. మరింత ఉత్సాహంగా పని చేస్తానన్నారు. ప్రస్తుత విద్యా శాఖ కమిషనర్ విజయరామరాజు, గతంలో మన రాజమహేంద్రవరం నగర పాలక సంస్థ కమిషనర్ గా పనిచేస్తున్న రోజుల్లో తాను నిర్వహిస్తున్న మంగారాణి లెసన్స్ యూ ట్యూబ్ ఛానెల్ ని అభినందించారని, అప్పట్లో వారి ప్రోత్సాహమే ఇంతటి విజయానికి కారణం అన్నారు. రాష్ట్ర విద్యా శాఖా మంత్రి మన్ననలు పొందిన మంగా రాణిని జిల్లా విద్యా శాఖాధికారి కంది వాసుదేవరావు, డీఐ బీ దిలీప్ కుమార్, పాఠశాలల ఎస్ఎంసీ చైర్మన్ కందికొండ రమేష్, ప్రధానోపాధ్యాయిని యూ విజయలక్ష్మి అభినందించారు.

# విద్యుత్తు శక్తిపై అవగాహనా పోటీలు

### - విజేతలకు బహుమతీ ప్రదానం



**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 20:** విద్యుత్తు శక్తి సంరక్షణపై అవగాహన పెంపొందించేందుకు ఈ నెల 14 నుంచి 20వ తేదీ వరకు నిర్వహించిన వివిధ పోటీల బహుమతీ ప్రదాన కార్యక్రమం శనివారం స్థానిక సర్కిల్ కాన్ఫరెన్స్ హాల్, ఏపీ ఈస్టర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ (ఏపీఈపీడీసీఎల్), వులే తోటలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 21 పాఠశాలలు పాల్గొనగా, వ్యాస రచన, వకృత్వం (ఎలక్యూషన్), చిత్రలేఖనం విభాగాల్లో ప్రతిభ కనబరిచిన 41 మంది విద్యార్థులు బహుమతులు పొందారు. పోటీలను ప్రభుత్వ పాఠశాలలు, ప్రైవేట్ పాఠశాలలు అనే రెండు విభాగాలుగా నిర్వహించి విజేతలను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమాన్ని ఆపరేషన్ విభాగం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, రాజమహేంద్రవరం అర్బన్ నక్కపల్లి సామ్యూయేల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. విజేతలకు సూపరింటెండింగ్ ఇంజనీర్ కే తిలక్ కుమార్ బహుమతీ ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఈఈ (టెక్నికల్) ఎం రవి కుమార్, ఎస్ఏఓ ఆదినారాయణ మూర్తి, డీఈఈ (మోరంపూడి) జీ శ్రీనివాస్, వివిధ విభాగాల ఏఈలు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ను కలిసిన రావాడ నాగు

**అనపర్తి (మనసులో మాట) డిసెంబరు 20:** తూర్పుగోదావరి జిల్లా పర్యటన లో భాగంగా శనివారం జనసేన పార్టీ అధ్యక్షులు, ఉప ముఖ్యమంత్రి కే పవన్ కళ్యాణ్ ను అనపర్తి నియోజకవర్గం జనసేన సమన్వయకర్త రావాడ నాగు మర్యాదపూర్వకంగా కలిశారు, ఈ సందర్భంగా పార్టీ కార్యక్రమాల గురించి అడిగి తెలుసుకున్నారు, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సూచించినట్లు రావాడ నాగు తెలిపారు.

## మంత్రి లోకేష్ సూచించారు..

# మేము ఆచరించాము

### - ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్

### - సీటీ నుంచి 8 మంది విదేశీ విద్యార్థులకు లాప్ టాప్లు అందజేత



**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 20:** రాష్ట్ర ఐటీ – విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ సూచనను తాము తూచా తప్పకుండా ఆచరించామని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) అన్నారు. ఈ మేరకు ఆయన తమ భవానీ ఛారిటబుల్ ట్రస్టు తరపున 8 మంది విదేశీ విద్యార్థులకు లాప్ టాప్ లను పార్టీ నాయకులతో కలసి అందజేశారు. శుక్రవారం రాజమహేంద్రవరం పర్యటనకు వచ్చిన మంత్రి నారా లోకేష్ ఆర్ట్స్ కళాశాలలో దక్షిణాఫ్రికా దేశాలకు చెందిన 8 మంది విద్యార్థులతో సమాలోచనలు జరపగా తమకు లాప్ టాప్లు లేవని లోకేష్ వద్ద ప్రస్తావించారని, అయితే లోకేష్ వెంటే ఉన్న తాను ఆ విద్యార్థులకు కావాల్సిన లాప్ టాప్లు అందచేస్తానని ఇచ్చిన హామీ మేరకు ఈ రోజు వాటిని సదరు విదేశీ విద్యార్థులకు తమ భవానీ చారిటబుల్ ట్రస్టు తరపున అందజేసినట్టు తెలిపారు. వీరంతా బాగా ఇబ్బందులు ఉన్న దేశాల నుంచి వచ్చారని, ఆర్థికంగా వారు చాలా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఇంత చక్కటి సేవా కార్యక్రమాన్ని తనకు అప్పగించిన మంత్రి లోకేష్ కు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు. కాగా తమ కోరిక మేరకు వారికి కావాల్సిన లాప్ టాప్లు అందడంతో మంత్రి లోకేష్, ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ లకు విదేశీ విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మజ్జి రాంబాబు, కాశీ నవీన్ కుమార్, రెడ్డి మణేశ్వరరావు, ఉప్పులూరి జానకీ రామయ్య, దాస్యం ప్రసాద్, సలాది ఆనంద్, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ రామచంద్రరావు, ముళ్ల మాధవ్, కళాశాల అధ్యపక, అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భగవంతుని సేవకు మంచి అవకాశం

### - సద్వినియోగం చేసుకోండి - సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ సూచన



రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 20:భగవంతుని సేవ చేసుకునే అదృష్టం ఏ కొందరికో మాత్రమే దక్కుతుందని, అటువంటి చక్కని మంచి అవకాశం మీకు వచ్చిందని పందిరి మహా దేవుడు సత్రం నూతన పాలక మండలి సభ్యులతో రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) అన్నారు. 2027 పుష్కరాలను పురస్కరించుకుని పందిరి మహా దేవుడు సత్రంలోని పిండ ప్రదానాల హాలు జీ ప్లస్ 2లో నిర్మించేందుకు ప్రభుత్వం రూ. 3 కోట్లు మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో పందిరి మహాదేవుడు సత్రం చైర్మన్ రెడ్డి మణేశ్వరరావు, డైరెక్టర్లు గొర్రెల రమణి, తుల్లి పద్మావతి, తాడి దుర్గాప్రసాద్, కాకరాల పవన్ కుమార్ శర్మ, సలాది ఆనంద్, గంట పార్వతి, యందం ఇందిర, నల్లంశెట్టి వీరబాబు, గండేబత్తుల రామకృష్ణ, అసిస్టెంట్ కమిషనర్ విశ్వనాధరాజు తదితరులు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ను తిలక్ రోడ్డులోని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ సత్రం అభివృద్ధికి కేటాయించిన నిధులను సద్వినియోగం చేయాలని సూచించారు. చేపట్టే పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించేలా చర్యలు తీసుకోవాలన్నారు. వివిధ పనుల నిమిత్తం సత్రానికి వచ్చే వారికి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు.

## దళిత,మహిళల, క్రైస్తవుల పై జరుగుతున్న దాడులకు నిరసనగా

# రౌండ్ టేబుల్ సమావేశం

- స్థానిక నాయకత్వం లేని పిఠాపురం నియోజకవర్గంలో మతతత్వం రెచ్చగొట్టడం దారుణం
- గొల్లప్రోలు లో చర్చిలపై దాడులు శోచనీయం
- సనాతనం పేరుతో ఉన్మాదం రెచ్చగొడితే చూస్తూ ఊరుకోమంటూ వామపక్షాల సవాలు..



**పిఠాపురం, (మనసులో మాట) డిసెంబరు 20:** సిపిఐ (యమ్.యల్) లిబరేషన్ పార్టీ ఆధ్వర్యంలో వామపక్ష, దళిత, ప్రజా సంఘాలతో దళితులు, మహిళలు, క్రైస్తవులపై జరుగుతున్న దాడులకు నిరసనగా లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు గొడుగు సత్యనారాయణ అధ్యక్షతన సూర్యరాయ గ్రంథాలయంలో రౌండ్ టేబుల్ సమావేశం శనివారం జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సిపిఐ (యమ్.యల్) లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ బుగత బంగార్రావు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన దగ్గర నుండి దళితులు, మహిళలు, మైనారిటీలు,క్రైస్తవులపై దాడులు తీవ్రతరం అయ్యాయని అందులో భాగంగానే పిఠాపురం నియోజకవర్గంలో ఈ దాడులు మరింత పెరిగాయని ఆయన అన్నారు. ప్రజాప్రతినిధి లేని నియోజకవర్గం ఏదైనా ఉంది అంటే అది పిఠాపురం నియోజవర్గం మాత్రమేనని ఇక్కడ ఎమ్మెల్యే సనాతన ను భుజాన మోసుకుని తిరుగుతున్నారని, సనాతనం పేరుతో ఈ నియోజకవర్గంలో ఉన్మాదం రెచ్చగొడుతున్నారని ఆయన ఆరోపించారు. దీనికి ఉదాహరణ ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు గొల్లప్రోలులో చర్చిపై దాడి చేయడమేనని అన్నారు. తక్షణం ఇటువంటి చర్యల్ని విరమించుకోకపోతే భవిష్యత్తులో అన్ని సంఘాల్ని కలుపుకొని ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని ఆయన హెచ్చరించారు.

ఈ సమావేశం లో 3 తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించింది.

1. దళితులు, మహిళలు, క్రైస్తవులపై ఆర్ఎస్ఎస్ కార్యకర్తల దాడులను తీవ్రంగా ఖండిస్తూ తీర్మానించింది.
2. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని యధాతథంగా కొనసాగించాలని పేరు మార్పును తక్షణం ఉపసంహరించుకోవాలని సమావేశం తీర్మానించింది.
3. గొల్లప్రోలులో చర్చిపై జరిగిన దాడిని, ఎండపల్లి స్కూల్లో జరిగిన సంఘటన ఈ సమావేశం తీవ్రంగా ఖండించింది.

అనంతరం పిఠాపురం నియోజకవర్గం సమన్వయ కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో పి.వి.రావు మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి కొంగు నూకరాజు, బీఎస్పీ పిఠాపురం నియోజకవర్గ ఇన్చార్జి ఖండవల్లి లోవరాజు, మహిళా సంఘం (ఐద్వా) జిల్లా అధ్యక్షురాలు ఎస్. అప్పలరాజు, సిపిఎం నాయకులు గుర్రాల అప్పారెడ్డి, లిబరేషన్ జిల్లా కార్యదర్శి కే జనార్ధన్, పార్టీ రాష్ట్ర నాయకులు ఏగుపాటి అర్జునరావు, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి సాకా రామకృష్ణ, దళిత బహుజన పార్టీ జిల్లా ఇన్ చార్జి రాజాల నాగేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు కూరాకుల సింహాచలం, జన విజ్ఞాన వేదిక నాయకులు వి. సత్యనారాయణ రెడ్డి, డాక్టర్ ఎస్. సూర్యనారాయణ, ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుడిమెళ్ళ భాస్కరాచార్యులు, పిల్లి రవికుమార్, కౌన్సిలర్లు పెదపాటి రాజేష్, బోను దేవా, పి.వి రావు మాల మహానాడు నాయకులు బి.రాంజీ, ఎస్.రాజశేఖర్, ఎమ్.పి.టి.సి బి.రవి, అయార్ల జిల్లా నాయకులు మానుకొండ లచ్చబాబు, ఆదివాసీ సంఘం రాష్ట్ర నాయకులు ఆర్. సింహాచలం, ఐప్వా నాయకులు రాజేశ్వరి, సాయి లక్ష్మి, అయార్ల నాయకులు స్వామిరెడ్డి నారాయణమూర్తి పాల్గొన్నారు.



# డిజిటల్ 'గంగిరెద్దు'

### చిల్లర లేదంటున్నారని ఈస్కానర్ తగిలించారు

**ముమ్మిడివరం(మనసులో మాట) డిసెంబరు 20:** ముమ్మిడివరం లో గంగిరెద్దుల ప్రదర్శకులు తమ గంగిరెద్దు కొమ్ములకు యూపీఐ స్కానర్‌ను బిగించి విరాళాలు అడగడం ఇది డిజిటల్ చెల్లింపుల విప్లవానికి నిదర్శనంగా నిలిచింది. దేశంలో ప్రస్తుతం డిజిటల్ చెల్లింపుల కాలం నడుస్తుంది. నగదు చెల్లింపు క్రమంగా తగ్గిపోయి..ప్రజలంతా యూపీఐ డిజిటల్ చెల్లింపులకు అలవాటు పడుతున్నారు. చివరకు కూరగాయాల వ్యాపారులు..వీధి వ్యాపారులు, తోపుడు బండ్ల వారు సైతం యూపీఐ డిజిటల్ పేమెంట్ల వైపు మళ్లిపోయారు. అందుకేనేమో దేశంలో యూపీఐ డిజిట్ చెల్లింపులు ఓ విప్లవం మాదిరిగా మారిపోగా.. 85శాతంకు పైగా డిజిటల్ చెల్లింపులు యూపీఐ ద్వారానే కొనసాగుతున్నాయి.

ఇదంతా బాగానే ఉన్నా యూపీఐ చెల్లింపుల పరంపరలో గంగిరెద్దుల వారు కూడా చేరిపోయిన తీరు డిజిటల్ చెల్లింపుల విప్లవానికి సంకేతంగా నిలిచింది. డిజిటల్ లావాదేవిల పర్వంలో మేం సైతం అంటూ గంగిరెద్దులను ఆడించేవారు..నేను సైతం అంటూ గంగిరెద్దు యూపీఐ స్కానర్ తో దర్శనమిచ్చిన తీరు ఆర్థిక నిపుణులను కూడా విస్మయ పరిచింది. ధను ర్మాసం లో సంక్రాంతి సందర్భంగా కోనసీమ లో గంగిరెద్దులు ఊరురా తిరగడం ఆనవాయితీ శనివారం ముమ్మిడివరం ప్రాంతంలో ఇంటింటికి తిరిగి నగదు, సరుకులు అడుగుతున్న గంగిరెద్దుల ప్రదర్శకులు యూపీఐ స్కానర్ వినియోగంతో అశ్చర్యపరిచారు. గంగిరెద్దు కొమ్ములకు యూపీఐ స్కానర్ బిగించి..నగదు లేని వారు తాము ఇవ్వాలనుకున్న డబ్బులను డిజిటల్ చెల్లింపు చేయవచ్చంటూ అభ్యర్థించారు. ఈ వ్యవహారం చూసిన వారు డిజిటల్ చెల్లింపుల రంగం సాధించిన అభివృద్ధికి ఇది నిదర్శనంగా ఉందంటూ ప్రశంసించారు. దేశం మారింది..కాలం మారింది అంటే ఇదేనేమో అంటూ గంగిరెద్దుల వారి ఆప్డేట్ ను..ముందుచూపును మెచ్చుకుంటున్నారు. యూపీఐ స్కానర్ వినియోగంపై గంగిరెద్దుల ప్రదర్శకులు స్పందిస్తూ..మెజార్టీ ప్రజలు తమ వద్ద నగదు, చిల్లర లేదంటుండటంతో..ఇలాగైతే తమ జీవితం గడవదని భావించి మేం కూడా యూపీఐ స్కానర్ వినియోగించాలని నిర్ణయించామన్నారు. యూపీఐ స్కానర్ పెట్టుకున్నాక.. మాకు ఎవరైన డబ్బులు ఇవ్వాలనుకునే వారు ఇబ్బంది లేకుండా డబ్బులు చెల్లిస్తున్నారంటూ ఆనందం వ్యక్తం చేయడం విశేషం.

# స్కూల్ కాంప్లెక్స్ సమావేశం ను పరిశీలించిన డి ఈ ఓ



**ముమ్మిడివరం (మనసులో మాట) డిసెంబరు 20:** జిల్లా విద్యాశాఖ అధికారి పి నాగేశ్వరరావు ఈరోజు ముమ్మిడివరం బాలుర ఉన్నత పాఠశాలలోని స్కూల్ కాంప్లెక్స్ ను సందర్శించారు కాంప్లెక్స్ జరుగుతున్న విధానాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు స్కూల్ కాంప్లెక్స్ లో ఉపాధ్యాయులు టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ తయారు చేయడాన్ని ఆయన అభినందించారు ఆయన వెంట డిసిసిబి సెక్రెటరీ బి. హనుమంతరావు ఉన్నారు

# బౌరువాక గ్రామాన్ని ఆంధ్ర కాశ్మీర్ గా తీర్చిదిద్దాలి

### - మొహిద్దిన్ బాద్షా సాక్షాత్తు భగవత్ స్వరూపుడు

### -శ్రీ నవమ పీఠాధిపతి డాక్టర్ ఉమర్ అలీషా



**ప్రత్తిపాడు,( మనసులోమాట) డిసెంబర్ 20..** ప్రత్తిపాడు మండలం బవురువాక గ్రామాన్ని ప్రభుత్వం ఆంధ్ర కాశ్మీర్ గా తీర్చి దిద్దాలని పిఠాపురం విశ్వ విజ్ఞాన విద్యా ఆధ్యాత్మిక పీఠాధిపతి డాక్టర్ ఉమర్ఆలీషా అన్నారు. ఆయన శనివారం భవురువాక గ్రామంలో ఆధ్యాత్మిక సదస్సు నిర్వహించారు. అష్ట మ పీఠాధిపతి మొహిద్దీన్ భాష సంస్మరణ దినోత్సవ సదస్సులో ఉమర్ అలీషా మాట్లాడుతూ ప్రకృతి ఎంతో మహోన్నతమైనదని జంతువులను హతమార్చడం చెట్లను నరకడం వల్ల మానవ జీవన విధానానికి నష్టం వాటిల్లుతుందని వీటి కోసం మొహిద్దీన్ భాష 50 ఏళ్ల క్రితం బావురువాక గ్రామంలో నడయదరన్నారు. ప్రజల సౌకర్యార్థం వైద్య,ఆరోగ్య,వసతులకోసం ఎంతో కృషి చేశారన్నారు. భగవంతుని దర్శించుకుని ప్రతి ఒక్కరూ ప్రేమ,సేవా,దయ గుణాలను అలవర్చుకోవాలని ఉమర్ అలీషా బోధించారు. ఈ సమావేశంలో ఉమర్ అలీషా సోదరులు హుస్సేన్షా, అహ్మద్ అలీషాలు ప్రసంగించారు. అలాగే బోవురువాక కు చెందిన గ్రామ పెద్దలు నంద అప్పారావు,పట్టం అప్పారావు, గోసుల రమణ,దొడ్డి మంగయామ్మ లు మాట్లాడుతూ బావురువాక గ్రామ ప్రజలకు బోజన వసతి,రామాలయం వంటి సౌకర్యాలు కల్పించాలని ఆంధ్ర శబరిమలై వ్యవస్థాపకులు కూసుమంచి శ్రీనివాస్, పాకాల చిన్నబ్బాయి తమ ప్రసంగల్లో అన్నారు భౌరువాక వృద్ధులకు దుప్పటు పంపిణీ చేశారు . ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# టీఎల్ ఎంతో బోధన ఆసక్తి కరం

**- ఎస్ రవికుమార్**

**- ముగిసిన క్లస్టర్ కాంప్లెక్స్ సమావేశాలు**

రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 20:ఉపాధ్యాయులు టీఎల్ఎం ఉపయోగించి ఆసక్తి కరమైన తరగతి గదిని రూపొందించాలని డీఎంహెచ్ స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్ ఎస్ రవి కుమార్ అన్నారు. ఈ రోజు జరిగిన ప్రాథమిక స్థాయి క్లస్టర్ కాంప్లెక్స్ సమావేశంలో ఉపాధ్యాయులతో అప్పటికప్పుడు బోధనోపకరణాలు తయారు చేయించారు. గాంధీపురం-2, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయినులు ఎల్ వీ రామలక్ష్మి 3డీ ఆకృతిలో తయారుజేసిన పండ్ల టీఎల్ఎం, మధు రామలక్ష్మి తయారు చేసిన టీఎల్ఎం అందరినీ ఆకట్టుకుంది.జీఎఫ్ఎల్ఎన్ 75 రోజుల ప్రణాళిక ను సమర్థవంతంగా అమలు చేయాలని, రికార్డులు నిర్వహించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందజేసిన బోధనా సామాగ్రిని ఉపాధ్యాయులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్ క్లస్టర్ కాంప్లెక్స్ కార్యదర్శి పరస జగన్నాథ రావు,రిసోర్స్ పర్సన్స్ కే రాజు, ఐ ఇందిర, సీఆర్ఎంటీ జయంతి శాస్త్రి, క్లస్టర్ కాంప్లెక్స్ లోని పది పాఠశాలల ఎస్ జీటీ ఉపాధ్యాయులు 38 మంది హాజరయ్యారు.




# నేడు మారథాన్ రన్

**- పురుషులకు 5 కి.మీ., మహిళలకు 3 కి.మీ.**

**- రాజమండ్రి పార్లమెంట్ పరిధిలో సంసద్ క్రీడా మహోత్సవ్-2025**



**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 20:** రాజమహేంద్రవరం పార్లమెంట్ పరిధిలో 'సంసద్ క్రీడా మహోత్సవ్-2025' కార్యక్రమంలో భాగంగా నేడు (ఆదివారం) జిల్లా కేంద్రం రాజమహేంద్రవరంలో పురుషుల మహిళల విభాగం లో మారథాన్ రన్ నిర్వహించనున్నట్లు రాజమండ్రి పార్లమెంట్ సభ్యురాలు దగ్గుబాటి పురంధరేశ్వరి తెలిపారు. ఈ మారథాన్ రన్ ఆర్ట్స్ కళాశాల నుంచి ప్రారంభమవుతుందని, పురుషులకు 5 కిలోమీటర్ల, మహిళలకు 3 కిలోమీటర్ల రన్ నిర్వహించనున్నట్లు చెప్పారు. క్రీడాకారులను ప్రోత్సహించే ఉద్దేశంతో ఆకర్షణీయమైన నగదు బహుమతులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

పురుషుల, మహిళల కేటగిరీలలో మొదటి బహుమతి రూ.5,000లు, రెండవ బహుమతి రూ.3,000లు, మూడవ బహుమతి రూ.2,000లు, కన్సోలేషన్ బహుమతిగా రూ.1,000లు చొప్పున ఐదు మందికి అందజేయనున్నట్లు వెల్లడించారు. ఈ విధంగా రెండు కేటగిరీలను కలిపి మొత్తం 16 బహుమతులు ప్రదానం చేయనున్నట్లు తెలిపారు. ఉదయం 7 గంటల కు ర్యాలీ ఆర్ట్స్ కళాశాల నుంచి ప్రారంభం కానున్నట్లు ఎంపీ పురందేశ్వరి తెలిపారు.

సంసద్ క్రీడా మహోత్సవ్ -2025 క్రీడల్లో పాల్గొని విజేతలుగా నిలిచిన వారికి ఈ నెల 22న ఆర్ట్స్ కళాశాల ప్రాంగణంలో ఉదయం 9 గంటలకు అవార్డు ప్రదానోత్సవం నిర్వహించనున్నట్లు తెలిపారు. దేశ ప్రధాని వర్చువల్ ద్వారా సంసద్ క్రీడా మహోత్సవ్%-%2025 పురస్కరించుకుని సందేశం ఇవ్వడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. యువత, క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ క్రీడా మహోత్సవాన్ని విజయవంతం చేయాలని ఎంపీ పురందేశ్వరి పిలుపునిచ్చారు.

# వినూత్న తరహాలో జగన్ జన్మదినోత్సవం

**- ఘనంగా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు**

**- గోదావరి మధ్య ఇసుక తిన్నెలలో భారీ ఫ్లెక్సీ ఏర్పాటు**

**- జగన్ అభిమాని యువజన విభాగం నాయకుడు కంటే వినయ్ తేజా ఆధ్వర్యంలో..**

**- పుట్టినరోజు వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా**






రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 20:మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినోత్సవాన్ని వినూత్న తరహాలో నిర్వహించారు. రాజానగరం నియోజవర్గం మధురపూడి గ్రామానికి చెందిన కంటే వినయ్ తేజ ఆధ్వర్యంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాజా మాట్లాడుతూ భారీ ఫ్లెక్సీ ఏర్పాటు చేసి మాజీ ముఖ్యమంత్రి జగన్ పై తనకున్న అభిమానాన్ని చాటుకున్నారని అన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి సంక్షేమానికి, అభివృద్ధికి బ్రాండ్ అంబాసిడర్ గా నిలిచారని అన్నారు. ఆయన పాలన ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొంది అనేక మంది ఆంధ్రప్రదేశ్ వైపు ఆసక్తిగా చూసే పరిస్థితి తీసుకువచ్చారని అన్నారు. ఆరోగ్యశ్రీ, ఫీజు రీఎంబర్స్మెంట్, రైతు భరోసా తదితర పథకాలు వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. తండ్రి ఆశయాలు ముందుకు తీసుకు వెళ్ళేందుకే రాజకీయాల్లోకి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వచ్చారని అన్నారు. సంక్షేమ అభివృద్ధి జోడు గుర్రాల మాదిరిగా పాలన సాగించారని అన్నారు. అనేక సంస్కరణ తీసుకువచ్చారన్నారు. రాష్ట్ర ప్రజలకు 5 సంవత్సరాలు కాలంలో అనేక పథకాలు ప్రవేశపెట్టి మేలు చేకూర్చారని వివరించారు. ప్రజల మనసుల్లో సుస్థిర స్థానం సంపాదించారని తెలిపారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా గొప్ప కార్యక్రమాలు చేశారని తెలిపారు. ఆ అభిమానంతోనే కంటే వినయ్ తేజా జగనన్న పుట్టిన రోజును ఘనంగా నిర్వహించాలనే ఉద్దేశంతో గోదావరి నదిలో అనేక వ్యయ ప్రయాసల కోర్చి గోదావరి నది మధ్యలో జన్మదిన వేడుకలు నిర్వహించారని తెలిపారు. జగన్ కు ఆయురారోగ్యాలతో, శక్తి సామర్థ్యాలతో ప్రజలకు మరింత మేలు చేసే అవకాశం కలగాలని ఆకాంక్షించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం నాయకుడు కంటే వినయ్ తేజ మాట్లాడుతూ గోదావరి ప్రజలకు మమకారం, ఎటకారం ఎక్కువ అని అన్నారు. అదే రకంగా మాజీ ముఖ్యమంత్రి జగన్ పై ప్రేమ చూపించాలని ఉద్దేశంతో గోదావరి నది జలాల మధ్యలో జన్మదిన వేడుకలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అభివృద్ధి సంక్షేమం అంటే గుర్తుకు వచ్చేది దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి కుటుంబమని అన్నారు. మెట్ట ప్రాంత రైతులకు మేలు చేసింది వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని అన్నారు. మెట్ట ప్రాంత రైతులు చిరిగిపోయిన చొక్కాలతో తమ తాతలు, తండ్రులు ఉండేవారని, ఇప్పుడు మంచి పరిస్థితిలో ఉన్నామంటే 2004లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి జల యజ్ఞం పేరుతో మెట్ట ప్రాంత రైతులకు త్రాగు, సాగునీరు అందించే విధంగా చర్యలు తీసుకున్నారని అన్నారు. జక్కంపూడి రాజా తమ ఆరాధ్య దైవం అని, ఆయనకు ఆరోగ్య దైవం అయిన మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని తెలిపారు. ఆయన ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు ఉండాలన్నారు. జగన్ జన్మదిన వేడుకలలో సుమారు 200 మంది పాల్గొన్నారు.



నేడు ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణు దేవ్ సాయ్

# గోదావరి జిల్లాల పర్యటన

**- రాజమహేంద్రవరం, కాకినాడ నగరాలలో మాజీ ప్రధాని అటల్ బీహారీ వాజ్ పేయ్ విగ్రహాలు ఆవిష్కరణ**

**- వివరాలు వెల్లడించిన ఎమ్మెల్సీ సోము వీర్రాజు**

**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 20:** రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 20 జిల్లాలో భారత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయ్ విగ్రహాలను ఆవిష్కరించే బృహత్తర కార్యక్రమం చేపట్టామని శాసన మండలి సభ్యుడు సోము వీర్రాజు వెల్లడించారు. ఆధునిక భారత దేశ నిర్మాణంలో కీలక పాత్ర వహించిన ప్రధాన మంత్రి అటల్ బిహారి వాజ్ పేయ్ ఆశయాలను ప్రజలలోకి తీసుకువెళ్ళే కార్యక్రమాన్ని ప్రారంభించామని శాసనమండలి సభ్యుడు, బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు సోము వీర్రాజు తెలిపారు. ఇందులో భాగంగానే నేడు (ఆదివారం) ఉదయం కాకినాడలో..అదే రోజు సాయంత్రం రాజమహేంద్రవరంలో వాజ్ పేయ్ విగ్రహావిష్కరణ మహోత్సవం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణు దేవ్ సాయ్ విచ్చేస్తున్నారని చెప్పారు. ఈ నెల 25న అమరావతిలో వాజ్ పేయ్ పేరున స్మృతి వనం తీర్చిదిద్దే కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రితో సహా పలువురు రాష్ట్ర, కేంద్ర మంత్రులు కూడా వస్తున్నారని సూచయ ప్రాయంగా వెల్లడించారు. కేంద్ర హెూమ్ శాఖ మంత్రి అమిత్ షాను ఈ కార్యక్రమానికి ఆహ్వానించడం జరిగిందన్నారు. ప్రత్నామాయ అభివృద్ధికారక ..అవినీతి రహిత...ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం...భారత దేశాన్ని శక్తివంతమైన ఆర్థిక సామాజిక రాజకీయ శక్తిగా తీర్చి దిద్దడంలో వాజపేయి కీలక భూమిక పోషించారని ఎమ్మెల్సీ సోము వీర్రాజు వివరించారు. అందుకే వాజపేయి ఆశయాలను ప్రజలలోకి విస్తృతంగా తీసుకు వెళ్ళాల్సిన అవసరం ఉన్న నేపథ్యం కారణంగానే విగ్రహాల ఏర్పాటు అన్నారు. ఫోక్రాన్ అణు పరీక్షల నుంచి సఫాయి కార్మికుల సంక్షేమం వరకూ వేగవంతమై సంస్కరణలు తీసుకువచ్చి భారతీయుల జీవన ప్రమాణాలను మెరుగు పరచారని తెలిపారు. ప్రధాన మంత్రి అటల్ బిహారీ వాజపేయి ప్రభుత్వ కాలంలో ప్రవేశపెట్టిన ఆర్థిక, మౌలిక సదుపాయాల సంస్కరణలలో ప్రైవేట్ రంగాన్ని ప్రోత్సహించడం, విదేశీ పెట్టుబడులను ఆకర్షించడం, ప్రభుత్వ వ్యయాన్ని తగ్గించడం, పరిశోధన- అభివృద్ధిని ప్రోత్సహించడం, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ముఖ్యమైనవన్నారు. ముఖ్యంగా జాతీయ రహదారుల అభివృద్ధి ప్రాజెక్టు, ప్రధాన్ మంత్రి గ్రామ సడక్ యోజన వంటివి కీలక ప్రాజెక్టులు దేశ పురోభివృద్ధిలో సంస్కరణలే ప్రాతిపదికగా ఆధునిక భారత దేశాన్ని నిర్మించిన మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ పేయ్ ఓ నిశ్శబ్ద విప్లవకారుడు అని ఎమ్మెల్సీ సోము వీర్రాజు విశ్లేషించారు. ఇది చరిత్ర కాదు..భారతదేశ అభివృద్ధి పథంలో మైలు రాళ్ళు అని అభివర్ణించారు.

ఈ సమావేశంలో భారతీయ జనతా పార్టీ తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షుడు ఫిక్కి నాగేంద్ర, బీజేపీ నాయకులు బొమ్మల దత్తు, రేలంగి శ్రీదేవి, నర్సిపల్లి హారిక, అడబాల రామకృష్ణ, వీరా వీరాంజనేయులు, యానాపు యేసు తదితరులు పాల్గొన్నారు.

26న సీపీఐ శత వార్షికోత్సవాలను

# విజయవంతం చేయండి

**- సీపీఐ తూర్పు గోదావరి జిల్లా కార్యదర్శి రేఖా భాస్కరరావు**




**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 20:** స్థానిక కూరగాయల సెక్షన్ శాఖ సమావేశం శనివారం సాయంత్రం స్థానిక కూరగాయల మార్కెట్ ఆవరణలో పార్టీ కార్యాలయంలో కూరగాయల సెక్షన్ అధ్యక్షుడు, శాఖా కార్యదర్శి వగ్రి సత్యనారా అధ్యక్షతన నిర్వహించారు. ఈ నెల 22న రాష్ట్ర వ్యాప్త ఆందోళనలో భాగంగా మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్చి పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు మోడీ ప్రభుత్వం పార్లమెంట్ లో బిల్లు చేసిందన్నారు. కేంద్రం 60 శాతం, రాష్ట్రాలు 40 శాతం భరించాలని చట్టంలో మార్పు చేసిందని, గతం లో 90 శాతం కేంద్రం భరించేదని ఇప్పుడు రాష్ట్రాలు 40 శాతం భరించకపోతే పథకం నిర్వీర్యం అవుతుందన్నారు. దీనికి వ్యతిరేకంగా ఈ నెల 22న తహసీల్దారు కార్యాలయాల వద్ద ధర్నా చెయ్యాలని, ఈ నెల 26న సీపీఐ 100 సంవత్సరాలు పూర్తిచేసుకుని 101 సంవత్సరంలోకి అడుగుపెట్టబోతున్న సందర్భంగా దేశ వ్యాప్తంగా శతవార్షికోత్సవాలు జరుగుతున్న నేపథ్యంలో గ్రామాల్లో, పట్టణాల్లో వార్డుల్లో అన్ని శాఖలు సీపీఐ తోరణాలతో అలంకరించి అరుణ పతాకాలను ఆవిష్కరించరించాలన్నారు. అలాగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక, కార్పోరేట్ అనుకూల ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఉద్యమించాలని , పార్టీ చరిత్రను ప్రజలలోకి తీసుకెళ్లాలని, అందు కోసం ఈ నెల 20 నుండి 26 వరకు సభలు, సమావేశాలు నిర్వహించబోతున్నట్టు తెలిపారు. జనవరి 18 న 5 లక్షల మందితో పార్టీ కార్యకర్తలు, సానుభూతిపరులతో ఖమ్మంలో జరిగే శతవార్షిక బహిరంగ సభను విజయవంతం చెయ్యాలని జిల్లా కార్యదర్శి రేఖా భాస్కరరావు, జిల్లా సహాయ కార్యదర్శి కుండ్రపు రాంబాబు కోరారు. ఈ సమావేశంలో సీపీఐ నగర కార్యదర్శి వీ కొండలరావు, జట్ల సంఘం కార్యదర్శి సప్ప రమణ, కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకులు నల్లా రామారావు, ఎస్ అప్పలరాజు, ఎన్ కన్నారావు, కే దేముళ్ళు, కే మంగపతి, ఆర్ నాగభూషణం, ఎస్ జగదీష్, ఎస్ కేశవరావు తదితరులు పాల్గొన్నారు.

# రాజమండ్రి ప్రెస్ క్లబ్ పై దృష్టి సారించండి

**- ప్రస్తుతం క్లబ్ కు పాలకవర్గం లేదు**

**- గత ఆరేళ్ళుగా ఎన్నికలు నిర్వహించలేదు**

**- ప్రత్యేక అధికారిని నియమించి పాలనా వ్యవహారాలు చక్కదిద్దండి**


**- డీసీఓ అధికారులకు వినతి పత్రం అందజేసిన ఉద్యమ జర్నలిస్టులు**



**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 20:** రాజమహేంద్రవరం ఉద్యమ జర్నలిస్టులు తమ ఆందోళనా కార్యక్రమాలను తీవ్రతరం చేస్తున్నారు. ఉద్యమ కార్యాచరణ ప్రకారం జేఏసీ ఆధ్వర్యంలో అధికారులను, ప్రజాప్రతినిధులను, సీనియర్ జర్నలిస్టులను కలుసుకుని మద్దతు కోరనున్నట్టు జేఏసీ చైర్మన్ చేబోలు రాజు తెలిపారు. శనివారం జిల్లా సహకార సంఘ కార్యాలయంలో డీసీఓకు వినతి పత్రం ఇచ్చేందుకు ఉద్యమ జర్నలిస్టులు సంబంధిత కార్యాలయానికి వెళ్ళారు. అయితే ఆ సమయానికి డీసీఓ కార్యాలయంలో లేకపోవడంతో జేఏసీ ప్రతినిధులు, పలువురు జర్నలిస్టులు జిల్లా సహకార సంఘ ఆడిట్ ఆఫీసర్ ఎం జగన్నాథ రెడ్డిని కలిసి..రాజమండ్రి ప్రెస్ క్లబ్ ప్రస్తుత సమస్యను వివరించి, పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జేఏసీ కన్వీనర్ డీ అబ్రహం లింకన్ మాట్లాడుతూ రాజమండ్రి ప్రెస్ క్లబ్ కు ప్రస్తుతం పాలకవర్గం లేదని, గత ఆరేళ్ళుగా ఎన్నికలు కూడా నిర్వహించడం లేదని చెప్పారు. పాలకవర్గం లేకపోవడం వల్ల వ్యవస్థ భ్రష్టుపట్టి ఎవరికి వారే తామే అధినాయకులమని చెప్పి అనేక విధాలైన అక్రమ సంపాదనకు తెరలేపి, పవిత్రమైన జర్నలిజాన్ని అగౌరపరుస్తున్నారని చెప్పారు. ప్రెస్ క్లబ్ కు ఎన్నికలు నిర్వహించాలని, అప్పటి వరకూ ప్రత్యేక అధికారిని నియమించి ప్రెస్ క్లబ్ కార్యకలాపాలు కొనసాగేలా చర్యలు తీసుకోవాలని సహకార సంఘం అధికారిని కోరినట్లు తెలిపారు. ఆడిట్ నివేదికలు, గత ఆరేళ్ళ నుండీ ఉన్న రికార్డులను స్వాధీనం చేసుకుని, ఆర్థికపరమైన అంశాలపై సమగ్ర విచారణ జరపాలని కోరామని చేబోలు రాజు, డీఏ లింకన్ తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ రాజమండ్రి ప్రెస్ క్లబ్ కు ఎన్నికలు నిర్వహించి తీరాలని, ఈ విషయంలో అధికారుల స్పందనను చూసి తదుపరి కార్యాచరణ ప్రకటిస్తామన్నారు. అధికారులు తగిన న్యాయం చేస్తారనే ఆశాభావం ఉందని, కాని పక్షంలో తమ ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యమ జర్నలిస్టులు పలువురు పాల్గొన్నారు.

ఉపాధి కోసం వెళ్లి మస్కట్ దేశంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్న మహిళను

# స్వదేశానికి తీసుకొచ్చిన కోనసీమ మైగ్రేషన్ అధికారులు



**అమలాపురం (మనసులో మాట) డిసెంబరు 19:** అమలాపురం ఈదరపల్లి గ్రామానికి చెందిన పి జ్యోతి ఉపాధి కోసం మస్కట్ దేశం వెళ్లి మస్కట్ దేశం వెళ్లి అక్కడ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న పి పరిస్థితిని తన భర్త దుర్గాప్రసాద్ కోనసీమ జిల్లాలో మైగ్రేషన్ అధికారులకు తెలియజేశారు దీంతో స్పందించిన జిల్లా కలెక్టర్ జ్యోతి ని సురక్షితంగా స్వదేశానికి తీసుకువచ్చారు. వివరాలు ఇలా ఉన్నాయి. అమలాపురం రూరల్ మండలం ఈదరపల్లి గ్రామానికి చెందిన జ్యోతి భర్త దుర్గా ప్రసాద్ వృత్తిరీత్యా వంట పని చేస్తూ జీవనం సాగించేవాడు. కుటుంబ పరిస్థితులు బాగాలేకపోవడంతో తన భార్యను గల్ఫ్ దేశానికి పంపించాలని నిర్ణయించి, కాకినాడకు చెందిన పి శేషగిరి రావు అనే ఏజెంట్ ద్వారా మే 2025లో మస్కట్ దేశానికి పంపించారు. అక్కడ 8 నెలలు పని చేసిన తర్వాత ఆరోగ్యం క్షీణించి గొంతులో కాయలు, కాళ్ళు చేతులు లాగడం వంటి అనారోగ్య సమస్యలతో జ్యోతి పని చేయలేకపోయి గత రెండు నెలల నుండి తీవ్ర ఇబ్బంది పడుతూ అక్కడ పని చెయలేక పోతుందని జ్యోతి ని ఇండియా కు తీసుకురావాలని అమలాపురం కలెక్టరేట్ లో గల 'కోనసీమ సెంటర్ ఫర్ మైగ్రేషన్ (కెసిఎం)' ను ఆశ్రయించారు. ఫిర్యాదు అందుకున్న వెంటనే కెసిఎం బృందం ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకురాగా కలెక్టర్ మహేష్ కుమార్ అత్యవసర చర్యలు తీసుకుని, సంబంధిత సంస్థలతో సమన్వయం చేసి,పి జ్యోతి ని సురక్షితంగా ఇండియాకు చేర్చాలని ఆదేశించారు. కలెక్టర్ మార్గదర్శకత్వంలో, కెసిఎం బృందం ఏజెంట్ తో సంప్రదింపులు జరిపి, అవసరమైన ప్రక్రియలను పూర్తి చేసి,జ్యోతి ని విజయవంతంగా స్వదేశానికి తీసుకురావడం. జరిగిందని కేంద్రం నోడల్ అధికారి కె. మాధవి, సమన్వయ అధికారి గోళ్ళ రమేష్ వెల్లడించారు.

మనసులో మాట

KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

రాయలసీమ

కర్నూలు | అనంతపురం
చిత్తూరు | కడప

ఆదివారం 21 డిసెంబర్ 2025





# ఆలయానికి విరాళం

## అందజేసిన జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి దంపతులు

ధర్మవరం డిసెంబర్ 20 (మనసులో మాట) పట్టణంలోని యాదవ వీధిలో గల స్వయంభు వినాయక దేవాలయ అభివృద్ధి కోసం జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి, భార్య ఛాయాదేవి దంపతులు ఆలయ కమిటీ సభ్యులకు 50 వేల రూపాయలను విరాళంగా అందజేశారు. అనంతరం దంపతులు మాట్లాడుతూ దైవ ఆజ్ఞ లేనిదే ఏ కార్యము కూడా జరగదని, ప్రతి వ్యక్తి తనకున్న దానిలో దానం చేయడము అలవాటు చేసుకోవాలని తెలిపారు. తదుపరి ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు వారు దంపతుల పేరిటన ప్రత్యేక పూజలు నిర్వహించి, ఘనంగా సన్మానించారు. అనంతరం దంపతులకు కృతజ్ఞతలను తెలియజేశారు.




## హైదరాబాద్ పుస్తక ప్రదర్శనలో సాహిత్యమే సత్యాన్వేషణ పుస్తకం ఆవిష్కరణ

పలమనేరు డిసెంబర్ 20 ( మనసులో మాట) :నేడు డిసెంబర్ 21వ తేదీఆదివారం మధ్యాహ్నం 2.30 గం.కు హైదరాబాద్ ఎన్టీఆర్ స్టేడియంలో జరిగే జాతీయ పుస్తక ప్రదర్శనలో పలమనేరు బాలాజీ వ్యాస సంపుటి సాహిత్యమే సత్యాన్వేషణ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు రచయిత తెలిపారు.సుప్రసిద్ధ సాహితీవేత్తలు ఎన్. వేణుగోపాల్ కాత్యాయని విద్మహే,ఎ.కె. ప్రభాకర్ కె ఏ ముని సురేష్ పిళ్లై జొన్నవిత్తుల శ్రీరామచంద్రమూర్తి, యంవి రామిరెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నట్లు తెలిపారు.25 సంవత్సరాల కాలంలో రాసిన 500 వ్యాసాల నుండి ఎంపిక చేసిన యాభై వ్యాసాలతో ఈ పుస్తకాన్ని తెస్తున్నట్టు రచయిత తెలిపారు.

## బడులలో విద్యార్థుల కోసం ప్రారంభమైన ముస్తాబు

### గండ్రాజుపల్లె జడ్పీ హైస్కూల్ లో ప్రారంభించిన ఎంఈఓ



గంగవరండిసెంబర్ 20 (మనసులో మాట): ప్రతి పాఠశాలలలో సంభందితప్రధానోపాధ్యాయులందరూ తమతమ పాఠశాలలో ముస్తాబు కార్యక్రమాన్ని శనివారం నుండి ప్రారంభించాలని ఉన్నతాధికారులు ఆదేశాలు మేరకు మండలంలోని జెడ్పీ హైస్కూల్ లో ప్రధానోపాధ్యాయులు ఎస్.నాగరాజు ఏర్పాట్లు గావించడంతో ఎంఈఓ వేణుగోపాల్ రెడ్డి ప్రారంభించారు.ఈ పాఠశాలలో ప్రతి తరగతి గది నందు అద్దం,దువ్వెన,గోర్లు కత్తిరించే నెయిల్ కట్టర్ ను విద్యార్థులకు అందుబాటులో ఉంచారు. ముస్తాబు కార్యక్రమం ఏర్పాట్లు ఇలా:పాఠశాల ప్రాంగణాన్ని శుభ్రంగా ఉంచాలి. తరగతి గదులను శుభ్రంగా ఉంచాలి. ముస్తాబు కార్యక్రమం విద్యార్థులలో వ్యక్తిగత పరిశుభ్రతను ప్రోత్సహించే లక్ష్యంతో అన్ని పాఠశాలల్లో ముస్తాబు కార్యక్రమం అమలు చేయబడుతుంది. ఇందులో భాగంగా ప్రతి విద్యార్థి శుభ్రమైన యూనిఫాంలు మరియు బూట్లు/చెప్పులు ధరించాలి. గోర్లు కత్తిరించాలి. జుట్టు చక్కగా దువ్వాలి. టాయిలెట్‌కి వెళ్లే ముందు భోజనానికి ముందు సబ్బుతో చేతులు కడుక్కోవాలి.దీని ఉద్దేశ్యాన్ని విద్యార్థులకు వివరించడం. ప్రతి తరగతి గదిలో ముస్తాబు కార్నర్ సెటప్:తరగతి గదిలో ముస్తాబు కార్నర్‌ను ఏర్పాటు చేయాలి.అద్దం అందించడం. దువ్వెన అందించడం %పౌడర్ సబ్బు/హ్యాండ్ వాష్ అందించడం టవల్/పేపర్ న్యాప్‌కిన్‌లను అందించడంనెయిల్ కట్టర్ అందించండి.నీటి బకెట్ జగ్ అందుబాటులో ఉంచడం. ముస్తాబు కార్నర్ శుభ్రంగా ఉంచడం.సెటప్ తర్వాత విద్యార్థుల పరిశుభ్రత తనిఖీ:జుట్టు శుభ్రంగా చక్కగా దువ్వాలి.ముఖాన్ని శుభ్రంగా కడుక్కోవాలి. యూనిఫాం శుభ్రంగా ఉండాలి.గోళ్లను చిన్నగా శుభ్రంగా కత్తిరించాలి.బూట్లు/చెప్పులు ధరించాలి మరియు శుభ్రంగా ఉంచాలి.ప్రతి క్లాసులో చెకింగ్ లీడర్లు అందరు విద్యార్థులను పర్యవేక్షించాలి. పాటించని ఏ విద్యార్థి అయినా ముస్తాబు కార్నర్‌లో సిద్ధం చేయాలి.

# హిందూ సమ్మేళనానికి సర్వం సిద్ధం

## - ఏర్పాట్లు పూర్తి చేస్తున్న నిర్వాహకులు



ధర్మవరం డిసెంబర్ 20( మనసులో మాట).. ఈనెల 21 ఆదివారం పట్టణంలో భారీ ఎత్తున ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న హిందూ సమ్మేళన కార్యక్రమానికి సర్వం సిద్ధం చేసినట్లు నిర్వాహకులు శనివారం సాయంకాలం తెలిపారు. స్థానిక ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల మైదానంలో ఆదివారం సాయంకాలం నాలుగు గంటలకు నిర్వహించే హిందూ సమ్మేళన కార్యక్రమానికి పలువురు ఆధ్యాత్మిక గురువులు, పీఠాధిపతులు హాజరుకానున్నారని ఈ సమావేశంలో సనాతన ధర్మమైన హిందూ ధర్మం యొక్క విశిష్టతతో పాటు నేటి తరానికి హిందూ మతం యొక్క గొప్పతనాన్ని తెలియజేయడం జరుగుతుందన్నారు. ప్రపంచ దేశాల సైతం నేడు సనాతన ధర్మాన్ని ఆచరిస్తున్నాయని కొంతమంది విదేశీ మోజులో పడి ఇతర మతాల వైపు చూస్తున్నారని అలాంటి వారికి ఈ సమావేశంలో హిందూ మతం ఔన్నత్యాన్ని తెలియజేయడం జరుగుతుందన్నారు. కావున ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున హిందూ సోదర సోదరీమణులు హాజరై సమావేశాన్ని జయప్రదం చేయాలని నిర్వాహకులు కోరారు.

# శ్వేత పత్రం విడుదల చేయాల్సిందే..

## బహుజన సమాజ్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ సాకే వినయ్ కుమార్.




ధర్మవరం డిసెంబర్ 20 (మనసులో మాట) నాలుగు లక్షల ఉద్యోగాల ముసుగులో యువతకు నమ్మకద్రోహం చేసిందని ప్రభుత్వం శ్వేత పత్రం విడుదల చేయాల్సిందేనని బహుజన సమాజ్ పార్టీ ధర్మవరం నియోజకవర్గం తెలిపారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చెబుతున్న "నాలుగు లక్షల ఉద్యోగాల భర్తీ" అనేది ఒక పచ్చి అబద్ధమని, ఇది నిరుద్యోగ యువతను నిలువునా వంచించడమేనని మండిపడ్డారు. ప్రభుత్వం చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తీవ్రంగా వారు ఖండించారు. నిరుద్యోగ యువత ఉపాధి కోసం కళ్లు కాయలు కాచేలా ఎదురుచూస్తుంటే, వాస్తవంగా భర్తీ కాని పోస్టులను, తాత్కాలిక, ఔట్‌సోర్సింగ్ , కాంట్రాక్ట్ ఉద్యోగాలను కలిపి లక్షల ఉద్యోగాలు ఇచ్చినట్లు చెప్పడం ప్రజలను మభ్యపెట్టడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు.రాజ్యాంగంలోని ఆర్టికల్ 16 ప్రకారం ప్రభుత్వ ఉద్యోగాల్లో కల్పించాల్సిన సమాన అవకాశాలను ప్రభుత్వం కాలరాస్తోందని విమర్శించారు. శాశ్వత ఉద్యోగాల భర్తీ చేపట్టకుండా కాలయాపన చేయడం యువత భవిష్యత్తును అంధకారం చేయడమేనన్నారు. కనీస వేతన చట్టాలను గౌరవించకుండా, ఉద్యోగ భద్రత లేని తాత్కాలిక నియామకాలను చూపించి గొప్పలు చెప్పుకోవడం రాజకీయ మోసానికి పరాకాష్ట అని ధ్వజమెత్తారు. ప్రభుత్వం ఇప్పటికైనా అబద్ధపు ప్రచారాలు మానుకోవాలని హితవు పలికారు.నిజంగా ప్రభుత్వం ఎన్ని కొత్త శాశ్వత ఉద్యోగాలు ఇచ్చిందో వెంటనే శ్వేతపత్రం విడుదల చేయాలని, నిరుద్యోగ యువతకు కాలపరిమితితో కూడిన స్పష్టమైన ఉద్యోగ ప్రణాళికను ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు. నిజాలను దాచిపెట్టి అబద్ధాలతో పాలన సాగించడం ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బత్తలపల్లి మండల అధ్యక్షుడు అమర్నాథ్, నియోజకవర్గ కార్యదర్శి సాకే హరి కుమార్ , ఇతర పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# స్వచ్ఛతే సుస్థిర అభివృద్ధికి పునాది

## ప్లాస్టిక్ వినియోగానికి చెక్ - ఆర్డీవోమహేష్



ధర్మవరం డిసెంబర్ 20 (మనసులో మాట).. ధర్మవరం రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయం నందు ఈ రోజు స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడమైంది అని ఆర్డిఓ మహేష్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగం వల్ల పర్యావరణానికి కలిగే నష్టాలను నివారించాలనే ఉద్దేశంతో, కార్యాలయ పరిసరాలను ప్లాస్టిక్ రహితంగా మార్చే దిశగా ఒక ముఖ్యమైన అడుగు వేయాలన్నారు. ఇందులో భాగంగా కార్యాలయ సిబ్బందికి స్టీల్ వాటర్ బాటిళ్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. రోజువారీ జీవనంలో ప్లాస్టిక్ బాటిళ్ల వినియోగాన్ని పూర్తిగా తగ్గించి, పునర్వినియోగానికి అనుకూలమైన స్టీల్ బాటిళ్లను ఉపయోగించాలని వారు సూచించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, స్వచ్ఛత అనేది కేవలం ఒక కార్యక్రమంగా కాకుండా ప్రతి ఒక్కరి జీవనశైలిగా మారాలని, ప్రభుత్వ కార్యాలయాల నుంచే మంచి మార్పు ప్రారంభం కావాలని తెలిపారు. ఎస్‌ఏ ఎస్‌ఏ కార్యక్రమం ద్వారా పరిశుభ్రమైన పరిసరాలు, ఆరోగ్యకరమైన సమాజం, సుస్థిర అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో కతి జూన్ కుప్రా, కార్యాలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పేరును బిజెపి పార్టీ మార్చడం తగదు..

## - కాంగ్రెస్ పార్టీ నాయకుడు తుంపర్తి పరమేష్




ధర్మవరం డిసెంబర్ 20 (మనసులో మాట).. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పతకాని పేరు మార్చిన బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ధర్మవరం కాంగ్రెస్ పార్టీ తరపున తుంపర్తి పరమేష్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేయడం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ బీజేపీ అభివృద్ధి చేయడం చేతకాక పతకాల పేరు మార్చుకుంటూ పోతోందని పల్లెలు దేశ అభివృద్ధికి పట్టుకొమ్మలు అని ,గాంధీ నమ్మిన గ్రామస్వరాజ్యానికి కాంగ్రెస్ పార్టీ పునాది వేసిన పతకం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం దీనివల్ల పేదలకి ఉపాధి కల్పించి వలసలు ఆపాలి అనే సంకల్పం తో ఏర్పాటు చేయడం చేయడం జరిగింది కానీ బీజేపీ ప్రభుత్వం అభివృద్ధి చేయలేక పతకాల పేరు మార్చిన బీజేపీ ప్రభుత్వం అని తెలిపారు.గతంలో కాంగ్రెస్ కేంద్రప్రభుత్వం 90 శాతమురాష్ట్ర ప్రభుత్వం 10 శాతమునిధులతో ఏర్పాటు చేయడం జరిగితే ఇప్పుడు బీజేపీ ప్రభుత్వం కేంద్రం 60 శాతమురాష్ట్ర ప్రభుత్వం 40 శాతముకు కుదించి రాష్ట్రల మీద భారం మోపి ఎంజీఎన్ఆర్ఇఏ ను నిర్వీర్యం చేసేవిదంగా తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని వారు తెలిపారు. అలాగే పెట్టుబడి భారమైన రైతంగానికి అండగా ఉపాధిహమి ని అనుసంధానం చేసి రైతులకు బారాన్ని తగ్గించాలని లేనియడల ధర్మవరం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉపాధి హామీ కూలీలతో కలసి పోరాటం చేస్తామని తెలిపారు.

# బాల్ వివాహ్ ముక్త్ భారత్ కార్యక్రమం




పలమనేరు డిసెంబర్ 20( మనసులో మాట).. పలమనేరు పట్టణ సమీపంలో గల ప్రభుత్వ పాలిటెక్నికల్ కళాశాల నందు ఐసిడియస్ ఆధ్వర్యంలో సిడిపిఓ ఉమారాణి అధ్యక్షతన పాలిటెక్నికల్ ప్రిన్సిపాల్ సహకారంతో బాల్ వివాహ్ ముక్త్ భారత్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించినట్లు ఐ సి డి ఎస్ సూపర్వైజర్ నజ్మా శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి పలమనేరు అర్బన్ సీఐ మోహన్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సిడిపిఓ ఉమారాణి మాట్లాడుతూ భారతదేశ వ్యాప్తంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదేశాల మేరకు బాల్యవివాహాలు నివారణ కోసం పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమం చేపడుతున్నామని గుర్తు చేశారు. బాల్య వివాహాలు చేయడం వలన ఆడపిల్లలకు వచ్చే ప్రమాదాలు గురించి క్లుప్తంగా వివరించడం జరిగిందన్నారు. అదేవిధంగా అనేక చోట్ల బాలికల అదృశ్యం కావడం, అక్రమ రవాణా ఆ సందర్భంలో ఎలా ఎదుర్కోవాలో హాజరైన బాలికలకు సూచనలు ఇవ్వడం జరిగింది అన్నారు. బాలికలకు ఎవరైనా మాయ మాటలు చెప్పాలని ప్రయత్నించిన, తినుబండారాలు ఎర చూపి కోసం చేయాలని అనుకున్న వాటిని ఎలా ధైర్యముగా ఎదుర్కొనే మనో ధైర్యాన్ని బాలికలకు కలిగించారన్నారు. ఇటువంటి దుశ్చర్యలను పోలీస్ వ్యవస్థ కూడా పెద్ద ఎత్తున తీసుకొని బాలికలకు ధైర్యాన్ని నింపుతున్నారని అనేకమైన కేసులు నమోదు చేసి శిక్ష పడే విధంగా చేశారని కొనియాడారు. ముఖ్యంగా బాలికలు ఆరోగ్య విషయంలో తగు జాగ్రత్తలు పాటిస్తూ పౌష్టికాహారాన్ని తీసుకోవాలన్నారు. అదేవిధంగా సెల్ ఫోన్లకు ఎంత దూరంగా ఉంటే అంత మంచి భవిష్యత్తు ఉంటుందని వివరించారు. అనంతరం బాలికల చేత బాల్య వివాహాల రహిత భారత్ గా తీర్చిదిద్దడానికి తమ వంతు కృషి చేస్తాము అనే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ చిలకమ్మా, మహేశ్వరి, శాంతి, రాధా పాల్గొన్నారు.



# ఆరోగ్యం కోల్పోతే సర్వస్వం కోల్పోయినట్టే

## వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతపై పరిపూర్ణ అవగాహన అవసరం



పలమనేరు డిసెంబర్ 20 ( మనసులో మాట):ఆరోగ్యం కోల్పోతే సర్వస్వం కోల్పోయినట్టేనని కాబట్టి ఆరోగ్యమే మహాభాగ్యం అనే విషయాన్ని విద్యార్థులు గుర్తించుకోవాలని పలమనేరు శాసనసభ్యులు అమర్నాథ్ రెడ్డి సతీమణి రేణుక రెడ్డి పేర్కొన్నారు. పలమనేరు లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో ప్రారంభించిన ముస్తాబు ప్రభుత్వ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా శనివారం హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ.... విద్యార్థి దశ నుంచే ప్రతి ఒక్కరూ వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతపై పరిపూర్ణ అవగాహన కలిగి ఉండాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత దైనందిన జీవితంలో ఓ భాగం కావాలని ఆమె సూచించారు. పరిశుభ్రత పాటించకపోతే రోగాలు దరిచేరే ఆస్కారం ఉంటుంది కాబట్టి అందరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని దీంతో ఆరోగ్యకరమైన సమాజం ఏర్పాటు అవుతుందని ఆమె వివరించారు. అనంతరం ముస్తాబు కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ఆచరణాత్మకంగా వ్యక్తిగత పరిశుభ్రత ముస్తాబు అంశాలపై అవగాహన కల్పించారు. తదనంతరం పాఠశాలకు అవసరమైన వాటర్ క్యాన్లను అందజేశారు. చివరగా బాలోత్సవం కార్యక్రమంలో వివిధ అంశాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థినిలకు ఆమె సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎం.ఈ.ఓ లీలారాణి, పాఠశాల ప్రిన్సిపాల్ ప్రశాంతి, వైస్ ప్రిన్సిపాల్ కృష్ణవేణి, సామాజిక వేత శ్రీపురం సీతారామయ్య, ప్రముఖ వ్యాపారి నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ పొదుపు భావితరాలకు మలుపు

## - ఎస్ ఈ ఇస్మాయిల్ అహ్మద్



పెనుమూరు, డిసెంబర్ 20, మనసులో మాట):విద్యుత్ ను ఇప్పటి నుంచే పొదుపుగా వాడితే భవిష్యత్ తరాలకు ఉపయోగపడుతుందని విద్యుత్ శాఖ ఎస్ ఈ ఇస్మాయిల్ అహ్మద్ అన్నారు. శనివారం పెనుమూరు జడ్పీ హైస్కూల్ లో ఇంధన పొదుపు వారోత్సవాలలో భాగంగా నిర్వహించిన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ రోబోవు తరాలలో విద్యుత్ వాడకం అధికంగా ఉంటుందని ప్రతి పనికి విద్యుత్ అవసరం ఏర్పడుతుందని కాబట్టి పొదుపుగా వాడుకోవాలని కోరారు. అలాగే సోలార్ ద్వారా విద్యుత్ ఉత్పతి ప్రతి ఇంటివద్ద చేసుకోవచ్చని ఇందుకు అందరూ సిద్ధంగా ఉండాలన్నారు. విద్యతో పాటు విద్యుత్ విలువలను ప్రతి ఒక్కరు గుర్తించి భావితరాలకు మార్గదర్శకులుగా ఉండాలని ఎస్ ఈ ఇస్మాయిల్ అహ్మద్ కోరారు. విద్యార్థులకు వకృత్వ, వాస్య రచన, డ్రాయింగ్, ఎలక్ట్రీషియన్ పోటీలు నిర్వహించి గెలుపొందిన 12 మంది విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈ ఈ రూరల్ సురేష్ కుమార్, ఏ డి ఈ శేషాద్రి రెడ్డి, ఏ ఈ తులసీ ప్రసాద్, ఎం ఈ ఓ భాస్కర్ నాయుడు, హెడ్ మాస్టర్ రమేష్ బాబు, విద్యా కమిటీ చైర్మన్ మునీంద్ర బాబు, ఎల్ ఐ ప్రభాకర్ రెడ్డి, ఎల్ ఎం రాజేంద్ర రెడ్డి, సిబ్బంది, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర




పలమనేరు డిసెంబర్ 20( మనసులో మాట): కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు స్వర్ణ ఆంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర లో భాగంగా ప్రతి నెల ప్రతి మూడవ శనివారం పారిశుద్ధ్య నిర్వహణ కార్యక్రమం నిర్వహించాలని ఆదేశించారు. పలమనేరు పురపాలక సంఘం నందు 20వ తేదీ శనివారం ఉదయం 9:30 నిమిషాలకు ఎన్విరాన్మెంట్ కార్యక్రమాన్ని పురస్కరించుకొని మున్సిపల్ కార్యాలయం నుండి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి మాట్లాడుతూ.... యువత పట్టణ ప్రజలందరూ సింగిల్ యాప్ ప్లాస్టిక్ నివారణకై విధిగా తమ వంతు కృషి చేయాలని నిత్యవసర వస్తువులు కూరగాయలు తదితర వస్తువుల కొనుగోలుకై ప్లాస్టిక్ సంచులకు బదులు బుట్ట సంచులను విధిగా వినియోగించుకోవాలని తెలిపారు. మెప్మా ఆధ్వర్యంలో మున్సిపల్ కాంప్లెక్స్ నందు నడపబడుతున్న బట్ట సంచులను అతి తక్కువ ధరకే లభించును. వీటిని వినియోగించుకోవలసినదిగా కోరారు. అనధికార వ్యర్థాల సేకరణ నిర్వహణ రవాణా రీసైక్లింగ్ అప్ సైక్లింగ్ వంటి వాటిపై అవగాహన కల్పించారు. గృహాల నందు వస్తువులను వేరు చేయాలన్నారు. రాష్ట్రస్థాయిలో స్వచ్ఛ అవార్డులను సాధించిందని దీనికి కృషిచేసిన పారిశుద్ధ్య కార్మికులు పురపాలక సిబ్బందికి మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. అక్కడ అందరి చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి, మున్సిపల్ మేనేజర్ ఖాదర్ మోహిద్దీన్, టిపిఓ ఇందిరా, మెప్మా సి ఎం ఎం బాబా, కౌన్సిలర్ కిరణ్ కుమార్, ఆర్పీలు, నాగమణి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శ్రీపురం సీతారామయ్య, తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక

# తెలంగాణ

| | | | | |
|---|---|---|---|---|
| హైదరాబాద్ | రంగారెడ్డి | మహబూబ్ నగర్ | మెదక్ | నల్గొండ |
| నిజామాబాద్ | ఆదిలాబాద్ | కరీంనగర్ | వరంగల్ | ఖమ్మం |



# అజ్మీర్ దర్గాకు ప్రభుత్వ చాదర్



**హైదరాబాద్, డిసెంబర్ 20:** అజ్మీర్ షరీఫ్ దర్గాకు రాష్ట్ర ప్రభుత్వం తరపున సీఎం రేవంత్ రెడ్డి చాదర్‌ను సమర్పించారు. ఈ సందర్భంగా సీంతో పాటు మంత్రులు అజారుద్దీన్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, వేం నరేందర్ రెడ్డి, ఎంపీ బలరాం నాయక్, పలువురు ఎమ్మెల్యేలు హాజరయ్యారు. అలాగే టెమ్రిస్ వైస్ చైర్మన్ ఫహీం ఖురేషీ, తెలంగాణ హజ్ కమిటీ చైర్మన్ అఫ్జల్ బియాబని, వక్ఫ్ బోర్డు చైర్మన్ అజ్మతుల్లా హుస్సేనీ, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్‌తో పాటు ముస్లిం మైనారిటీ నాయకులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ చాదర్ సమర్పణ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం అన్ని మతాల పట్ల గౌరవం, సమానత్వం, సోదరభావాన్ని చాటిందని పాల్గొన్న నాయకులు పేర్కొన్నారు.

# ప్రేమించే గుణాన్ని పంచిన ఏసు ప్రభువు



- ఎల్బీనగర్ క్రిస్మస్ వేడుకల్లో సీఎం రేవంత్
- ఆజ్మీర్ దర్గాకు సీఎం ఛాదర్ సమర్పణ

**హైదరాబాద్, డిసెంబర్ 20:** ఎల్బీ స్టేడియంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రపంచ వ్యాప్తంగా ఒకేసారి జరుపుకునే పండుగగా క్రిస్మస్.. ద్వేషించే వారికి కూడా ప్రేమించే గుణాన్ని ఏసు ప్రభువు మానవాళికి స్ఫూర్తిగా అందించారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీకి కూడా డిసెంబర్ ఒక మిరాకిల్ మంత్‌గా మారిందని వ్యాఖ్యానించారు. రాజకీయంగా భారీ మూల్యం చెల్లించి, ఆంధ్రప్రదేశ్‌లో పార్టీకి నష్టం జరిగినప్పటికీ సోనియా గాంధీ తెలంగాణ రాష్టాన్ని ప్రసాదించారని తెలిపారు. అయితే, గతంలో సోనియాగాంధీ ఫుడ్ సెక్యూరిటీ యాక్ట్ ను తీసుకొచ్చి పేదలకు భరోసా కల్పించారని సీఎం చెప్పుకొచ్చారు. ఈరోజు తెలంగాణలో తమ ప్రభుత్వం పేదలకు దొడ్డు బియ్యం స్థానంలో సన్న బియ్యం అందిస్తున్నామని తెలిపారు. అలాగే, విద్య, వైద్యం లాంటి కీల క సేవలను ప్రభుత్వంతో సమానంగా క్రిస్టియన్ మిషనరీలు కూడా పేదలకు అందిస్తూ, సమాజ సేవలో కీలక పాత్ర పోషిస్తున్నాయని ప్రశంసించారు. క్రిస్మస్ పండుగ ప్రేమ, సేవ, త్యాగాలకు ప్రతీకగా నిలుస్తుంది.. ఆ విలువలను ప్రతి ఒక్కరూ అనుసరించాలని రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. ఇదిలావుంటే అజ్మీర్ షరీఫ్ దర్గాకు రాష్ట్ర ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చాదర్ సమర్పించారు. ఈ క్రాయక్రమంలో మంత్రులు అజారుద్దీన్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, వేం నరేందర్ రెడ్డి,ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యేలు, ఫహీం ఖురేషీ, తెలంగాణ హజ్ కమిటీ చైర్మన్ అఫ్జల్ బియాబని, వక్ఫ్ బోర్డు చైర్మన్ అజ్మతుల్లా హుస్సేనీ, మైనారిటీ ÷నాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, ముస్లిం మైనారిటీ నేతలు హాజరయ్యారు..

# రంగంలోకి సజ్జనార్ 'సిట్'

**ఫోన్ ట్యాపింగ్ కేసులో దూకుడు**

**ప్రభాకర్ రావుపై విచారణ వేగవంతం**

**హైదరాబాద్, డిసెంబర్ 20:** అక్రమ ట్యాపింగ్ కేసులో దాదాపు 21 నెలల తర్వాత తాజాగా తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్)ను ఏర్పాటు చేసింది. అయితే, 9మంది పోలీసు అధికారులతో ఏర్పాటైన ఈ సిట్‌కు హైదరాబాద్ కమిషనర్ వీసీ సజ్జనార్ పర్యవేక్షణలో పనిచేయనున్నది. అయితే, కేసులో ప్రధాన నిందితుడు ప్రభాకర్ రావు కస్టోడియల్ విచారణకు ఈ నెల 26 వరకు సుప్రీంకోర్టు గడువు ఇవ్వడంతో శనివారం జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో కొత్త సిట్ సభ్యులతో మొదట సీపీ సజ్జనార్ సమావేశమయ్యారు. మొదట ఎక్కడి నుంచి విచారణకు ప్రారంభించాలనే అంశంపై ప్రధానంగా చర్చించారు. ఇప్పటికే సిట్ సభ్యుల్లో వెస్ట్ జోన్ డీసీపీగా ఉన్న విజయ్ కుమార్ కూడా ఉండటంతో ఆయన వద్ద కేసుకు సంబంధించి పూర్తి సమాచారం ఉంది. ఆయన హయాంలోనే కేసుకు సంబంధించి ఎఫ్ఐఆర్ నమోదైంది. అనంతరం కేసులో ప్రధాన నిందితుడు ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావును జూబ్లీహిల్స్ నుంచి సీసీఎస్ ఆఫీసుకు తీసుకెళ్లారు. అక్కడి నుంచి మళ్లీ జూబ్లీహిల్స్ పీఎస్‌కు తీసుకొచ్చారు. విచారణలో భాగంగా సిట్ టీమ్ ప్రభాకర్ రావును ఓ ప్రత్యేక గదిలోకి తీసుకెళ్లి ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రతిపక్ష నాయకులు, వ్యాపారవేత్తలు, జర్నలిస్టులు, న్యాయమూర్తుల ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధించి విచారిస్తున్నట్లుగా తెలుస్తోంది. టెలిగ్రాఫ్ యాక్ట్ నిబంధనలు ఉల్లంఘించి ఫోన్లు ట్యాప్ చేసేందుకు ఎవరి ఆదేశాల మేరకు ఆర్డర్లు జారీ చేశారనే విషయాలపై కూడా లాగుతున్నట్లుగా సమాచారం. కేసు నమోదైన తర్వాత కీలక ఆధారాలైన హార్డ్ డిస్కులు, ఎలక్ట్రానిక్ డేటా, ఫోన్లు, ల్యాప్‌టాప్, ఐక్లౌడ్ పాస్‌వర్డ్స్ ఏం చేశారు, ఎందుకు ధ్వంసం చేశారని సిట్ అధికారులు ప్రభాకర్ రావును ప్రశ్నిస్తున్నారు.

# నాంపల్లి కోర్టుకు సీఎం రేవంత్



**హైదరాబాద్, డిసెంబర్ 20:** సీఎం రేవంత్ రెడ్డి శనివారం నాంపల్లి ప్రజాప్రతినిధుల స్పెషల్ కోర్టుకు వ్యక్తిగతంగా హాజరయ్యారు. ఉస్మానియా యూనివర్సిటీ, తిరుమలగిరి, మట్టంపల్లి పోలీస్ స్టేషన్లలో గతంలో నమోదైన కేసుల విచారణకు ఆయన హాజరు కావడం విశేషం. మూడు కేసులు ప్రధానంగా ఎన్నికల కోడ్ ఉల్లంఘనలు, పోలీసులపై అనుచిత వ్యాఖ్యలు లేదా రాజకీయ కార్యక్రమాల సందర్భంలో నమోదయినవి. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రేవంత్ రెడ్డి ప్రతిపక్ష నేతగా ఉన్న సమయంలో ఈ కేసులు నమోదయ్యాయి. కోర్టులో జడ్జి ముందు రేవంత్ రెడ్డి ఎగ్జామినేషన్ ప్రక్రియ పూర్తి చేశారు. మూడు కేసుల్లోనూ ఈ దశ పూర్తయిన నేపథ్యంలో తదుపరి విచారణ లేదా తీర్పు కోసం కోర్టు తేదీ నిర్ణయించనుంది. సీఎం హాజరుతో కోర్టు పరిసరాల్లో భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. మీడియా, సామాన్యులను కోర్టు హాల్ సమీపంలోకి అనుమతించలేదు. కాంగ్రెస్ నేతలు ఈ కేసులను రాజకీయ కుట్రతో మోపినవని విమర్శిస్తున్నారు.




# దేశాన్ని నడిపించే వ్యవస్థకు పీఎస్సీలే పునాది

- న్యాయమైన నియామకాలే దేశ భవిష్యత్తు
- జాతీయ పీఎస్సీ సదస్సు ముగింపులో ఉపరాష్ట్రపతి పీసీ రాధాకృష్ణన్
- దేశ పాలనకు వెన్నెముక : డిప్యూటీ సీఎం భట్టి



**హైదరాబాద్, డిసెంబర్ 20:** దేశ నిర్మాణంలో పబ్లిక్ సర్వీస్ కమిషన్ల పాత్ర అత్యంత కీలకమని ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ స్పష్టం చేశారు. వికసిత భారత్‌ఏ2047 లక్ష్య సాధనలో పాలన నాణ్యతతో పాటు సంస్థలను నడిపే వ్యక్తుల నాణ్యతే నిర్ణాయకమని పేర్కొన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన జాతీయ పబ్లిక్ సర్వీస్ కమిషన్ల ఛైర్‌పర్సన్ల సదస్సు ముగింపు సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ, అర్హత, నిష్పక్షపాతత్వం, నైతిక విలువలతో కూడిన అధికారుల ఎంపిక రాజ్యాంగబద్ధ సంస్థలైన పీఎస్సీల ప్రధాన బాధ్యత అని అన్నారు. మెరిట్ పాటించడమే కాదు, అది స్పష్టంగా కనిపించేలా ఉండాలి అని నొక్కి చెప్పారు. పరీక్షల నిర్వహణలో పూర్తి పారదర్శకత, అనామక మూల్యాంకనం, పాక్షికత లేని మార్కింగ్ విధానాలు తప్పనిసరని, అవకతవకలపై సున్నా సహనం పాటించాలని సూచించారు. డిజిటల్ పాలన, సామాజిక సమగ్రత, మౌలిక వస తులు, వాతావరణ చర్యలు వంటి జాతీయ ప్రాధాన్యాల అమలుకు నైతికత, నాయకత్వం, భావోద్వేగ మేధస్సు కలిగిన సివిల్ సర్వెంట్లు అవసరమని పేర్కొన్నారు. ప్రతిభా సేతు వంటి కార్యక్రమాల ద్వారా సరైన ప్రతి భను సరైన స్థానాలకు అనుసంధానించాల్సిన అవసరం ఉందన్నారు. మంచి పాలనకు పునాది వేయడంలో పబ్లిక్ సర్వీస్ కమిషన్లు కీలక పాత్ర పోషిస్తూ, వికసిత, ఆత్మనిర్భర్ భారత్ దిశగా దేశాన్ని ముందుకు నడిపిస్తాయని ఉపరాష్ట్రపతి విశ్వాసం వ్యక్తం చేశారు.

**దేశ పాలనకు వెన్నెముక :**

**డిప్యూటీ సీఎం భట్టి**

పబ్లిక్ సర్వీస్ కమిషన్లు దేశ పరిపాలనా వ్యవస్థకు వెన్నెముకలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు స్పష్టం చేశారు. న్యాయమైన, పారదర్శకమైన, సమగ్ర నియామక విధానాల ద్వారానే ప్రజాసేవలో ప్రతిభకు తగిన స్థానం దక్కుతుందని ఆయన అన్నారు. పరీక్షల నిర్వహణలో వార్షిక క్యాలెండర్ అమలు తప్పనిసరి అని, జాప్యాల వల్ల యువతలో నిరాశ పెరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ముందస్తు ప్రణాళికతో పరీక్షలు నిర్వహిస్తే వ్యవస్థపై ప్రజల విశ్వాసం మరింత బలపడుతుందని చెప్పారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ విజయవంతంగా జాబ్ క్యాలెండర్ అమలు చేస్తోందని ప్రశంసిస్తూ, కమిషన్ చైర్మన్, సభ్యులను రాష్ట్ర ప్రభుత్వం తరపున అభినందించారు. ఎస్సీ, ఎ స్టీ, బీసీ రిజర్వేషన్లు సంఖ్యలకే పరిమితం కాకుండా వాస్తవిక ఫలితాలు ఇచ్చేలా కమిషన్లు బాధ్యత వహిం చాలని, అర్హులైన అభ్యర్థులకు అవకాశాలు అందేలా కోచింగ్, సడలింపులు, పర్యవేక్షణ వ్యవస్థలు బలోపేతం చేయాలన్నారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్లు రాజ్యాంగబద్ధమైన స్వతంత్ర సంస్థలని, రాజకీయ ప్రభావాలకు లోనుకాకుండా సంస్కరణలకు నాయకత్వం వహించాలని పిలుపునిచ్చారు.

# వైద్య విద్య ప్రమాణాల పెంపు

- పీజీ, సూపర్ స్పెషాలిటీ సీట్ల సంఖ్య పెంపుదల
- ఆదేశాలు జారీ చేసిన వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర



**హైదరాబాద్, డిసెంబర్ 20:** రాష్ట్రంలో వైద్య విద్య ప్రమాణాల పెంపు, పరిశోధనలకు పెద్దపీట వేస్తూ వైద్యారోగ్య శాఖ కీలక నిర్ణయాలు తీసుకుంది. ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో పీజీ, సూపర్ స్పెషాలిటీ సీట్ల సంఖ్యను పెంచేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులకు మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశాలు జారీ చేశారు. మెడికల్ కాలేజీల పనితీరుపై ఎంసీఎంసీ కమిటీలు ఇకపై ప్రతి నెలా నివేదికలు ఇవ్వాల్సిందేనని స్పష్టం చేశారు. గ్రామీణ నేపథ్యం నుంచి వచ్చే విద్యార్థులకు భాషాపరమైన ఇబ్బందులు లేకుండా 'స్పోకెన్ ఇంగ్లీష్'లో శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. ఎంబీబీఎస్ ఫస్ట్, సెకండ్ ఇయర్ విద్యార్థులకు ఇంగ్లీష్ క్లాసులు నిర్వహించడంతో పాటు, ఇందు కోసం ప్రత్యేక టీచర్ల నియామకానికి మంత్రి ఆదేశాలు జారీ చేశారు. ప్రైవేటు కాలేజీల్లో కన్వీనర్ కోటా విద్యార్థుల నుంచి హాస్టల్, మెస్ పేరుతో అదనపు ఫీజుల వసూళ్లపై నిఘా పెంచాలని ఆదేశించారు. అలాగే ప్రైవేట్ కాలేజీల్లో విద్యార్థుల ఆర్థిక ఇబ్బందులు, యాజమాన్యాల తీరుపై అధ్యయనానికి ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మెడికోల ఆత్మహత్యల నివారణకు కాలేజీల్లో సైకాలజిస్టులు, సైకియాట్రిస్టులతో కౌన్సెలింగ్ సెంటర్లు ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. పెరిగిన కాలేజీలకు అనుగుణంగా కాళోజీ హెల్త్ యూనివర్సిటీ ఎగ్జామినేషన్ బ్రాంచ్ పటిష్టం చేయడంతో పాటు సిబ్బంది పెంపునకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. అంతేకాకుండా హెల్త్ యూనివర్సిటీ సేవలను వేగవంతం చేసేలా కార్యకలాపాలన్నీ పూర్తిస్థాయిలో డిజిటలైజేషన్ చేయాలని నిర్ణయించారు. అన్ని ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో డిజిటల్ క్లాస్ రూమ్స్, లైబ్రరీలు, స్కిల్ ల్యాబ్స్ ఏర్పాటు చేయాలని మంత్రి దామోదర రాజనర్సింహ సూచనలు చేశారు.




# రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యం

## జనవరిలో జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవం

### ప్రతి జిల్లాలో రోడ్డు సేఫ్టీ ఫోర్స్, కమిటీ సమావేశాలు తప్పనిసరి

### మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్, డిసెంబర్ 20:** రోడ్డు ప్రమాదాలను పూర్తిగా తగ్గించి మరణాల రేటును నివారించడమే లక్ష్యంగా జనవరి నెలలో జరిగే జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. శనివారం సచివాలయం నుంచి జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రతి జిల్లాలో రోడ్డు భద్రత ఫోర్స్ వాలంటీర్ బృందాలు ఏర్పాటు చేయాలని, ఈ నెలాఖరులోపు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో రోడ్ సేఫ్టీ కమిటీల సమావేశాలు నిర్వహించాలని మంత్రి ఆదేశించారు. రవాణా శాఖ, ఆర్టీసీ, పోలీస్, ట్రాఫిక్, విద్యా, సంక్షేమ శాఖలు సమన్వయంతో రోడ్ సేఫ్టీ కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. గత ఏడాది రాష్ట్రంలో 25,934 రోడ్డు ప్రమాదాలు %-% 7,949 మరణాలు సంభవించాయని పేర్కొంటూ, రాష్ డ్రైవింగ్, నిబంధనల ఉల్లంఘనే ప్రధాన కారణమన్నారు. విద్యార్థులు, డ్రైవర్లకు రోడ్డు నిబంధనలపై అవగాహన సదస్సులు నిర్వహించాలని, హెల్మెట్, సీటు బెల్ట్, ట్రిపుల్ రైడింగ్, మొబైల్ డ్రైవింగ్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. జాతీయ రహదారులపై ప్రమాదాలు అధికంగా ఉన్నందున ఎన్ఫోర్స్‌మెంట్ పెంచాలని, గోల్డెన్ అవర్‌లో క్యాష్‌లెస్ చికిత్స, రహవీర్ గుడ్ సమారిటన్ స్కీమ్ అమలుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని చెప్పారు. 2025 జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలను రాష్ట్రవ్యాప్తంగా విస్తృత కార్యక్రమాలతో నిర్వహించి కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ అభినందనలు పొందేలా కృషి చేయాలని మంత్రి పిలుపునిచ్చారు.

# బీఆర్ఎస్ పొత్తు పెట్టుకోవాల్సిన అవసరం ఏముంది

## కాంగ్రెస్ విమర్శలపై మండిపడ్డ కిషన్ రెడ్డి



**హైదరాబాద్, డిసెంబర్ 20:** పసలేని, తెలివి తక్కువ వాళ్ళు బీఆర్ఎస్‌తో బీజేపీకి పొత్తు ఉందని మాట్లాడుతారని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మండిపడ్డారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కిషన్ రెడ్డి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. ఎవరితో బీజేపీ పొత్తు పెట్టుకోవాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ప్రధాని మోదీ.. కేసీఆర్ ఆరోగ్య పరిస్థితిపై అడిగితే తప్పేంటి ప్రశ్నించారు. గతంలో సోనియా గాంధీ ఆరోగ్య పరిస్థితిపై కూడా అడిగారని గుర్తుచేశారు. పసలేని వాళ్లు తమ మీద ఆరోపణలు చేస్తే జవాబు చెప్పాల్సిన అవసరం లేదన్నారు.రాజకీయ విమర్శలు మాని ప్రజలకు మేలు చేసే పనులు చేయాలని హితవుపలికారు. ఆదాయం వ్యక్తిగత అవసరాల కోసం జీహెచ్ఎంసీలో మునిసిపాలిటీలు , కార్పొరేషన్ల విలీనం చేశారని.. దీనిపై మొదటి నుంచి బీజేపీ అభ్యంతరం చెబుతోందన్నారు. గ్రామాల్లో గెలిచిన సర్పంచ్‌లను డబ్బు ఆశ , ఇతర అంశాలను సాకుగా చూపి కాంగ్రెస్‌లోకి రావాలని కోరుతున్నారని మండిపడ్డారు. గ్రామ పంచాయితీలకు రాష్ట్ర ప్రభుత్వం చేసేది ఏం ఉండదన్నారు. గ్రామంలోని ప్రతి అభివృద్ధికి కేంద్ర నిధులే ప్రధానమని స్పష్టం చేశారు. బీజేపీలో గెలిచిన సర్పంచ్‌లకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధుల మీద అవగాహన ఉందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

# హైదరాబాద్ చేరుకున్న ఉపరాష్ట్రపతి

## రాధాకృష్ణకు మంత్రి శ్రీధర్ బాబు స్వాగతం

**హైదరాబాద్, డిసెంబర్ 20:** భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ హైదరాబాద్‌లో పర్యటిస్తున్నారు. ద్రౌపది ముర్ము ఇప్పటికే నగరానికి రాగా.. శనివారం సీపీ రాధాకృష్ణన్ చేరుకున్నారు. మధ్యాహ్న సమయంలో శంషాబాద్ విమానాశ్రయానికి ఆయన చేరుకోగా.. మంత్రి శ్రీధర్ బాబు, అధికారులు ఘనస్వాగతం పలికారు. నేడు జరిగే పబ్లిక్ సర్వీస్ కమిషనర్ల ముగింపు సదస్సులో ఉప రాష్ట్రపతి పాల్గొనున్నారు. మరోవైపు శీతాకాల విడిది కోసం వచ్చిన రాష్ట్రపతి.. రామోజీ ఫిల్మ్‌సిటీలో జరిగిన పబ్లిక్ సర్వీస్ కమిషన్(పీఎస్సీ) ఛైర్‌పర్సన్ల జాతీయ సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈరోజు గచ్చిబౌలిలో బ్రహ్మ కుమారిస్ శాంతి సర్వోవర్‌ను ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, మంత్రి సీతక్క రాష్ట్రపతి ముర్ముకి ఘనస్వాగతం పలికారు. బ్రహ్మ కుమారిస్ 21వ వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఆమె మొక్కలు నాటారు. కాగా, రెండ్రోజుల పర్యటన సందర్భంగా నేడు హైదరాబాద్‌కు చేరుకున్న ఉపరాష్ట్రపతి.. నేరుగా రామోజీ ఫిల్మ్ సిటీకి వెళ్లనున్నారు. అక్కడ నిర్వహిస్తున్న జాతీయ స్థాయి పబ్లిక్ సర్వీస్ కమిషన్ల ఛైర్‌పర్సన్ల సమావేశ ముగింపు సెషన్‌లో ముఖ్య అతిథిగా పాల్గొనున్నారు. ఈ కార్యక్రమం అనంతరం రాజ్‌భవన్‌కి వెళ్లి రాత్రికి అక్కడే బస చేయనున్నారు. ఆదివారం ఉదయం శ్రీ రామచంద్ర మిషన్, హార్ట్‌ఫుల్‌నెస్ ఇన్‌స్టిట్యూట్ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా కన్హా శాంతి వనంలో నిర్వహించే వరల్డ్ మెడిటేషన్ డే కార్యక్రమానికి ఆయన హాజరవుతారు. అనంతరం ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ నేరుగా ఢిల్లీకి బయలుదేరుతారు. రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి పర్యటనల నేపథ్యంలో తెలంగాణ, హైదరాబాద్ పోలీసులు భారీ బందోబస్తు నిర్వహిస్తున్నారు.

# బీజేపీలో చేరిన నటి ఆమని

## మోదీ నాయకత్వంపై విశ్వాసంతో చేరినట్లు వెల్లడి

**హైదరాబాద్, డిసెంబర్ 20:** టాలీవుడ్ సీనియర్ నటి ఆమని రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించింది. శనివారం ఆమె అధికారికంగా భారతీయ జనతా పార్టీ లో చేరారు. హైదరాబాద్ నాంపల్లిలో ఉన్న రాష్ట్ర బీజేపీ కార్యాలయంలో ఈ కార్యక్రమం వైభవంగా జరిగింది. తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు, కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి సమక్షంలో ఆమని బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. రాంచందర్ రావు ఆమెకు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఆమనీతో పాటు ప్రముఖ సినీ మేకప్ ఆర్టిస్ట్ శోభలత కూడా ఇదే వేదికపై కాషాయ గూటికి చేరారు. పార్టీలో చేరిన తర్వాత ఆమని మీడియాతో మాట్లాడుతూ.. తన మనసులోని మాటను పంచుకున్నారు ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో భారతదేశం ప్రపంచవ్యాప్తంగా గర్వించదగ్గ స్థాయికి చేరుకుంది. భారతీ-యురాలిగా గర్వపడేలా చేసిన ఆయన అడుగుజాడల్లో నడవాలని నిర్ణయించుకున్నాను అని ఆమని తెలిపారు.

# నేనైతే రేవంత్‌తో ఫుట్‌బాల్ ఆడుకుంటా

- రేవంత్ ఎవరితో ఫుట్‌బాల్ ఆడినా అక్కర్లేదు
- రేవంత్ లాగా చిల్లర రాజకీయాలు చేయను
- కాంగ్రెస్‌లో ఓ కాలు.. బిజెపిలో ఓ కాలు పెట్టింది రేవంతే
- మీడియా చిట్‌చాట్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్




**హైదరాబాద్, డిసెంబర్ 20:** రేవంత్.. ఎవరితో ఫుట్‌బాల్ ఆడుకుంటాడో నాకు తెలియదు... నేను మాత్రం రేవంత్ రెడ్డిని ఫుట్‌బాల్ ఆడుకుంటానని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. రేవంత్ ఇంట్లోని మహిళలను, పిల్లలను, మనువడి గురించి నేను మాట్లాడను. రేవంత్ రెడ్డి మాదిరి కుటుంబ సభ్యుల విషయంలో నేను చిల్లర రాజకీయాలు చేయనన్నారు. రేవంత్ రెడ్డి సర్కార్‌కు హనీమూన్ ముగిసింది. ఇక కేసీఆర్ ప్రజల్లోకి వస్తారు. కేసీఆర్ ఆదివారంఅన్ని విషయాలపై దిశానిర్దేశం చేస్తారని అన్నారు. ఈ మేరకు రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై కేటీఆర్ మరోసారి ÷ర్ అయ్యారు. రేవంత్‌రెడ్డి సర్కార్‌కి హనీమూన్ ముగిసిందంటూ ఆయన ఎద్దేవా చేశారు. శనివార తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో చిట్ చాట్ నిర్వహించారు. ఈ సంద్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆయన ప్రభుత్వంపై కేటీఆర్ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. లోకల్ బాడీ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ పార్టీ మెంబర్ షిప్ కార్యక్రమం ఉంటుంది. కేసీఆర్ బహిరంగ సభలపై రేపటి సమావేశంలో నిర్ణయం ఉంటుంది. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలు...కాంగ్రెస్ పార్టీ ఆఫీస్‌లో ప్రెస్ మీట్ పెట్టి.. బీఆర్ఎస్ లోనే ఉన్నామనటం పెద్ద కామెడీగా ఉంది. పంచాయతీ ఎన్నికల విషయంలో రేవంత్ చెప్తోన్న 66శాతం నిజమైతే.. పది మంది ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి బైపోల్స్ కు రావాలి. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెండ్ గా నేను ఫెయిల్ కాదు. నేను వర్కింగ్ ప్రెసిడెంట్ అయ్యాక32జిల్లా పరిషత్, 136మున్సిపాలిటీలు గెలిచాము. రేవంత్ సీఎం అయ్యాక.. సొంత పార్లమెంట్ స్థానాన్ని కూడా గెలిపించ లేదు. నేను ఐరన్ లెగ్ కాదు.. రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీలే ఐరన్ లెగ్‌లు. పంచాయతీ ఎన్నికల దెబ్బకు ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలను ఇప్పట్లో నిర్వహించరు. మొదట మున్సిపల్ ఎన్నికలు నిర్వహిస్తారు. అలానే గ్రేటర్‌లో మున్సిపాలిటీల విలీనం సక్రమంగా జరగలేదు. జీహెచ్ఎంసీని మూడు కార్పోరేషన్లు చేయాలనేది రేవంత్ రెడ్డి ఆలోచనగా ఉంది. అయితే గ్రేటర్ ఎన్నికలు ఎప్పుడు పెట్టాలనే దానిపై కూడా సీఎంకు స్పష్టత లేదు. 2028లో బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుంది. ఫార్ములా ఈ రేస్, కాళేశ్వరం, ఫోన్ ట్యాపింగ్ కేసుల్లో ఏమీ లేదని రేవంత్‌కు అర్థమైంది. రేవంత్ పాలనకు పంచాయతీ ఎన్నికల ఫలితాలే నిదర్శనం. కాంగ్రెస్ పాలన దెబ్బకు పరిశ్రమలు ఆంధ్రకు వెళ్ళిపోతున్నాయి. విరూపాక్ష అనే కంపెనీ కర్నూలుకు వెళ్లింది. కాంగ్రెస్ పాలనపై ప్రజలు అన్నీ గమనిస్తున్నారు. టైమ్ కోసం ఎదురు చూస్తున్నారు. సరైన సమయంలో కాంగ్రెస్ కు, రేవంత్ రెడ్డికి ప్రజలు సరైన తీర్పు ఇస్తారు. ఇక 42శాతం రిజర్వేషన్లు పార్టీ పరంగా ఇవ్వమని చెప్పటానికి రేవంత్ ఎవరు? మేము పార్లమెంట్ ఎన్నికల్లో 50శాతం, అసెంబ్లీ ఎన్నికల్లో 30శాతం సీట్లు బీసీలకు ఇచ్చాము. ఆయన నుంచి నేర్చుకోవాల్సిన అవసరం మాకు లేదు. మార్కెట్ యార్డ్ లు బీసీలకు ఇచ్చాము. అలానే విద్యా, ఉపాధిలో బీసీలకు రిజర్వేషన్లు ఎందుకు ఇవ్వరని అన్నారు. ఢిల్లీలో బీజేపీ ఎంపీ దుబే గృహప్ర వేశానికి తెలంగాణ సీఎం ఎందుకు వెళ్లారో రామచంద్ర రావు చెప్పాలి. ఢిల్లీలో రేవంత్ రెడ్డి విందులు, వినోదాలు ఎవరి ఇళ్ళల్లో జరుగుతున్నాయో మాకు తెలుసు. దేశ రాజధాని ఢిల్లీలోని తుగ్లక్ రోడ్ లో రేవంత్ రెడ్డి ఇల్లు రీమోడల్ చేయించిందే బీజేపీ ఎంపీనే. తెలంగాణ సీఎం రేవంత్.. ఒక కాలు కాంగ్రెస్ లో.. మరొక కాలు బీజేపీలో ఉంచారు. కిషన్ రెడ్డితో మాకు అండర్ స్టాండింగ్ ఉందని అంటున్నారు. కిషన్ రెడ్డి మాకు చేసింది ఏంటో చెప్పాలి' అంటూ కేటీఆర్ తీవ్ర స్థాయిలో విమర్శించారు.

# నేడు తెలంగాణ భవన్‌కు కేసీఆర్

- సాగునీటి హక్కులపై సమరశంఖం
- బీఆర్ఎస్ శాసనసభాపక్షం భేటీ
- నదీ జలాలు, సాగునీటి ప్రాజెక్టులపై ప్రధానంగా చర్చ
- ఇదే అంశంపై ఉద్యమ కార్యాచరణకు బీఆర్ఎస్ సిద్ధం
- మీడియాతో మాట్లాడి వివరాలు వెల్లడించనున్న కేసీఆర్



**హైదరాబాద్, డిసెంబర్ 20:** తెలంగాణ భవన్‌లో ఆదివారం బీఆర్ఎస్ శాసనసభాపక్షం, రాష్ట్ర కార్యవర్గం భేటీ కానుంది. పార్టీ అధినేత కేసీఆర్ నేతృత్వంలో నేతలు సమావేశం కానున్నారు. ఇందులో ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాల్గొననున్నారు. నదీ జలాలు, సాగునీటి ప్రాజెక్టుల అంశంపై పోరుకు బీఆర్ఎస్ సిద్ధమవుతోంది. ఈ సమావేశంలో వీటిపై కేసీఆర్ ఉద్యమ కార్యాచరణ ప్రకటించనున్నట్లు సమాచారం. ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమి తర్వాత గులాబీ బాస్, మాజీ సీఎం కేసీఆర్ ఫాంహౌస్‌కే పరిమితమయ్యారు. ఇటీవల జరిగిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక, స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన సమావేశాలు, పార్టీ నేతలతో సమావేశాలను కూడా కేసీఆర్ అక్కడి నుంచే నిర్వహిస్తూ వస్తున్నారు. ఈ రెండేళ్లలో కేసీఆర్ ప్రజలకు కనిపించింది చాలా అరుదనే చెప్పుకోవాలి. అయితే తెలంగాణ సాగునీటి హక్కుల రక్షణ కోసం కేసీఆర్ రంగంలోకి దిగనున్నారు. ఆదివారం తెలంగాణ భవన్‌కు బీఆర్ఎస్ అధినేత రానున్నారు.కేసీఆర్ అధ్యక్షతన రేపు మధ్యాహ్నం 2 గంటలకు బీఆర్ఎస్ఎల్పీ, రాష్ట్ర కార్యవర్గ సంయుక్త సమావేశం జరుగనుంది. నదీ జలాల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంపై కేసీఆర్ సమరశంఖం పూరించనున్నారు. తెలంగాణ సాగునీటి హక్కుల రక్షణ కోసం మరో ప్రజా ఉద్యమంపై మాజీ సీఎం దిశానిర్దేశర చేయనున్నారు. బీఆర్ఎస్ఎల్పీ సమావేశం తర్వాత కేసీఆర్ మీడియాతో మాట్లాడే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్ట్‌లో 45 టీఎంసీలకే కాంగ్రెస్ ప్రభుత్వం ఒప్పుకుందనేది బీఆర్ఎస్ వాదన. నదుల అనుసంధానం పేరుతో ఏపీ జలదోపిడీకి కేంద్రం సహకరిస్తోందని ఆ పార్టీ ఆరోపిస్తోంది. రాష్ట్రం నుంచి 8 మంది బీజేపీ ఎంపీలు ఉన్నా నోరు మెదపటం లేదని కేసీఆర్ ఆగ్రహం వ్యక్తం చేస్తున్న పరిస్థితి. కాంగ్రెస్, బీజేపీలను తెలంగాణ సమాజం ముందు దోషిగా నిలబెడతామని బీఆర్ఎస్ చెబుతోంది. మరోవైపు బీఆర్ఎస్ పార్టీ ప్రక్షాళనలపైనా కేసీఆర్ దృష్టి సారించారు. పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసేందుకు కేసీఆర్ ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలుస్తోంది. కాగా.. చాలా రోజుల తర్వాత తమ అధినేత తెలంగాణ భవన్‌కు రానుండటంతో పార్టీ శ్రేణుల్లో జోష్ నెలకొంది.

# బీఆర్ఎస్‌తో కాంగ్రెస్ కుమ్మక్కు

- అందుకే అవినీతి కేసుల్లో విచారణలు పక్కదారి
- మండిపడ్డ కేంద్రమంత్రి బండి సంజయ్



**హైదరాబాద్, డిసెంబర్ 20:** రేవంత్‌రెడ్డి, కేసీఆర్‌పై కేంద్ర హోంశాఖ సహాయక మంత్రి, బీజేపీ నేత బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ పాలన.. అవినీతి మయంగా, దరిద్రంగా ఉందని ఆయన ధ్వజమెత్తారు. తల నరికినా.. పైసా లేదని సీఎం రేవంత్ అంటు ఓన్నారని.. అందువల్లే ఇక్కడి ప్రజలు ఆంధ్రప్రదేశ్ లాగే డబుల్ ఇంజిన్ సర్కారును కోరుకుంటున్నారని విమర్శించారు. ఈసారి ఎన్నికలు ఎప్పుడొచ్చినా అధికారం తమదేనని ఆశాభావం వ్యక్తం చేశారు. 'ఈసారి ఎప్పుడు ఎన్నికలు వచ్చినా.. తెలంగాణలో సొంతంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాం. బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటేనని పదేళ్ల నుంచి అంటున్నారు. ఈ రెండు పార్టీలు ఎప్పుడూ కలిసి పోటీ చేయలేదు. కానీ, కాంగ్రెస్ పార్టీతో కలిసి బీఆర్ఎస్ బరిలో దిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే.. అవినీతికి పాల్పడిన కేసీఆర్‌ను జైలుకు పంపుతానన్న రేవంత్ రెడ్డి మాటలు ఏమైయ్యానని నిలదీసారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో కేసీఆర్‌ను జైలుకు పంపారా? కాళేశ్వరం ప్రాజెక్ట్ అవినీతిలో జైలుకు పంపారా? డ్రగ్స్ కేసులో జైలుకు పంపారా? ఫాం హౌస్ కేసులో జైలుకు పంపారా? కాంగ్రెస్, బీఆర్ఎస్ దోస్తులు కాబట్టే కేసీఆర్ ఫ్యామిలిలో ఎవరినీ జైలుకు పంపలేదని ఇరు పార్టీలపై బండి సంజయ్ ధ్వజమెత్తారు .కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల మధ్య లోపాయికారీ ఒప్పందం ఉందని బండి సంజయ్ వ్యాఖ్యానించారు. ఎన్నికలలో ఓడిన తర్వాత కేసీఆర్ ఎక్కడా కనబడలేదని.. అయితే ఫామ్ హౌజ్ లేదా యశోదా ఆసుపత్రిలో మాత్రమే కనిపిస్తున్నారని చెప్పుకొచ్చారు. ఫామ్ హౌజ్ పాలను తెలంగాణ ప్రజలు కోరుకోవడం లేదన్న ఆయన.. పంచాయితీ ఎన్నికల్లో తమ పార్టీకి గతంలో 100 సీట్లు వస్తే.. ఇప్పుడు 600కు పైగా స్థానాలొచ్చాయన్నారు. లీకు వీరులు అన్ని పార్టీలోనూ ఉన్నారని ఈ సందర్భంగా కౌంటర్ వేశారు. ఆంధ్రప్రదేశ్‌లో కూటమి పాలన అద్భుతంగా సాగుతోందని బండి సంజయ్ కొనియాడారు. 'ఏపిలో కూటమి పాలనకు వందకు వంద మార్కులు పడతాయి. ఈ విషయంలో అనుమానాలున్నవారు మూర్ఖులు. అలాంటివారు ఆసుపత్రికి వెళ్లి ట్రీట్మెంట్ తీసుకోవాలి. ఏపిలో అభివృద్ధిపై దేశవ్యాప్తంగా చర్చ జరుగుతోంది' అని కూటమి పాలనపై ప్రశంసలు కురిపించారు.

# పంచాయతీ ఎన్నికలపై కాంగ్రెస్ పోస్ట్‌మార్టమ్

## 16 మంది ఎమ్మెల్యేల పనితీరుపై ఆగ్రహం



**హైదరాబాద్, డిసెంబర్ 20:** పంచాయతీ ఎన్నికల ఫలితాలపై కాంగ్రెస్ అధిష్ఠానం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించింది. సీఎం రేవంత్‌రెడ్డి, టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్, కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్ తదితరులు సమావేశానికి హాజరయ్యారు. ఎన్నికల ఫలితాలపై పోస్ట్మార్టమ్ నిర్వహించారు. రెబల్స్‌ను సమన్వయం చేయలేని ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌ఛార్జులపై రేవంత్‌రెడ్డి, మహేశ్‌కుమార్ అసహనం వ్యక్తం చేశారు. ఎన్నికల్లో సరిగా పనిచేయని 16మంది ఎమ్మెల్యేలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యంగా నల్లగొండలో ఎమ్మెల్యేల్లో సమన్వయ లోపం కనిపించిందని భావించారు. రెబల్స్‌తో సమన్వయ లోపం, బంధువులను అభ్యర్థులుగా నిలబెట్టడాన్ని తప్పుబట్టారు. పార్టీకి తీరని నష్టం చేశారని ఆందోళన వ్యక్తం చేశారు. వైఖరి మార్చుకుని పార్టీ నియమ నిబంధనలకు లోబడి పనిచేయాలని ఆదేశించారు. తెలంగాణలో జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ జయకేతనం ఎగురవేసింది. మొదటి, రెండో విడతల్లో సుమారు 56 శాతం స్థానాలను గెలిచిన పార్టీ మూడో విడతలోనూ అదే ఆధిక్యాన్ని కొనసాగించింది. 31 జిల్లాల్లోని 12,733 పంచాయతీ సర్పంచి పదవులకు మూడు విడతల్లో ఎన్నికలు జరిగాయి. ఇందులో 7,010 స్థానాల్లో కాంగ్రెస్ విజయం సాధించింది. 3,502 స్థానాల్లో భారాస గెలుపొందింది. భాజపా 688 స్థానాలు పొందగా... ఇతరులు 1,505 స్థానాల్లో గెలిచారు. అయితే తమకు పట్టున్న కొన్ని చోట్ల స్థానాలను కోల్పోవడంపై కాంగ్రెస్ అధిష్ఠానం సీరియస్‌గా ఉంది. ఈక్రమంలోనే దానికి బాధ్యులైన ఎమ్మెల్యేలు, నియోజకవర్గ బాధ్యులతో సమావేశం నిర్వహించింది.

# వ్యవసాయ మార్కెటింగ్‌లో మహిళలు రాణించాలి

- ఆర్థికాభివృద్ధికి అద్భుత అవకాశం ఈ క్షేత్ర పర్యటన
- నాసిక్ బృందానికి జెండా ఊపి ప్రారంభించిన కలెక్టర్ హైమావతి




**సిద్దిపేట, డిసెంబర్ 20 (మనసులో మాట):**

మహిళలు కేవలం పంటల ఉత్పత్తికే పరిమితం కాకుండా, వ్యవసాయ మార్కెటింగ్‌లోనూ మెలకువలు నేర్చుకుని ఆర్థికంగా ఉన్నత స్థాయికి ఎదగాలని సిద్దిపేట జిల్లా కలెక్టర్ కె. హైమావతి పిలుపునిచ్చారు. శనివారం సిద్దిపేట కలెక్టరేట్ ఆవరణలో నాసిక్ క్షేత్ర పర్యటనకు వెళ్తున్న మహిళా బృందం వాహనాన్ని ఆమె జెండా ఊపి ప్రారంభించారు. నాబార్డు ఆర్థిక సహకారంతో, సొసైటీ ఫర్ కమ్యూనిటీ ఆర్గనైజేషన్ అండ్ పీపుల్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఈ పర్యటనను ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లా మహిళా సమాఖ్య, మండల సమాఖ్య అధ్యక్షులతో కూడిన 25 మంది సభ్యుల బృందం మహారాష్ట్రలోని నాసిక్‌లో ఉన్న ప్రముఖ 'సయ్యాద్రి ఫార్మ్స్'ను మూడు రోజుల పాటు సందర్శిస్తుందని తెలిపారు. నాసిక్‌లోని సయ్యాద్రి ఫార్మర్స్ ప్రొడ్యూసింగ్ ఆర్గనైజేషన్ వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్ ద్వారా ఆర్థికంగా ఎలా విజయం సాధించిందో అక్కడ ప్రత్యక్షంగా పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. ఈ పర్యటన ద్వారా పూర్తిస్థాయి అవగాహన పెంచుకుని, ఆ విజ్ఞానాన్ని ఇక్కడ అమలు చేసి ఆర్థిక పురోగతి సాధించాలని మహిళలకు దిశానిర్దేశం చేశారు. లభించే ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్, డీఆర్డీఓ జయదేవ్ ఆర్య, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ హరిబాబు, అదనపు డీఆర్డీఓ సుధీర్ బాబు, డీపీఎం వాసుదేవ్, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు రేణుక తదితరులు పాల్గొన్నారు.

### నేడు 'ప్రజావాణి' రద్దు

సిద్దిపేట కలెక్టరేట్‌లో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం 'ప్రజావాణి'ని ఈ నెల 22న (సోమవారం) తాత్కాలికంగా రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఒక ప్రకటనలో తెలిపారు. అనివార్య కారణాల వల్ల ఈ సోమవారం ప్రజావాణి ఉండదని, కావున జిల్లా ప్రజలు తమ ఫిర్యాదుల కోసం కలెక్టరేట్‌కు రావద్దని సూచించారు. తదుపరి సోమవారం నుంచి ప్రజావాణి యథావిధిగా కొనసాగుతుందని ఆమె స్పష్టం చేశారు.

# సాఫ్ట్‌బాల్ విజేతలుగా దుల్మిట్ట, గట్లమల్యాల



- ఘనంగా ముగిసిన సబ్ జూనియర్ టోర్నమెంట్ అండ్ సెలక్షన్స్
- 24 నుంచి మనోహరాబాద్‌లో రాష్ట్ర స్థాయి పోటీలు
- జిల్లా సాఫ్ట్ బాల్ సంఘం అధ్యక్షుడు నేతి కైలాసం



**సిద్దిపేట, డిసెంబర్ 20 (మనసులో మాట):**

సిద్దిపేట జిల్లా స్థాయి సబ్ జూనియర్ సాఫ్ట్‌బాల్ టోర్నమెంట్ కమ్ సెలక్షన్ ట్రయల్స్ శుక్రవారం పట్టణంలోని సెయింట్ పాల్స్ హైస్కూల్ మైదానంలో ఘనంగా ముగిశాయి. జిల్లా నలుమూలల నుంచి తరలివచ్చిన విద్యార్థులు ఈ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొని తమ క్రీడా ప్రతిభను చాటారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సెయింట్ పాల్స్ హైస్కూల్ ప్రిన్సిపాల్ మేరీ మాట్లాడుతూ.. విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి చదువుతో పాటు క్రీడలు ఎంతో అవసరమని అన్నారు. క్రీడల వల్ల క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు అలవడతాయని తెలిపారు. బాలుర విభాగంలో విజేత జడ్పీహెచ్ఎస్ దుల్మిట్ట, రన్నరప్ జడ్పీహెచ్ఎస్ గట్లమల్యాల, మూడవ స్థానం సెయింట్ మేరీస్ విద్యానికేతన్, ప్రజ్ఞాపూర్ నిలిచాయి. బాలికల విభాగంలో విజేత జడ్పీహెచ్ఎస్ గట్లమల్యాల, రన్నరప్ జడ్పీహెచ్ఎస్ దుల్మిట్ట, మూడవ స్థానంసెయింట్ మేరీస్ విద్యానికేతన్, ప్రజ్ఞాపూర్ నిలిచాయి. జిల్లా సాఫ్ట్‌బాల్ సంఘం అధ్యక్షుడు నేతి కైలాసం మాట్లాడుతూ.. క్రీడలతో శారీరక దృఢత్వంతో పాటు జట్టు స్ఫూర్తి పెరుగుతుందన్నారు. ఈ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు ప్రకటించారు. ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 24 నుంచి 29 వరకు మెదక్ జిల్లా మనోహరాబాద్‌లో జరగనున్న రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ సాఫ్ట్‌బాల్ పోటీల్లో జిల్లా తరఫున పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాఫ్ట్‌బాల్ సంఘం ప్రధాన కార్యదర్శి రేణుక, వ్యాయామ ఉపాధ్యాయులు వెంకటేష్, సతీష్, రాజకుమార్, పాఠశాల సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# తపస్ బిచ్కుంద, జుక్కల్ అధ్యక్షుల ఎన్నిక



**జుక్కల్, డిసెంబర్ 20 (మనసులో మాట):**

తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) బిచ్కుంద, జుక్కల్ మండలాల నూతన కార్యవర్గ ఎన్నికలు శుక్రవారం బిచ్కుందలోని వివేకానంద పాఠశాలలో ఏకగ్రీవంగా జరిగాయి. బిచ్కుంద మండలం అధ్యక్షుడిగా ముత్యాల సందీప్, ప్రధాన కార్యదర్శిగా పేర్శెట్టి శంకర్ ఎన్నికయ్యారు. జుక్కల్ మండల అధ్యక్షుడిగా జయచంద్, ప్రధాన కార్యదర్శిగా పత్తి సందీప్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి ఎం. రమేష్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి భునేకర్ సంతోష్ మాట్లాడుతూ.. పెండింగ్ డీఏలు, మెడికల్ బిల్లులు, 317 జీవో సవరణ, పీఆర్సీ వంటి సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి, ఉపాధ్యాయుల హక్కుల కోసం నూతన కార్యవర్గం కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రచ్చ శివకాంత్, హీరా, వై.జనార్ధన్, సంజయ్, అనిల్ రెడ్డి, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



# పీడీఎస్ యూ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి

**జైపూర్, డిసెంబర్ 20 (మనసులో మాట):**

వరంగల్‌లో జనవరి 5, 6, 7 తేదీల్లో జరగనున్న పిడిఎస్‌యు 23వ రాష్ట్ర మహాసభల పోస్టర్‌ను శుక్రవారం జైపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పి. సికిందర్ మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా జూనియర్ కాలేజీల్లో మధ్యాహ్న భోజనం అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్‌లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.స్థానిక జూనియర్ కాలేజీకి ప్రహరీ గోడ లేకపోవడంతో అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నాయని, అలాగే క్రీడా మైదానాన్ని అభివృద్ధి చేయాలని కోరారు. ఎమ్మెల్యే, అధికారులు స్పందించి సమస్యలు పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు నాయకులు రామ్, ముకేశ్, రాంచరణ్ తేజ్, పూజ, వర్షిణి, సింధూజ, సాహిత్య తదితరులు పాల్గొన్నారు.

# 17% హెచ్‌ఆర్‌ఏ ఇవ్వాలి

### కలెక్టర్‌కు టీఎన్జీవోస్ వినతి



**మంచిర్యాల, డిసెంబర్ 20 (మనసులో మాట):**

మంచిర్యాల కలెక్టరేట్‌లోని రెవెన్యూ ఉద్యోగులు శుక్రవారం స్వచ్ఛందంగా టీఎన్జీవోస్ యూనియన్‌లో చేరారని, వారికి సభ్యత్వం కల్పించామని జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి తెలిపారు. ఈ సందర్భంగా ఇటీవల పంచాయతీ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించిన జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, డీపీఓలను యూనియన్ నాయకులు శాలువా, పూల మొక్కతో సత్కరించారు. అనంతరం నూతనంగా ఏర్పడిన మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పనిచేస్తున్న ఉద్యోగులకు 17% హెచ్‌ఆర్‌ఏ వర్తింపజేయాలని కోరుతూ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. దీనిపై ఆయన సానుకూలంగా స్పందించారని శ్రీహరి పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి భూముల రామ్మోహన్, అసోసియేట్ అధ్యక్షుడు శ్రీపతి బాపు రావు, కేంద్ర కార్యదర్శి పొన్నం మల్లయ్య, ఉపాధ్యక్షులు జాడి రామ్ కుమార్, తంగళ్లపల్లి తిరుపతి, ప్రచార కార్యదర్శి శ్రావణ్ కుమార్, జాయింట్ సెక్రటరీ సునీత, పట్టణాధ్యక్షుడు నాగుల గోపాల్, పాల్గొన్నారు.

# శ్రీ రాచణ్ణ స్వామి హుండీ ఆదాయం రూ. 6.47 లక్షలు

**సంగారెడ్డి, డిసెంబర్ 20 (మనసులో మాట):**



సంగారెడ్డి జిల్లా కోహీర్ మండలం బడంపేటలోని శ్రీ రాచణ్ణ స్వామి ఆలయ హుండీని శనివారం లెక్కించారు. గత 154 రోజులకు గాను భక్తులు సమర్పించిన కానుకలను లెక్కించగా రూ. 6,47,172 ఆదాయం వచ్చినట్లు అధికారులు తెలిపారు. దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ వి. రంగారావు, ఈవో శివ రుద్రప్ప, సర్పంచ్ దయానంద్ పటేల్ పర్యవేక్షణలో ఈ లెక్కింపు జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ సోమలింగం పాటిల్, రాచన్న, సంజీవు, ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నస్పూర్ 3వ వార్డులో పిచ్చి మొక్కల తొలగింపు



**నస్పూర్, డిసెంబర్ 30 (మనసులో మాట):**

నస్పూర్ మున్సిపాలిటీ 3వ వార్డు కృష్ణ కాలనీలో (సరస్వతి విద్యాలయం వెనుక) పిచ్చి మొక్కల వల్ల పాములు ఇళ్లలోకి వస్తున్నాయని స్థానికులు ఫిర్యాదు చేయగా, వార్డు ఇన్‌చార్జి చిందం మల్లేష్ వెంటనే స్పందించి మున్సిపల్ సిబ్బందితో వాటిని తొలగించారు. అలాగే క్రిస్మస్ సందర్భంగా ఎన్ హెచ్ రోడ్ పక్కన ఉన్న చర్చి వద్ద కూడా శుభ్రం చేయించారు. సమస్యను పరిష్కరించినందుకు చిందం మల్లేష్, ఆడపు శ్యామల, నస్పూర్ ఇన్‌చార్జి నూకల రమేష్, దర్శి మధులకు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎండి రహీమ్, నర్వేట్ల శ్రీనివాస్, ముల్కల్ల ప్రసాద్, రజాక్, తమ్మారాజుల శంకర్, ధర్మలా సదానందం, దేవరాజు తదితరులు పాల్గొన్నారు.

# గట్లమల్యాల బడిలో 'ఆహార' పండుగ

### ఆకట్టుకున్న విద్యార్థుల ప్రదర్శన
### ఆరోగ్యమే మహాభాగ్యం.. పోషకాహారమే ముఖ్యం
### తల్లిదండ్రుల సమావేశంలో హెచ్ఎం వీరారెడ్డి



**నంగునూరు, డిసెంబర్ 20 (మనసులో మాట):**

శారీరక దృఢత్వంతోనే మానసిక ఉల్లాసం కలుగుతుందని, విద్యార్థులు పోషక విలువలతో కూడిన ఆహారం తీసుకుంటేనే చదువులో రాణించగలరని గట్లమల్యాల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీరారెడ్డి అన్నారు. శుక్రవారం పాఠశాలలో తల్లిదండ్రుల-ఉపాధ్యాయుల సమావేశంతోపాటు 'ఆహార దినోత్సవం' ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఇంటి నుంచి తయారు చేసుకువచ్చిన వివిధ రకాల పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాల ప్రదర్శన విశేషంగా ఆకట్టుకుంది. హెచ్ఎం వీరారెడ్డి మాట్లాడుతూ.. తల్లిదండ్రులు పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. శుభ్రమైన, బలవర్ధకమైన ఆహారాన్ని అందించడం ద్వారా పిల్లలను శారీరకంగా, మానసికంగా దృఢంగా తీర్చిదిద్దవచ్చని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ఆరోగ్యం కోసం ప్రభుత్వం అందిస్తున్న రాగిజావ, ఉడికించిన కోడిగుడ్లు తదితర పోషకాహారాన్ని ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సమావేశంలో భాగంగా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థుల విద్యా ప్రమాణాలు, ప్రగతిపై చర్చించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు గ్రామస్థులను, తల్లిదండ్రులల అలరించాయి. కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం మెరుగు వెంకటి, గడిల శ్రీకాంత్, అన్నపూర్ణ, లావణ్య, వనజ, వైష్ణవి, అలాగే విద్యార్థుల తల్లిదండ్రులు మహేందర్, రాజు, తిరుపతి, వెంకటేశం, కళ్యాణి, పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

# 22న అరబిందో ఫార్మాలో 'మాక్ డ్రిల్'

### అగ్ని ప్రమాదాల నివారణే లక్ష్యం - ఏర్పాట్లపై అధికారుల సమీక్ష
### ఎన్డీఆర్‌ఎఫ్ సహకారంతో నిర్వహణ
### జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి నాగేశ్వరరావు



**సంగారెడ్డి, డిసెంబర్ 20 (మనసులో మాట):**

పరిశ్రమల్లో అనుకోని అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు ఎలా స్పందించాలి, ప్రాణనష్టం జరగకుండా ఎలాంటి చర్యలు తీసుకోవాలనే అంశాలపై అవగాహన కల్పించేందుకు ఈనెల 22న హత్నూర మండలం బోరపట్ల గ్రామంలోని అరబిందో ఫార్మా లిమిటెడ్ (యూనిట్‌ఉ1)లో 'మాక్ డ్రిల్' నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమ నిర్వహణ, ముందస్తు ఏర్పాట్లపై శనివారం జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి నాగేశ్వరరావు.. సంబంధిత శాఖల అధికారులు, కంపెనీ ప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ సహకారంతో ఈ మాక్ డ్రిల్ జరగనుందని అధికారులు తెలిపారు. సమావేశంలో మాక్ డ్రిల్ ప్రిపేర్డ్నెస్ ప్లాన్, ప్రమాద సమయంలో వివిధ శాఖల మధ్య ఉండాల్సిన సమన్వయం, సమాచార వ్యవస్థ, మరియు అత్యవసర సేవల నిర్వహణపై కూలంకషంగా చర్చించారు. ఈ సందర్భంగా అగ్నిమాపక అధికారి నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ప్రమాదాల సమయంలో తక్షణ స్పందన చాలా కీలకమని అన్నారు. మాక్ డ్రిల్‌ను పకడ్బందీగా, విజయవంతంగా నిర్వహించేందుకు అగ్నిమాపక, రెవెన్యూ, పోలీస్, వైద్య ఆరోగ్య శాఖల అధికారులు పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. ఈ కార్యక్రమానికి అరబిందో ఫార్మా యాజమాన్యం పూర్తి సహకారం అందించాలని కోరారు.



## జంగుబాయి ఉత్సవాలకు ఎస్పీకి ఆహ్వానం

**ఆసిఫాబాద్ టౌన్**: కెరమెరి మండలం కోట పరందోలి గ్రామంలోని జంగుబాయి దేవస్థానంలో ఈనెల 22 నుంచి ప్రారంభం కానున్న జంగుబాయి ఉత్సవాలకు హాజరుకావాలని ఎస్పీ నితిక పంత్‌ను డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణ ఆహ్వానించారు. ఈ సందర్భంగా జంగుబాయి దేవస్థానం నిర్వహణ కమిటీ పెద్దలతో కలిసి శనివారం జిల్లా ఎస్పీని కలిసిన సుగుణ జంగుబాయి ఉత్సవాల ప్రాధాన్యతను వివరించారు. క్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనే ఈ కార్యక్రమానికి పోలీసు శాఖ సహకారం ఎంతో అవసరమని పేర్కొన్నారు. శాంతియుత వాతావరణంలో ఉత్సవాలు నిర్వహించేం దుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని కమిటీ సభ్యులు తెలిపారు. జంగుబాయి దేవస్థానం ఉత్సవాలు ఆదివాసీ ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసాలకు ప్రతీకగా నిలుస్తాయని, ఈ ఉత్సవాల్లో ఎస్పీ పాల్గొనడంతో భక్తులకు మరింత ఉత్సాహాన్ని కలిగిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జంగు బాయి దేవస్థానం గౌరవ అధ్యక్షులు మరప బాజీరావు, దేవస్థానం చైర్మన్ సలాం శ్యామ్ రావు, మరప కోసు పటేల్, మరప ఇస్రు పటేల్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గుండా శ్యామ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెందుర్ సుధాకర్, సుజాయిత్ ఖాన్, గోగర్ల బాలాజీ, ఆదివాసీ పెద్దలు పాల్గొన్నారు.

## 21న జాతీయ లోక్ అదాలత్

**ఆసిఫాబాద్ టౌన్**: ఈనెల 21న జిల్లా కేంద్రంలోని జిల్లా న్యాయస్థాన సముదాయంలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతుందని ఇంచార్జ్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ లాల్ సింగ్ శ్రీనివాస నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. క్రిమినల్ కాంపౌండబుల్, ఎన్ ఐ యాక్ట్, వివాహ, వాహన ప్రమాద క్లైమ్, సివిల్, బ్యాంక్ రికవరీ, ఇతర అన్ని రకాల కేసులను రాజీ మార్గం ద్వారా పరిష్కరించుకునేందుకు జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం ఒక వేదికగా పని చేస్తుందని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలను రాజీమార్గం ద్వారా పరిష్కరించుకోవాలని పేర్కొన్నారు.

## డీసీసీబీ చైర్మన్‌గా కలెక్టర్ బాధ్యతలు



**ఆదిలాబాద్:** రాష్ట్ర ప్ర భుత్వం డీసీసీబీ చైర్మన్ల పదవులను నుంచి తొలిగించిన నేపథ్యంలో శనివారం కలెక్టరే ట్‌లోని తన చాంబర్‌లో జిల్లా కలెక్టర్ రాజ ర్షిషా డీసీసీబీ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరిం చారు. ఈ సందర్భంగా సహకార శాఖ, బ్యాంకు అధికారులు, సిబ్బంది కలెక్టర్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార శాఖ అధికారి మోహన్, డీసీసీబీ సీఈఓ సూర్యప్రకాష్, డీజీఎంలు వెంకటస్వామి, భీమేందర్, అసిస్టెంట్ రిజిస్టర్ ఆత్మరామ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలనలోనే పల్లెల అభివృద్ధి



**నేరడిగొండ:** ప్రజా పాలనలోనే పల్లెల అభివృద్ధి వేగంగా జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ బోథ్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆడ గజేందర్ అన్నారు. మండలంలోని దర్భతండా గ్రామ సర్పంచ్ గా నూతనంగా ఎన్నికైన ఆడే సీతారాం, ఉప సర్పంచ్ రాథోడ్ సురేఖతో పాటు వార్డు సభ్యులను శనివారం మండల కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో శాలువలు కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం నూతన ప్రజాప్రతినిధులు సమిష్టిగా పనిచేసి ప్రజల సమస్యలను పరిష్కరించాలని సూచించారు. దర్భతండాను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు రాందాస్, రాథోడ్ గోవింద్, తులసీరాం జాదవ్, చౌహాన్ మోహన్, ఆడే గోవింద్, వసంత్ రావు, ఎర్ర రవి, గంగారాం, జనార్ధన్, గొల్ల లక్ష్మీ, రాథోడ్ యశోద, పూరి బాయి, రాథోడ్ మంజుల, ఆడే దేవుబాయి తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శంగా నిలిచిన ఉప సర్పంచ్



**గంభీరావుపేట:** మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై ప్రమాదకరం గా మారిన స్పీడ్ బ్రేకర్‌ను శనివారం తొలగించి నూతన ఉప సర్పంచ్ లక్కీ రెడ్డి కామలాకర్ రెడ్డి ఆదర్శంగా నిలిచారు. రోడ్డు మధ్యలో అధిక ఎత్తులో ఉన్న స్పీడ్ బ్రేకర్ తో గతంలో ఆటోలు, ద్విచక్ర వాహనాలకు ప్రమాదాలు జరిగినట్లు పలువురు యువకులు ఆయన దృష్టికి తీసుకొచ్చారు. వెంటనే స్పందించిన ఆయన జేసీబీ సహాయంతో స్పీడ్ బ్రేకర్‌ను తొలగించి ప్రజల ప్రశంసలు అందుకున్నారు. ఇటీవల జరిగిన స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికల్లో 1వ వార్డు సభ్యుడిగా లక్కీ రెడ్డి కామలాకర్ రెడ్డి భారీ మెజారిటీతో విజయం సాధించి ఉప సర్పంచ్‌గా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీలను తప్పకుండా నెరవేర్చుతానని, మండల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు. గంభీరావుపేట అభివృద్ధిలో ప్రజల సహకారం ఎంతో అవసరమని కోరారు.

# ప్రత్యేక అవసరాల పిల్లల కోసం భవిత కేంద్రం

**జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే**





**ఆసిఫాబాద్:** జిల్లాలో ప్రత్యేక అవసరాలు గల పిల్లల కోసం భవిత కేంద్రం ఏర్పాటు చేయడం జరి గిందని కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన భవిత కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్, ఇంచార్జి విద్యాధికారి దీపక్ తివారి, ఆసిఫాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే కోవ లక్ష్మితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు నాణ్యమైన విద్య, తెరపి, మార్గదర్శక సేవలు అందించేందుకు భవిత కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. భవిత కేంద్రం ప్రత్యేక అవసరాల పిల్లల విద్య, మానసిక, సామాజిక అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ప్రత్యేక అవసరాల పిల్లలను గుర్తించి, వారికి తగిన సహాయం అందించడమే భవిత కేంద్రాల లక్ష్యమని, తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ సమగ్ర శిక్షా అభియాన్‌లో భాగంగా భవిత కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. ప్రత్యేక విద్యలో శిక్షణ పొందిన సిబ్బంది ద్వారా ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు స్పీచ్ థెరపీ, ఫిజియోథెరపీ, అకడమిక్ సపోర్ట్ అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. పిల్లలను ప్రధాన ప్రవాహంలోకి తీసుకురావడమే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. జిల్లాలోని ప్రతి ప్రత్యేక అవసరాల పిల్లవాడికి భవిత కేంద్రం సేవలు అందేలా అధికారులు, ఉపాధ్యాయులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి సుభాష్, విలీన విద్యా రిసోర్స్ పర్సన్ రమణ, సమన్వయకర్త కటకం మధుకర్, విద్యాశాఖ అధికారులు, ప్రత్యేక ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# తిర్యాణి బ్లాక్‌లో మౌలిక వసతుల కల్పనకు చర్యలు

**జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే**




**ఆసిఫాబాద్:** ఆకాంక్షిత జిల్లా తిర్యాణి బ్లాక్ కార్యక్రమంలో భాగంగా మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారితో కలిసి ఆకాంక్షిత జిల్లా తిర్యాణి బ్లాక్‌లో భాగంగా నీతి అయోగ్ ద్వారా చేపడుతున్న మౌలిక వసతులు, అంగన్వాడి, మినీ అంగన్వాడి భవనాలు, పాఠశాల గదుల నిర్మాణం, ఆర్ఓ ప్లాంట్ల ఏర్పాటుపై గిరిజన సంక్షేమ, వైద్య ఆరోగ్య, మిషన్ భగీరథ, పంచాయతీరాజ్, ఇంజనీరింగ్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నీతి అయోగ్ ద్వారా ఆకాంక్షిత జిల్లా తిర్యాణి బ్లాక్ లో చేపడుతున్న అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. తిర్యాణి మండలంలో చేపడుతున్న అంగన్వాడీ భవనాలు, పాఠశాల భవనాల పనులు త్వరగా పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు. జిల్లా బ్లాక్ లో భాగంగా భవనాల నిర్మాణాలను వేగవంతం చేయాలని, వసతి గృహాల్లో, ఆశ్రమ పాఠశాలల్లో, ఆస్పత్రుల్లో శుద్ధమైన తాగునీటిని అందించేందుకు ఆర్ఓ ప్లాంట్ పనులు పూర్తి చేయాలని తెలిపారు. రోగులను ఆస్పత్రికి తీసుకువచ్చేందుకు అంబులెన్స్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, తిర్యాణి మండల సమాఖ్య భవనం పనులను త్వరగా పూర్తిచేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రమాదేవి, జిల్లా సంక్షేమ అధికారి ఆడెపు భాస్కర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సీతారాం, పంచాయతీరాజ్, గిరిజన సంక్షేమ శాఖ, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

# క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించాలి



**ఆసిఫాబాద్:** జిల్లాలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించాలని కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశం మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, డేవిడ్, ఆసిఫాబాద్ ఆర్డీవో లోకేశ్వర్ రావు, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి నదీమ్‌తో కలిసి తహశీల్దార్లు, చర్చ్ ఫాదర్లు, సంబంధిత శాఖల అధికారులతో క్రిస్మస్ వేడుకలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రిస్మస్ వేడుకలను శాంతియుత వాతావరణంలో సంతోషంగా నిర్వహించుకోవాలని సూచించారు. ప్రభుత్వం ప్రతి రిజిస్టర్డ్ చర్చ్‌కు రూ.30వేలు అందిస్తుందని తెలిపారు. సిర్పూర్ నియోజకవర్గంలో కాగజ్ నగర్, కౌటాల, ఆసిఫాబాద్ నియోజకవర్గంలో ఆసిఫాబాద్, రెబ్బెనలలో నాలుగు చోట్ల వేడుకలను నిర్వహించేందుకు రూ.4 లక్షలు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ నిధులను సంబంధిత తహశీల్దార్ల ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో కృషి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్, రెబ్బెన, కాగజ్ నగర్, కౌటాల తహశీల్దార్లు, చర్చ్ ఫాదర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సర్కారు బడుల్లో మౌలిక వసతుల కల్పనకు చర్యలు



**ఆసిఫాబాద్ టౌన్:** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్, జిల్లా ఇంచార్జి విద్యాధికారి దీపక్ తివారి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో విద్యా శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి హాజరై స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, పర్యవేక్షణ ప్యానల్ టీం సభ్యులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం పాఠశాలలు, కేజీబీవీలు, పీఎంశ్రీ పాఠశాలలు, ఆదర్శ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు. పర్యవేక్షణ ప్యానల్ టీం సభ్యులు ప్రతి పాఠశాలను సందర్శించి అవసరమైన అంశాలపై నివేదిక రూపొందించి అందించాలని సూచించారు. పాఠశాలల్లో విద్యుదీకరణ, తాగునీరు, ప్రహరీగోడ, వంటశాల, మూత్రశాలలు, మరుగుదొడ్లు ఉండేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య, మెనూ ప్రకారం పోషక విలువలతో మధ్యాహ్న భోజనం అమలు, ప్రతి పాఠశాలకు ఆట స్థలం ఉండేలా చర్యలు తీసుకోవాలని, శిథిలావస్థలో ఉన్న భవనాల తొలగింపుకు రహదారులు భవనాల శాఖ అధికారులతో నివేదికలు అందించాలని అన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు వంద శాతం హాజరు ఉండేలా పర్యవేక్షించాలని, ఉపాధ్యాయుల బోధన విధానం, విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను తమ నివేదికలో పొందుపర్చి అందించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ మానిటరింగ్ కోఆర్డినేటర్ ఉప్పులేటి శ్రీనివాస్, ఇన్స్పెక్షన్ ప్యానెల్ టీం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రోడ్డెక్కిన కేజీబీవీ విద్యార్థులు

## ఎస్ఓ మాకు వద్దంటూ తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా



**వాంకిడి:** వాంకిడి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో శనివారం తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. ప్రత్యేక అధికారి తమను తీవ్ర అనుచిత వ్యాఖ్యలతో మానసిక వేధింపులకు గురిచేస్తున్నారని ఆరోపిస్తూ విద్యార్థినులు తరగతులను బహిష్కరించి రోడ్డెక్కారు. తల్లిదండ్రులతో కలిసి మూకుమ్మడిగా వచ్చి తహశీల్దార్ కార్యాలయం ఎదుట బైఠాయించి ధర్నా చేపట్టారు. ఎస్ఓ మేడం మాకు వద్దంటే.. వద్దు.. కలెక్టర్ రావాలి.. మాకు న్యాయం చేయాలంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఎస్ఓ గత కొంత కాలంగా తమతో పాటు తమ తల్లిదండ్రులను అకారణంగా తీవ్ర పదజాలంతో దూషిస్తున్నారని, కోడిగుడ్లు సైతం ఇవ్వడం లేదని ఆరోపించారు. తీవ్ర ఇబ్బందులకు గురిచేయడంతో చదవలేక పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఆమె పై తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.







# పోలీసులపై రాళ్లతో దాడి

**నేరడిగొండ:** మండలంలోని చిన్న బుగ్గరాంలో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. స్థానికుల వివరాల ప్రకారం.. ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఓడిపోయిన సర్పంచ్ అభ్యర్థి కోపం పెంచుకొని రోడ్డుకు అడ్డంగా ఎడ్లబండ్లను పెట్టి రోడ్డును మూసివేసి రాకపోకలను అడ్డుకున్నాడు. ఎన్నికల్లో తనకు ఓటు వేయని ప్రజలు ఆ దారిగుండా వెళ్లకూడదని ఆగ్రహంతో నడిచే దారిని ముసివేశాడు. ఇబ్బందులకు గురైన గ్రామస్తులు వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వడంతో అక్కడి చేరుకున్న పోలీసులు ఎడ్లబండిని తొలగించే ప్రయత్నం చేయగా, ఇరువర్గాల మధ్య తీవ్ర తోపులాట జరిగింది. పోలీసులపై రాళ్లతో దాడి చేశారు. దాంతో పలవురు పోలీసు సిబ్బందికి స్వల్ప గాయాలు అయ్యాయి.

# పీఎం సురక్ష బీమా యోజన క్యాంప్



**తాండూర్:** మండల కేంద్రంలో బీజేపీ శనివారం నాయకులు ప్రధాన మంత్రి సురక్ష బీమా మెగా క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ సీనియర్ నాయకులు పులగం తిరుపతి మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ దేశంలో జీవిస్తున్న పేద ప్రజలకు అండగా ఉండాలని, వారి పిల్లలు ఉన్నత చదువులు చదవాలని సబ్సిడీతో కూడుకున్న ప్రధాన మంత్రి సురక్ష బీమా పాలసీలు ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. చాలా తక్కువ ప్రీమియంతో రూ. 10లక్షల నుంచి రూ. 15 లక్షల బీమా పాలసీలు వచ్చేలా, మిగితా డబ్బులు కేంద్ర ప్రభుత్వం భరిస్తూ ఈ బీమా పాలసీలు ప్రవేశపెట్టడం జరిగిందని తెలిపారు. ప్రజలకు ఈ బీమా పాలసీ చేయించాలనే సంకల్పంతో తాండూర్ మండలంలో ఈ క్యాంప్‌లు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో తాండూర్ బీజేపీ నాయకులు చిలువేరు శేషగిరి, శ్రీకృష్ణదేవరాయలు, పుట్ట కుమార్, డోంగ్రి ఆత్మరావ్, సిద్ధం మల్లేష్, ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

# రహదారి భద్రత మాసోత్సవాలను విజయవంతం చేయాలి



**మంచిర్యాల:** రహదారి భద్రత మాసోత్సవాలను విజయవంతం చేయాలని రాష్ట్ర రోడ్డు రవాణా, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శనివారం హైదరాబాద్ నుంచీ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, రవాణా శాఖ, రోడ్లు భవనాల ప్రత్యేక కార్యదర్శి వికాస్ రాజ్, అదనపు డీజీపీ మహేష్ భగవత్ లతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, పోలీసు ఉన్నతాధికారులు, అదనపు కలెక్టర్లు, ఇతర శాఖల అధికారులతో రోడ్డు భద్రతా మాసోత్సవాల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో రహదారి భద్రత మాసోత్సవాలను పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. గత సంవత్సరం నుంచి రహదారి వారోత్సవాలు, రహదారి మాసోత్సవాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. జనవరి మాసంలో రహదారుల నియమాలు, ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, తదితర అంశాలపై నెల రోజుల పాటు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఆర్టీసీ, రవాణా శాఖ, విద్యా శాఖ, పోలీస్ శాఖలు జిల్లా రోడ్ సేఫ్టీ కమిటీల ఆధ్వర్యంలో కార్యక్రమాలను నిర్వహించాలని ఆదేశించారు. అధికారులు రహదారి భద్రతను సామాజిక బాధ్యతగా భావించి కార్యక్రమంలో పాల్గొనాలని, రోడ్డు ప్రమాదాలతో కుటుంబాలు చిన్నాభిన్నం అవుతున్నాయని, ప్రతి ఒక్కరికి రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పించడంతో పాటు ట్రాఫిక్ ఉల్లంఘనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రతి నెల రహదారి భద్రత కమిటీల ఆధ్వర్యంలో సమావేశాలు నిర్వహించాలని, రోడ్డు ప్రమాదాలు నివారించేలా కృషి చేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో రహదారుల నిర్మాణాలను అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు. అధిక వేగం, హెల్మెట్ లేకుండా ప్రయాణించడం, డ్రంక్ అండ్ డ్రైవ్ తదితర కారణాలతో రహదారి ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయని, వీటి నివారణకు ప్రతిఒక్కరు రహదారి భద్రత సూచనలను పాటించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ రహదారి భద్రత కమిటీ ఆధ్వర్యంలో ప్రతినెల సమావేశం నిర్వహించి ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. రవాణా శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా భద్రత నియమాలు పాటించని వారి లైసెన్సులు రద్దు చేయడం జరుగుతుందన్నారు. కొత్త సంవత్సర వేడుకలు దృష్ట్యా డిసెంబర్ 31న స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# క్రీడాస్ఫూర్తిని పెంచడమే లక్ష్యం

**నేరడిగొండ(బోథ్):** గ్రామ యు వతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడమే లక్ష్యంగా నిర్వహిస్తున్న బీపీఎల్ టోర్నిమెంట్ ఐక్యత, స్నేహభావాన్ని మరింతగా బలపరుస్తుందని కాంగ్రెస్ పార్టీ బోథ్ నియోజకవర్గ ఇంచార్జి ఆడే గజేందర్ అన్నారు. ఈ సందర్భంగా క్రీడాకారులను పరిచ యం చేసుకొని నిర్వాహకులను అభినందించారు. బోథ్ బీపీఎల్ క్రికెట్ టోర్నిమెంట్ విజయవంతంగా కొనసాగాలని, గ్రామ యువత క్రీడల్లో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ బొడ్డు గంగారెడ్డి, బోథ్ బ్లాక్ ఆత్మ చైర్మ న్ గోర్ల రాజు యాదవ్, పాక్స్ డైరెక్టర్ చట్ల ఉమేష్, మాజీ ఎంపీటీసీ కుర్మే మహేందర్, మాజీ సర్పంచ్ దాస్, బోథ్ వ్యవసాయ మార్కెట్ కమి టీ డైరెక్టర్ అబ్రార్, ఆత్మ డైరెక్టర్ రహీముద్దీన్, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బద్దం పోతారెడ్డి, అచ్యుతానంద్ రెడ్డి, సన్నీ రెడ్డి, ఎండి సద్దాం, ఉమేష్ జాదవ్ ఉన్నారు.



# వైజ్ఞానిక ప్రదర్శనతో సృజనాత్మకత

## జిల్లా కలెక్టర్ రాజర్షిషా



**ఆదిలాబాద్:** విద్య, వైజ్ఞానిక ప్రదర్శనలతో విద్యార్థుల్లో సృజనాత్మకత పెంపొందుతుందని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. జిల్లా కేంద్రంలోని కాన్వెంట్ పాఠశాలలో రెండు రోజులుగా కొనసాగిన జిల్లా స్థాయి ఇన్‌స్పైర్, విద్యా వైజ్ఞానిక ప్రదర్శన శనివారం సాయంత్రం ముగిసింది. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడమే కాకుండా సమాజ సమస్యలకు శాస్త్రీయ పరిష్కారాలను సూచించే విధంగా ఉపాధ్యాయులు వారిని ప్రోత్సహించాలని సూచించారు. వినూత్న ఆవిష్కరణల విభాగంలో తెలంగాణలో ఐదవ స్థానం సాధించడం గర్వకారణమని చెప్పారు. రాష్ట్ర స్థాయి పోటీలు కామారెడ్డిలో జరగనున్నాయని, జాతీయ స్థాయికి ఆవిష్కరణలు ఎంపికయ్యేలా విద్యార్థులను సన్నద్ధం చేయాలని సూచించారు. ఈ ప్రదర్శనలో దాదాపు 600 ఆవిష్కరణలు ప్రదర్శించారు. ఇందులో వైజ్ఞానిక విభాగం 555, ఇన్‌స్పైర్ విభాగం 46 ఎగ్జిబిట్లు ఏర్పాటు చేశారు. సైన్స్ ఫెయిర్ విభాగం 50, ఇన్‌స్పైర్ విభాగం 5 ప్రత్యేక ప్రదర్శనలను ఎంపిక చేశారు. ఉత్తమ ప్రదర్శనలు రూపొందించిన విద్యార్థులకు జిల్లా కలెక్టర్ ప్రశంసా పత్రాలు అందించి అభినందనలు తెలిపారు. విద్యార్థులు సృష్టించిన సోలార్ ఎనర్జీ, విండ్పవర్, పర్యావరణ పరిరక్షణ, పునరుత్పాదక శక్తి వనరులు, ఆరోగ్యం, రోడ్డు భద్రత, రవాణ, ఆధునిక సాంకేతిక విజ్ఞానం వంటి ప్రదర్శనలు ముఖ్య ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో శిక్షణ కలెక్టర్ సలోని చాబ్ర, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, ఇంచార్జి డీఈఓ రాజేశ్వర్, ట్రస్మా అధ్యక్షుడు రంగినేని పవన్ రావు, జిల్లా సైన్స్ అధికారి భాస్కర్, పాఠశాల ప్రిన్సిపాల్ మారియ రోజ్, సెక్టోరియల్ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రహదారి నియమాలు పాటించాలి

## జిల్లా కలెక్టర్ రాజర్షిషా

**ఆదిలాబాద్:** వాహనదారులు భద్రత నియమాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. జనవరి 1 నుంచి 31 వర కు నిర్వహించనున్న జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలపై శనివారం రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, రవాణా శాఖ ప్రత్యేక కార్యదర్శి వికాస్ రాజ్‌తో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశానికి కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ ఎస్పీ, సంబంధిత జిల్లా శాఖల అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గతంలో తెలంగాణలో రోడ్డు భద్రత వారోత్సవాలు నిర్వహించేవారని, ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రహదారి భద్రత మాసోత్సవాలను నిర్వహిస్తూ ప్రజలకు రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. వాహనదారులు రహదారి భద్రత నియమాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని అన్నారు. వాహనదారులకు జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా రహదారి భద్రతపై విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. తద్వారా రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలను నివారించగలమని అన్నారు. రవాణా, పోలీస్, ఆర్టీసీ, సంబంధిత శాఖలు సమన్వయం చేసుకొని మాసోత్సవాల్లో చురుకుగా పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. జిల్లాల్లో తప్పనిసరిగా రోడ్ సేఫ్టీ మీటింగ్స్ నిర్వహించాలన్నారు. అవగాహన ద్వారా ఒక్క రోడ్డు ప్రమాదాన్ని నివారించినా ఆ కుటుంబానికి వెలుగులు నింపినట్లే అన్నారు. కాన్ఫరెన్స్ లో ఎస్పీ అఖిల్ మహాజన్ పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# యూరియా కోసం ఇక 'యాప్'లో బుక్ చేసుకోవాలి

**ఏఓ అంజిత్ కుమార్**



**జన్నారం, డిసెంబర్ 20 (మనసులో మాట):**
జన్నారం మండల రైతులు ఇకపై యూరియా పొందాలంటే 'ఫర్టిలైజర్ బుకింగ్ స్మార్ట్ యాప్' ద్వారా బుక్ చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి అంజిత్ కుమార్ తెలిపారు. గూగుల్ ప్లే స్టోర్ నుండి యాప్ డౌన్‌లోడ్ చేసుకుని, రైతు భరోసా లింక్ ఉన్న మొబైల్ నంబర్‌తో లాగిన్ అయి, పాస్‌బుక్, పంట వివరాలు నమోదు చేసి నచ్చిన డీలర్‌ను ఎంచుకోవాలి. బుక్ చేసుకున్న 24 గంటల్లోపు సదరు డీలర్ వద్ద యూరియా తీసుకోవాల్సి ఉంటుంది. ప్రస్తుతం ఈ విధానం కేవలం యూరియాకు మాత్రమేనని, డీఏపీ, కాంప్లెక్స్ ఎరువులు పాత పద్ధతిలోనే లభిస్తాయని ఆయన పేర్కొన్నారు. సందేహాలుంటే వ్యవసాయ అధికారులను సంప్రదించాలని సూచించారు.

# జన్నారంలో గణిత ప్రతిభా పరీక్ష

**సత్తా చాటిన విద్యార్థులు**



**జన్నారం, డిసెంబర్ 20 (మనసులో మాట):**
తెలంగాణ మ్యాథమెటిక్స్ ఫోరం (టి.ఎం.ఎఫ్) ఆధ్వర్యంలో శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకుని జన్నారం స్థానిక ఉన్నత పాఠశాలలో గణిత ప్రతిభా పరీక్షను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాధికారి నడిమెట్ల విజయ్ కుమార్ ప్రశ్నపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇలాంటి పోటీలు భవిష్యత్తు పరీక్షలకు ఉపయోగపడతాయని, విద్యార్థులు గెలుపు ఓటములను సమానంగా స్వీకరించి ముందుకు సాగాలని సూచించారు. మండలంలోని ప్రతి పాఠశాల నుండి ముగ్గురు విద్యార్థులు ఈ పరీక్షలో పాల్గొనగా.. విజేతలుగా నిలిచిన వారికి ఈనెల 30న మంచిర్యాలలో జిల్లా స్థాయి పోటీలు నిర్వహిస్తామని టి.ఎం.ఎఫ్ మండల అధ్యక్షుడు శ్రీపెల్లి సదానందం తెలిపారు. పోటీల్లో ఇంగ్లీష్ మీడియం విభాగంలో జడ్పీహెచ్ఎస్ కలమడుగు విద్యార్థులు జశ్వంత్, రాజేష్, ఆంజనేయ ప్రసాద్.. తెలుగు మీడియం విభాగంలో ఆఫియం ఆనమ్ (కలమడుగు), శ్రీవాణి (ఏ 294, కలమడుగు), దీతావ్ కుమార్ (జన్నారం) విజేతలుగా నిలిచారు. ఈ కార్యక్రమంలో కందుల తిరుపతి, ముత్తె తిరుపతి, అంజన్న, వాడి రాజన్న, ఉపాధ్యాయులు దార శ్రీనివాస్, ఇండ్ల మల్లేశం, షాబొద్దిన్, చిలుకయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభా పరీక్షలతో పోటీతత్వం

**ఎంఈఓ దేశిరెడ్డి**




**నంగునూరు, డిసెంబర్ 20 (మనసులో మాట):**
తెలంగాణ గణిత ఫోరం ఆధ్వర్యంలో శనివారం మగ్దుంపూర్ జడ్పీ హైస్కూల్‌లో మండల స్థాయి గణిత ప్రతిభా పరీక్షను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాధికారి (తగిరెడ్డి దేశి రెడ్డి, హెచ్ఎంలు దాసరి సుధాకర్, పెంటపర్తి నాగార్జున రెడ్డి ప్రశ్నాపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇలాంటి పరీక్షలు విద్యార్థుల్లో భయాన్ని పోగొట్టి, పోటీతత్వాన్ని, కచ్చితత్వాన్ని పెంచుతాయని అన్నారు. తప్పులను సరిదిద్దుకుంటూ విద్యార్థులు ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. పోటీల్లో సీహెచ్ అనూష (నంగునూరు) ప్రథమ, ఎన్. ప్రణవి (నర్మెట) ద్వితీయ, ఎన్. ఆకాంక్ష (నర్మెట) తృతీయ స్థానాల్లో నిలిచారు. అక్షయ, గాయత్రి, అభిలాష్, శ్రీవల్లి ప్రోత్సాహక బహుమతులు అందుకున్నారు. విజేతలకు మెమెంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గణిత ఫోరం బాధ్యులు సత్యనారాయణ, రాజు, లక్ష్మారెడ్డి, సురేందర్ రెడ్డి, పరశురాములు, గోవర్ధన్, అశోక్, దత్తాద్రి, బాలాంజనేయులు, అహ్మద్, వంశీకృష్ణ, ఉమామహేశ్వరి, రమణారెడ్డి, రాకేశ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విదేశీ విద్యకు వెళ్లే వారికి గుడ్ న్యూస్

**ఉచితంగా 'ఐల్ట్స్' శిక్షణ - సంగారెడ్డి బీసీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో నిర్వహణ**

**డిగ్రీ, బీటెక్ విద్యార్థులు అర్హులు - దరఖాస్తులకు నేడు ఆఖరు తేది**

**సంగారెడ్డి, డిసెంబర్ 20 (మనసులో మాట):**
విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించాలని కలలు కనే పేద, మధ్యతరగతి విద్యార్థులకు సంగారెడ్డిలోని టీజీ బీసీ స్టడీ సర్కిల్ చక్కటి అవకాశాన్ని కల్పిస్తోంది. బ్యాక్‌వర్డ్ క్లాసెస్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో 'ఐల్ట్స్' మరియు ఓవర్సీస్ ఎడ్యుకేషన్ ఓరియంటేషన్ క్లాసుల కోసం ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు అధికారులు తెలిపారు. అయితే, ఈ శిక్షణకు దరఖాస్తు చేసుకోవడానికి నేటితో (డిసెంబర్ 21) గడువు ముగియనుండటంతో ఆసక్తి గల అభ్యర్థులు వెంటనే స్పందించాలని సూచించారు. మొత్తం 40 గంటల పాటు (ఒక వారం రోజులు) ఆఫ్‌లైన్ విధానంలో ఈ శిక్షణ తరగతులు నిర్వహిస్తారు. మొదటి రోజు ఓరియంటేషన్ క్లాస్ ఉంటుంది. అనంతరం వారం రోజుల పాటు ఐల్ట్స్ పరీక్షకు సంబంధించిన లిజనింగ్, రీడింగ్, రైటింగ్, స్పీకింగ్ అంశాలపై నిపుణులచే ప్రత్యేక శిక్షణ ఇస్తారు. శిక్షణ పూర్తయ్యాక విద్యార్థులకు ఆన్‌లైన్ మాక్ టెస్టులు కూడా నిర్వహిస్తారు. సంగారెడ్డి, మెదక్ జిల్లాలకు చెందిన బీసీ విద్యార్థులు ఈ శిక్షణకు అర్హులు. డిగ్రీ పూర్తి చేసిన వారితో పాటు, ప్రస్తుతం డిగ్రీ లేదా బీటెక్ ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. అభ్యర్థులు వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. ఈ శిక్షణ ద్వారా ఆస్ట్రేలియా, కెనడా, న్యూజిలాండ్ వంటి దేశాల్లోని విశ్వవిద్యాలయాలు, స్కాలర్‌షిప్‌లు, ఉద్యోగ అవకాశాలపై పూర్తి అవగాహన కల్పిస్తారు.

# 'కారు' జోరు.. కాంగ్రెస్ బేజారు

- రేవంత్ 'రైజింగ్' సీఎం కాదు.. ఢిల్లీకి తిరిగే 'ఫ్లయింగ్' సీఎం
- కేసులు, డబ్బు సంచులు దిగజార్చినా 4 వేలకు పైగా స్థానాల్లో గెలిచాం
- మేనవడి సోకుల కోసం రూ. 100 కోట్లతో ఫుట్‌బాల్ మ్యాచా?
- రేండేళ్లలో మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయం
- మోజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు



**సంగారెడ్డి, డిసెంబర్ 20 (మనసులో మాట):**
గ్రామపంచాయతీ ఎన్నికల ఫలితాలు చూస్తుంటే కారు జోరు స్పష్టంగా కనిపిస్తోందని, బీఆర్ఎస్ దెబ్బకు కాంగ్రెస్ పార్టీ బేజారవుతోందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు వ్యాఖ్యానించారు. శనివారం సంగారెడ్డి పట్టణంలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో గ్రామపంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యుల అభినందన సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. సాధారణంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికార పార్టీ 90 శాతం స్థానాలు కైవసం చేసుకుంటుందని, ప్రతిపక్షాలకు కనీసం పది శాతం కూడా దక్కవని హరీశ్ రావు అన్నారు. కానీ కాంగ్రెస్ పార్టీ కేసులు, డబ్బు, గుండాయిజాన్ని ప్రయోగించినప్పటికీ బీఆర్ఎస్ పార్టీ 40 శాతం ఓటింగ్ షేర్‌తో, 4 వేలకు పైగా సర్పంచ్ స్థానాలను గెలుచుకొని తన సత్తా చాటిందన్నారు. ఈ ఫలితాలు ప్రజల్లో బీఆర్ఎస్‌పై ఉన్న విశ్వాసానికి నిదర్శనమని, మరో రెండేళ్లలో మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయమని జోస్యం చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని 'రైజింగ్ సీఎం' అని చెప్పుకుంటున్నారని, కానీ ఆయన నిత్యం ఢిల్లీ–హైదరాబాద్ మధ్య తిరిగే 'ఫ్లయింగ్ సీఎం'గా మారారని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో రైతులు ఎరువుల కోసం తీవ్ర ఇబ్బందులు పడుతుంటే, సీఎం మాత్రం యాప్‌లు, మ్యాప్‌ల పేరుతో డ్రామాలు ఆడుతున్నారని మండిపడ్డారు. ప్రజలకు ఇచ్చిన హామీలను, పెన్షన్లను, మహిళలకు రూ. 2,500 ఇవ్వడాన్ని ప్రభుత్వం గాలికి వదిలేసిందని విమర్శించారు. మరోవైపు మనవడి సోకుల కోసం, వినోదం కోసం రూ. 100 కోట్లతో ఫుట్‌బాల్ మ్యాచ్ నిర్వహించడం సిగ్గుచేటన్నారు. ఈ మ్యాచ్ కోసం సింగరేణి కార్మికుల కష్టార్జితమైన రూ. 10 కోట్ల నిధులను మళ్లించారని ఆరోపించారు. సంగారెడ్డి నియోజకవర్గంలో గెలిచిన 34 మంది సర్పంచులకు ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహిస్తామని హరీశ్ రావు తెలిపారు. గెలిచిన వారు బాధ్యతతో, ఓపికతో పనిచేస్తూ ప్రజా సమస్యల పరిష్కారమే పరమావధిగా ముందుకు సాగాలని సూచించారు. ఓడిపోయిన వారికి భవిష్యత్తు ఉంటుందని, అధైర్యపడొద్దని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్, డీసీసీబీ వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ నరహరి రెడ్డి, మాజీ జెడ్పీటీసీలు కొండల్ రెడ్డి, మనోహర్ గౌడ్, మాజీ సీడీసీ చైర్మన్ విజయేందర్ రెడ్డి, నాయకులు బుచ్చిరెడ్డి, డాక్టర్ శ్రీహరి, మ్యకం విట్టల్, మధుసూదన్ రెడ్డి, చక్రపాణి, నరసింహులు, మల్ల గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# సంగప్ప పటేల్ సేవలు చిరస్మరణీయం

**ఘనంగా ప్రథమ వర్ధంతి - పెద్దరెడ్డిపేటలో ఉచిత వైద్య శిబిరం**

**సేవలు అందించిన స్టార్ హాస్పిటల్ వైద్యులు**

**సంగారెడ్డి, డిసెంబర్ 20 (మనసులో మాట):**
మంచితనానికి మారుపేరుగా, కల్మషం లేని వ్యక్తిత్వంతో అందరి హృదయాల్లో నిలిచిన పోలీస్ సంగప్ప పటేల్ ప్రథమ వర్ధంతిని శనివారం పుల్కల్ మండలం పెద్దరెడ్డిపేట గ్రామంలో నిర్వహించారు. ఆయన భౌతికంగా దూరమై ఏడాది గడిచినా, ఆ జ్ఞాపకాలు తమ మనసుల్లో పదిలంగా ఉంటాయని కుటుంబ సభ్యులు భావోద్వేగంతో స్మరించుకున్నారు. వర్ధంతిని పురస్కరించుకుని ఆయన స్మారకార్థం 'పోలీస్ సతీష్ స్టార్ హాస్పిటల్' ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో గ్రామస్తులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన సలహాలు, మందులు అందించారు. డాక్టర్ పరశురాం, డాక్టర్ ఆనంద నాయక్ రోగులను పరీక్షించారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది, సంగప్ప పటేల్ కుటుంబ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# యాప్ ద్వారానే యూరియా పంపిణీ

**డిసెంబర్ 22 నుంచి కొత్త విధానం అమలు**

**ఇంటి నుంచే బుక్ చేసుకునే వెసులుబాటు**

**పాస్‌బుక్ లేని కౌలు రైతులు ఆధార్‌తో పొందవచ్చు**

**రైతు వేదికల్లో అవగాహన కల్పించండి: కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**



**జుక్కల్, డిసెంబర్ 20 (మనసులో మాట):**
రబీ సీజన్‌లో రైతులకు ఎరువుల కోసం పడిగాపులు కాసే బాధలు ఇక తప్పనున్నాయి. రైతులు గంటల తరబడి క్యూలైన్లలో నిలబడాల్సిన అవసరం లేకుండా, ఇంటి నుంచే సులభంగా యూరియాను బుక్ చేసుకునేలా ప్రభుత్వం ప్రత్యేక మొబైల్ యాప్‌ను అందుబాటులోకి తెచ్చిందని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. శనివారం 'ఫర్టిలైజర్ బుకింగ్ యాప్' పనితీరుపై వ్యవసాయ, ప్యాక్స్ అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నూతన విధానాన్ని డిసెంబర్ 22 నుంచి రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. గూగుల్ ప్లే స్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకుని రైతులు వినియోగించుకోవాలని సూచించారు. రైతులు తమకు సమీపంలో ఉన్న లేదా జిల్లాలోని ఏ ఇతర డీలర్ వద్దనైనా స్టాక్ వివరాలను యాప్‌లో చూసుకుని బుక్ చేసుకోవచ్చని తెలిపారు. ఈ యాప్‌పై రైతులకు సంపూర్ణ అవగాహన కల్పించాలని, రైతు వేదికల ద్వారా శిక్షణ ఇవ్వాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. సందేహాలుంటే డీలర్ పాయింట్ల వద్ద ఉండే వాలంటీర్ల సహకారం తీసుకోవచ్చన్నారు.

# వేలాల ఉప సర్పంచ్‌గా సుందిల్ల రాజలింగు

**ప్రశాంతంగా ముగిసిన వాయిదా పడ్డ ఎన్నికలు**

**టేకుమట్ల, మిట్టపల్లి ఉప సర్పంచుల ఎన్నిక కూడా పూర్తి**



**జైపూర్, డిసెంబర్ 20 (మనసులో మాట):**
మంచిర్యాల జిల్లా జైపూర్ మండలంలో గతంలో వాయిదా పడిన మూడు గ్రామ పంచాయతీల ఉప సర్పంచ్ ఎన్నికలు శనివారం (డిసెంబర్ 20) ప్రశాంతంగా ముగిశాయి. అధికారుల పర్యవేక్షణలో టేకుమట్ల, మిట్టపల్లి, వేలాల గ్రామాల్లో ఈ ఎన్నికల ప్రక్రియను పూర్తి చేశారు. వేలాల ఉప సర్పంచ్ గదా సుందిల్ల రాజలింగు, టేకుమట్ల ఉప సర్పంచ్ గా గోనె ప్రవీణ్, మిట్టపల్లి ఉప సర్పంచ్ గా కుమ్మరి రాకేష్ ఎన్నికయ్యారు. ఈ ఎన్నికల కార్యక్రమంలో ఆర్ఓలు రాజన్న, శ్యామసుందర్, యు. రాజేందర్, ఎంపీడీఓ జి. సత్యనారాయణ, ఎంపీఓ శ్రీపతి బాపు రావు, ఎస్సై శ్రీధర్ పాల్గొన్నారు. అలాగే ఆయా గ్రామాల సర్పంచులు బల్ల వెంకటేష్, మనోహర్, పంచాయతీ కార్యదర్శులు ఆర్. శ్రావణి, రాకేష్, ప్రవీణ్, వార్డు సభ్యులు తదితరులు హాజరయ్యారు.

# ఆత్మకూర్‌లో మహిళా సర్పంచ్.. అధికారాలు మాత్రం భర్తవేనా?

**సంగారెడ్డి, డిసెంబర్ 20 (మనసులో మాట):**
సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండల పరిధిలోని ఆత్మకూర్ గ్రామంలో మహిళా రిజర్వేషన్‌పై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. గ్రామ మహిళా సర్పంచ్‌గా వడ్ల నికిత ఎన్నికైనప్పటికీ, పాలనా వ్యవహారాల్లో ఆమె భర్త భింబాదర్ చారి ఆధిపత్యం కొనసాగుతోందనే విమర్శలు వినిపిస్తున్నాయి. కొన్ని నెలలుగా ప్రత్యేక అధికారుల పాలనలో ఉన్న గ్రామాలు తాజాగా ఎన్నికైన ప్రజాప్రతినిధుల చేతికి వెళ్లనున్న నేపథ్యంలో, మహిళా రిజర్వేషన్ ఉద్దేశ్యంపై చర్చ మొదలైంది. పేరుకి మహిళా సర్పంచ్ అయినా, నిర్ణయాలు తీసుకోవడం, పాలన సాగించడం భర్తల చేతుల్లోనే ఉంటోందని స్థానికులు వ్యాఖ్యానిస్తున్నారు. గ్రామ సర్పంచ్ పదవి అధికారపరంగా ఎంతో కీలకమైనదిగా ఉండటంతో, ఈ పదవిని దక్కించుకోవడానికి భారీగా ఖర్చు పెట్టడానికైనా వెనుకాడడం లేదన్న ఆరోపణలూ ఉన్నాయి. మహిళలకు సమాన హక్కులు కల్పించాలన్న ప్రభుత్వ ఉద్దేశ్యం ప్రశంసనీయం అయినప్పటికీ, ఆ హక్కులు ఆచరణలో మహిళలకు దక్కకపోవడం ఆందోళన కలిగించే అంశంగా మారింది. రాజకీయ పరిజ్ఞానం లేకపోయినా మహిళలను పదవుల్లోకి తీసుకువచ్చినప్పుడు, వారు స్వయంగా నిర్ణయాలు తీసుకునేలా అధికారులు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. లేనిపక్షంలో మహిళా రిజర్వేషన్ ఉద్దేశ్యం నెరవేరే పరిస్థితి ఉండదని పేర్కొంటున్నారు. ఇక సర్పంచ్‌ల ప్రమాణ స్వీకారం అనంతరం గ్రామాల్లో అధికారాల ఆధిపత్య పోరు ఎలా సాగుతుందో వేచి చూడాల్సి ఉందని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.



# ఇషాన్ కిషన్, రింకూసింగ్‌ల రీ ఎంట్రీ

**శుభ్‌మన్ గిల్, జితేష్ శర్మలకు నిరాశ**

**న్యూజిలాండ్ తో టి20 సిరీస్‌కు జట్టు ఎంపిక..**

**జనవరి 21న ఐదు టీ20ల సిరీస్ ప్రారంభం**

**2026 టీ20 వరల్డ్ కప్ కూ ఇదే జట్టు**





వచ్చే నెలలో న్యూజిలాండ్‌తో ఆడబోయే 5 టీ20ల సిరీస్‌కు భారత జట్టును ప్రకటించింది. ఈ జట్టులో వైస్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌కు చోటు దక్కలేదు. అయితే వికెట్ కీపర్ ఇషాన్ కిషన్, బ్యాటర్ రింకూ సింగ్‌లకు అవకాశం వరించింది. అలాగే, జితేష్ శర్మకు సైతం ఈ సిరీస్‌లో చోటు దక్కలేదు. గిల్, జితేష్ స్థానంలో రింకూ సింగ్, ఇషాన్ కిషన్ చోటు దక్కించుకున్నారు.. భారత్, న్యూజిలాండ్ జట్ల మధ్య ఐదు టీ20ల సిరీస్ జనవరి 21 న ప్రారంభం కానుంది. జనవరి 31తో చివరి టీ20 జరుగుతుంది. ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, న్యూజిలాండ్‌తో టీ20 సిరీస్‌కు ఎంపికైన జట్టు 2026 టీ20 వరల్డ్ కప్ ఆడుతుందని బీసీసీఐ స్పష్టం చేసింది. జితేష్ శర్మ, శుభ్‌మన్ గిల్‌ను టీ20 వరల్డ్ కప్ జట్టు నుంచి తొలగించారు. వారికి బీసీసీఐ అవకాశం ఇవ్వలేదు. 2026 టీ20 వరల్డ్ కప్, న్యూజిలాండ్‌తో టీ20ల సిరీస్‌కు నలుగురు బ్యాట్స్‌మెన్, ఇద్దరు వికెట్ కీపర్లు, ఇద్దరు స్పిన్ ఆల్ రౌండర్లు, ఇద్దరు పేస్ బౌలర్ ఆల్ రౌండర్లు, ముగ్గురు పేస్ బౌలర్లు, ఇద్దరు స్పిన్నర్లను బీసీసీఐ ఎంపిక చేసింది. 2026 టీ20 ప్రపంచ కప్ మ్యాచ్‌లకు భారత్, శ్రీలంక ఆతిథ్యం ఇస్తున్నాయి. పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఆల్ రౌండర్లు, స్పెషలిస్ట్ బ్యాటర్లు, వికెట్ కీపర్ బ్యాటర్లు, స్పిన్నర్లు, పేసర్లు కలిపి మె-ంత్తం 15 మంది ఆటగాళ్లను ఎంపిక చేసింది. న్యూజిలాండ్ టీ20 సిరీస్‌తో పాటు టీ20 వరల్డ్ కప్ జట్టులో ఇషాన్ కిషన్ చోటు దక్కించుకున్నాడు. ఇటీవల సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో ఇషాన్ కిషన్ జార?ండ్‌ను ఛాంపియన్‌గా నిలిపాడు. కిషన్ 500కు పైగా పరుగులు చేశాడు. జితేష్ శర్మ స్థానంలో ఇషాన్ కిషన్ జట్టులో స్థానం దక్కించుకున్నాడు. అలాగే, రింకూ సింగ్ కూడా జట్టులోకి రాబోతున్నాడు. రింకూ దక్షిణాఫ్రికాతో టీ20 సిరీస్‌లో భారత జట్టులో లేడు. ఫామ్ లేమితో సతమతం అవుతున్న స్టార్ బ్యాటర్ శుభ్‌మన్ గిల్‌ను కివీస్‌తో భారత టీ20 జట్టు నుంచి, టీ20 వరల్డ్ కప్ జట్టులో ఎంపిక చేయలేదు. కాగా సొంతగడ్డపై టీ20 ప్రపంచకప్ 2026 జరగనుండటంతో రిజర్వ్ ప్లేయర్లను ప్రకటించలేదని బీసీసీఐ సెక్రటరీ దేవజిత్ సైకియా తెలిపాడు. గాయపడ్డ ఆటగాళ్ల స్థానంలో కొత్త ప్లేయర్లను ఎంపిక చేయడం ఇబ్బంది కాదనే ఈ నిర్ణయం తీసుకున్నామని చెప్పాడు. ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026లో బరిలోకి దిగే భారత జట్టును బీసీసీఐ శనివారం ప్రకటించింది. ముంబైలోని బీసీసీఐ ప్రధాన కార్యాలయంలో బోర్డ్ సెక్రటరీ దేవజిత్ సైకియా అధ్యక్షతన జరిగిన టీమ్ సెలెక్షన్ సమావేశంలో చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్‌తో పాటు టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, సెలెక్టర్లు పాల్గొన్నారు. ఈ సమావేశం అనంతరం 15 మంది సభ్యులతో కూడిన భారత టీ20 ప్రపంచకప్ జట్టు వివరాలను చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ వెల్లడించాడు.మెగా టోర్నీలకు జట్టు ప్రకటించినప్పుడు రిజర్వ్ ప్లేయర్లను కూడా ప్రకటిస్తారు. గాయాలతో జట్టుకు దూరమైన ఆటగాళ్ల స్థానంలో వారిని జట్టులోకి తీసుకుంటారు. అయితే టీ20 ప్రపంచకప్ 2026 టీమ్‌కు రిజర్వ్ ప్లేయర్లను ప్రకటించలేదు. ఈ విషయంపై మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా.. దేవజిత్ సైకియా వివరణ ఇచ్చాడు. 'ఈ టోర్నీ మన దేశంలోనే జరుగుతోంది కాబట్టి ఎవరైనా ఆటగాళ్లకు బదులుగా ఇతరులను ఎంపిక చేయడంలో మాకు ఎటువంటి ఇబ్బంది ఉండదు. అందుకే ఈ జట్టు కోసం ప్రత్యేకంగా రిజర్వ్ ఆటగాళ్లను ప్రకటించలేదు.'అని దేవజిత్ సైకియా చెప్పుకొచ్చాడు.

**న్యూజిలాండ్‌తో 5 టీ20ల సిరీస్‌కు భారత జట్టు(టీ20 ప్రపంచకప్ జట్టు):**

సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, అక్షర్ పటేల్ (వైస్ కెప్టెన్), సంజు శాంసన్ (వికెట్ కీపర్), ఇషాన్ కిషన్ (వికెట్ కీపర్), రింకూ సింగ్, శివమ్ దూబే, హార్దిక్ పాండ్యా, వాషింగ్టన్ సుందర్, అర్ష్‌దీప్ సింగ్, జస్ప్రీత్ బుమ్రా, కుల్దీప్ యాదవ్, వరుణ్ చక్రవర్తి, హర్షిత్ రాణా.

**ఇండియా, న్యూజిలాండ్ టీ20 సిరీస్ 2026 షెడ్యూల్**

జనవరి 21 – 1వ టీ20: జామ్తా (రాత్రి 7 గంటలకు)
జనవరి 23 – 2వ టీ20: రాయ్‌పూర్ (రాత్రి 7 గంటలకు)
జనవరి 25 – 3వ టీ20: గౌహతి (రాత్రి 7 గంటలకు)
జనవరి 28 – 4వ టీ20: విశాఖపట్నం (రాత్రి 7 గంటలకు)
జనవరి 31 – 5వ టీ20: తిరువనంతపురం (రాత్రి 7 గంటలకు)



# చరిత్ర సృష్టించిన హార్దిక్ పాండ్యా

టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా చరిత్ర సృష్టించాడు. అంతర్జాతీయ టీ20ల్లో 2000 పరుగులతో పాటు 100 వికెట్ల మైలురాయి అందుకున్న తొలి భారత ఆటగాడిగా నిలిచాడు. మరే భారత ఆటగాడు కూడా కనీసం 1000 పరుగులు, 100 వికెట్లు తీయలేదు. సౌతాఫ్రికాతో అహ్మదాబాద్ వేదికగా జరిగిన ఆఖరి టీ20లో హార్దిక్ పాండ్యా ఈ ఫీట్ సాధించాడు.ఈ మ్యాచ్‌లో హార్దిక్ పాండ్యా విధ్వంసకర బ్యాటింగ్‌తో చెలరేగిన సంగతి తెలిసిందే. ఎదుర్కొన్న తొలి బంతినే సిక్సర్‌గా మలిచిన హార్దిక్.. తొలి 7 బంతుల్లోనే 31 పరుగులు చేశాడు. 16 బంతుల్లో సెంచరీ మార్క్ అందుకొని భారత్ తరపున అత్యంత వేగంగా హాఫ్ సెంచరీ సాధించిన రెండో ఆటగాడిగా నిలిచాడు. ఈ క్రమంలోనే అంతర్జాతీయ టీ20ల్లో 2000 పరుగులు పూర్తి చేసుకున్నాడు.ఈ సిరీస్‌లోనే 100 వికెట్లు మైలురాయి అందుకున్న హార్దిక్ పాండ్యా.. టీ20ల్లో 100 వికెట్లతో పాటు 2000 పరుగులు చేసిన తొలి పేస్ ఆల్‌రౌండర్‌గా చరిత్రకెక్కాడు. ఓవరాల్‌గా ఈ ఫీట్ సాధించిన ఐదో ప్లేయర్‌గా నిలిచాడు. ఈ జాబితాలో బంగ్లాదేశ్ స్పిన్ ఆల్‌రౌండర్ షకీబ్ అల్ హసన్ 149 వికెట్లు, 2551 పరుగులతో అగ్రస్థానంలో ఉన్నారు. మలేసియా స్పిన్ ఆల్‌రౌండర్ వీరణ్‌దీప్ సింగ్ 109 వికెట్లతో పాటు 3180 పరుగులు చేయగా.. అఫ్గానిస్థాన్ స్పిన్‌ఆల్‌రౌండర్ మహమ్మద్ నబీ 2147 పరుగులతో పాటు 104 వికెట్లు తీసాడు. జింబాబ్వే స్పిన్ ఆల్‌రౌండర్ సికిందర్ రాజా 102 వికెట్లతో పాటు 2883 పరుగులు చేశాడు. హార్దిక్ పాండ్యా 101 వికెట్లతో 2002 పరుగులు చేశాడు.ఈ మ్యాచ్‌లో భారత్ 30 పరుగుల తేడాతో సౌతాఫ్రికాను ఓడించింది. ఈ గెలుపుతో ఐదు టీ20ల సిరీస్‌ను 3–1తో కైవసం చేసుకుంది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లకు 231 పరుగుల భారీ స్కోర్ చేసింది. తిలక్ వర్మ(42 బంతుల్లో 10 ఫోర్లు, సిక్స్‌తో 73), హార్దిక్ పాండ్యా(25 బంతుల్లో 5 ఫోర్లు, 5 సిక్స్‌లతో 63) విధ్వంసకర హాఫ్ సెంచరీలతో చెలరేగారు. సౌతాఫ్రికా బౌలర్లలో కార్బిన్ బోష్ రెండు వికెట్లు తీయగా.. ఓట్నీల్ బార్ట్‌మన్, జార్జ్ లిండే తలో వికెట్ తీసారు.అనంతరం సౌతాఫ్రికా నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లకు 201 పరుగులే చేసి ఓటమిపాలైంది. క్వింటన్ డికాక్(35 బంతుల్లో 9 ఫోర్లు, 3 సిక్స్‌లతో 65) ఒక్కడే హాఫ్ సెంచరీతో రాణించగా.. డెవాల్డ్ బ్రెవిస్(17 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లతో 31) దూకుడుగా ఆడాడు. భారత బౌలర్లలో వరుణ్ చక్రవర్తి(4/53) నాలుగు వికెట్లతో సఫారీ పతనాన్ని శాసించగా..అర్ష్‌దీప్ సింగ్, హార్దిక్ పాండ్యా చెరో వికెట్ తీసాడు. జస్ప్రీత్ బుమ్రా(2/17) రెండు వికెట్లు పడగొట్టాడు.



## మిడిలార్డర్ బలాన్ని పెంచేందుకే గిల్‌ను తప్పించాం

**టీమిండియా టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్**

మిడిలార్డర్ బలాన్ని పెంచేందుకే శుభ్‌మన్ గిల్‌ను పక్కన పెట్టాల్సి వచ్చిందని టీమిండియా టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ తెలిపాడు. టాపార్డర్ వికెట్ కీపర్ ఇషాన్ కిషన్‌తో పాటు రింకూ సింగ్ కోసం గిల్‌ను తప్పించాల్సి వచ్చిందని వివరణ ఇచ్చాడు. శుభ్‌మన్ గిల్ పేలవ ఫామ్ నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకోలేదని, అతని క్లాస్ బ్యాటింగ్‌పై తమకు ఎలాంటి సందేహం లేదని స్పష్టం చేశాడు. ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026లో బరిలోకి దిగే భారత జట్టును బీసీసీఐ శనివారం ప్రకటించింది. ముంబైలోని బీసీసీఐ ప్రధాన కార్యాలయంలో బోర్డ్ సెక్రటరీ దేవజిత్ సైకియా అధ్యక్షతన జరిగిన టీమ్ సెలెక్షన్ సమావేశంలో చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్‌తో పాటు టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, సెలెక్టర్లు పాల్గొన్నారు. ఇషాన్ కిషన్, రింకూ సింగ్ కోసం ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని సూర్యకుమార్ యాదవ్ తెలిపాడు. 'శుభ్‌మన్ గిల్ ఫామ్ నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకోలేదు. టీమ్ కాంబినేషన్ కోసమే అతన్ని పక్కనపెట్టాల్సి వచ్చింది. టాపార్డర్‌లో మాకు ఒక వికెట్ కీపర్ కావాల్సి వచ్చింది. అంతే తప్పా శుభ్‌మన్ గిల్ ఫామ్ గురించి కాదు. అతని క్వాలిటీ మీద మాకు ఎలాంటి సందేహాలు లేవు.అతను ఒక అద్భుతమైన ఆటగాడు. మాకు రింకూ సింగ్ అవసరం ఏర్పడింది. అలాగే వాషింగ్టన్ సుందర్‌ను కొనసాగించాలనుకున్నాం. అందుకే రకరకాల కాంబినేషన్లకు అనుగుణంగా ఉండటానికి మేం ఫ్లెక్సిబిలిటీని కోరుకున్నాం. ఆ కారణంతోనే ఈ జట్టును ఎంచుకున్నాం. గిల్ క్లాస్ విషయంలో మాకు ఎలాంటి ప్రశ్నలు, సందేహాలు లేవు'అని సూర్యకుమార్ యాదవ్ స్పష్టం చేశాడు.తన పేలవ ఫామ్‌పై స్పందించిన సూర్యకుమార్ యాదవ్.. త్వరలోనే మునపటి సూర్యను చూస్తారని విశ్వాసం వ్యక్తం చేశాడు. 'ఈ గడ్డు కాలం చాలా కాలంగా కొనసాగుతోంది. ఆటగాళ్లందరూ తమ కెరీర్‌లో ఏదో ఒక సమయంలో ఇలాంటి దశను అనుభవిస్తారు. ఈ కఠిన పరిస్థితులను ఎలా అధిగమించాలో నాకు తెలుసు. లోపాలను సరిదిద్దుకోవడానికి నాకు సమయం ఉంది. త్వరలోనే మీరు కచ్చితంగా బ్యాటర్ సూర్యను మళ్లీ చూస్తారు.'అని సూర్యకుమార్ యాదవ్ చెప్పుకొచ్చాడు.


## అక్షర్ పటేల్‌కు ఊహించని ప్రమోషన్

వచ్చే ఏడాది జరగనున్న ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 కోసం ఎదురుచూస్తున్న కోట్లాది మంది భారత క్రికెట్ అభిమానుల నిరీక్షణకు తెరపడింది. ఫిబ్రవరి–మార్చి నెలల్లో భారత్, శ్రీలంక వేదికలుగా జరగనున్న ఐసీసీ పురుషుల టీ20 ప్రపంచకప్ 2026 కోసం టీమిండియాను నేడు అధికారికంగా ప్రకటించారు. ముంబైలోని బీసీసీఐ ప్రధాన కార్యాలయంలో చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్, కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్‌తో కూడిన సెలక్షన్ కమిటీ సుదీర్ఘ చర్చల అనంతరం 15 మంది సభ్యుల తుది జట్టును ఖరారు చేసింది. నిన్న అహ్మదాబాద్‌లో సౌతాఫ్రికాతో మ్యాచ్ ముగించుకుని సూర్యకుమార్ యాదవ్ ఆలస్యంగా రావడంతో ప్రెస్ కాన్ఫరెన్స్ కొంచెం ఆలస్యంగా ప్రారంభమైంది.2024 ప్రపంచకప్ గెలిచిన జట్టుతో పోలిస్తే ఈసారి టీమిండియాలో భారీ మార్పులు చోటుచేసుకున్నాయి. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, రవీంద్ర జడేజాల రిటైర్మెంట్ తర్వాత.. దాదాపు ఏడు కొత్త ముఖాలు ఈ మెగా టోర్నీలో కనిపించబోతున్నాయి. యువ ఆటగాళ్లపై నమ్మకంతో పాటు అనుభవజ్ఞుడైన అక్షర్ పటేల్‌కు వైస్ కెప్టెన్ బాధ్యతలు అప్పగించడం విశేషం. ప్రపంచకప్‌తో పాటు వచ్చే నెలలో న్యూజిలాండ్‌తో జరిగే సిరీస్‌కు కూడా ఇవే జట్లను ఎంపిక చేశారు. ఈ ఎంపికలో యశస్వి జైస్వాల్, రింకూ సింగ్‌ల విషయంలో తీవ్ర చర్చ జరగగా, రింకూను ప్రధాన జట్టులోకి తీసుకుని జైస్వాల్‌ను రిజర్వ్ ప్లేయర్‌గా ఉంచారు. అలాగే ఐపీఎల్‌లో మెరిసిన నితీష్ కుమార్ రెడ్డి, రియాన్ పరాగ్‌లను కూడా బ్యాకప్ ఆటగాళ్లుగా ఎంపిక చేశారు. హెూమ్ గ్రౌండ్‌లో మ్యాచ్‌లు జరగనుండటంతో స్పిన్ విభాగానికి ఎక్కువ ప్రాధాన్యతనిస్తూ వరుణ్ చక్రవర్తి, రవి బిష్ణోయ్‌లను సెలెక్టర్లు జట్టులోకి ఆహ్వానించారు.



## గౌతమ్ జట్టు మేనేజర్‌గా వ్యవహరించాలి

**భారత్ క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ కపిల్ దేవ్**



టీమ్‌ఇండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ ఇటీవల కాలంలో అనేక విమర్శలకు గురవుతున్నాడు. ఏడాది కాలంలోనే స్వదేశంలో వరుసగా జరిగిన రెండు టెస్టు సిరీస్‌లు క్లీన్ స్వీప్ అవ్వడంతో ట్రోల్స్ ఎక్కువయ్యాయి. జట్టులో గంభీర్ ఫేవరెటిజం చూపిస్తున్నాడన్న ప్రచారమూ జరుగుతోంది. ఈ క్రమంలో భారత్ క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ కపిల్ దేవ్ తాజాగా గంభీర్‌పై కీలక వ్యాఖ్యలు చేశాడు. గంభీర్ కోచ్ కాదని, అతడు భారత జట్టు మేనేజర్ అని అన్నాడు. రీసెంట్‌గా కోల్‌కతాలో జరిగిన 'ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ శతాబ్ది ఉత్సవాలు' కార్యక్రమంలో కపిల్ దేవ్ పాల్గొన్నాడు. ఈ ఈవెంట్‌లోనే కపిల్ ఈ వ్యాఖ్యలు చేశాడు. మోడ్రన్ క్రికెట్‌లో, ప్లేయర్లను మేనేజ్ చేయడమే హెడ్ కోచ్ పాత్ర అని, అంతేకానీ నేరుగా వాళ్లను కోచింగ్ చేయడం కాదని కపిల్ అన్నాడు. 'ఈ రోజుల్లో కోచ్ అనే పదం కామన్ అయిపోయింది. కానీ గౌతమ్ గంభీర్ కోచ్‌గా కాదు, జట్టుగా మేనేజర్‌గా వ్యవహరించాలి. స్కూల్, కాలేజీలో బోధించేవారిని కోచ్ అనాలి. వాళ్లే నిజమైన కోచ్‌లు. అదే అంతర్జాతీయ స్థాయిలో అందరూ నిపుణులే. అలాంటిది లెగ్-స్పిన్నర్ లేదా వికెట్ కీపర్‌కు ఒక హెడ్ కోచ్ ఆట ఎలా నేర్పించగలడు అందుకే వాళ్లను సరిగ్గా మేనేజ్ చేయడమే ఇక్కడ గంభీర్ పని. జట్టులోని ఆటగాళ్లలో ఆత్మవిశ్వాసం నింపడమే ఒక మేనేజర్ లేదా కెప్టెన్ బాధ్యత. ఫామ్‌లో లేని ఆటగాళ్లకు అండగా ఉండాలి. నేనైతే సెంచరీలు సాధించే ప్లేయర్లతో డిన్నర్ చేయడం కంటే, ఫామ్‌లో లేని ఆటగాళ్లతో ఎక్కువ సమయం గడిపేందుకు ప్రాధాన్యం ఇస్తాను. ఇక్కడ వ్యక్తిగత ప్రదర్శన ముఖ్యం కాదు, జట్టును ఒకతాటిపైకి తీసుకురావడం ముఖ్యం' అని అన్నాడు. అలాగే చాలా మంది పాతకాలపు క్రికెటర్లు ఆధునిక క్రికెట్‌కు అనుగుణంగా మారలేదనే వాదనలను కపిల్ దేవ్ తోసిపుచ్చాడు. ఈ జనరేషన్‌లో సునీల్ గావస్కర్ క్రికెట్ ఆడి ఉంటే, అత్యుత్తమ టీ20 బ్యాటర్ అయ్యేవాడని చెప్పాడు. ఈ సందర్భంగా కోల్‌కతా క్రికెట్ సంస్కృతిని 1983 వరల్డ్?కప్ విన్నింగ్ కెప్టెన్ కపిల్ దేవ్ ప్రశంసించాడు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



# బిర్యానీ పాత్రలో సంపూర్ణేశ్ బాబు

నేచురల్ స్టార్ నాని, 'దసరా' ఫేమ్ శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌లో వస్తున్న భారీ యాక్షన్ చిత్రం 'ది ప్యారడైజ్' నుంచి ఒక షాకింగ్ అప్‌డేట్ వచ్చింది. ఈ సినిమాలో 'బర్నింగ్ స్టార్' సంపూర్ణేష్ బాబును ఒక సరికొత్త ఊర మాస్ అవతారంలో శ్రీకాంత్ ఓదెల చూపించబోతున్నాడు. ఎప్పుడూ తనదైన కామెడీతో నవ్వించే సంపూర్ణేష్ బాబును దర్శకుడు శ్రీకాంత్ ఓదెల పూర్తిగా మార్చేశాడు. 'ది ప్యారడైజ్' చిత్రంలో సంపూ 'బిర్యానీ' అనే మాస్ పాత్రను పోషిస్తున్నారు. శుక్రవారం విడుదలైన ఆయన ఫస్ట్ లుక్ పోస్టర్ ఇప్పుడు ఫిల్మ్ నగర్‌లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ పోస్టర్‌లో సంపూర్ణేష్ బాబు ఒంటి నిండా రక్తపు మరకలతో, భుజాన గొడ్డలి వేసుకుని, బీడీ తాగుతూ చాలా సీరియస్ లుక్‌లో కనిపిస్తున్నారు. ఆయన కళ్లలో కనిపిస్తున్న క్రూరత్వం చూస్తుంటే, ఇందులో ఆయన కేవలం కామెడీకి పరిమితం కాకుండా ఒక పవర్‌ఫుల్ పాత్ర చేస్తున్నట్లు అర్థమవుతోంది. ఈ చిత్రంలో హీరో నాని (జడల్) కి అత్యంత సన్నిహితుడైన స్నేహితుడిగా, ప్రాణమిచ్చే నమ్మకస్థుడిగా 'బిర్యానీ' పాత్ర ఉండబోతోంది. ఈ పాత్ర కోసం సంపూర్ణేష్ బాబు చాలా బరువు తగ్గి, తన బాడీ లాంగ్వేజ్‌ను కూడా పూర్తిగా మార్చుకున్నట్లు చిత్ర బృందం తెలిపింది. శ్రీకాంత్ ఓదెల తన సినిమాల్లో పాత్రలను చాలా సహజంగా, గంభీరంగా చూపిస్తారు. 'దసరా'లో కమెడియన్లను కూడా సీరియస్ పాత్రల్లో చూపించినట్లుగానే, ఇప్పుడు సంపూ లోని యాక్షన్ యాంగిల్‌ను బయటకు తీయబోతున్నారు. 'హైదరాబాద్ నేపథ్యంలో సాగే కథలో 'బిర్యానీ' లేకుండా ఉండదు' అంటూ ఈ పాత్రను ఇంట్రడ్యూస్ చేసిన తీరు వైరల్ అవుతోంది. ఈ చిత్రంలో నానితో పాటు, మోహన్ బాబు, రాఘవ్ జుయల్, సోనాలి కులకర్ణి కీలక పాత్రల్లో నటిస్తున్నారు. అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తుండగా.. ఈ సినిమా 2026 మార్చి 26న ప్రపంచవ్యాప్తంగా 8 భాషల్లో (తెలుగు, హిందీ, తమిళం, కన్నడ, మలయాళం, బెంగాలీ, ఇంగ్లీష్, స్పానిష్) గ్రాండ్‌గా విడుదల కానుంది.

ఆనాటి ఘటనలు తలచుకుంటేనే

# భయమేస్తోంది

## నటి రాధికా ఆప్టే సంచలన వ్యాఖ్యలు

బాలీవుడ్‌తో పాటు సౌత్ చిత్ర పరిశ్రమలో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటి రాధికా ఆప్టే. సినీ రంగంలో తన ఇరవై ఏళ్ల ప్రయాణాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా చేసిన సంచలన వ్యాఖ్యలు ఇప్పుడు ఇండస్ట్రీలో తీవ్ర చర్చకు దారితీస్తున్నాయి. కెరీర్ ఆరంభంలో తాను ఎదుర్కొన్న వివక్ష అలాగే బాడీ షేమింగ్ గురించి ఆమె ఆవేదన వ్యక్తం చేస్తూ, ఆ రోజులు గుర్తుకు వస్తే ఇప్పటికీ తన గుండె ఆగిపోయినంత పని అవుతుందని వ్యాఖ్యానించారు. ముఖ్యంగా 2000వ దశకం చివరలో ఆర్థిక ఇబ్బందుల వల్ల కొన్ని దక్షిణాది సినిమాల్లో నటించాల్సి వచ్చిందని, అప్పుడు షూటింగ్ సెట్స్‌పై ఉన్న పరిస్థితులు అత్యంత దారుణంగా ఉండేవని ఆమె పేర్కొన్నారు. ఒక చిన్న ఊరిలో జరిగిన షూటింగ్ సమయంలో సెట్ అంతా మగవారే ఉండేవారని, అక్కడ తన శరీరాకృతి గురించి అసభ్యకరమైన వ్యాఖ్యలు చేసేవారని రాధిక వెల్లడించారు. సెట్‌లో ఉన్నవాళ్లు నా బమ్స్ మరియు బ్రెస్ట్స్ దగ్గర ప్యాడింగ్ పెంచమని అడిగేవారు. 'అమ్మా.. మోర్ ప్యాడింగ్' అని పిలిచేవారు. ఆ మాటలు విన్నప్పుడు తనకు నవ్వాలో ఏడవాలో అర్థమయ్యేది కాదని రాధికా వాపోయింది. అప్పట్లో తనకు రక్షణగా మేనేజర్లు, ఏజెంట్లు ఎవరూ లేకపోవడంతో ఒంటరిగా ఆ మానసిక వేదనను అనుభవించానని, ఆ పరిస్థితులు తనను ఇప్పటికీ మానసిక గాయానికి గురిచేస్తాయని ఆవేదన చెందారు. హిందీ పరిశ్రమలో కూడా కొందరు ప్రభావవంతమైన వ్యక్తుల ప్రవర్తన నచ్చక తానంతట తానే పెద్ద ప్రాజెక్టుల నుంచి తప్పుకున్నానని, ఒకవేళ వారి పేర్లు బయటపెడితే ప్రపంచమంతా షాక్ అవుతుందని ఆమె తెలిపింది. పరిశ్రమలో ఉన్నత స్థాయిలో ఉన్న మహిళలు కూడా వ్యవస్థను మార్చడానికి ప్రయత్నించకపోవడం విచారకరమని అభిప్రాయపడిన రాధికా ఆప్టే, ప్రస్తుతం తన తాజా చిత్రం 'సాలీ మొహబ్బత్' జీ5లో స్ట్రీమ్ అవుతున్న సందర్భంగా ఈ విషయాలను పంచుకుంది.



# నెట్‌ఫ్లిక్స్‌లోకి వస్తోన్న ఆంధ్రా కింగ్ తాలూకా



రామ్ పోతినేని, భాగ్యశ్రీ బోర్సే ప్రధాన పాత్రల్లో నటించిన తాజా చిత్రం 'ఆంధ్ర కింగ్ తాలూకా'.. తెలుగు సినీ అభిమాని కథగా నవంబర్ 27న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం మంచి విజయాన్ని అందుకుంది. అయితే ఈ సినిమా విడుదలై నెల కూడా తిరక్కుండానే ఓటీటీలోకి రాబోతుంది. ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ప్లిక్స్‌లో డిసెంబర్ 25 నుంచి తెలుగు, హిందీ, తమిళ్, మలయాళం, కన్నడ భాషల్లో ఈ చిత్రం స్ట్రీమింగ్ కాబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. విషయాన్ని తెలుపుతూ నెట్‌ప్లిక్స్ కొత్త పోస్టర్‌ను విడుదల చేసింది. మహేశ్‌బాబు.పి దర్శకత్వం వహించిన ఈ సినిమాలో కన్నడ స్టార్ ఉపేంద్ర కీలక పాత్రలో నటించాడు. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. సూర్య(ఉపేంద్ర) పేరుమోసిన సూపర్‌స్టార్. అశేషమైన అభిమానుల అతని సొంతం. అయితే.. తనకు బ్యాడ్ పిరియడ్ నడుస్తూ ఉంటుంది. విడుదలైన సినిమాలన్నీ లాపులవుతుంటాయి. ఈ క్రమంలో సూర్య వందవ చిత్రం షూటింగ్ మధ్యలోనే ఆగిపోతుంది. చిత్రాన్ని నిర్మించలేనని నిర్మాత చేతులెత్తేస్తాడు. ఓ మూడు కోట్లు ఉంటే సినిమా పూర్తవుతుంది. ఆ మూడు కోట్ల కోసం సూర్య ప్రయత్నాలు మొదలుపెడతాడు. ఈ క్రమంలో ఓ నిర్మాతను డబ్బు అడుగుతాడు. అతను తన కొడుకు హీరోగా పరిచయం అవుతున్న సినిమాలో తండ్రి పాత్ర వేస్తే డబ్బు సర్దుతానంటాడు. ఎన్ని ప్రయత్నాలు చేసినా డబ్బు సమకూరకపోవడంతో చివరికి ఆ నిర్మాత పెట్టిన షరతుకి ఓకే చెప్పాలనుకుంటాడు. తన నిర్ణయాన్ని ఆ నిర్మాతకు చెప్పేలోపే సూర్య అకౌంట్‌లో మూడు కోట్లు పడతాయి. ఆ డబ్బు ఎవరు వేశారో సూర్యకు అర్థం కాదు. రాజమండ్రి దగ్గర్లోని ఓ పల్లెటూరి కుర్రాడు ఆ మూడు కోట్లు వేశాడని తెలిసి సూర్య షాక్ అవుతాడు. అతను తన అభిమాని తెలుసుకున్న సూర్య.. అతన్ని కలవాలని బయలు దేరతాడు? మరి సూర్య అభిమానిని కలిశాడా? ఓ పల్లెటూరి కుర్రాడికి ఈ మూడు కోట్లు ఎలా వచ్చాయి? అసలు ఆ కుర్రాడెవరు? అతని కథేంటి? ఈ ప్రశ్నలకు సమాధానమే అసలు కథ.

# వెన్నులో వణుకు పుట్టించేలా ఈషా



త్రిగుణ్, హెబ్బాపటేల్ కీలక పాత్రల్లో రానున్న హారర్ థ్రిల్లర్ 'ఈషా'. శ్రీనివాస్ మన్నె దర్శకుడు. ఆ హారర్ థ్రిల్లర్ డిసెంబర్ 25న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో విడుదలకు మందు ఆసక్తికరమైన వీడియోను టీమ్ పంచుకుంది. ఆత్మ అంటే అదేనేమో అంటూ హీరోయిన్ చెప్పే డైలాగు భయపెట్టేలా ఉంది. ఇటీవల 'లిటిల్ హార్ట్స్', 'రాజు వెడ్స్ రాంబాయి' వంటి వరుస కల్ట్ హిట్స్ అందించిన సక్సెస్‌ఫుల్ జోడీ బన్నీ వాస్, వంశీ నందిపాటి. కలిసి ఇప్పుడు ప్రేక్షకులకు ఒక క్రేజీ హారర్ అనుభూతిని పంచడానికి సిద్ధమయ్యారు. వీరి సరికొత్త హారర్ థ్రిల్లర్ 'ఈషా' డిసెంబర్ 25న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కాబోతోంది. ఈ చిత్రం గురించి మేకర్స్ తాజాగా 'వార్నింగ్ వీడియో' పేరిట ఒక ఆసక్తికరమైన వీడియోను విడుదల చేశారు. సాధారణంగా హారర్ సినిమాలకు ట్రైలర్లు రావడం సహజం, కానీ ఇలా ప్రత్యేకంగా హెచ్చరిక వీడియో రావడం హారర్ జానర్‌లోనే ఇదే తొలిసారి. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. ఆత్మలు, దెయ్యాలు లేవని బలంగా నమ్మే కొందరు స్నేహితుల చుట్టూ ఈ కథ తిరుగుతుంది. సమాజంలోని మూఢనమ్మకాలను, దొంగ బాబాలను ఎండగట్టాలని వారు భావిస్తారు. ఈ క్రమంలో వారికి పృథ్వీరాజ్ (బబ్లూ) నుంచి ఒక సవాలు ఎదురవుతుంది. 'ఆత్మలు ఉన్నాయని నిరూపిస్తే..?' అంటూ ఆయన విసిరే ఛాలెంజ్‌తో ఈ స్నేహితుల బృందం ఒక చీకటి ప్రపంచంలోకి అడుగుపెడుతుంది. మనుషుల్లాగే కొన్ని స్థలాలు కూడా పుట్టుకతోనే శాపగ్రస్తమై ఉంటాయి.. కాలక్రమేణా అవి ఆత్మలకు నిలయాలుగా మారుతాయని దర్శకుడు శ్రీనివాస్ మన్నె ఇచ్చిన వార్నింగ్ ప్రేక్షకుల్లో క్యూరియాసిటీని పెంచుతోంది. ట్రైలర్ మరియు ఈ వార్నింగ్ వీడియోలో కనిపించిన విజువల్స్ భయానకంగా ఉన్నాయి. ముఖ్యంగా పాడుబడిన బంగ్లా, క్షుద్ర పూజల సెటప్, బ్లూ అండ్ డార్క్ థీమ్ విజువల్స్ వెన్నులో వణుకు పుట్టిస్తున్నాయి. సంతోష్ లైటింగ్, ధృవన్ అందించిన బ్యాక్ గ్రౌండ్ స్కోర్ సినిమాలోని భయాన్ని రెట్టింపు చేస్తున్నాయి. ఈ చిత్రంలో ఉండే సడన్ ట్విస్ట్‌లు చూసి భయపడే అవకాశం ఉన్నందున, గుండె బలహీనంగా ఉన్నవారు ఈ సినిమా చూడకూడదని చిత్ర బృందం స్పష్టం చేసింది. ఇందులో త్రిగుణ్, అఖిల్ రాజ్ హీరోలుగా నటించగా, హెబ్బా పటేల్ హీరోయిన్‌గా నటించింది. సిరి హనుమంతు, బబ్లూ, పృథ్వీరాజ్ ఇతర కీలక పాత్రలు పోషించారు. డిసెంబర్ 25న విడుదల కానున్న ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద ఎలాంటి ప్రకంపనలు సృష్టిస్తుందో చూడాలి.

CHIEF EDITOR BY **KANCHARLA ATCHUTA RAO** PUBLISHED AND OWNED BY KANCHARLA UPENDRA. D.NO. 1-86-3/LIG-230/5, SECTOR 5, MVP COLONY, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 530017. RNI.Title.Code:-APTEL/25/42169. PRINTED BY **CHAITANYAVARADHI** PRINTERS D.NO. 3-39, BHARNIKAM VILLAGE & POST, PARAVADA MANDAL, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 531021. E-MAIL: kancharlamediaprint@gmail.com CELL: 8374758861